మే, జూన్ 1999

అరుణతార

సాహిత్య సాంస్కృతిక మాసపత్రిక

7/-



పుష్కిన్ ద్విశత జయంతి

అలెక్సాండర్ పుష్కిన్ ద్విశత జయంతి సన్నాహాలు మొదలయ్యాయి. ఆధునిక రష్యా సాహిత్యానికి మూల పురుషుడు. ఆ దేశపు మహాకవి. నవలలు, కథలు, నాటికలు రాశాడు. ఆయన తొలి గొప్ప గ్రంథం "రస్లాన్ అండ్ ల్యూడ్మిలా". 1820లో ప్రచురించబడ్డ ఆ గ్రంథం అప్పటిదాకా రష్యన్ కవితలు కొన్ని ఏలిన ఛందో లక్షణాల్ని త్రోసిపుచ్చింది. 'బోరిస్ గోడునోవ్' డిసెంబర్ ఉద్యమానికి ముందు రాశాడు. ఆనాటి సాంఘిక కల్లోలాన్ని, రాజకీయ నిస్పృహను అందులో చెప్పాడు. రాజకీయ రచనలు చేశాడు. అవి రష్యన్ విప్లవానికి సహకరించాయి. 1820లో దేశం నుంచి బహిష్కరించబడ్డాడు. 1826లో బహిష్కరణ రద్దయి స్వదేశం వచ్చాడు. స్కుపోయ్ రిస్టార్, మొజార్ట్‌యిసైలేరి, కయెన్సీ గోస్ట్, సిర్‌వో ప్రెమ్యాచుమీ మొదలైన ఆయన రచనలు సాహిత్యంలో నూతన శకాన్ని సృష్టించాయి. అవన్నీ 1829 - 36 మధ్యకాలంలో రాశాడు. ఆయన నాటకాలు యూరప్ అమెరికాలో మంచి ప్రచారంలో వున్నాయి. కథకుడుగా, నాటక కర్తగా, కవిగా ఆయన ప్రపంచంలో ఓ విశిష్ట స్థానాన్ని పొందాడు.

KLVA101M117

మే-జూన్ 1999
సం.పుట : 22 సంచిక : 12

సంపాదకుడు
జి. కె. ...
43 1 117 (3),
...
ఒంగోలు - 52.. 001.

సంపాదకుని లేఖ

మన పిచ్చి గాని, హేమంతం వస్తే వసంతం వెనెకబడుతుందా ?

సహస్రాబ్ది అంచున కూర్చొని ఈ శతాబ్ది ఉత్తముల కోసం, ఉత్తమమైన ... వెతుకులాట ఎట్లా వుంటుంది ?

వింతగా వుంటుంది. విచిత్రంగా వుంటుంది. ఆ వెతుకులాట కాస్త ... వికృతంగా కూడా వుంటుంది.

ఎవరు ఈ శతాబ్దపు ఉత్తమ కవి, కథకుడు, నవలాకారుడు ? అలా ... ప్రక్రియలో ఫలానా ఉత్తముడెవరు ? ఏది ఈ శతాబ్దపు ఉత్తమ కావ్యం. ... వగైరా వగైరా ?

Ask a foolish Question; you get a foolish answer.

ఫ్రెంచి విప్లవం "టేల్ ఆఫ్ టు సిటీస్"కు నేపథ్యమైతే, అక్టోబర్ విప్లవం తో ముడిపడిపోయింది. ఆ రెంటిలో ఏది గొప్ప ? చార్లెస్ డికెన్స్, గోర్కీ ... గొప్ప ? ఎంత దుర్మార్గంగా వుంటాయి ఈ ప్రశ్నలు.

షేక్స్పియర్ ప్రపంచమంతా వ్యాపించినంత మాత్రాన జీవితం ... అనటం ఏం బాగుంటుంది. ప్రపంచ సాహిత్యంలో వర్డ్స్ వర్త్ స్థానం ... స్థానం శ్రీ శ్రీ ది.

క్రీస్తు పూర్వం 'ఇలియడ్' చదివినా క్రీస్తుశకం "కింగ్ ఆర్థర్" చదివినా, ... రామాయణాలు చదివినా ఓ యుద్ధ మానవుడు దర్శనమిస్తాడు. యుద్ధ ... ఎప్పటికీ ఒక్కడు కాదు.

రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. రెండు సోషలిస్టు మహా విప్లవాలు ... ఆ విప్లవాల్లో ముఖ్యపాత్రలు ప్రజలు. చరిత్ర నిర్మాతలు ప్రజలు. సృష్టి వాళ్ళది. ... వాళ్ళది.

ఈ దేశంలో పుట్టినవాడిగా సహస్రాబ్ది అనుకొంటే యిట్లా అన్పిస్తుంది.

తొలి సహస్రాబ్ది తొలిపుటల్లో జీసస్ నవ్వు, నెత్తురూ. ఈ సహస్రాబ్ది చివరి నక్సలైట్ నడకా, నెత్తురూ. అదీ ముప్పయి ఏళ్ళ పై చిలుకే, ఇదీ ముప్పయి పై చిలుకే.

...	:	7 రూ.
...	:	75 రూ.
...	:	1000 రూ.

రచనలు, ...
ఎడిటర్ ...

చరిత్రపుటల్లో....

1968 మే - రెక్కలు విప్పిన రెవెల్యూషన్. ఈ శతాబ్దం తొలి విప్లవం

విప్లవాల ఉయ్యాల ఫ్రాన్స్. తొలి విప్లవం ఫ్రాన్స్‌లోనే వచ్చింది. 1789లో వచ్చిన ఫ్రెంచి విప్లవంలో ఆధునిక చరిత్ర గొప్ప ఊపు అందుకొంది. మానవ చరిత్రలో తొలి సోషలిస్టు విప్లవం పారిస్ కమ్యూన్ (1871 మార్చి 18 - మే 22). అది అతి తక్కువ కాలమే కావచ్చు. శ్రామికవర్గ రాజ్యాధికారాన్ని చేపట్టింది. వంట మనుషులు, గని మనుషులు, ప్రెస్‌లో పనిచేసే వాళ్ళు అట్టా అతి సాదాసీదా వర్గమే రాజ్యం చేసింది. సంపన్నుల, కులీనుల కుట్రలకు అది బలైపోయింది. 1940 నుండి 1958 దాకా ఫ్రాన్స్‌లో పాతిక ప్రభుత్వాలు మారాయి. 1958, మేలో జరిగిన అల్జీరియాలో ఫ్రెంచి సైనికుల తిరుగుబాటుతో ఫ్రాన్స్ సంక్షోభంలో పడింది. ఆర్మీ వర్సెస్ కమ్యూనిజం అనే మాట ముందు కొచ్చింది. విచిత్రంగా సైనిక నియంత చార్లెస్ డిగాల్ గద్దె ఎక్కాడు. అది జూన్ 1, 1958న జరిగింది. జార్జి పాంపిడో 1962లో ప్రధానమంత్రి అయ్యాడు. ఫ్రాన్స్ పరిణామాలు సామాజిక వ్యవస్థ మార్పుకి సాయుధ ఘర్షణ అనివార్యమని రుజువు చేశాయి. ఈ శతాబ్దంలో ఆరో దశకంలో ప్రపంచమంతటా చాలా మార్పులు వచ్చాయి. 1959లో జరిగిన క్యూబా విప్లవం వీటికి నాంది. ఇండియాలో 1967, మే 25న నక్సల్ బరీ పోరాటం ప్రారంభమైంది. 1968, మార్చి 22 నుండి మే 30 వరకు మరో ఫ్రెంచి విప్లవం జరిగింది. ఇదే "రెక్కలు విప్పిన రెవెల్యూషన్". అనాటికి పెట్టుబడిదారీ దేశాలకు ఫ్రాన్స్ ఓ నమూనా. పారిశ్రామికంగా ఫ్రాన్స్ బాగా పుంజుకుంది. పట్టణాలకు వలస ఎక్కువైంది. ఈ వాపు బలుపనే అందరూ అనుకొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఎంత పెరిగిందో అంత ఎక్కువగా, అన్ని రకాల ఆధిపత్యాలు విద్యారంగంలో తిష్టవేసుక కూర్చొన్నాయి. కాలం చెల్లిన పద్ధతులు బూజు పట్టిన విధానాలు, పనికి మాలిన పాఠ్యపుస్తకాలు, యూనివర్సిటీ పరాయీకరణకు గురయ్యాయి. అమానుష, అసమాన సామాజిక వ్యవస్థకు యూనివర్సిటీ ఒక నిర్మాణ రూపమై కూర్చొంది. విద్యార్థులు విసిగెత్తిపోయారు. ఏవగించుకొన్నారు. వ్యవస్థ పట్ల మొహమొత్తింది. పాత అంతా పరమరోత. పెద్దఎత్తున విద్యార్థులు కదిలారు. వీధుల్లో కొచ్చారు. బూర్జువా ఉపరితలాన్ని విధ్వంసం చేయడానికి రెవెల్యూషన్ రెక్కలు విప్పింది. బూర్జువా వ్యవస్థ ఊడలు దిగినాక ఉపరితలం మీద ఇలాగా ధ్వజ మెత్తడమనేది ఈ శతాబ్దిలో తొలి అనుభవం.

మహా విధ్వంసం మొదలైంది. డాక్టర్లు, లాయర్లు, పాత్రికేయులు, సినిమా నిర్మాతలు, కళాకారులు, గాయకులు, చిత్రకారులు, రచయితలు, సామాజిక శాస్త్రవేత్తలు, పురావస్తుశాఖ నిర్వాహకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ బుద్ధి జీవులు శ్రమ జీవులతో భుజం భుజం కలిపారు. అందుకు విద్యార్థులు చొరవ తీసుకొన్నారు. ఫ్యాక్టరీల కెళ్ళారు. కార్మికులతో కరచాలనం చేశారు. ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఫ్రాన్స్ స్తంభించిపోయింది.

అయితే దీక్ష కలిగిన రాజకీయ పార్టీ లేకపోయింది. సరైన నాయకత్వం లేకపోయింది. యిది విప్లవం కాదని కొందరు మార్క్సిస్టులు మడి కట్టుక కూర్చొన్నారు. కొన్ని 'కమ్యూనిస్టు పార్టీలు' వాటి కార్మిక సంఘాలు వెన్నుపోటు పొడిచాయి. అందుకే డిగాల్ పాంపిడోలు బతికి బట్ట కట్టగలిగారు. ఈ శతాబ్దంలో అమూల్య అవకాశాన్ని చేజార్చుకొంది. రాజుకున్న నిప్పు రవ్వని పసి కట్టాలి. విప్లవ పరిస్థితిని అర్థం చేసుకోవాలి. అందుకు విప్లవ ధార్మికత అవసరం. విప్లవ పార్టీ అవసరం. అ అవసరాన్ని నొక్కి చెప్పిందే 1968 మేలో జరిగిన ఫ్రెంచి విప్లవం "రెక్కలు విప్పిన రెవెల్యూషన్".

1908 మే 20 : ముజఫర్‌పూర్ బాంబు కేసు ప్రారంభం

చినబాబులు శ్రీకాకుళంలో వున్నారు
యింకాస్త వెనుక్కి వెళితే స్వాతంత్ర సంగ్రామంలో వున్నారు
కుదీరాం బోసులు ఎక్కడ లేరు
ఉరికొయ్యలు వూగటానికి వయసుతోపనేంటి అంటూ ...

1905 - 1911 సంవత్సరాల మధ్య భారతదేశంలో విప్లవ కార్యక్రమాలు తీవ్రరూపం దాల్చిన రోజులు. బెంగాలు, పంజాబ్‌లలో కల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి. బెంగాల్ విభజన ప్రతిఘటన పుట్టినే ఆగిపోలేదు. చేతులు ముడుచుకొని కూర్చొలేదు. "ప్రజలు ధిక్కరించి వ్యవహరిస్తే వారిని తుపాకులతో కాల్చివేయటం జరుగుతుంది. 1857 కంటె మరింత కఠినంగా వ్యవహరించాల్సి వుంటుంది." బ్రిటీష్ పత్రిక"పాయిర్"లో ప్రకటన. "భారతదేశం స్వతంత్ర్యాన్ని సాధించుక తీరుతుంది. భారతీయులెవరూ వెనుదీయరు." అంటూ ఆ బ్రిటీష్ పత్రిక ప్రకటనకు "హిందూ స్వరాజ్" పత్రిక జవాబు 'వందేమాతరం' ఊపు. సోదాలు, అరెస్టులు, జాతీయ కాంగ్రెస్‌లో మితవాదం మీద పెరుగుతున్న అసంతృప్తి. దేశం మొత్తంగా సాయుధమౌతున్న చరిత్ర గమనం. స్వాతంత్ర్యం ముందున్న కర్తవ్యం. ఆయుధం అవసరమైంది. అదే కొరత ఆ రోజు. అయినా తప్పదు. బాంబులు, రివాల్వర్లు, డైనమేట్లు, తూటాలు, యితర పేలుడు పదార్థాలు, అన్నిటి కన్నా మించి ఈ దేశం స్వేచ్ఛా కోసం, స్వాతంత్రం కోసం త్యాగం చేయటానికి కావాల్సింది ఓ హృదయం, ఓ జీవితం, ఓ యువ కిశోరం ... నగరం యిరుకు సందుల్లో, చీకటి గదుల్లో ఆయుధాల్ని తలకింద పెట్టుకొని కలలు. పోరాట కలలు, మండే యువ గుండెల కలలు, మరోవైపు తీవ్రమైన పోలీసు దాడులు. రహస్య జీవితానికి విప్లవకారుల్ని నెట్టిన పరిస్థితులు. ఫ్రెంచి విప్లవాన్ని నేపథ్యంగా ఛార్లెస్ డికెన్స్ తన "Tale of two eities" నవలలో అన్నట్టు "It was the best of times, it was worst of the times."

యిదేకాలంలో ఆలీపూర్ కుట్ర కేసు జరిగింది. 1908 ముజఫర్‌పూర్ బాంబుకేసు దేశాన్నంతా కుదిపేసింది.

1908 మార్చి 28న చీఫ్ ప్రెసిడెన్సి మెజిస్ట్రేట్ అయిన కింగ్సుఫర్డును డిస్ట్రిక్ సెషన్స్ జడ్జిగా ముజఫర్‌పూర్‌కు బదిలీ చేశారు. అతని రక్షణ కోసమే ఆ పని చేశారు. అప్పటి దాకా అతను కలకత్తాలో పని చేశాడు. అతని అంతం చూడాలనే ఆలోచన విప్లవకారుల కుంది. అందుకే అతన్ని వెంబడిస్తూనే వున్నారు. అతన్ని అంతం చేయడానికి కుదీరాంబోస్‌ను, దినేష్ చందర్‌రేని నియమించారు. వాళ్ళు ఒక ధర్మశాలలో గది అద్దెకు తీసుకొన్నారు. వాళ్ళు ఓ వారం రోజులు సమయం కోసం ఎదురు చూడాల్సివచ్చింది. కింగ్స్‌ఫర్డ్ కోర్టు వ్యవహారాల్లో తప్ప బయటకు రావటంలేదు. కోర్టు దగ్గర వీలౌతుందేమోనని పరిశీలించారు. అక్కడైతే అమాయకులు కూడా మరణించే అవకాశం వుంది. అందుకే కింగ్స్‌ఫర్డ్ యింటి ముందు స్థలాన్నే ఎంచుకొన్నారు. సాయంత్రం ఓ చెట్టు కింద వుండి తమ పని పూర్తి చేయాలనుకొన్నారు.

1908, ఏప్రిల్ 8 కింగ్స్‌ఫర్డ్, అతని భార్య క్లబ్ నుంచి యింటి కొస్తున్నారు. రాత్రి 8.30 గం॥ రెండు గుర్రపు బగ్గీలు కింగ్స్‌ఫర్డు ఇంటికి వస్తున్నాయి. ముందు వస్తున్న బగ్గీని కుదీరాం కింగ్స్‌ఫర్డ్‌ది అనుకొన్నాడు. బాంబు విసిరాడు. కాని అందులో కింగ్స్‌ఫర్డ్ లేదు. కెనడీ సతీమణి, ఆమె కుమార్తె వున్నారు. ఆ యిద్దరూ మరణించారు. బాంబు ప్రేలుడు నగరమంతా ప్రతిధ్వనించింది. ప్రేలుడు జరిగిన వెంటనే ఆ యిద్దరూ చెరో వారిపట్టారు. పోలీస్ రంగంలోకి దిగింది. నగరమంతా నిఘా వుంచారు.

కుదీరాం రైల్వే లైను వెంట పరుగుతీశాడు. అతడు కలకత్తా వెళ్ళాలి. బి అండ్ ఎన్.డబ్ల్యు. రైల్వేలోని వెయినీ స్టేషన్‌కు చేరుకొన్నాడు. అది ముజఫర్‌పూర్‌కు 20 మైళ్ళ దూరంలో వుంది. తినేందుకు తిండిలేదు. తాగేందుకు నీళ్ళు లేవు. అలసట. అక్కడ నుంచి కాస్త దూరంలో వున్న బజారు కెళ్ళాడు. అక్కడ మంచినీళ్ళ కోసం ఓ కొట్టు ముందు ఆగాడు. పట్టుపడ్డాడు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకొనివెళ్ళారు. ప్రశ్నించటం మొదలెట్టారు. మధ్యలో పారిపోయే ప్రయత్నం చేశాడు. రివాల్వార్ తీయటానికి ప్రయత్నించాడు. పోలీసులు గమనించారు. అతన్ని కదలకుండా చేశారు. అరెస్టు అయినప్పుడు అతని దగ్గర రెండు రివాల్వార్లు వున్నాయి. ఒకటి పూర్తిగా లోడ్ చేయబడి వుంది. 37 రౌండ్ల మందుగుండు వుంది. రైల్వే మ్యాప్, ముప్పయి రూపాయలు వున్నాయి. అతణ్ణి ముజఫర్‌పూర్ తీసుకొచ్చారు. జనం అతని కేసి ఆశ్చర్యంగా చూశారు. అతను నినాదాలు చేశాడు. ప్రతిగా జనం నినాదాలు చేశారు. అతన్ని జిల్లా మెజిస్ట్రేట్ ముందు వుంచారు. అతను స్టేట్‌మెంట్ ఇచ్చాడు. కింగ్స్‌ఫర్డ్ ప్రజాద్రోహి అని అన్నాడు. అతన్ని చంపటానికి పథకం వేశామని చెప్పాడు. అతన్ని అంతం చేయటం కోసం వేసిన పథకంలో పొరపాటున అమాయికులైన కెనడీ సతీమణి, ఆమె కూతురు మరణించినందుకు విచారాన్ని వ్యక్తం చేశాడు.

ముజఫర్ బాంబుకేసు 1908 మే న ప్రారంభమైంది. బోనులో నిలబడ్డ 18 ఏళ్ళ కుర్రాడు కుదీరాంబోస్‌ను చూసి ఇంత చిన్న వయసులో యింత సాహసం చేశాడాని ఆశ్చర్యపోయారు. అతని మొహంలో చిరునవ్వు చూశారు. అప్పుడే కాదు విచారణ కాలమంతా కుదీరాం బోసు ఆ చిరునవ్వుతోనే వున్నాడు. మే 25న అతన్ని సెషన్సుకు పంపారు. జూన్ 8 నుండి విచారణ ప్రారంభమైంది. జూన్ 13న కేసు విచారణ పూర్తయింది. మరణ శిక్ష విధించారు. జూలై 6న కేసు అప్పీలుకు వెళ్ళింది. క్రింది కోర్టులో ఇచ్చిన తీర్పును ఖాయపర్చారు.

కుదీరాంబోస్ మిడ్నపూర్‌లో పుట్టాడు. తల్లి లేదు. తండ్రి లేదు. ఉన్నది ఒకే ఒక అక్క. తన కన్నా చాలా పెద్దది. ఆమెకు చాలామంది పిల్లలు. రెండవ తరగతి చదివాడు. చదువు మాని స్వదేశీ ఉద్యమంలో చేరాడు. వీవింగ్ స్కూల్ చదివేప్పుడు మొదటిసారి అరెస్టు అయ్యాడు. చిన్న వయసని కోర్టు వదిలేసింది. స్వదేశీ ఉద్యమంలోనే తన పద్దెనిమిదో సంవత్సరం వచ్చేదాకా, ఉరిలో తల పెట్టేదాకా జీవించాడు. ప్రజా కంఠకుడు కింగ్స్‌ఫర్డ్‌ను చంపలేకపోయినందుకు, అమాయకులైన తల్లీ కూతుళ్ళు అతనికి బదులుగా మరణించి నందుకు చాలా బాధపడ్డాడు. చివరి రోజుల్లో మిడ్నపూర్ వెళ్ళి అక్కను చాడాలనివుందని తనని కలిసిన లాయర్‌తో అన్నాడు. అక్కను కలిసింది లేనిది తెలీదు. కింగ్స్‌ఫర్డ్ మరణించలేదు గానీ, భయంతో, దిగులుతో మంచంపట్టాడు. అతను జీవచ్ఛంగానే మిగిలాడు. కాని కుదీరాంబోసు విప్లవబాటలో అమరుడయ్యాడు.

1908, ఆగస్టు 11న కుదీరాంబోసును ఉరితీశారు.

మిడ్నపూర్ అతని పుట్టుకని, ముజఫర్‌పూర్ అతని అమరత్వాన్ని, రాసుకున్నాయి, దాచుకొన్నాయి. గానం చేశాయి.

1870 జూన్ 9 : చార్లెస్ డికెన్సు

ఇందులో.....

సంపాదకుని లేఖ
చరిత్ర పుటల్లో .....
సంపాదకీయం .....
ప్రత్యేక వ్యాసం....
చర్చ - వ్యాసం ....
కవిత..........
పాట..........
కథ..........
కథ..........
కథ..........
కథనం ....
నవల ....
అధ్యయనం ....
పుస్తక సమీక్ష ....
నేటి తరానికి నా ఉత్తరాలు ......
వివరం విశేషాలు
వ్యక్తిత్వం ....

సంపాదకీయం

దేశభక్తి

వి.వి

దేశభక్తి ఇవ్వాళ ఒక నిర్హేతుక సెంటిమెంటయి పోయింది. రాజుగారి దేవతా వస్త్రాలవలె అందరూ ఉన్నదని ప్రకటించుకుని ప్రదర్శించవలసిందే తప్ప, అంటే ఏమిటని ప్రశ్నించడానికి చర్చించడానికి వీలులేని ఒక మాయాజాలం వ్యాపించింది. ముఖ్యంగా గ్లోబలైజేషన్‌లో భాగంగా మార్కెట్‌పై ఆధిపత్యం గుత్తగొన్నట్లుగానే దేశభక్తి కలిగి వుండడాన్ని, ప్రశ్నించడాన్ని కొన్ని శక్తులు తమ గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నాయి.

ఇవ్వాళ ప్రపంచవ్యాప్తంగా మానవహక్కుల గురించి, ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడే అధికారం అమెరికాకే వుంది ! దేశంలో దేశభక్తి గురించి మాట్లాడే, పరీక్ష పెట్టే అధికారం, హక్కు 'సంఘ్ పరివార్' కే వున్నాయి ! ఇక్కడ ఎందుకు అనే ప్రశ్నకే తావులేదు. ఫాసిజం ప్రశ్నల్ని సహించదు.

కాని చారిత్రకంగా చూసినపుడు దేశభక్తి ఒక భావనగా, పరిరక్షించుకోవాల్సిన విలువగా వలస పాలన వల్ల, ఫాసిజం వల్లనే బలపడింది. అంటే సామ్రాజ్యవాద తొలిదశ, వికృత దశల్లో దేశాలు, జాతులు ఎన్నో ప్రాణాలు ఒడ్డి, ఎన్నో త్యాగాలు చేసి తమ దేశాలను కాపాడుకోవాల్సి వచ్చింది. తమ జాతుల సంస్కృతిని దక్కించుకోవాల్సి వచ్చింది.

మన దేశం విషయానికే వస్తే చెప్పన్నారు జాతుల, స్వతంత్ర రాజ్యాల భారత ఉపఖండంలో ఒక దేశభావన బ్రిటిష్ ఇండియాతోనే మొదలైంది. దాడులు, దురాక్రమణలు, పరాయిపాలనలు వేల ఏళ్ళుగా వున్నా దాస్యభావన వలస పాలనలోనే మన మూల్గులను తొలచడం ప్రారంభమైంది. ఒక బలమైన స్వాతంత్ర్యాకాంక్ష కూడా ఆ వలస పాలనను ధిక్కరించి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలతోనే ప్రారంభమైంది. కనుక ఇవ్వాళ హాకీ, క్రికెట్ మొదలు కార్గిల్ యుద్ధం దాకా పెంచి పోషిస్తున్న ఇండియా పాకిస్తాన్ విద్వేషాల్లో భారత స్వాతంత్ర్య పోరాటంలో తీవ్రమైన 'దేశభక్తి' భావనను రగిలించిన గద్దర్ పార్టీని, బ్రిటిష్‌వాళ్ళు టెర్రరిస్టు ఉద్యమాలుగా పిలిచిన ఉద్యమాలను భగత్‌సింగ్, అష్ఫాక ఆలీ వంటి దేశభక్తులను ఎట్లా అర్థం చేసుకోవాలి. పైన పేర్కొన్న అన్ని ఉద్యమాలకు పంజాబ్, యు.పి., బెంగాల్‌లు సారవంతమైన నేలలు. అవి సింధూ, గంగానదీ పరివాహక ప్రాంతాలు. మరి ఇవ్వాళ సింధూనది ఇండియాలో లేదు. (అసలు ఇండస్ వ్యాలీ నాగరికత అంటే హరప్పా మహంజోదారో నాగరికత అత్యంత ప్రాచీన భారతీయ నాగరికతకు పాదు అయిన సింధులోయ నాగరికత అక్కడ వికసించింది, దాని ఐదు ఉపనదుల్లో మూడు మాత్రమే ఇవ్వటి పంజాబ్‌లో ప్రవహిస్తున్నాయి. ఆనాటి ఉద్యమాలకు మీరట్, లక్నోలే కాదు. ఝాన్సీ, ఢిల్లీలే కాదు. లాహోర్, పెషావర్‌లు చిటగాంగ్ కొండలు కూడా స్థావరాలే. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామానికి పై నుంచి చూస్తే ఝాన్సీలక్ష్మీబాయి దత్తత, మూలాల నుంచి చూస్తే రైతాంగం (బ్రిటీష్‌వాడు మాత్రమే వాళ్ళను హిందూ ముస్లిం సిపాయిలుగా చూశాడు). అనంతృప్తి ఆందోళన కారణమయ్యాయి.

ఆ యుద్ధంలో ఝాన్సీరాణి మాత్రమే కాదు, తాంతియా టోపే, మకుటాయమానంగా బహదూర్ షా 'జీఫర్' బ్రిటీష్ సామ్రాజ్యవాద వ్యతిరేక దేశభక్తి ప్రతీకలయ్యారు. (మొగల్ సామ్రాజ్య పాలన గురించి ద్వేషం రంగరించి పోసే సంఘ పరివార్ ఈ చారిత్రక వాస్తవాన్ని - రంగూన్‌లో బందీయై జైల్లోనే మరణించిన ఆఖరి చక్రవర్తి దేశభక్తి గురించి ఔదార్యంతో స్మరించుకుంటుందా ?)

పాకిస్తాన్ ఏర్పడిన మర్నాటి నుంచి 'దేశభక్తి' కూడా విభజించబడింది. అప్పటిదాకా ఒలంపిక్స్‌లో స్వర్ణాలు గెలుచుకున్న ఇండియా హాకీ టీమ్ నిజానికి రెండు బలమైన హాకీ టీమ్‌లయ్యింది. అంటే ప్రపంచంలో విన్నర్స్, రన్నర్స్ కాగలిగే రెండు టీమ్ లయ్యాయి. (వాస్తవంలో ఈ విషయం కొంతా అటు అయినా, ఇటు అయినా పంజాబీయులదే నాయకత్వం - కార్గిల్ యుద్ధంతో సహా ఇదే వాస్తవం) కాని మన దేశభక్తి ఆ ఔదార్యాన్ని ప్రదర్శించలేకపోయింది. పాకిస్తాన్ హాకీ టీమ్ ఓడిపోవడమే ఇండియా హాకీ టీం గెలవడం కన్నా దేశభక్తులకు ఆకాంక్షించదగిన పరీక్ష అయింది. (ఇంక క్రికెట్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత ఆరోగ్యం) ఇక నెత్తురు పంచుకొని పుట్టినవాళ్ళపాలి పగలాంటిదా ? నా కన్ను పోయినందుకు కాదు ఎదుటి వాని రెండు కళ్ళూ పోయి నందుకు కలిగే సంతోషం లాంటిదా.

విషాదమేమంటే ఒక దేశంగా ఉమ్మడిగా బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొన్న మనం, మన దేశభక్తుల లేదా పొరుగు దేశ విద్వేషాల ప్రకటనకు పర్యాయపదంగా బ్రిటన్ మొదలు అమెరికా సామ్రాజ్యవాదం దాకా దాసోహమన్నాం. ఇవ్వాళ మనకు కనీసం ఏభైలలో, అరవైలలో వలె ఆసియా, ఆఫ్రికా దేశాల సంఘీభావం గురించి కాదు అమెరికా, జి-8 దేశాల మద్దతు గురించి గర్వంగా వున్నది. బిల్‌క్లింటన్, బిల్ గేట్సుల మెప్పుకావాలి మనకు.

నాజీ జర్మనీలు దండెత్తి వచ్చినప్పుడు ప్యారిస్‌లోని ప్రజలు తమ దేశంలోని కళాఖండాలను, సంస్కృతిని, భాషను కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నాన్ని హర్షించవచ్చును.

జపాన్ దురాక్రమణను ఎదుర్కొనే క్రమంలో చైనాలో జపాన్ వ్యతిరేక జాతీయ బూర్జువా వర్గ దేశభక్తిని చైనా ప్రజలు తమ పోరాటంలో భాగం చేసుకోవడాన్ని అర్థం చేసుకోవచ్చు..

ఇవ్వాళ ఎవ్వరి ప్రయోజనాల కోసం ఇండియా, పాకిస్తాన్ ప్రజల్లో రెండు దేశాల పాలకులు 'దేశభక్తి'ని రెచ్చగొడు తున్నట్లు ? పాకిస్తాన్‌లో ఈ పని జమాయితె ఇస్లామ్ వంటి ఫండమెంటలిస్టు పార్టీలు చేస్తున్నాయి. అక్కడున్నది ఇస్లామిక్ రాజ్యాంగం. కాని ఇండియాలోని సెక్యులర్ ప్రజాస్వామిక రాజ్యాంగంలో ఈ పని స్వయంగా ప్రభుత్వం చేస్తున్నది. అన్ని పార్లమెంటరీ పార్టీలు చేస్తున్నాయి. మినహాయింపులు ఏమైనా ఉన్నాయేమో తెలియదు గానీ పత్రికలన్నీ చేస్తున్నాయి. కాశ్మీర్‌లో అక్కడి ప్రజల ఆకాంక్షలు, అభీష్టాలు ఏమిటో తెలుసుకోకుండా ఆక్రమించి తిష్ట వేసుకొని కూర్చొని, ప్రజాస్వామ్యం పేరిట మిలటరీ రాజ్యాలో నియంతృత్వ రాజ్యాలో నెరపుతున్న ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు కాశ్మీర్‌లో చొరబాటుదారులు కాదు కానీ కాగితం మీద తప్ప కొండలపై గుర్తించడానికి సాధ్యం కాని వాస్తవాధీన రేఖను కార్గిల్ దగ్గర దాటిన వాళ్ళు పాకిస్తానీ చొరబాటు దారులవుతారు ! వాళ్ళు - మాదక ద్రవ్యాలు మొదలుకొని మారణాయుధాల వరకు దొంగ రవాణా చేస్తున్నవాళ్ళు కావచ్చు, మొజాహిదీన్‌లు కావచ్చు. బతుకుదెరువు కోసం వచ్చే చొరబాటుదార్లు కావచ్చు. ఎవరైనాసరే పదేళ్ళుగా అనుకూలమైన రుతువులో కొండలు దిగుతున్నవాళ్ళే. వందల సంఖ్యలో వాళ్ళే.

బి.జె.పి. ప్రభుత్వం పడిపోయి, ఆపద్ధర్మంగా అధికారంలో వుండి - మధ్యంతర ఎన్నికలే రాకపోతే ఇప్పుడు కొత్తగా చొరబాటుదార్ల సమస్యాలేదు. వాళ్ళను అదుపు చేయడానికి యుద్ధమనే పేరు అక్కర్లేదు. ఓట్ల కోసం 'దేశభక్తి' పెట్టుబడి అక్కర్లేదు. ప్రధాని లాహోర్ బస్సు ప్రయాణంతో సాధ్యమైన మైత్రి ఎవరో చొరబాటుదార్లు లద్దాక్‌లో ప్రవేశించడంతో యుద్ధానికి దారితీసే శత్రుత్వమవుతుందా ?

పోఖ్రాన్ అణు ప్రయోగం నాడు కూడా పాకిస్తాన్ కన్నా చైనా నుంచి రక్షణ గురించి మాట్లాడారు. ఏమైతేనేం మనమొక అణుశక్తి అని ఇటు మన శాంతి కాముకులైన ప్రజల్ని అటు పొరుగు వారిని ఒక అశాంతికి గురి చేశారు.

శక్తిశీలురుగా స్నేహాన్ని కోరుతున్నామని చొరవతో బస్సు ప్రయాణం చేసి నవాజ్ షరీఫ్‌ను నమ్మించారు.

అప్పుడు నిజంగా దేశంలో 'దేశభక్తు'లందరూ భారత - పాకిస్తాన్ స్నేహానుబంధం గురించి ముక్తకంఠంతో గానాలాపాన చేశారు. వాజ్‌పేయితో సహా కవిత్వాలు చదివారు. టాష్కెంట్ ఒప్పందం (లాల్‌బహదూర్ శాస్త్రి సంతకం చేసింది) సిమ్లా ఒప్పందం (ఇందిరాగాంధీ సంతకం చేసింది) లాహోర్ ఒప్పందం (వాజ్‌పేయి సంతకం చేసింది) ఇవన్నీ ఇరుదేశాల స్నేహాన్ని కోరే ఒప్పందాలు దేశభక్తులు వ్యతిరేకించ వలసినవా ? యుద్ధమొక్కటే దేశభక్తులు ఆహ్వానించదగిందా ? ఇదే అదను వాస్తవాధీన రేఖను దాటాలంటే అదే దేశభక్తి !

ఇరుగుపొరుగు దేశాలతో స్నేహం, శాంతి సుహృద్భావాలు, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సంబంధాలు అభిలషించడం దేశభక్తా ! యుద్ధం కోరుకోవడం దేశభక్తా ? దేశభక్తి దురాక్రమణ కాంక్ష కాక మేటిమ [illegible]

దేశమంతా అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టితే [illegible] అభ్యంతరం లేదు. పంజాబ్‌లోకి పెప్సీ రావచ్చు కానీ పాకిస్తాన్ [illegible] మారు బేరానికి, బతుకుదెరువుకు కూడా రాకూడదు. [illegible] కార్గిల్ కంపెనీ రావచ్చు. కానీ కార్గిల్‌లోకి పాకిస్తాన్ [illegible] రాకూడదు. మన పశ్చిమ సముద్ర తీరాన్ని 'ఎన్రాన్'కు [illegible] శివసేన పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన నిశానే - ఇంతియాజ్ [illegible] తప్ప దిలీప్‌కుమార్‌ను దేశభక్తునిగా గుర్తించదు.

బంగ్లాదేశ్ యుద్ధంలో ముక్తిఫౌజ్‌ను ప్రవేశపెట్టి పాకిస్తాన్‌ను [illegible] చీల్చిన భారత ప్రభుత్వం ఈ దేశస్తులకే ఈ దేశం [illegible] భక్తి వుండాలని కోరుకుంటున్నాదా ? ఏ దేశంలో ఆ దేశ ప్రజ [illegible] భక్తి వుండాలని కోరుకుంటున్నదా ? విశ్వహిందూ పరిషత్ [illegible] తే ప్రపంచమంతా హిందువులేననీ కనుక అందరికీ హిందూ దేశభక్తి వుండాలనే ఓంకాంర శంఖారావం చేస్తుంది. అంటే దేశభక్తి అంటే హిందూ ఫాసిజం అన్నమాట.

భారత ప్రభుత్వానికి అనుకూలమైనపుడు ఎల్.టి.టి.ఇ [illegible] తమిళనాడులో శిక్షణ ఇస్తుంది. రక్షణ ఇస్తుంది. కానపుడు శ్రీలంక ప్రభుత్వానికి మద్దతుగా తన సేవలను పంపిస్తుంది. (శాంతిసేన [illegible] ?) భారతసైన్యానికి మాత్రమే విముక్తి, శాంతి స్వభావా[illegible]

ఎన్నికల కోసం వచ్చి ఎన్నికల తేదీలు ప్రకటించడం [illegible] యుద్ధం ఎందుకోసం జరిగిందో ఒక్క ముక్కలో చంద్రబా[illegible] కడుపులో దాచుకోకుండా చెప్పేసాడు.

"ఇక్కడ మేము. అక్కడ వాజ్‌పేయి."

నిజమే అంతటా ప్రపంచబ్యాంకు ఆధిపత్యాన్ని, బహుళజాతి కంపెనీల చొరబాటును, అమెరికా సామ్రాజ్యవాద [illegible] నిలబెట్టడానికి ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రంలో సుస్థిర ప్రభుత్వా[illegible] యుద్ధం రెచ్చగొట్టే నిర్హేతుకమైన దేశభక్తి ఉన్మాద మొక్కటే [illegible] జిమ్మిక్కును ప్రశ్నించకుండా నోరు మాయించే మంత్రం

ఆ మంత్రదండాన్నే ఇవ్వాళ పాలకవర్గాలు ప్రయోగిస్తున్నా[illegible] దేశభక్తిని ప్రకటించుకునే విషయంలో అన్ని ఎన్నికల పార్టీలు పోటీ పడుతున్నాయి. కార్గిల్ ఎన్నికల అంశం అవుతుందని [illegible] - సోనియాలు ఇద్దరూ దాపరికం లేకుండానే చెప్పారు. మన[illegible] అడగాల్సివున్నది. దేశ ప్రజల వెన్నుముక మీద మధ్యం[illegible] ఎన్నికలే ఒక పెనుభారమైతే ఇంకా ఆ ఎన్నికల్లో గెలుపు కోస[illegible] తెచ్చిన యుద్ధం 'పులి మీద పుట్ర తప్ప' మరేమీకాదు.

'దున్నేవానికి భూమి' కోసం పోరాడుతున్న ప్రజలకన్నా [illegible] మీద ఈ దేశాన్ని తాకట్టు పెట్టే ఏ దళారికీ ప్రేమ [illegible] సామ్రాజ్యవాదాన్ని, బహుళజాతి కంపెనీలను, ప్రపంచబ్యాంకును [illegible] తరిమేసి వాటి పెట్టుబడులను, ఆస్తులను స్వాధీనం చేసు[illegible] అప్పులను రద్దు చేసి, స్వావలంబన నెలకొల్పే నూతన ప్రజాస్వామిక విప్లవమొక్కటే నిజమైన దేశభక్తి. 'నక్సలైట్లే దేశభక్తులు' అ[illegible] దాగిన ఆచరణ రహస్యమదే. అసత్యాన్ని ఆవిష్కరించుకు[illegible]

భాష: జాతుల సమస్య

సాధనా సక్సేనా

స్వేచ్ఛానువాదం
సి.పి.ఎస్. రావు

కొన్ని భాషలు ప్రామాణికమైనవని మిగిలినవి వెనుకబడినవి, మొరటువి లేక ప్రామాణిక భాష యొక్క అపభ్రంశ రూపాలని వర్గకరించడము పూర్తిగా రాజకీయ వర్గాల ఊహజనితమే కాని భాషాపరమైన వాస్తవం కాదు. లిపిలేని ముద్రిత సాహిత్యాన్ని అభివృద్ధి చేసుకోడానికి ప్రభుత్వ ప్రోత్సాహం లేని మండలికాలు కృశించిపోతాయి. జాతీయ సమైకత్యను భద్రపరచడం అనే కారణంతో భాష అంతస్థుల దొంతరను బలపరచే రంగాలలో విద్యా విధానం ఒకటి.

పౌలో ఫ్రెయిరి (Paulo Freire) చేసిన సేవలలో ముఖ్యమైనది విద్యను సంవాదంతో సమం చేయడం. అతడు రచించిన ప్రఖ్యాతి వహించిన గ్రంథం Pedagogy of the oppressed (పీడితులకు విద్య) లో ఇలా ఉంది. "సంవాదములేనిది భావాల మార్పిడి (కమ్యూనికేషన్) లేదు. భావాల మార్పిడి (కమ్యూనికేషన్) లేనిది నిజమైన విద్య లేదు" (Freire - 1980 - 81). అందులో అతడు ఇంకా ఇలా రాశాడు. "భావాల మార్పిడి (కమ్యూనికేషన్) జరగడానికి, ఉపాధ్యాయుడుగాని రాజకీయవేత్తగాని ప్రజల భాషకు వారి భావాలకు మధ్య ఏ ప్రత్యేక పరిస్థితులలో గతితార్కిక సంబంధం ఏర్పడిందో ఆ పరిస్థితులను అర్థం చేసుకోవాలి." ప్రజలు మాట్లాడే వివిధ భాషల ప్రస్తావన ప్రస్ఫుటంగా ఫ్రెయిరి చేయకపోయినప్పటికి బోధకుడికి, బోధితుడికి మధ్య సమాన హోదాల్లో రెండు విధాలుగా భావాల మార్పిడి జరగాలి అన్న విషయం అందులో సూచనప్రాయంగా ఉంది. (బోధకుడు పై స్థాయికి చెందినవాడు. బోధితుడు తక్కువ స్థాయికి చెందినవాడు అనే భేదము చూపే కమ్యూనికేషన్ సరిగా జరగదు). కాని ఉపాధ్యాయుడికి, విద్యార్థికి మధ్య ఒకే భాష మాధ్యమం లేనటువంటి పరిస్థితులలో, ముఖ్యంగా వయోజన, అనియత విద్యావిషయాలలో ఈ సూత్రాన్ని ఏ విధంగా మనం వర్తింప చేయగలము ? విద్యార్థి (N) విద్య నేర్చుకోవటానికి ముందు తన మాతృభాషను (రాత రూపంలో లేని ప్రామాణికం గాని) మొదట మరచిపోవాలి అనేది నేటి విద్యావ్యవస్థలో అందరూ ఆశించేది. మన విద్యా విధానంలో ఈ ప్రాథమికమైన అసమానతను, అలాగే మరికొన్ని సంబంధిత విషయాలను, జాతుల సమస్య సందర్భంలో ఈ వ్యాసంలో చర్చిస్తాను.

నా వ్యక్తిగత అనుభవాలతో ప్రారంభిస్తాను. నా మాతృభాష హిందీ. నేను ఆ భాషలో బాగా మాట్లాడగలను, భావవ్యక్తీకరణ చేయగలను. ఇతరుల భావాలను అర్థం చేసుకోగలను. అయినప్పటికి హిందీ మాట్లాడే ప్రాంతంలోని చాలామంది ప్రజలతో నేను చక్కగా వ్యవహరించలేను. మధ్యప్రదేశ్‌లో కూడా హిందీ భాష మాత్రమే ఉపయోగించి నెగ్గుకొనిరాలేను. బస్తరు దక్షిణ ప్రాంతంలో నివశించేవారితో మాట్లాడాలంటే ఆ ప్రాంతంలో మాట్లాడే తెలుగు తెలిసిన వారి సహాయం కావాలి. బస్తరు ప్రాంతంలో ప్రజలు మాట్లాడే భాష తెలుగు మరియు బస్తరులోని ఆదివాసి భాష అయిన గోండిల మిశ్రమమని తెలిసింది. బస్తరు ఛత్తీస్‌ఘర్‌లో భాగం కాబట్టి, ఉత్తర ప్రాంతంలో మాట్లాడే భాష ఛత్తీస్‌ఘరి. కాని అది కూడా బిలాస్‌పూరియా ప్రాంతంలో ఒక విధంగా న్యూ రామ్‌పురియా ప్రాంతంలో వేరొక విధంగా ఉంది. ఛత్తీస్‌ఘరి ప్రాంతం నుండి వలస వచ్చిన స్త్రీ కార్మికులతో మాట్లాడవలసి వచ్చినప్పుడు, రామ్‌పురియా జిల్లా స్త్రీలతో అతి కష్టం మీద మాట్లాడగలిగాను, కాని బిలాస్‌పూరియా జిల్లా స్త్రీలతో మాట్లాడడానికి నిర్వాహకుల సహాయం తీసుకోవలసి వచ్చింది. వారు మాట్లాడే భాష ఛత్తీస్‌ఘరి అయినప్పటికీ వేరుగా ఉంది.

మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో (హోషంగాబాద్ జిల్లాలో) కొంతకాలం గడపడం వల్ల నేను రాష్ట్రంలోని రెండు భాషలైన హిందీ, బుందేల్ ఖండ్ చక్కగా మాట్లాడగలనని గర్వపడేదాన్ని. కానీ బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని వేరొక జిల్లా తికంఘర్‌కు వెళ్ళినపుడు నా అభిప్రాయం తప్పు అని తెలిసింది. ఆ జిల్లాలోని ఒక గ్రామంలో దళిత మహిళలు త్రాగునీటి సమస్య గురించి, సర్పంచ్ అవినీతి గురించి నాకు వివరించారు. ఇంకొక గ్రామంలో ఒక హరిజన స్త్రీ ఆ గ్రామ ఉపసర్పంచ్ అక్షరాస్యతా జాతర సందర్భంగా తప్పెట వాయించిన దానికి ఆమె భర్తకు రావలసిన డబ్బులు ఇవ్వలేదని ఫిర్యాదు చేసింది. ఈ రెండు గ్రామాలలోని సామాజిక పరిస్థితులపై అవగాహన ఉన్నందున, వారు ఏమి చెపుతున్నారో తెలుసుకోగలిగాను. కానీ సూక్ష్మ వివరణలు అర్థం కాలేదు. బండా జిల్లాలో మాట్లాడే బుందేల్ భాష ఇంకొక రకము. హోషంగాబాద్ జిల్లాలోనే గిరిజనులు మాట్లాడే భాష గండి లేక కోరు. ఈ ప్రాంతంలో హిందీతో సంబంధం పూర్తిగా తెగిపోతుంది. ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో పఠనాశక్తిని (నైపుణ్యాన్ని) అంచనా వేయడానికి 1992లో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన భాషా శాస్త్రవేత్తల బృందం హోషంగాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాలను సందర్శించింది. వారు పాఠశాల విద్యార్థులలో పఠనా సామర్థ్యం చాలా తక్కువగా వుందని గమనించారు. హిందీ మాట్లాడే ప్రాంతంలో ఉన్నంత మాత్రం చేత 'కోరూ' మాట్లాడే పిల్లలకు హిందీ నేర్పడం ఆ పరిస్థితికి కారణమని వారు కనుగొన్నారు (ఏకలవ్య 1984 : 4).

హోషంగాబాద్ జిల్లాలో ప్రజలు రకరకాల భాషలు మాట్లాడుతారు. తూర్పున బుందేల్‌ఖండ్, గోండిల మిశ్రమము; పడమరలో నిమిది, గిరిజన ప్రాంతాలలోని ఆదివాసి ప్రజలు కోరు భాషలు మాట్లాడుతారు. దగ్గరలోని డెలాస్‌కు వెళ్ళాలంటే మాల్వి భాష తెలియాలి. కాని కొద్ది దూరంలో ఉన్న జబులా జిల్లాలోని గిరిజనులు 'భిలి' మరియు 'భిలాలి' భాషలు మాట్లాడుతారు.

ఏ వ్యక్తి అయిన ఒక ప్రాంతంలోని సామాన్య ప్రజలతో వ్యవహరించాలంటే ఈ సంక్లిష్టమైన జీవంతో కళకళలాడే రకరకాల భాషల పరిచయం కలిగి ఉండాలి. ఈ రకరకాల భాషలు ప్రజల నిరంతర పరిణామాన్ని సూచిస్తాయి. అవి ప్రజల

వివిధ రంగాల అభివృద్ధి చరిత్రను తమలో ఇముడ్చుకొంటాయి. ప్రజల మధ్య గల పరస్పర సంబంధం వల్ల వివిధ భాషలు సుసంపన్నం అయినప్పటికీ అవి వాటి ప్రత్యేకతలను నిలుపుకొంటున్నాయి. ప్రజల ప్రత్యేకతలను సూచించే అలాంటి ప్రతీకలకు ప్రభుత్వ చర్చావేదికలలో, కోర్టు వ్యవహారాలలో, అధికార ప్రవంగాలలో, ప్రభుత్వ పరిపాలనలో, విద్యారంగంలో, రాజకీయాలలో చోటులేదు. ఈ వాస్తవాన్ని గురించి మేం తెలుసుకొన్న విషయాలను ముఖ్యంగా విద్యపై దాని ప్రభావాన్ని మీతో పంచుకోవాలనుకొంటున్నాను.

ప్రజలతో ఎక్కడైనా సరే సంభాషించడంలో నేను అశక్తురాలననే భావనను తొలగించదల చాను. దానికి భిన్నంగా ఈ ఆశ్చర్యాన్ని గొలిపే భాష వైవిధ్యం నాలో అంతర్గతంగా దాగివున్న భాష గ్రహణ శక్తిని మేలు కొలిపింది. ఆ ఎరుక ఆనందాన్ని కలిగించింది. ఇన్ని రోజులు భాష నేర్చుకోవడ మంటే, భాషకు సంబంధించిన సరియైన పదాలు, వాక్య నిర్మాణాన్ని జీర్ణించు కోవడం అనే అభిప్రాయంలో ఉండేదాన్ని. అంతేగాక ప్రత్యేక శక్తియుక్తులు కలవారు మాత్రమే రెండు అంతకన్నా ఎక్కువ భాషలు నేర్చుకోగలరు అని అనుకొనే దాన్ని. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన భాషలు మాత్రమే నేర్చుకొనేందుకు తగినవని నియమిత పద్ధతిలో మాత్రమే భాషలు నేర్చుకోవడం వీలవుతుందనీ భ్రమలో, ఆ విధమైన విలువలున్న వ్యవస్థలో మనమందరము పెరిగాము. అలాగే వైవిధ్యంకల భాషా సముదాయంతో వ్యవహరిం చాలంటే ఒక అనుసంధాన భాష తప్పనిసరి అనే అభిప్రాయం కూడా ఉంది. అనుసంధాన భాష కావాలా, వద్దా అనే విషయాన్ని ప్రక్కకు పెడితే, అనుసంధాన భాష అనేది ఇతర భాష సమూహాలను జాతులను అణచి చేయడానికి వాటిని తన స్వాధీనంలో ఉంచుకోవడానికీ పనికి వచ్చింది. ఈ అభివ్యక్తం కాని అణచివేత విధానం చాలామార్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఘర్షణలకు కారణమైంది. దీనితో పాటు అధికార భాషకు యివ్వబడిన 'ఉన్నత' 'న్యాయబద్ధత' అనే భావన కూడా బాగా నాటుకొని పోయింది. ఉత్తమమైన సాంస్కృతిక చరిత్ర లేక భావ 'స్వచ్ఛత' ఆధారంగా అటువంటి ఉన్నత స్థాయి ఇవ్వడం న్యాయం అని నిరూపించబడింది. అధికార భాష అంటే అధిక సంఖ్యాకులు మాట్లాడే భాష అనే కల్పితమైన (Mythical) కారణాన్ని చూపి, అందువల్లనే అది లావాదేవీలకు (Communication)(వ్యవహారాలకు) సరియైన అనుసంధాన భాష అని చెప్పడం జరిగింది. 'స్వచ్ఛత కాని మాండలీకం'లో మాట్లాడడం సరికాదని, అది వెనుకబడినతనానికి సంకేతమని, అది 'పల్లెభాష' అని హీనమైన పదాలతో పిలువబడింది. ఇలా ఆలోచించడానికి మనం అలవాటు పడ్డాము.

మనలో చాలామందికి భాషలు నేర్చుకొనే అంతర్గతశక్తి ఉందని, స్వాభావికంగా మానవు లందరు బహుభాషలు మాట్లాడే గుణం కలవారని గత చాలా సంవత్సరాలుగా నేను నమ్ముతూ వచ్చాను. మానవుడు స్వాభావికంగా బహుభాషలు నేర్వగలడు అని ఒప్పుకొంటే భాష సమస్య ఎడల మన దృక్పథం పూర్తిగా మారుతుంది. సందర్భం తెలిస్తే కొత్త భాషను వింటున్నపుడు కూడా వినేవారు శ్రద్ధగా వింటారు. తెలిసిన పదాల అర్థాలను బట్టి తెలియనిదాని అర్థాలను ఊహిస్తారు. దుబాసీపై ఉదాసీనంగా ఆధారపడకుండా శరీరపు కదలికలు, సంకేతాల ద్వారా సంభాషణలను అర్థం చేసు కొనడానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి సృజనాత్మక వ్యాపారం ఒకే భాష మాట్లాడే వాతావరణంలో ఉండడానికి వీలులేదు. సందర్భం, సామాజిక పరిస్థితులు, విషయం తెలిసుంటే కొత్త భాషను వినడం మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తుంది. పిల్లలు, తోటి పిల్లలతో స్నేహం చేయడం ద్వారా, కలిసి ఆడుకోవడం ద్వారా, వేరే భాష మాట్లాడే పిల్లల జతలో ఉండడం ద్వారా అతి సహజంగా ఆ కొత్త భాషలు నేర్చుకొంటారని మనకు తెలుసు. భాష నేర్చుకొనేశక్తి పిల్లలకు ఎక్కువే. అంతేగాక వారికి జంకు లేకపోవడం, భాష యెడల దురభిప్రాయం (ఒక భాష మంచిది, మరొకటి తక్కువది అనే భావం) లేకపోవడం కూడా వారు భాషలు సులభంగా నేర్చుకోవడానికి కారణాలు. వారిలో ఉన్న ఈ మంచి గుణం, వారు పెరుగుతున్న క్రమంలో సమాజంలో బాగా పాతుకొని పోయిన భాషల పట్ల గల భావనలు తమలో జీర్ణించు కోవడం వల్ల, పెద్దయిన తరువాత ఈ దృక్పథం మారుతుంది. దేశాన్ని సమైక్యపరచుట, సంఘటిత పర్చుట అనే సాకు చూపి, వివిధ భాషలను సంలీనం చేసే రాజకీయాలు, మనకు ఒకటి లేక రెండు భాషలు మాత్రమే అవసరమని, మరీ మాట్లాడితే మూడు భాషలు (త్రి భాషా సూత్రం), అది కూడా ప్రభుత్వ గుర్తింపు పొందిన భాషలు అయి ఉండాలనే సిద్ధాంతాన్ని ప్రాచుర్యం కలిగిం చాయి. ఈ సైద్ధాంతికమైన తాకిడి మానవుని అతి విశిష్టమైన (బహు భాషలు నేర్చుకొనే) శక్తిని అణచివేసింది. ఈ మేధోపరమైన నష్టం (cogrilineloss) తీవ్రమైన ఆర్థిక, సామాజిక సమస్యలకు దారితీసింది.

మాండలికాలను ఒకే భాష క్రిందకు చేర్చడం అనే తప్పుడు అభిప్రాయంపై నిర్మితమైదే హిందీ ప్రాంతం (Hindi Belt) ఈ ఆలోచనా విధానం యొక్క ఫలితమే. ఎవరైనా సరే [illegible] పంజాబి, బంగ్లాను హిందీ [illegible] మాండలికాలుగా లేక హిందీ [illegible] మాండలీకంగా పేర్కొనలేరు కాని [illegible] హిందీ మాండలికంగా (అవి హిందీ భాష యొక్క వికృతరూపం అనే అర్థంలో) పిలుస్తారు [illegible] టువు ఇచ్చే అర్థాన్ని చూస్తే ఇది [illegible] ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు ప్రకారం [illegible] పదానికి అర్థం 1) ఒక ప్రాంతా[illegible] ప్రత్యేక భాషా రూపం. 2) [illegible] పదజాలము, ఉచ్చారణ, వ్యాకరణ[illegible] యొక్క తక్కువస్థాయికి చెంది [illegible] మాండలీకానికి తక్కువస్థాయి [illegible] ప్రకారం అది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన [illegible] ప్రామాణికం కానిది. ఈ నిర్వ[illegible] ఉంచుకొంటే, హిందీ భాషా ప్రాంతంలో వ్యవహారిక భాషలు (Spoke[illegible] languages) అధికారిక హిందీ భాషనుండి ఉ[illegible] చెప్పడానికి చారిత్రక లేక ఇతర[illegible] అలాకాక, మనం నేడు మాట్లాడే [illegible] వ్యవహారిక భాషల నుండి పరిణా[illegible] అనడము తార్కికమైనవాదం, [illegible] కూడా హిందీ, గుజరాతి, పంజాబి, [illegible] భాషలు స్వతంత్ర్య భాషలు[illegible] అవుతుంటే, బోజ్‌పురి, ఛత్తస్‌ఘరి [illegible] భాషలు "మాండలీకాలు" [illegible] పిలువబడుతున్నాయి అనేది కీల[illegible] ఉండి, ముద్రితమైన సాహిత[illegible] కావడానికి ప్రభుత్వ సహాయం [illegible] చిన భాషలు ప్రామాణిక భాషలు[illegible] అలాంటి ప్రభుత్వ సహాయం అం[illegible] భాషలు కృశించిపోయాయి. లిపి భాషాభివృద్ధికి [illegible] పడినప్పటికి, లిపిని భాషతో సమం చేయడ[illegible] లిపి భాషకు వెలుపల ఉన్న సాం[illegible]తిక అం[illegible] ఈ విషయాన్ని బలపరచేందుకు, సు[illegible] వాస్తవాన్ని వివరించింది. ఆమె [illegible] భాష అనుకోవడము శుద్ధ త[illegible] [illegible]00 సంవత్సరాల క్రితం మాత్రమే క[illegible] మొట్టమొదటి అక్షరమాల [illegible] లేక పాలస్తీనా నగరాలలో 3000 సంవత్సరాల [illegible] అభివృద్ధి అయింది. భాష అంతకు [illegible] నుండి ఉంది. (క్రి[illegible] 199[illegible])

కొన్ని భాషలు ప్రామాణికమై[illegible] అప్రామాణికము అనగా ప్రామాణిక [illegible] వెనుకబడిన, మొదలు తక్కువ [illegible] లేక వికృత రూపాలైన భాషలుగా [illegible]

రాజకీయ పరమైన ఊహాజనితమైన విభజన తప్ప భాషాపరమైన వాస్తవంకాదు. అన్ని భాషలు, అవి లిపి ఉన్నవి కాని, లిపి లేనివి కాని, వాటి వాటికి సంబంధించిన వాక్య నిర్మాణం కలిగి ఉంటాయి. ఆవిధంగా అన్ని భాషలు సమానమే. ఏ భాషను కాని ఏదైనా లిపి ఉపయోగించి రాయవచ్చు. (లేక కొన్ని సంజ్ఞలు గుర్తుల సహాయంతో రాయవచ్చు). కనుక మాండలికాలని పిలువబడే భాషలు కూడా అభివృద్ధి చెందినవే. పైన పేర్కొన్న రిపోర్టు ప్రకారం:

"పాఠశాలలోని ఉపాధ్యాయుడు, సామాన్యంగా విద్యార్థికి తెలిసిన అప్రామాణికమైన భాష, ప్రామాణిక భాష కంటే స్వతహాగా తక్కువనే అభిప్రాయానికి కట్టుబడి ఉంటాడు. పాఠశాలకు వచ్చే పిల్లవాడికి 'మాండలీకం' మాత్రమే తెలుస్తుందని, 'భాష'ను వాడికి నేర్పవలసి ఉంటుందని సామాన్యంగా అనుకొంటారు. అన్ని రంగాలలో ప్రామాణికత కావాలి అనే నాయకులు, ఈ అభిప్రాయాన్ని ప్రచారం చేశారు. కాని భాషశాస్త్ర దృక్కోణం నుండి చూస్తేదీని కంటే సత్యదూరం మరొకటి లేదు. అన్ని భాషా రూపాలు (Varietier) (మాండలికాలు) కూడా పద్ధతి ప్రకారం (Sptematic) ఉంటాయని, అవి ఒకదానితో మరొకటి శబ్దాలలో మాటలలో, (పదజాలంలో) వాక్య నిర్మాణం నియమితం రీతిలో భేదిస్తాయని, తమ విద్యార్థులు మాట్లాడే భాష ప్రామాణిక భాష దృక్పథంలో చూచినపుడు మాత్రమే దాని కంటే వేరుగా (Deniant) కనిపిస్తుంది కాని, స్వతహాగా దాని కంత అది తప్పు రూపం కాదు అని ఆ ఉపాధ్యాయులు అర్థం చేసుకోరు. ఒక భాషా రూపం ప్రామాణికంగా పరిగణించబడడానికి కారణం అందులోని అంతర్గతంగా ఉన్న విశిష్టతకాదు, సామాజిక పరిస్థితులు మాత్రమే. (ఏకలవ్య 1984 : 6)

కనుక భాషల క్రమానుగల శ్రేణిని ఏర్పరచడానికి కారణమైన సామాజిక, రాజకీయ, చారిత్రక అంశాలను అర్థం చేసుకోవాలంటే, మనం భాష ప్రపంచం వెలుపల వెతకవలసి ఉంటుంది.

భాష వైవిధ్యం: 8వ అధికరణము (షెడ్యూల్)

భారతదేశాన్ని బహు భాషలు మాట్లాడే ప్రజలున్న దేశంగా పరిగణిస్తారు. మనందరం మనదేశంలోని భాష వైవిధ్యం గురించి, అలాగే ఈవైవిధ్యాన్ని తగ్గించడానికి జరిగిన రాజ్యాంగ బద్ధమైన విధానాల గురించి తెలుసుకోవాలి.

1961 జనాభా లెక్కలు, 1,652 మాతృ భాషలను నమోదు చేశాయి. వీటిలో 200 భాషలను 10,000 లేక అంతకంటే ఎక్కువ మంది మాట్లాడేవారు. ఈ 1,652 భాషలలో 1/4వ వంతు గిరిజన భాషలు. సాంతలి, గోండి, ఖాసిలాంటి గిరిజన భాషలను ప్రధాన భాషలుగా పేర్కొనవచ్చు. (క్రిష్ణ 1991 : 11)

ఐతే 1971 జనాభా లెక్కల ప్రకారం మాతృభాషల సంఖ్య 221కి తగ్గింది. 1981 జనాభా లెక్కల ప్రకారం ఆ సంఖ్య 106కు తగ్గించబడింది. ఈగణాంక వివరాలలోని మార్పులు అగమ్య గోచరంగా ఉన్నాయి. 1971 జనాభా లెక్కల తరువాత 10,000 కన్న తక్కువ ప్రజలు మాట్లాడే భాషలను నమోదు చేయరాదు అని, జనాభా లెక్కల కమిషనర్‌కు సలహా ఇవ్వడం జరిగింది. (కృష్ణమూర్తి, గుప్త, అబ్బి మరియు అగర్వాల్ 1995 : 15) సుమి కృష్ణమూర్తి ఈ విషయాన్ని ఇలా వివరించారు. 1981 నాటి జనాభా గణాంక వివరాలు 1988లో ప్రకటించబడినాయి. అస్సాం తప్ప దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిర్వహించిన ఈ గణాంక సేకరణలో, ప్రధాన భాషలను మాతృభాష ఆధారంగా కాక, ఇంట్లో వ్యక్తులు మాట్లాడే భాష ఆధారంగా గుర్తించారు. ఈ పద్ధతి అవలంబించబడం వల్ల మరియు వివిధ భాషలను ఒక ప్రాబల్యము కల (Dominant) భాష క్రింద చేర్చడం ద్వారా 106 భాషలను గుర్తించడం జరిగింది. కాని 48 భాషలను హిందీ క్రింద చూపించి, (వాటికి హిందీతో సంబంధముందని) భాషల సంఖ్యను తగ్గించడం, కళ్ళెదుట ఉన్న భాష వైవిధ్యాన్ని పట్టించుకోకపోవడమే అవుతుంది.

ఆవిధంగా గణాంక వివరాలను మార్పు చేయుట వలన, వాస్తవం ఎంతగా వక్రీకరింపబడిందో మనం పరిగణలోనికి తీసుకోవాలి. దేశంలోని భాషా వైవిధ్యంలో ఎలాంటి మార్పు రానప్పటికి, అల్పసంఖ్యాక ప్రజలు, వారి భాషలు, బలవంతుల ఆధిపత్యానికి తలవంచవలసి వస్తుంది, ఇది రెండు రకాలుగా జరగవచ్చు.

1. అదే పనిగా ప్రణాళిక ప్రకారంగా కాని, 2. స్వాభావికంగా జరిగే అభివృద్ధిలో భాగంగా కాని జరగవచ్చు. మొదటి విధానంలో అయితే ఉద్దేశపూర్వకంగా వైవిధ్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం జరుగుతుంది. పైన వివరించిన విధంగా 1981 నాటి జనాభా లెక్కల సేకరణ ఇందుకు అతి చక్కని ఉదాహరణ. 1961 జనాభా లెక్కలు వైవిధ్యాన్ని చివరి దాకా నమోదు చేస్తూ, ప్రజలు మాట్లాడే 1651 భాషలను నమోదు చేసింది. కాని 1981 సం॥ జనాభా లెక్కలు ఈ భాషలలో కొన్నింటివే నమోదు చేసింది. హిందీ మాట్లాడే ప్రజలు 1961 సం॥ జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో 30.37 శాతం ఉండేవారు. 1971 సం॥లో వారి సంఖ్య కొద్దిగా తగ్గి 29.67 శాతానికి వచ్చింది. కాని తరువాతి దశాబ్దంలో అది దగ్గర సంబంధం గల భాషలను ఒక చోటు చేర్చడం ద్వారా అతివేగంగా పెరిగింది. 1981 సం॥ హిందీ భాష మాట్లాడే వారి సంఖ్య 39.94 శాతానికి పెరిగింది. 1961లో 1 కోటి 50 లక్షల ఒరియా భాష మాట్లాడే వారుంటే రెండు దశాబ్దాల తరువాత వారి సంఖ్య ద్విగుణీకృతమై 3 కోట్లకు చేరింది. అదే రాష్ట్రంలో గిరిజన భాష అయిన "ఖరియా" భాష మాట్లాడే వారి సంఖ్య 1.4 లక్షల నుండి (1961) 44,000కు (1971) తగ్గింది. అలాగే "భాయ్‌జి" భాష మాట్లాడే వారి సంఖ్య 91,000 (1961) నుండి 49,000కు (1971) తగ్గింది. (క్రిష్ణ 1991 : 29, 34)

8వ రాజ్యాంగ అధికరణంలో వాస్తవమైన భాష వైవిధ్యం చూపబడలేదు. అది 14 భాషలను మాత్రమే పేర్కొంది. అవి అస్సామీ, బంగ్లా, గుజరాతి, హిందీ, కాశ్మీరి, కన్నడ, మరాఠీ, మలయాళం, ఒరియా, పంజాబి, తమిళం, తెలుగు, ఉర్దూ మరియు సంస్కృతం.

1967లో సింధి, 1980 దశకం చివరన నేపాలీ, కొంకణి, మణిపురి కూడా కలపడం ద్వారా 8వ అధికరణంలోని భాషల సంఖ్య 18 అయ్యింది. 1950లో దేవనాగరిలిపిలో ఉన్న హిందీ అధికారభాష స్థానాన్ని అలంకరించింది. ఆవిధంగా అది కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య వ్యవహారాలకు ముఖ్య అనుసంధానభాష అయింది. పరిపాలన అవసరాలకు 8వ అధికరణంలో పేర్కొనబడిన ఏ భాషనైనా వాడవచ్చు అని తెలుపబడింది. ఇంగ్లీషు అందులో పేర్కొనబడకపోయినా, అది హిందీతో పాటు అధికార భాషగా 1965 వరకు 15 ఏండ్లపాటు ఉంటుంది అని తెలుపబడింది. చివరి తేదీ తరువాత నిరవధికంగా పొడిగించడం జరిగింది. ఇతర భాషలలోని, మరియు సంస్కృతంలోని పదాలను (elements) తనలో కలపడం ద్వారా జాతీయ అధికారం భాషగా హిందీని అభివృద్ధి చేయాలి. అది జాతీయ భాష చేయవలసిన కార్యకలాపాలన్ని నెరవేరుస్తుంది. (గుప్త, అబ్బి, అగర్వాల్ 1995 : 2)

ఈవిధంగా వందల కొద్ది భాషలు కల మనదేశంలో 18 అధికార భాషలు మాత్రమే ఉన్నాయి. మరియు ఒక జాతీయ భాష (హిందీ) ఇంగ్లీషు భాషతో ఇంచుమించు సమాన హోదా కలిగి ఉంది. ఇంకా కొన్ని వాస్తవాలు ఇలా ఉన్నాయి :

1. కొద్దిమందికి మాత్రమే మాతృభాష అయిన సంస్కృతం 8వ అధికరణంలో చేర్చబడింది.
2. సాంథాలి (36 లక్షలు), భిలి (12.5 లక్షలు)

లమ్మి (12 లక్షలు) మొదలగు గిరిజన భాషలు అందులో చేర్చబడలేదు. కాని కాశ్మీరి (24 లక్షలు), సింధి (12 లక్షలు) రాజ్యాంగ వివాహితమైన గుర్తింపు పొందినాయి. 1981 జనాభా గణాంక వివరాలు)

3. 1981 జనాభా లెక్కలు హిందీ మాట్లాడే వారి సంఖ్య 26 కోట్లగా పేర్కొంది. ఇందులో చాలా ఇతర భాషలు, గిరిజన భాషలతో సహా, చేర్చబడినాయి. అందువల్ల ఈ 26 కోట్ల మంది అధికార భాషను మాట్లాడుతున్నారనే అభిప్రాయం కలిగిస్తోంది. ఆవిధంగా ఆ ప్రాంతమంతా హిందీ ప్రాంతమనే భ్రమను కలిగిస్తుంది. 1981 జనాభా [illegible]ల ప్రకారం 90 శాతం ప్రజలు 8వ అధికరణంలో పేర్కొనబడిన ఏదైనా ఒక భాషను మాట్లాడు తారని మనం భావించవలసి వస్తుంది. కాని అది వాస్తవం కాదు. (గుప్త, అబ్బి, అగర్వాల్ 1995 : 5)

8వ అధికరణం, భాషల కొత్త క్రమానుగత శ్రేణిని ఏర్పరచింది. అందులో పేర్కొనబడక పోయినా ఇంగ్లీషుకు అన్నిటికంటే ఉన్నతమైన హోదా ఇవ్వబడింది. దాని తరువాత స్థానంలో ఉన్న హిందీకి, మిగిలిన 17 భాషలకు అంతర్గత సాన్నిహిత్యమైంది. ఒక్కొక్క భాషకు ఒక్కొక్క రాష్ట్రం లేక ప్రదేశం లేక అధికారిక ప్రాంతం కేటాయించబడినాయి. మిగిలిన భాషలను 8వ అధికరణంలో స్థానం పొందని భాషలుగా పేర్కొనవచ్చు. మిగిలిన భాషలలో కొన్నింటికి సాహిత్య అకాడమీ లాంటి సంస్థల ప్రోత్సహం ఉంది. సాహిత్య అకాడమి ఇంగ్లీషుతో సహా 21 భాషలను గుర్తించింది. మరికొన్ని భాషలు ప్రాథమిక పాఠశాలలో, మాధ్యమిక పాఠశాలలో బోధనా భాషలుగా ఉన్నాయి (గుప్త, అబ్బి, అగర్వాల్ 1995 : 6)

భాషలను సంలీనం చేయుట (idealogy of assimulation) అనే భావం 8వ అధికరణం అంతా వ్యాపించింది. రాజ్యాంగ నిర్మాణ సభ చర్చలను, అధికార భాష సంఘ నివేదికలను పరిశీలిస్తే ఈ 8వ అధికరణంలో అంతర్లీనంగా ఉన్న రాజకీయాలు అర్థమవుతాయి. ఒక భాషను 8వ అధికరణంలో చేర్చడానికి గాని చేర్చకపోవడానికి గాని జనాభాపరమైన సాంస్కృతికపరమైన భాషాపరమైన ప్రమాణం అవలంబించినట్లు కనబడదు. ఉదాహరణకు బాగా అభివృద్ధి చెందిన సాహిత్య సాంప్రదాయాలు ఎక్కువ సంఖ్యలో ఆ భాష మాట్లాడే ప్రజలు కల భాషలకు అందులో స్థానంలేదు. భాష సిద్ధాంతం సందిగ్ధమైనందున, 8వ అధికరణలో ఒక భాషను చేర్చడం అనేది ఆ భాష మాట్లాడే ప్రజలు రాజకీయశక్తులను ఎంత వరకు ప్రభావితం చేశారు అన్నదానిపై ఆధార పడింది. రాజ్యాంగ నిర్ణయ సభ చర్చలలో మంచి ప్రాధ్యలము లభించిన భాషలు, మరియు చాలా భాషలకు మాతృభాష అని భావించ బడుతున్న సంస్కృతం అందులో (8వ అధికరణం) ప్రవేశం పొందాయి. మిగిలిన భాషలు బయటనే ఉండి పోయాయి. (గుప్త, అబ్బి, అగర్వాల్ 1955 : 3)

1956లో 8వ అధికరణంలో పేర్కొన్న భాషల ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగింది. ఇందులో జరిగిన ఒక పొరపాటు ఏమంటే, 8వ అధికరణంలో పేర్కొనబడిన, రాష్ట్రంలో అందరూ మాట్లాడే కాశ్మీరి భాషకు బదులు ఉర్దూ భాషను కాశ్మీరుకు రాష్ట్ర భాషగా చేయుట (నిర్ణయించుట). 8వ అధికరణంలో వివిధ భాషల ఉనికిని గురించి పట్టించుకోదు. కొన్నింటికి అధికారం ఇవ్వడం వల్ల, ఇతర భాషలు బలహీనమవ్వడం లేక ప్రక్కకు తోసి వేయబడడం జరిగింది. పర్యావసానంగా 8వ అధికరణంలోని భాషలు ప్రామాణిక భాషలుగా గుర్తింపు, గౌరవం, హోదా పొందాయి. మిగిలిన భాషలు, 'మాండలికాలు', అల్ప సంఖ్యాకుల భాషలు, గిరిజనుల భాషలు అనే పేర్లతో పిలువబడుతూ కృశించిపోయాయి. భారతదేశంలో అత్యాధిక సంఖ్యలో ఉన్న మాతృభాషలను కాదని, విద్యారంగం, నాయవ్యవస్థ, పరిపాలనా రంగం, ప్రముఖ వ్యాపారరంగాలు, జాతీయ ప్రసారవ్యవస్థ, మీడియాలే కాక ప్రైవేట్ సంస్థలు కూడా 8వ అధికరణంలో పేర్కొనబడిన భాషలనే వాడుతున్నాయి. వింత ఏమంటే 8వ అధికరణంలో పేర్కొనబడకపోయిన, విదేశీ భాష అయిన ఇంగ్లీషు అన్నిటికంటే ఎక్కువ గౌరవప్రదమైన స్థానం పొందింది. "కనుక (భాషల వంధార) స్పష్టంగా, ఉద్దేశింపబడిన, లేక వాస్తవమైన సమానతత్వం లేనేలేదు" (గుప్త, అబ్బి, అగర్వాల్ 1995 :4)

భాష, విద్య - ఇవి సమాజంలో పైకి పోవడానికి తోడ్పతాయి అనేది మిధ్య :

భిన్న సంస్కృతుల, భిన్న బాషల భారత సమాజాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, జాతీయ అధికార భాషను ప్రజలపై బలవంతంగా రుద్దడం ద్వారా పాలకులు భిన్న జాతులను ప్రక్క ప్రక్కనే ఉంచడానికి బదులు ఒకేజాతిలో మిగిలిన వాటిని అంతర్లీనం కావడాన్ని ఎన్నుకొన్నారు. దీన్ని సాధించడానికి అల్పసంఖ్యాక భాష సమూహాలను అణచివేయుట, ఆ ప్రజల ఆశలను, ఆశయాలను బల ప్రయోగం, దౌర్జన్యకర పద్ధతుల నుపయో గించి త్రొక్కిపెట్టడం అవసరమైంది. స్వాతంత్ర్యా నంతర కాలంలో భాష, సాంస్కృతిక, రాజకీయ స్వాతంత్ర్యాలకు పోరాటాలు జరిగాయి. కాని అవి ప్రభుత్వంచే నిర్ధాక్షిణ్యంగా అణ[illegible]

మెజారిటీ ప్రజల భావాలను [illegible] ప్రజలపై రుద్దడానికి ఇం[illegible] పూరితమైన, శాంతియుతంగా క[illegible] ఉన్నాయి. వీటికి విశాల భౌగోళి[illegible] న్యాయబద్ధత వుంది. వీటిలో వి[illegible] ఈ ముఖ్యమైన రంగంలో చా[illegible] విధానాల ద్వారా భాషల క్రమా[illegible] కలిగించవచ్చు. అధికార భాష[illegible] దాన్ని న్యాయబద్ధంగా చే[illegible] ఇతరులపై రుద్దడంలో విద్య చా[illegible] వహిస్తుందని ఫ్రెంచి సా[illegible] పియరిబోర్డియో అంటాడు "[illegible] పాఠశాల ఉపాధ్యాయుడు) ప్ర[illegible] పని మూలంగా, ప్రతి భావాని [illegible] ఆవేశాన్ని (emotion) వ్యక్తం చే[illegible] భాషవైపు భావాన్ని చూపుతాడు. [illegible] మాట్లాడే పిల్లలను వివిధ మాండలికాలు [illegible] పిల్లలను ఒకే రకమైన (emo[illegible]) [illegible] భాషను వినేలా చేయడం వల్ల వా[illegible] ఎడల ఒకేరకంగా ప్రతిస్పంది[illegible] ఆవిధంగా అతడు ఒకే జాతీయ [illegible] కలిగిస్తున్నాడు. 19వ శతాబ్దంలో [illegible] విద్యా విధానం, ప్రజల భా[illegible] తగ్గించడానికి వాటిని విశిష్టేతర [illegible] వ్యాకరణ విరుద్ధమైనవని [illegible] తొలగించి, వాటి స్థానంలో అ[illegible] ఉంచడానికి సహాయపడిం[illegible] ముఖ్యంగా విద్యా విధానానికి [illegible] అంతకంటే ముఖ్యంగా విద్యావిధా[illegible] ఉపాధి అవకాశాలకు మధ్య ఉన్న గతితా[illegible] మాండలికాల ప్రాముఖ్యతను త[illegible] కీలకమైన పాత్రను నిర్వహించిం[illegible] చెప్పాలంటే వ్యక్తుల సామాజిక లేక ప్రా[illegible] బేధాలను విస్మరించి (పట్టించుకో[illegible] (అధికారికంగా నైనా) దేశానికం[illegible] ఒక రకమైన విద్యార్హతలు నిర్ణయిం[illegible], [illegible] ఉద్యోగ అవకాశాల ఏకీకరణ ([illegible]) (ప్రభుత్వ పరిపాలన, అభివృద్ధి సిం[illegible] కలుపుకొని), ఈ రెండు మాండలి[illegible] ప్రా[illegible] తను తగ్గించడానికి కారణమయి[illegible], [illegible] భాషల మధ్య హెచ్చు తగ్గులను [illegible] (బోర్డియెూ 1991 : 49) మన ప[illegible] అనుగుణంగా ఈ విధానాన్ని అర్థం చేసు[illegible] వీలుగా రెండు ఉదాహరణలనిస[illegible]

భోపాల్‌లో జరిగిన ప్రాథమిక పాఠశాల రిసోర్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భాషబోధన అంశంపై చర్చ జరిగింది. పాఠశాల విద్యను ఆనందమయం, అర్థవంతం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ చర్చను ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసింది. సంవత్సరాల తరబడి విద్యాబోధన జరుగుతున్నా, దేశవ్యాప్తంగా చూస్తే, విద్యార్థులలో చదవడం రాయడానికి సంబంధించిన నైపుణ్యం చాలా అధమస్థాయిలో ఉంది. అక్షరాస్యతా శాతం చాలా తక్కువగా ఉన్నందువల్ల. విద్యావిధానం సమర్ధవంతంగా లేకపోవడం వల్ల (Ineflection) నిరాక్షరాస్యత రోజు రోజుకు పెరుగుతుండటం వల్ల, సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ఇప్పట్లో సాధ్యంకాదు. దీనికి ముఖ్య కారణం, విద్యార్థులు పాఠశాలకు వెళ్ళగానే అంతకుముందు నేర్చుకొన్న భాష నైపుణ్యాన్ని మరచిపోయి, తన వాతావరణానికి (పరిస్థితులకు) సరిపోని సరికొత్త భాష (భాషరీతి) నేర్చుకోవలసివస్తుంది. ఈ పొరపాటును (లోపాన్ని) గ్రహించడం వల్లనే, ప్రాథమిక విద్య మాతృభాష లోనే జరగాలి అనే సూత్రాన్ని నొక్కి చెప్పడం జరుగుతుంది. కాని సమస్య అంతా ఈ సూత్రాన్ని అమలు పరచడంలో ఉంది. అభ్యుదయ భావాలు గల, సున్నిత మనస్కులు కూడా (Sensitive people) మాతృభాషలకే విద్య పరిమితమైతే, ప్రజలు, దేశం ప్రగతి పథంలో పయనించలేవు అని నమ్ముతారు. ఈ సమస్యను మనం చక్కగా అర్థం చేసుకోవాలంటే, ఏకీకరణ, సంలీనం అనే భావాలను, ప్రజలపై వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవాలి. అలా అర్థం చేసుకోకుండా ప్రాంతీయ స్వేచ్ఛా గురించి, అవగాహన సంపాదించడం కష్టం. అలాగే బహుళ జాతుల భావన, భాషాపరమైన గుర్తింపు నిలుపుకొనుట అనేవి కూడా అర్థం కావు.

భోపాల్‌లో జరిగిన రిసోర్స్ టీచర్ల సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పిల్లలకు మాతృభాషలో విద్యాబోధన చేస్తే (మధ్యప్రదేశ్ విషయంలో గిరిజన భాషలేక హిందీ భాష మాండలికంగా పరిగణించబడిన భాష) ప్రామాణిక భాషను వారు ఎట్లా నేర్చుకొంటారు అని ప్రశ్నించారు. ప్రధాన భాషను నేర్పడానికి అవకాశం కల్పించకపోతే పాఠశాల విద్య నభ్యసించినప్పటికీ వారు వెనుకబడి ఉంటారు అనేది వారి అభిప్రాయం. ప్రాంతీయ భాషలో విద్యాబోధన అప్పుడే వారిని ఒకడుగు వెనక్కి తీసుకెళ్ళిందని వారిని ప్రధాన స్రవంతి (Main tream) లోనికి ఎలా తీసుకొని రావాలి అనేది ముఖ్యమైన సమస్యగా మారిందని వారు తెలిపారు. చదువు నేర్చుకోవడం మాతృభాషలో మొదలు కావాలి అని వారు నమ్మలేదు. వారి భయాన్ని తొలగించుటకు గాను, ఉన్నతస్థాయిలోని అధికారులు (Resource Persons) చక్కటి సూచన చేశారు.' "సమాన అర్థాలు కల పదకోశాన్ని, బ్రిడ్జి భాషను తయారు చేస్తున్నాము" అని చెప్పారు. అది విని ఉపాధ్యాయులు తాత్కాలిక ఉపశమనం పొందినట్లు కనిపించారు.

పిల్లలు 'విదేశీ' (తాము మాట్లాడే భాష కాని భాష) భాషలో బోధించిన విషయాలు నేర్చుకోరని, ప్రామాణిక భాషలో పిల్లలతో మాట్లాడడం వీలుకాదని నిరూపించబడింది. కాని రాజకీయ కారణాలు మాతృభాషలు బలపడడాన్ని అంగీకరించవు. సమస్యను పూర్తిగా చర్చించకుండానే పరిష్కారం కనుగొనడం జరుగుతుంది. ఈ సమావేశంలో, పదకోశాన్ని, బ్రిడ్జి భాషను పరిష్కారంగా సూచించారు. పదకోశాలు తయారు చేయుట, బ్రిడ్జి భాషను రూపొందించుట, వాటికంతకవే చెడ్డవికావు. కాని, ఈ సందర్భంలో పిల్లలను ప్రధానభాషను నేర్చుకొనేలా చేయడము, వారిని భాషల క్రమానుగత ప్రాముఖ్యతను తెలుసుకొనేలా చేయడము. ముఖ్య ఉద్దేశ్యము. కనుక, ఈ పరిష్కారాన్ని లోతుగా పరిశీలించాలి. సమస్యను అర్థం చేసుకోకుండా, దాని సామాజిక, రాజకీయ పునాదులు తెలుసుకోకుండా, సూచించిన పరిష్కరంలో పరికరాలు (tools) జిమ్మిక్కులుగా మారే ప్రమాదముంది. రిసోర్స్ టీచర్లతో క్లిష్టమైన భాష సమస్యను చర్చించే మంచి అవకాశాన్ని జార విడించుకొన్నట్లయ్యింది. మరి అది అమాయకత్వం వల్లనా ? లేక రాజకీయ ఇచ్ఛలేనందు వల్లనా ?

జాతీయ సాక్షరతా మిషన్ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన సాక్షరతా ఉద్యమం కూడా ప్రజల భాషకు సంబంధించినంత వరకు, ఇదే దోషుల చేత పీడింపబడుతుంది. ప్రజలకు అధికార మివ్వడం (Empowerment of people) అనేది దీని దీర్ఘకాలిక ఉద్దేశం. ఆ ఉద్దేశ్యాన్ని ఈవిధంగా వివరించడం జరిగింది. అక్షరాస్యత ఉద్దేశ్యం ప్రజలు ప్రభుత్వానికి తమ విన్నపాలను సక్రమంగా తెలియచేయుట, అలాగే ప్రభుత్వ ఉత్తర్వులను, ప్రచారాన్ని అర్థం చేసుకోగలుగుట, కనుక 'అధికారం పొందడం' (empowerment) అనేది ప్రజలు ప్రభుత్వాధికార భాషను నేర్చుకొన్నపుడు మాత్రమే వీలవుతుంది. సాక్షరతా ఉద్యమంలో పాలుపంచుకుంటున్న ప్రభుత్వపక్షం, స్వచ్ఛంద సేవాసంస్థలు, రెండు కూడా మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తే దేశంలోని విచ్ఛిన్నకరశక్తులకు ప్రోత్సాహమిచ్చినట్లవుతుంది అనే భయాన్ని వ్యక్తపరుస్తున్నాయి. బోధనా పరమైన (Pedagogical) కారణాలు బలంగా ఉన్నప్పటికి, విద్యాబోధన ప్రారంభంలో మాత్రమే మాతృభాష ఉపయోగపడుతుందని, చివరి ఆశయం మాత్రం అధికార భాషలో పట్టు సాధించడము అని అనుకొంటున్నారు.

ఇక్కడ ఇంకో భయం కూడా ఉండవచ్చు. మౌఖిక (లిపిలేని) (Spoken) భాషలను ప్రోత్సహిస్తే ఆ భాషలు మాట్లాడే వారి నుండి వారి సాహిత్యాన్ని ముద్రించాలని, పుస్తకాలు ప్రచురించాలని డిమాండ్లు వస్తాయి. దీని వల్ల (ప్రచురణ) ఆ రచయితలకు, ఆ భాషలకు, గౌరవం, మర్యాద లభిస్తాయి. ఈ సందర్భంలో ఆఫ్రికా రచయిత గుగీవాధియాంగో మాటలు విందాము." వ్యక్తుల మనః ప్రవృత్తిని అధీనంలో పెటుకోనిదే, ఆర్థికమైన రాజకీయమైన నియంత్రణ సంపూర్ణ కాదు. ప్రజల సంస్కృతిని అదుపులో పెట్టడము అంటే, వారు తమను నిర్వచించుకొనే పరికరాలను (భాషను) అదుపులో పెట్టడము అని అర్థము. అతను ఇంకా ఇలా రాస్తాడు.'' కమ్యూనికేషన్ సాధనంగా భాష, సంస్కృతి ఈ రెండు ఒక దాన్నొకటి సృష్టిస్తాయి. కమ్యూనికేషన్ సంస్కృతిని వృద్ధి పరుస్తుంది, సంస్కృతి కమ్యూనికేషన్ సాధనం. భాషలు సంస్కృతి వాహకాలు. అలాగే సంస్కృతి, మౌలిక, లిఖిత సాహిత్యం ద్వారా ఒక సమాజం యొక్క జీవిత విలువలు (వేటి ద్వారా మనం మన ఉనికిని, ప్రపంచంలో మనస్థానాన్ని మనం తెలుసు కొంటామో) ప్రతిబింబిస్తుంది. ప్రజలు తమ సంస్కృతిని, రాజకీయాలను, సమాజంలో సంపద ఉత్పత్తి విధానాన్ని ఎలా చూస్తారు. అలాగే సర్వ ప్రకృతి ఎడల, ఇతర ప్రజల ఎడల వారి దృక్పథం ఎలా ఉంటుంది అనేది వారు తమను తాము ఎలా దర్శించుకొంటారు. (Perceive) అనే దాని చేత ప్రభావితమవుతుంది. కనుక ప్రత్యేకమైన రూపం, గుణం, ప్రత్యేకమైన చరిత్ర ప్రపంచంలో ప్రత్యేక సంబంధం కల ఒక సమాజానికి చెందిన మనకు భాషలు అత్యవసరమైనవి. మన నుండి విడిపోనివి. (గుగివాదియాంగో : Decolonising the mind).

విద్యావేత్తలు, అన్ని భాషలలో పుస్తకాలు ప్రచురించడం కష్టం కనుక అది ఆచరణ యోగ్యం కాదు అని అంటారు. దీనికి బదులుగా మనం, అనుబంధ పాఠ్యాంశాలు, అమాటకు వస్తే ఏదైనా సరే ప్రచురణలు, ఒకే చోటు నుండి ఎందుకు ప్రచురించబడాలి ? (ప్రచురణ కార్యక్రమం ఎందుకు కేంద్రీకృతం చేయాలి) అని ఎదురు ప్రశ్న

వేయవచ్చు. ఎందుకు చాలామంది రచయితలను, ముద్రాపకులను ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనివ్వరాదు?

విద్యావిషయంలోని మరొక విషయం ప్రజల ఆశలు ఆశయాలకు సంబంధించింది. పిల్లలు 'మాట్లాడే భాషను' (Spoken language) ఉపయోగిస్తే తల్లిదండ్రులు అయిష్టతను ప్రకటిస్తారని ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. పాఠశాల విద్య తమ పిల్లలకు సమాజంలో పైకి పోవడానికి అవకాశం కలిగిస్తుంది. అనే ఆశతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపిస్తారు. తాము ఒక పూట పస్తు ఉండి, తమ పిల్లలు చదువుకొని బాగుపడతారని పాఠశాలకు పంపామని ఛత్తస్‌ఘర్ నుండి వలస వచ్చిన స్త్రీ కార్మికులు అన్నారు. మరో వైపు పట్టణాల నుండి పల్లెల వరకు ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు గిరాకీ వుంది. విద్యావ్యవస్థ కల్పించిన ఈ ఆశ, అధికార భాష నిలదొక్కుకోవడానికి, ఇంకా ఇంగ్లీషు బలం పుంచుకోవడానికి కారణమైంది. చాలా మందికి సమాజంలో ఉన్నత దశకు చేరుకోవడం సుదూర కలగా ఉంటుందనేది వేరే విషయం. ఈ పరిస్థితి ప్రజల భాషలు బలపడేలా చేయడానికి గల ఆవశ్యకతను నొక్కి చెపుతుంది.

పైన పేర్కొన్నట్లు పాఠశాలలో ఉపయోగించే వాచకాలు, ఉపవాచకాలు ముద్రించడం బాగా కేంద్రీకృతమైన వ్యవహారం. ఫలితంగా వనరులు భాషల క్రమానుగత శ్రేణి (Language hierarchy) ని బలపరచడానికి ఉపయోగపడుతున్నాయి. ప్రజల భాషలను ప్రోత్సహిస్తే ఆ భాషలలో బోధనా పరికరాలకు గిరాకీ పెరుగుతుంది. ఇది పాఠ్యాంశాలను మార్చి వేయడం మాత్రమే గాక ఆ భాషలకు గౌరవాన్ని కలిగిస్తుంది. అధికారంలో ఉన్న వారికిది మంచి మార్పు కాదు. అందువల్ల ప్రజల భాషలకు లిపి లేదు అని అవి వెనకబడినాయని, వాటిలో సాహిత్యం లేదు. కనుక అవి సమావేశాలలో చర్చలకు పనికిరావనే భ్రమను కొనసాగిస్తారు.

సామాజిక పరిస్థితుల ప్రస్తుతమున్న విలువల, మరియు ఆలోచన విధానంచే ప్రభావితమైనందు వల్ల మాతృభాషలో విద్యాబోధన ఎడల ఉపాధ్యాయులు అయిష్టతను చూపుతూ, బలవంతంగా ఆ కార్యక్రమాన్ని అమలుపరచ ప్రయత్నిస్తారు. వారిని పిల్లలతో మాతృభాషలో మాట్లాడమని కోరితే, వారితో చక్కగా సంభాషించడానికి ఆ భాషను మొదటతాము (ఉపాధ్యాయుడు) నేర్చుకోవలసిన అవసరం లేదు అనే అభిప్రాయం కల్పించబడింది. ఈ విధంగా విద్యా విధానం మరల అధికార భాష ప్రాభల్యాన్ని నిలుపుటకు సాధనంగా ఉపయోగపడుతుంది. ఇది (విద్యావిధానం) కొన్ని భాషలు మరికొన్నిటి కంటే గొప్పవి అనే భావనను బలోపేతం చేయడం అనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంది.

ప్రాంతీయ భాషల ఎడల తక్కువ చూపు, వ్యతిరేకత, ఆ భాషలు మాట్లాడే ప్రజలలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. కొత్త విధానం అవలంబించి ఆ ఆగ్రహాన్ని (అయిష్టతను) సృజనాత్మకంగా వినియోగించుకోవచ్చు. పిల్లలు రోజూ మాట్లాడే మాటలను వ్రాయడం, మౌలిక సాహిత్యాన్ని, చరిత్రను గ్రంథస్థం చేయడం విస్మయంతో కూడిన ఆనందాన్ని కలిగిస్తుంది. ప్రజలు తమ మనసుకు తోచిన ప్రతి విషయాన్ని రాయడానికి ప్రయత్నిస్తే, భాష ఉపయోగంలో ప్రయోగాలు మొదలై భాషను సంపన్నం అవుతుంది. ఈ విధంగా నేర్చుకొన్న అక్షరాస్యత, అధికారికంగా నేర్చుకొన్న దాని కంటే భిన్నంగా ఉంటుంది.

సరిగా ప్రశ్నిస్తే సామాన్య ప్రజలు సరైన ఆలోచనా ప్రక్రియను ప్రదర్శిస్తారు. ప్రభుత్వంతో లావాదేవీలు జరపడానికి అధికార భాష కావాలని వారంటారు. అది లేకుంటే వారు అక్షరాస్యులుగా పరిగణించబడరు. వారి మాటలు ప్రభుత్వం వినదు. కాని ప్రామాణిక భాష ఎటువంటి పరిస్థితులలో కూడా తమ మౌలిక (Spoken) భాష స్థానాన్ని ఆక్రమిస్తుందని అనుకోరు. ఆ రెండు భాషల మధ్య వారు చూపించే తేడా స్పష్టం. ప్రభుత్వంతో మాట్లాడేందుకు ప్రభుత్వ భాష కావాలి. అంతేకాని తమ భాషను వదులుకొని అధికార భాషను మాత్రమే నేర్చుకోరు. ఈ విధానం రెండు అంతకంటే ఎక్కువ భాషలు నేర్పవలసిన ఆవశ్యకతను వివరిస్తుంది.

జాతీయతను నిర్వచించడానికి, ఒక జాతికి ఒకే భాష అనే సిద్ధాంతం సరైనది కాదని నేనంటాను. నేడు పరిగణింపబడుతున్న 'జాతి' భావన రాష్ట్రాల పరిధిలో నిర్వచించాలనేది స్థూలభావన. ఈ విధమైన స్థూలమైన ప్రమాణాలను అన్వయించడం మైనారిటీ ప్రజల సాంస్కృతిక స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుంది. సూక్ష్మరీతిలో చూచినపుడు కనిపించే భాషా వైవిధ్యం, వివిధ సంస్కృతులు ఒక దానితో మరొకటి కలిసిపోవుట అనేది పై స్థూల భావనతో వైరుధ్యం కలిగివుంటాయి. కనుక జాతుల ఉద్యమాలు ఆయా దేశాలలోని మైనారిటీలను తప్పక అణచివేసే ప్రమాదముంది. స్వాతంత్ర్యానికి ముందున్న ఆధిపత్యపు విధానాలు స్వాతంత్ర్యం తరువాత కొత్త పరిశ్రమలలో ఈ విధంగా ప్రతిఫలిస్తాయి.

ప్రస్తుతమున్న అనేక భాషలతో కూడిన వైవిధ్యంతో సర్దుకొని పోవాలంటే [illegible] ఆలోచన అవసరము. ఆ వైవిధ్యా[illegible] ఎక్కువ భాగస్వామ్యము [illegible] రచయితలు, ఉపాధ్యాయుల, [illegible] వైవిధ్యము. వివిధ భాషలు మ[illegible] స్వేచ్ఛతో కూడి యినుమడి[illegible] అధికమవుతాయి. చాలా మం[illegible] కరుమనుగవుతాయనే భావనే[illegible] అని భాషలను భద్రపరచాలని [illegible] వస్తు ప్రదర్శనశాల అధికారి [illegible] యిష్టం లేదు. భాషల పుట్టుక [illegible] ప్రజా జీవితం, సంస్కృతితో పరిపూర్ణమైన [illegible] వుంది. సాంస్కృతిక అభివృద్ధి [illegible] భాష - సాంస్కృతిక సమూహాలు తమ [illegible] వ్యక్తపరచకుండా నిశ్శబ్దంగా ఉం[illegible] మెజారిటీ సంస్కృతిక [illegible] బలగాలు, అభివృద్ధి, ప్రధాన [illegible] అనే ముసుగులో ఈ [illegible] సంస్కృతులను అణచివేయడా[illegible] బడుతాయి. ఇలాంటి విచ్ఛిన్న[illegible] (Tendency) ఎలా ఎదుర్కోవాలి [illegible] మార్చాలి ? అణచివేతకు వ్యతి[illegible] దేరిన జాతుల ఉద్యమాలే వైరుధ్యా[illegible] చేసుకొని దాన్ని పరిష్కరించే పద్ధ[illegible] చాలి. ప్రజలు మధ్య బహు భాష[illegible] (Discourse) స్వాభావికమైనద[illegible] దాని ప్రభావం, పర్యావసా[illegible] కూడా పరిగణనలోనికి తీసుకొని, దాన్ని [illegible] ప్రోత్సహించవలసివస్తుంది. నా [illegible] ఇది అత్యవసరమైన కనీస షరత.

References:

1. Bourdiell Pierre (1991) L[illegible] and symbolic paves Polity Pr[illegible]
2. Ekalavya (1984) : Teachi[illegible] Hind[illegible] the Schools of Madhya Pra[illegible] ground paper.
3. Freire Paulo (1980) : Pe[illegible] of the oppressed, continnum Pr[illegible]
4. Gupta R.S., Avanti Abb[illegible] Agarwal (eds) (1995) : La[illegible] the State : perspectives on the E[illegible] ule. Creative Books New [illegible]
5. Krishna, Sumi (1991) : Ind[illegible] guages. Allowed Publishe[illegible]

E.P.W. సౌజన్యంతో

లలిత ఖండిత శరీర భాగాలు వేస్తున్న ప్రశ్నలు

వి. గోపాల్

తెలంగాణ కళా సమితి నాయకురాలు, ప్రజా గాయని బెల్లి లలిత హత్య మన సామాజిక జీవనం ఎంత పుచ్చిపోయిందో, ఎంత భయానక అమానుష స్థితికి చేరిందో ఖండిత శరీర భాగాలతో వేనోళ్ళ చాటుతున్నది. మన మధ్య మానవ మృగాలు అమాయకత్వం నటిస్తూ ధైర్యంగా తిరగడం మాత్రమే కాదు. ఆ మృగాలను అదుపు చేయవలసిన రాజ్యాంగ యంత్రమే బహిరంగంగా వారిని ప్రోత్సహించడం రక్షించడం కనబరచి ఏ చీకట్లకీ ప్రస్థానం అని ప్రశ్నిస్తున్నది. ఇంత దుర్మార్గమైన, కిరాతకమైన హత్య అయినా మీలో స్పందన రేపకపోతే, ఇక ఎంత దుర్మార్గమైన సాగించ వచ్చునని ఏలిన వారి ప్రయోగశాల ఫలితాలు చూపుతున్నది.

బెల్లి లలిత అదృశ్యమైనది మే 26న. ఆమె ఖండిత శరీర భాగాలు దొరకడం మొదల యింది. వారం తర్వాత పూర్తిగా పదమూడు రోజుల తర్వాత గాని ఆ శరీర భాగాలు ఆమెవేనని నిర్ధారణ కాలేదు. ఈ లోగా హంత కులు బహిరంగంగా తిరుగుతూ, పత్రికా సమావేశం కూడా ఏర్పాటు చేసి తమ అమాయ కత్వం నటించారు. విచారణను, ప్రజాందోళనను తప్పుదారి పట్టించడానికి ఫోర్జరీ ఉత్తరం సృష్టించారు. వాళ్ళే హంతకులని భువనగిరి ఊరంతా కోడయి కూస్తున్నా, లలిత సోదరుడు మొదటి నుంచీ ఆరోపిస్తున్నా, వాళ్ళను కనీసం అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం కూడా జరగలేదు. ఈ లోగా లలిత అభిమానించే రాజకీయ విశ్వాసాలున్న వాళ్ళు మాత్రమే గాక కాంగ్రెస్‌తో సహా ఎన్నో రాజకీయ పక్షాలు (అధికార పక్షం తప్ప అన్ని రాజకీయ పక్షాలు) ఈ హత్యను ఖండించాయి. ఒకవేళ దొరికిన శరీర భాగాలు లలితవి కాకపోయినా, మరో మహిళవయినా విచారణ జరిపి ఆ మహిళ ఎవరో తేల్చవలసిన బాధ్యత పోలీసులదేనని ప్రతి ఒక్కరూ అన్నారు.

చివరికి కుట్రంతా బయటపడి హంతకులలో కనీసం ఇద్దరినయినా బలి పశువులను చేసి బయట పెట్టక తప్పదనుకున్న తర్వాత హంతకుల ప్రకటన వెలువడింది.

ఈ మొత్తం ఉదంతంలో పరిశీలించ వలసిన అంశాలు నాలుగయిదు ఉన్నాయి. ఆ అంశాలు మన సామాజిక జీవితంలో హింసకు, విలువల పతనానికి ఏలిన వారే ఎట్లా పురికొల్పు తున్నారో తేటతెల్లం చేస్తాయి.

మొట్టమొదటిది, హంతకుల పట్ల సాద రంగా, ఔదార్యంతో ప్రకటించడం పోలీసులు ఏ చట్ట ప్రకారం సాగిస్తున్నారనేది. చిన్న దొంగతనం జరిగినా, ఫిర్యాదు నమోదైనా నింది తులను - వాళ్ళు పేద వాళ్ళయితే వెంటనే లాకప్‌లో వేసి రోజుల తరబడి చిత్రహింసలు పెట్టి నేరాలు ఒప్పించే పోలీసులు ఇప్పటికి రెండు హత్య కేసులలో నిందితులైన ఈ కిరాయి హంతకులను ఇంత స్వేచ్ఛగా, బలాదూరుగా భువనగిరి వీధుల్లో ఎట్లా తిరగనిచ్చారు ? చాలా చిన్న చిన్న నేరాలలో నిందితుల బెయిల్ దరఖాస్తులకు కూడా అడ్డం పడుతూ, ఆ నిందితులు నిజంగా నేరం చేసి ఉంటే, శిక్షపడితే అనుభవించే శిక్షా కాలానికి ఎన్నో రెట్ల సమయం జైళ్ళలో గడపడానికి కారణమవుతున్న పోలీసులు ఈ హంతకుల బెయిళ్ళు మంజూరు కావడానికి ఎట్లా సాయపడ్డారు ? హంతకులు వాళ్ళేనని భువనగిరిలో గుసగుసలు సాగుతున్నప్పుడు అను మానం మీద విచారణ కూడా జరపకుండా, పత్రికా సమావేశాలు కూడా జరపడానికి ఎవరు వాళ్ళను ప్రోత్సహించారు ?

హంతకులు నిర్భీతిగా తిరగడం పోలీసుల సాయం లేకుండా జరిగే పనికాదు. మరీ ముఖ్యంగా ఈ రాష్ట్రంలో విప్లవకారులను చంపి వచ్చిన హంతకులను తమ మధ్య పెట్టుకుని సమావేశాలు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయల బహుమతులు ప్రకటించిన చరిత్ర ఉంది. చట్ట ప్రకారం ఏ హత్యయినా భారత శిక్షా స్మృతి 302 కింద విచారణ జరగవలసిందే. కాని ఈ రాష్ట్రంలో కొన్ని హత్యలకు భారత శిక్షా స్మృతి వర్తించదని ఏలిన వారు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఎన్నోసార్లు ప్రకటించారు. లలిత హంతకుల నిర్భీతి ఈనేపథ్యం నుంచి వచ్చిందే.

రెండు, లలిత హత్యను ఖండించి, హోంమంత్రి రాజీనామాను డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తూ ముఖ్యమంత్రి ఒక గమనించదగిన మాట అన్నారు. “తీవ్రవాది అని కూడా చూడకుండా పోయి అట్లా ప్రకటన ఇవ్వడమేనా ? ఎక్కడికి పోతున్నాం మనం ?”

ఔను, ఎక్కడికి పోతున్నాం మనం ? తీవ్ర వాదులయితే వారి పట్ల ఎటువంటి అన్యాయం జరిగినా ఫర్వాలేదనే దగ్గరికి. వారిని అతి కిరాత కంగా హత్య చేసినా ఖండించగూడదనే దగ్గరికి; రాజకీయ విశ్వాసాలేవయినా ఒక మానవ ప్రాణి ఇంత దుర్మార్గంగా, జంతువులా వధించ బడితే మనిషిలా స్పందించగూడదనే దగ్గరికి, ఒక నిస్సహాయ స్త్రీ, ఒక కళాకారిణి హత్యకు గురయితే ఆందోళన పడవనవసరం లేదనే దగ్గరికి.

నిజానికి లలిత తీవ్రవాది అవునా ? కాదా ? అనే చర్చ కూడా అవసరం లేదు. దొరికిన శరీర భాగాలు లలితవి అవునా ? కాదా ? అనే సందేహం (అప్పటికి ఉండిన సందేహం) కూడా తీర్చుకోనక్కరలేదు. స్వర్ణాంధ్ర ప్రదేశ్‌లో ఒక పట్టణంలో, అదీ రాజధానికి వంద కిలోమీటర్ల లోపు పట్టణంలో, అదీ హోంమంత్రి నియోజక వర్గంలో బావుల్లో నుంచి అత్యంత జుగుప్సా కరంగా, భయానకంగా ఒక మహిళ శరీర భాగాలు దొరుకుతుంటే వివరణ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ప్రభుత్వం మరిచి పోయినట్టుంది. నిజానికి ప్రపంచబ్యాంకు ఆదేశాలకు లోబడి ప్రభుత్వం బాధ్యతలు, ఖర్చులు తగ్గించు కోవాలన్నప్పుడు కూడా సంక్షేమ బాధ్యతలు,

[illegible] యాలు తప్పించుకున్నారు గాని 'శాంతిభద్రతలు' మాత్రం పూర్తిగా తమ బాధ్యతే అన్నారు ఆ లెక్క ప్రకారమయినా భువనగిరి బావుల్లో దొరికిన శరీర భాగాలను వివరించడం ప్రభుత్వ బాధ్యత కాదా?

మూడు. మరణించిన వ్యక్తి మీద, హతురాలి మీద అన్యాయమైన నిందలు మోపడం, ఆ నిందలను ప్రోత్సహించడం ఎంత నీచమైన సంస్కృతితో ఏలినవారు, ఆలోచనాపరులు గుర్తించాలి. ఎవరయినా బతికి ఉన్న వ్యక్తి మీద ఆరోపణలు చేస్తే వారిని వారు సమర్థించుకుంటారు, వాదిస్తారు. కాని చనిపోయిన వ్యక్తి మీద, వాదించి తనను తాను సమర్థించుకునే అవకాశం లేని వ్యక్తి మీద దారుణమైన నిందలు వేయడం ఆ నిందలు వేసే వారి క్రౌర్య మానసిక స్థితిని తెలియజేస్తుంది. వారిని ప్రోత్సహించేవారు. ఎంత ఆడంబరమైన అధికార పీఠాల మీద కూచున్నా, అట్టడుగున వారిలో ఎంత నైచ్యం దాగి ఉందో అర్థమవుతుంది.

అందులోనూ, చనిపోయినది స్త్రీ అయినప్పుడు మానవ సంబంధాలలో కుహనా నైతిక విలువలు రాజ్యం చేస్తున్నప్పుడు, ఆ స్త్రీ మీద నైతిక నిందలు వేసి తప్పించుకో జూడడం చాలా సులభం. ఎన్ని హైటెక్ మాటలు మాట్లాడినా, పొద్దుటి నుంచి రాత్రి వరకూ ప్రపంచబ్యాంకు జపం చేసిన అట్టడుగున మన మనసులోని భూస్వామ్య, మను ధర్మ ముంకి వదలలేదని ఈ నిందలు అర్థం పడుతున్నాయి.

మొదట పోలీసుల ప్రోత్సాహంతో రాయబడిన **ఫోర్జరీ లేఖలో ఒక** "అక్రమ సంబంధం ఆరోపణ. ఎయిడ్స్ వ్యాధి ఆరోపణ. తామే చంపిన స్త్రీ రాసినట్టు తామే రాసిన లేఖలో ఈ ఆరోపణలు! [illegible] తర్వాత పోలీసుల సమక్షంలో మరికొన్ని "అక్రమ సంబంధం" ఆరోపణలు! ఇది మనిషిని మాత్రమే చంపడం కాకుండా మనిషి వ్యక్తిత్వాన్ని, [illegible] వ్యక్తికి ప్రజల్లో ఉన్న అభిమానాన్ని, ప్రతిష్టను [illegible] దుర్మార్గపు టాలోచన. ఒక వ్యక్తికి ప్రజల్లో [illegible] మంచి పేరును పోగొడితే, ఆ వ్యక్తిని [illegible] చేసిన నేరం అవుతుందనే కుటిల నీతి [illegible] వారు తప్ప మరొకరు ఇంత దుర్మార్గ[illegible] రచించి అమల్లో పెట్టలేరు!

[illegible] దుర్మార్గం ఇంత సజావుగా సాగి[illegible] ఆలోచనాపరులు, బుద్ధిజీవులు, [illegible] పాదించిన తీరు నిజంగా ఈ [illegible] ఎక్కడికి పోయిందో చూపుతోంది. [illegible] క్రికెట్ మైదానాల్లో [illegible] క్రీడాకారులు [illegible] ముంబయిగా

స్పందిస్తున్న మన మేధావులకు, వంద కి.మీ. దూరంలో మన ఇంట్లో కుళ్ళి కంపు కొడుతున్న శవం వాసన పెట్టడంలేదు. విక్రమార్కుడైనా శవం అడిగిన ప్రతి ప్రశ్నకూ సమాధానం చెప్పడానికి ప్రయత్నించాడు గాని ఇక్కడ ఇక్కడ ఖండిత శరీర భాగాలు వేసే ప్రశ్నలను ఎట్లా దాటవేయడమూ అని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. మన తెలివంతా ఉపయోగించే మనమే శవాన్ని ఏ ప్రశ్నలు వేయగలమూ అని బుద్ధి జీవులు ఆలోచిస్తున్నారు. ఎట్లాగూ మృతదేహం జవాబులు చెప్పదు గనుక మన ప్రశ్నలకు జవాబులు లేవని విర్రవీగుతున్నాం.

సరిగ్గా ఏలిన వారికి కావలసినదిదే. మాట్లాడగలిగే వారి మౌనం ఆలోచించగలిగే వారి మౌనం. ప్రశ్నించగలిగే వారి మౌనం. సర్వత్రా వ్యాపించిన శ్మశానశాలలో రాజ్యం చేయడమే ఏలిన వారి లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ : 'ఎజెండా ఫర్ ఎకనమిక్ రిఫార్మ్స్' అని 1976 సెప్టెంబర్‌లో ప్రపంచబ్యాంకు తయారు చేసిన రహస్య [illegible] 'విజన్ 2020' వరకూ ప్ర[illegible] బ్యాంకు పదే పదే ఇచ్చి[illegible] "శాంతిభద్రతలు" నెలకొల్పా[illegible] పెట్టుబడులను, విదేశీ దోపి[illegible] ప్రశ్నించే, ప్రజారాజ్యాధికా[illegible] శక్తులను అణచివేయాలని [illegible] విప్లవకారులను బూటకపు ఎద[illegible] కాల్చేస్తున్నారు. 1969లో [illegible] బూటకపు ఎదురు కాల్పుల [illegible] సంఖ్య - 294 మందిని కా[illegible] ఈ సంవత్సరం ఆరు నెలలు [illegible] సంఖ్య మూడంకెలు దాటింది [illegible]లో విప్లవ రాజకీయాలను అభి[illegible] కార్య కలాపాలలో పాల్గొనే వా[illegible] భయోత్పాతంలో ముంచడానికి [illegible] కోరిన "శాంతి భద్రతలు" [illegible] నెలకొల్పడానికి పన్నిన ఒక భారీ [illegible] హత్య ఒకానొక ఉదంతం మ[illegible]

అరుణతార

సాహిత్యసాంస్కృతిక మాసపత్రిక

యాజమాన్యం తదితర వివరాలు
ఫారం VI – 8వ నిబంధన

1. ప్రచురణ స్థలం .... విజ[illegible]
2. ఎంత కాలానికి ఒకమారు ప్రచురణ .... నెలక[illegible]
3. ముద్రాపకుని జాతీయత .... భార[illegible]

   ముద్రాపకుని పేరు .... జి. కళ్యా[illegible]

   అడ్రసు : 48-1-117 (9), మేడపైన,

   మరాటిపాలెం, ఒంగోలు - 523 001.
4. ప్రచురణకర్త పేరు .... [illegible]
5. సంపాదకుని పేరు .... [illegible]

   జాతీయత ....

   అడ్రసు : ....
6. షేరు హోల్డర్సు .... ఎవరు[illegible]

(సం) [signature]

తేది : 10-6-99

ప్రచుర[illegible]

కవిత

సాలెగూడు

- వడ్డెబోయిన శ్రీనివాస్

ఇక అర్థంకాక తప్పదు
ఒక జనజీవన స్రవంతి
ఇంకెంత మాత్రం
అవిసిపోయిన మాటలు మోసపుచ్చలేవ్
ఎక్కడ రణం గాకుంటుండలేమొ
ఎక్కడ మనిషిగా కుండెట్లైనా బతుకుతామో
అదెలా జనజీవన స్రవంతి
లొంగిపొండి
ఆ పాత జలపాత జనపాతాల్లారా!
ఎంచక్కా -
ఇక్కడ బతుకును పొగొట్టుకోవచ్చు
వేటగాడు
మళ్ళీ మళ్ళీ ఫైళ్ళ మధ్య పాత పెట్టుమచ్చల్ని
నెమరేస్తూ నెమరేస్తూ
మీ మీదే మనసు పారేసుకోవొచ్చు
ప్రియుడికి మొహం మొత్తితే
గోనెసంచికడుపై పోవొచ్చు
మానమైన ప్రాణమైన
ఒక రాతి మృగానికి వొడ్డించిన విస్తరి చేయొచ్చు
ఉచలకోరలకు జారిన ప్రాణాలవ్వొచ్చు
పారిపోతున్న తూటా జారి గుండెల్లో పడొచ్చు
లొంగిపొండి ... జనపాతాల్లారా !
జనజీవన స్రవంతిలో కల్సిపొండి
తల మీద వెన్నెల ముద్దలా వెలల్ని వేలాడదీసి
ఉచ్చులు పన్ని
వేటగాడు ప్రేమలేఖలు రాస్తున్నాడు
ఒక ఎనలేని ఊబిలోకి ఆహ్వానిస్తున్నాడు
రండి !
చచ్చినవాళ్ళతో మీరూ బతుకొచ్చు
వేటగాడి చేతులు నెత్తుట్లో తడిసేటప్పటికైనా
ఎంత ఆలస్యమైనా
జనజీవన స్రవంతొక రణజీవన స్రవంతని
తెల్సుకోడానికైనా లొంగిపొండి
వాడి మాటల్లో ఒక సాలెగూడు
వాడి మాటల్లో ఒక తియ్యని మృత్యువయస్కాంతం
వాటి మాటల్లో ఒక తీరని నెత్తుటి దాహం
తెల్సుకోడానికైనా
లొంగి ... పొండి
జన రణ జీవన స్రవంతిలో కల్సి ... పొండి

అమ్మ ఆక్రందన

- జయప్రద

పుట్టినప్పుడు వాని బోసినోరునూ చిన్ని కళ్ళనూ చూసి
ఎంతగా మురిసిపోయానో
చిన్న నడకలను చూస్తూ ఎన్ని కలలు కనేదాన్నో
చిన్నప్పుడు అన్నపుపల్లెంలో అక్షరాలను దిద్దుతూ
నాలో ఎన్ని ఆశలు కల్పించేవాడో
వాని ఒంటిపై చెమట కారితే నా కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి
వాని కాలికి దెబ్బతగిలితే నా కడుపులో పేగు కదిలేది
ఎప్పుడూ చేతినిండ పుస్తకాలతో నిత్యాన్వేషిలా కన్పించేవాడు
చెట్టంత కొడుకు చెయ్యెత్తు కొడుకు చేతికందొచ్చినవాడు
ఆరుద్ర పురుగులాంటివాడు
ఆకాశంలో తేలిపోయే మబ్బు తునక లాంటివాడు
సున్నితంగా ఎదిగి వస్తున్న లేలేత చిగురు లాంటివాడు
శీతాకాలపు ఉదయాలలో విచ్చుకున్న బంతిపువ్వులా ఉండేవాడు
వాడు అక్షరాలను ఆపోసనపడుతుంటే
నా మనసులో ఊహలకు రెక్కలు మొలిచేవి
వాడు ఎలా వెళ్ళాడో నాకు తెలియదు
ఏం చేశాడో కూడా నాకు తెలియదు
కానీ ఈ పోలీసు ప్రభుత్వం వాన్ని పట్టుకుని చంపివేసింది
కనీసం వాని శవాన్నైనా కళ్ళనిండా చూసి
గుండెకు హత్తుకుని దుఃఖించే అవకాశం కూడా అది నాకివ్వలేదు
నా కొడుకేడని అడిగితే వాని బూడిద చూపించారు నాకు
వాని చిన్ని కళ్ళు, చిరునవ్వు నా కళ్ళల్లో కదలాడుతూ
ఇప్పుడు నా కంటికీ మింటికీ ఏకధారగా ప్రవహిస్తున్నాడువాడు
నా కొడుకు ఏం తప్పు చేశాడని వాన్ని చంపారో నాకు తెలియదు కానీ
వాడు ఎందుకోసం ప్రాణత్యాగం చేసిండో వాని మరణం నాకు
తెలియజేసింది
నా కొడుకు కోసం ఇప్పుడు నా మనసు పడే ఆరాటం ఒక్కటే !
నా కొడుకు మరణం వృధా కారాదు -
పోరాడుతున్న నా బిడ్డ ారా !
నా కొడుకు గొంతు నుండి ఒలికిపోయిన పాటని
మీ కంఠస్వరాలలో నింపుకోండి
వాడు పాడిన పాట ఆగిపోకూడదు
తూటా తొలిచిన వాని శరీరం నుండి చిమ్మిన వేడి నెత్తురును
బిగుస్తున్న మీ నరాలలో నింపుకోండి
వాడు చిందించిన నెత్తురు వృధా కాకూడదు
వాలిన వాని కళ్ళల్లోని చూపును
మీ కళ్ళకు కాంతి కిరణాలుగా మలుచుకోండి
వాడు నడిచిన బాటలో చీకట్లను పరుచుకోనీయకూడదు
ఒరిగిపోయిన నా కొడుకు పెదవులపై నినదించిన చివరి మాటని
మీ గొంతు నుండి రణన్నినాదంగా మ్రోగించండి
వాడు నినదించిన నినాదం నిశ్శబ్దమై పోకూడదు
నా కొడుకు నడిచిన దారులన్నీ
ఇప్పుడు పాదముద్రల సముద్రాలైపోవాలి
నియంతల మృత్యుదాహంతో నెత్తురోడుతున్న ఈ భూమి
రేపు శ్రామిక జన విజయ దరహాసాలతో
ఒక గొప్ప మానవ సహజీవనానికి నాంది పలకాలి
కొడుకుల పొగొట్టుకున్న తల్లులంతా ఏడ్చీ ఏడ్చీ ఏడ్చీ ఏం కోరుకుంటారు
కొడుకులు కన్న కలలు వాస్తవ రూపం దాల్చాలని
వాళ్ళు నినదించిన ఆశయం నలువైపులా ప్రతిధ్వనించాలని
ప్రవహించిన వాళ్ళ నెత్తురులో ప్రజారాజ్యం చిగురు తొడగాలని
కొడుకుల పొగొట్టుకున్న తల్లులంతా ఏం కోరుకుంటారు !
వాళ్ళ కొడుకుల త్యాగాలు వృధా కాకూడదని !!

మీ కోసం నేనో గేయం రాస్తాను

- కౌముది

నేలను చీల్చుకుని ఆకాశానికి నమస్కారం చేసే మొక్కలా -
మీకు నమస్కారం చేసే గేయం రాస్తాను
పొద్దుటి పూట మంచుని గాఢంగా కౌగిలించుకునే తొలి సూర్యకిరణంలా
మిమ్ముల కౌగిలించుకునే గేయం రాస్తాను
చావుదేముంది.
బతకడం శాశ్వతం అయితే కదా !
క్షణకాలం బతికినా సరే,
పరిమళ భరితంగా బతకడం,
చుట్టూ ప్రపంచాల్నీ పరిమిళభరితం చేయడం ముఖ్యం
పూలవనం విచ్చుకుంటున్న సవ్వడిలాంటి మీ చిరునవ్విన్వండి
నవ్వడమే మరిచిపోతున్న సగటు మనిషి ఇంటి గుమ్మంపై గేయం రాస్తాను
గేయాన్ని ఊరేగింపు తీసి
నడిబజార్లో జెండా ఎగరేసాను
ఎవరో అవ్వ
చేతులు చాపి, కొంగుపరిచి గేయాన్ని అడుక్కుంది
నాకు ఆకలేసినపుడు
మా అవ్వ కడుపారా చనుబాలు తాపించినట్టు
ఆ అవ్వ పాట చనుబాలు తాపించింది
వేను సాయుధమైనట్టుగానే -
వా పాట సాయుధమే !
మీ గాయాల నుండి స్రవిస్తున్న మానవీయ అక్షరాల నివ్వండి
రాజ్యం గరకు పెదవులపై సుతారంగా సున్నితంగా గేయం రాస్తాను
ఎవడైనా స్వప్నిస్తూ మేఘంలా వర్షిస్తే -
స్వప్నాన్నీ సాకారం చేస్తూ నా గేయం నదిలా ప్రవహిస్తుంది.

రక్త వసంతం

- బెల్లంకొండ రవికాంత్

సబ్ ఠీక్ హై ... సోజావ్
పెళ్ళాలు, పుస్తెలు, గర్భాలు
గొంగళి పురుగులా తచ్చాడే
ఊహల బల్ల కట్ల ఊయల జీవితాలు
స్వర్ణోత్సవ ఆకలి ప్రేవుల ఆర్తరావాలు
ఓట్ల రుతువుల చీకటి వాగ్దానాలు
నెత్తుటి పవనాలు
తుషార ఊషోదయాలూ
సబ్ ఠీక్ హై ... సోజావ్
హైటెక్ రంగుల నగ్న దృశ్యాలు
బొడ్డు క్రిందికి చీరెలు
నడి వీధిలో ఊరేగే
కేబుల్ టి.వి.ల నయగారాలు
కృత్రిమ మోహాలకు వ్రేలాడే
ప్లాస్టిక్ పరిచయాలూ ...
సబ్ ఠీక్ హై ... సోజావ్
మళ్ళీ ఒక వసంతం
పాత పాటనే కొత్త రాగంతో ఆలపిస్తూ
విడుదల కాని సినిమాలా ఊరిస్తుంది
రుధిరంతో తడిసిన అడవులు
చిరిగిన జెండా క్రిందే ముడుచుకుంటున్నాయి
ఎన్‌కౌంటరో ... అత్యాచారమో
శవాల స్మశానంలా దినపత్రిక
ఇంటి ముంగిట వాలుతుంటే
వేడి వేడి కాఫీల మీదుగా ప్రవహించే
చిలుం మెదళ్ళు
దిగంబర దృశ్యాల కోసం
ఆఖరి పేజీలనే ఆశ్రయిస్తున్నాయి
జీవితాన్ని పోరాటంగా మలచిన వీరుల
అర్థాంతర ఆశయాలు
అంతిమ క్రియలకైనా నోచుకోనని
అమ్మల గర్భ శోకాలతో
మరో వసంతం
ఎయిడ్స్ వ్యాధి సోకిన కంప్యూటర్ ప్రపంచమై
అందంగా ముస్తాబవుతుంది

× × ×

ఇక్కడ
పల్లెలు తెల్లవారవు
పల్లె తల్లుల పైరు బిడ్డలూ
ఇన్‌ఫార్మర్ల వ్యాధితో
చేతికందని పంటలా రాలిపోతాయి
అమ్మ ఒడిలో ముడుచుకున్న పిల్ల గువ్వలు
ఏ మామిడి తోపులోనో అనామక శవాలౌతుంటాయి
చిగురించిన ఆమని పాటను
అందంగా ఆలపించే కోకిల
విషాద చరకాలను జీరగొంతుతో
ప్రపంచంపై మెల మెల్లగా కప్పుతుంది
ఇప్పుడంతా ప్రశ్నార్థకమే ... !!
మరణం కూడా మంచినీళ్ల ప్రాయమవుతున్న తరుణం
తనువును అమ్ముకునే విశాధి వదనాలపై
విబూదినైనా సరే
ఎర్రగా దిద్దటానికి
అనివార్య కాలం
మరో వత్సరాన్ని నీళ్ళాడుతుంది
నేటి సంధ్యకీ రేపటి ఉదయానికీ మధ్య
మరో ప్రపంచం ఊపిరి పోసుకుంటుంది
పోరాటమే సంస్కృతిగా మారుతున్న చోట
చిట్టి చేతులు కూడా
ఆయుధాలనే దిద్దుకుంటాయి
ఇప్పుడు నూతన వసంతం
రక్త రాగాలాపన చేస్తుంటే
తల్లులందరూ ఎ. కె. 47లనే
ప్రసవించవలసి వుంది

ఒక చొరబాటుతనం తరువాత

- సత్యా

ఎల్లలు చెరిపేసి
యుద్ధాన్ని గురించి మాట్లాడుకుందామా
దేశభక్తిని తగలేసి
మానవతను గురించి స్మరించుకుందామా

ఇవాళ యుద్ధమంటే
ఒక చొరబాటుతనం తరువాత
ప్రకటించుకున్న శబ్ద డాంభికమై చోట
సైన్యాలు ఆయుధాలై పరుగులెత్తటమంటారా
కార్గిల్ నెత్తుటి దేహన్నుండి
అలుపెరుగని గమనానికి దూరంగా
విచిత్ర నినాదాల కొంగ జపాల్లో సైతం
అధికార అలక్ష్యం గుర్తొస్తుంది.
నమ్మకాలన్నింటికీ పంగనామాలు పెట్టి రూపాల్ని పూజించి భావాల్ని
హతమార్చడం నేర్పిన ఖర్మ భూమి కదా
వేషభాషల మీద వ్యాకోచమైన
ఒక అప్రకటిత ఐ.ఎస్.ఐ. ముద్ర నీడ
భరతముని పట్నమంతా ఓంకార నాదమై
భారత ముస్లీం ముఖచిత్రంలోకి చొరబడుతుంది.

లక్ష్మక్క

- షహీదా

యిరువై ఏడేళ్ల నవయవ్వనం
పదేళ్ళ ఉద్యమ పరిణతి
ఆకాశమంత ఆత్మవిశ్వాసం
కించిత్తు గర్వం
నేర్చుకోడానికి ఓ వెనకాడనితనం
పిసరంత వెనకబాటుతనం
అవసరమైనంత చొరవ
ఒకింత సిగ్గు
శత్రువు పట్ల
తన అణువుల్లో నింపుకోగల్గినంత కసి
ప్రజల పట్ల
తన హృదయం పట్టగల్గెంత ఆప్యాయత
అబలత్వాన్ని అశాస్త్రీయం చేసేంత
మిలటరీ నైపుణ్యం
వంటకత్తెలను రాజకీయవేత్తలను చేసేంత
నిర్మాణదక్షత
పురుషాధిక్యతపై పోరాడగల్గేంత ప్రేమ
సహచరునిపై
విమర్శించగల్గేంత ప్రేమ
లాస్ట్ అండ్ ది బెస్ట్
నాయకత్వాన్ని కాపాడుకోవడంలో
తన 'జీవితకాలమంత' బాధ్యత
నాలా అమరత్వపు 'కొండలెక్కగలరా' అని
చిరునవ్వుతో సవాలు చేస్తున్న ఆ చెంచిత
ఉద్యమ ఆచరణ ఉలితో చెక్కి
దృఢంగా మలుచుకున్న నల్లరాతి శిల్పం !!

జీవితం గాడిద తన్నువంటిది!

- సగిలేటి

హుష్ష... హుష్ష... హుష్ష...
అప్పుడే ఏమవుద్దీ !?
జిబజిబలాడే చాకిరేవు బండ మీద
గొంతులోకి తెగొచ్చే పేగుల రాగానికి
రెట్టల సత్తువంతా
మద్దెల జత కలిపి
జోడించేసిన యిడిసిన గుడ్డలా
ఓ తెల్లటి పాట పాడాలా !
అప్పుడే ఏమవుద్దీ ! ?
నడ్డి తుది కొసల్నుంచి
విల్లులా వంగిన వెన్నులోని ఒక్కో పూసా
లాగలేక తెగ మూలుగుతున్న బండి చక్రాల కిర్రు చప్పుడ్లా
నడి నెత్తిన ముడిపడ్డ మోపెడు బరువుతో
అంచెలంచెలుగా పైదాకా తెరుచుకున్న నిశ్శబ్ద బరువు గీతమై
ఇవాళ 'దేగిషా' లోకి ఎంత కూడు జమ కూడుద్దో
ముట్టునీ, మైలల్నీ తుడి చేసి తుడి చేసి చీకుపట్టిన
ఒక్కో వేలు నడిగి గుర్తు తెచ్చుకోవాలా !
అప్పుడే ఏమవుద్దీ ! ?
వాన మబ్బులిడిచి పోయాకా
తెరిపిన పడ్డ ఆకాశంలో
రంగు రంగులుగా వరద గూడు విచ్చుకున్నట్టూ
గంజి పెట్టి ఇస్త్రీ చేసే నేర్పుతో
ఆకట్లో ఉంగీలు చుట్టుకపోయిన
పేగును సాగదీసి సాపు చెయ్యాలా !
అప్పుడే ఏమవుద్దీ ! ?
కదిలించకుండానే మీద పడిపోదామనుకునే
ఒక్కో పూటలా
అపనమ్మకమై అణగదొక్కేసే
పల్లె చాకలోడి బతుక్కి
ఆ పాటి వెసులుబాటుతో
ముందుకు కదిలిపోయే గాడిద మాతల్లి
వెనక తన్ను తన్నకుండానైనా చూసుకోవాలా !
అప్పుడే ఏమవుద్దీ...... ?

దగ్గరవుతున్న దూరం

- కేశే నాయక్

ఈ ఇంటిని ఊరిని దూరం చేసి వెళ్ళగలను
కాని ఈ నరాల్లో జ్వలించే వేడిని
ఎలా దూరం చేయగలను
హృదయ దప్పుంగా ప్రేమించే జీవితాన్ని
బ్రతుక్కి ఎలా దూరం చేయగలను
ఈ మొక్కలో సస్యం నేనే
ఈ కత్తిలో పదును నేనే
నేను నేనుగా దేనికీ దూరం కాను
చీదవైన నిన్ను చిలుమువైన నిన్ను
కుమ్మరి పురుగులా జీవితాన్ని తొలిచే నిన్ను
సూర్యోదయం కోసం ఛేదించాలని
ఘనీభవించిన జీవితంలోంచి బయటికొచ్చి
నా ఉనికిని చేరడానికి ఎంత దూరమైన
వెళ్ళతాను
ఎంత కాలమైనా జీవిస్తాను
ఉప్పొంగే గోదావరిలో నేను పెట్టిన పొలికేక
సంగమేశ్వరంలో ప్రతిధ్వనించింది

ఇక పెన్న చేరడానికి ఎంతోకాలం
పట్టదేమో
నా పోరాట జీవితం నాల్గు చెరగులా ప్రవహిస్తుంది

గుండెల శంఖారావాన్ని పూరించాల్సిందే...

- మహమూద్

ఇక
అన్నీ గాయపడి కుళ్ళిపోయే రాత్రులే
అవకాశవాదం దెబ్బకి అల్లాడి తల్లిడిల్లిపోయే ఉదయాలన్నీ
అల్పాయుష్షువే !
రాజకీయ రంకు పరాకాష్ఠ కాష్టంలో
విలువలన్నీ వివస్త్రలే !
ఇక
అందరం
స్మశానాల వైపుకు దారి తీద్దాం పదండి
మన గోతుల్ని మనమే తవ్వుకొని శయనిద్దాం పదండి
మహామహులే గౌరవం కోల్పోయిన
"ఖర్మభూమి"లో
ముఖాలారేసుకుని ఇంకెన్నాళ్ళుంటాం మరి !
మాటల్ని గొంతుక గదిలో బంధించేసి
స్వేచ్ఛాభావాన్ని
అక్షర విహంగాల్ని
అధైర్యం అంగట్లో తాకట్టు పెట్టి
పోరు సల్పలేని మనం
విశ్రమించడమే మేలు !
గళం విప్పలేని మనం
చీకట్లోకి జారుకోవడమే మేలు
అన్యాయాల్ని, అక్రమాన్ని
స్వార్థాన్ని, పరాయీకరణాన్ని
గుడ్లప్పగించి చూస్తూ
అణువణువు రగలిపోని మనం
కాలి బూడిదవడమే మేలు !
ఏమైందీ మన నోళ్ళకు
ఎవరు తాళం వేశారిక్కడ ?
సామ్రాజ్యవాద ప్రలోభంలో కెరీరిజం మాలని జపిస్తున్నాం
మల్టీనేషనల్ పాలీరిచ్ సిస్టంలో మనల్ని మనం ముంచి
అర్థం లేని ఆనందాల్ని అక్కున చేర్చుకుంటున్నాం
ప్రశ్నించే గుణం లేకపోవడం కంటే
ఎదురొడ్డి నిలిచే సహనం లేకపోవడం కంటే
దౌర్భల్యం మరొకటుందా ?
కరడు గట్టిన కసాయితనం రెక్కలు చాచి
జాతి జాతినే కమ్ముకుంటూ వుంటే
గుండెని విల్లు మాటని బాణం చేయకుంటే
మనం చరిత్రహీనులమే ...
శరీర శ్మశాన వైరాగ్యంలో శవాలమైన మేము లేవాల్సిందే
అవమాన అసహన పద్మవ్యూహంలో చిక్కుకున్న
ఆత్మాభిమానాన్ని పోరాటంలోకి దించాల్సిందే
వేనవేల పిడికిళ్ళు
లక్షల గుండెల శంఖారావం పూరించాల్సిందే !

ఎవరి కోసం కార్గిల్ యుద్ధం

- అశోక్

ఓ కార్గిల్ యుద్ధ వీరుడా
ఓ భారత సైనికుడా
ఎవరికోసం ఈ యుద్ధం
దేనికోసం ఈ త్యాగం
అన్నపూర్ణ బిచ్చాందే
భారతీ ఆకలి అనే
ఈ భారత ఉపఖండంలో
ఎవరికోసం ఈ యుద్ధం
దేనికోసం ఈ త్యాగం
మనదేశ స్వతంత్ర జెండాకింద
చెరచబడ్డ చెల్లెళ్ళ కోసమా
మతోన్మాదుల ఉన్మాదానికి
చరిత్రంత ఊచకోతకు బలైన ప్రజల కోసమా
ఎవరికోసం ఈ యుద్ధం
దేనికోసం ఈ త్యాగం
జన్మనిచ్చిన తల్లి శీలాన్నమ్మి
నడిబజార్లో నగ్నంగా నిలబెట్టిన
ఈ మూడు సింహాల ధర్మపాలనలో
ఎవరికోసం ఈ యుద్ధం
దేనికోసం ఈ త్యాగం
సిరిసంపదలకు కొదవలేని ఈ దేశంలో
మెతుకు దొరకని మానవులెందరో
తల్లి ఒడిలో సనుపాలురాక
తల్లడిల్లిన పసిసోకాలెన్నో
ఎవరికోసం ఈ యుద్ధం
దేనికోసం ఈ త్యాగం
దేశప్రజల నరాల రక్తం
విదేశాలకు మార్పిడి చేస్తున్న
ఈ పాలక వర్గాల కోసమా నీ బలిదానం !
శవాలమీద సవారు చేస్తున్న
ఈ నరహంతకుల పాలన కోసమా నీ త్యాగం !
చెప్పేవేరా ఓ సైనికుడా
ఎవరికోసం ఈ యుద్ధం
దేనికోసం ఈ త్యాగం
చూడరా సైనికుడా కండ్లుతెరచి చూడరా
దేశంకోసం మీరు ప్రాణాలు ఇస్తే
ప్రజల విరాళాలతో విలాసాలు చేసే
నల్లతోలు తెల్లదొంగల స్వరూపాన్ని
చూడరా సైనికుడా కండ్లుతెరచి చూడరా
కాదు కాదు కార్గిల్లో కాదు నీ యుద్ధం
నీ ప్రజల విముక్తికోసం
ఈ పాలక వర్గంతో చెయ్యాలి యుద్ధం
ఈ దేశ ప్రజలకోసం సకల దేశ శ్రామికులకోసం
యుద్ధం చేయవేర సైనికుడా
నీ ప్రాణత్యాగం చేయవేర సైనికుడా

పాట

కా॥ అంకాల భాస్కరన్నపై పాట

- పావెల్

శతృదాడిలో నేలకొరిగినా
భాస్కరన్న జోహారులూ నీకు
జయపాలన్న జోహారులూ ॥భాస్కరన్న॥
ఒంగోలు జిల్లా చీరాలలోన
పేదరికంలోన నీవు దళిత బిడ్డవూ ॥పేదరికం॥
కన్నప్రేమతోని దిగులుతో వున్నా
కన్నతల్లిదండ్రులకు నచ్చజెప్పినవ్ ॥కన్నతల్లి॥
జయపాలుగా .... పేరుకెక్కినవ్ ....
జంగు పిలుపు నందుకున్నవూ .... నీవు జనంచేతి జెండవైనవూ ....
॥శతృదాడిలో॥

ఆర్‌యస్‌యు ఎరుపూ జనార్థను పిలుపూ
భాగంటి బాటలోన పయనమైనవూ ॥భాగంటి॥
దోపిడిలేని సమాజం కోసం
రాడికల్ల బాటలోన రణంనడిపినవ్ ॥రాడికల్ల॥
కాలేజికొచ్చినవ్ .... కదంతొక్కినవ్ ....
విద్యార్థి నేతవైనవూ .... నీవు నినదిస్తూ ఉధ్యమించినవ్ ॥శతృదాడిలో॥
అసలు పేరేమో అంకాలు భాస్కరూ
యునివర్శిటి భాస్కరుగ ఘనతకెక్కినవ్ ॥యునివర్శిటి॥
పోరుబాటలోన అంకితమైనావూ
సావిత్రక్కతోనె నీవు కలిసినడిసినవ్ ॥సావిత్రక్క॥
తోడుతోడుగా .... ఒకరికొకరుగా ....
ప్రాణాలె ఇచ్చినారూ .... మాకు ఆదర్శమూర్తులైనారూ ॥శతృదాడిలో॥
నీవు చదువుకున్న కళాశాలలోనా
కాలేజీ యువకులకు వార్డెనైనావూ ॥కాలేజి॥
హాస్టళ్ళలోనా అక్రమాలపైనా
అవినీతివెతిరేక దండుగట్టినవ్ ॥అవినీతి॥
పంతుళ్ళకే .... పంతులైనవూ ....
పోరు పాఠాలు చెప్పినావూ .... నీవు గురువులకే గురువువైనవూ
॥శతృదాడిలో॥

గుంటూరులోనా .. కళాశాలల్లో
ప్రతి చెల్లి ప్రతి అన్నతో చెలిమి చేసినవ్ ॥ప్రతి చెల్లి॥
విద్యార్థులనూ ఉద్దండులను చేసి
విద్యార్థి ఉద్యమంకై ఊపిరైనవూ ॥విధ్యార్థి॥
సంజీవులా .... సుభాశన్నలా ....
పోరన్నల కన్నవైనవూ .... నీవు పాడిచేటి పొద్దువైనవూ ॥శతృదాడిలో॥
అక్కచెల్లెలాను అందర్నికలిపి
ఐక్యంగా పోరాటం చెయాలన్నవూ ॥ఐక్యంగా॥
చెల్లెళ్ళపైనా ర్యాగింగు చేసే
రౌడి గుండాలపై రణం చేసినవ్ ॥రౌడి గుండాల॥
స్వర్ణక్కలా .... పద్మక్కలా ....
అక్కలను నిలబెట్టినవ్ .... నీవూ నింగిలోన చుక్కవైనవూ ॥శతృదాడిలో॥
ఉద్యమం పిలుపుతోని విశాఖ వచ్చి
స్టీల్‌ప్లాంట్ కార్మికులకు తూర్పువైనవూ ॥స్టీల్‌ప్లాంట్॥
జనసంద్రంలోనా జండాలెగరేసి
సముద్రతీర ఉద్యమంలో ఉప్పెనైనవూ ॥సముద్ర॥
స్క్రిప్టుప్లేలు వ్రాసి స్ట్రీట్‌ప్లేలు వేసి
ఇంద్రవెల్లి అమరత్వం ఎత్తిపట్టినవ్.... ॥ఇంద్రవెల్లి॥
పోరుబాటవై.... అరుణతారవై
వైజాగు ఉద్యమంలో.... నీవు లైట్‌హౌస్ లాగ వెలిగినవ్ ॥శతృదాడిలో॥

(పోరుబాటలో నేలకొరిగిన వీరనారి జోహారులు అనే బాణీలో పాడుకోవాలి)

తెలంగాణ పోరు పాట బెల్లి లలితక్క

-తంగెళ్ళ సుదర్శనం

నల్లగొండ ముద్దు బిడ్డరా మా లలితక్క
తెలంగాణ పోరు గుండెరా మా లలితక్క ॥నల్ల॥

1. ఆంధ్ర పాలకులు జేసే దోపిడీని చెప్పుటకు
తెలంగాణ జిల్లలల్లో పల్లెలల్లో
గజ్జెగట్టి గంతులేసిందో మా లలితక్క
గర్జించి గళము విప్పిందో మా లలితక్క ॥నల్ల॥

2. ఆంధ్ర పాలకుల గుండెలదరగొట్టె స్వరం అక్క
రాజ్యము జేసెటి హింసను నిలదీసే పాట అక్క
గొల్ల కుర్మ కులములాకు డోలు దెబ్బై మోగినాది
తెలంగాణ ప్రజల గుండెల చప్పుడై నిలిచినాది
కళా సమితికి గళము అయ్యిందో మా లలితక్క
తెలంగాణ పాట అయ్యిందో మా లలితక్క ॥నల్ల॥

3. తెలంగాణ ప్రజాపోరు బలము అయితె నిలువలేమని
పోరుపాటల పాడే అక్క గొంతు నొక్కి వేయబూనిరి
చంద్రబాబు మాధవరెడ్డి కూడి కుట్ర జేసినారు
చంద్రబాబు పోలీసోల్లు కిరాయి గుండాలబెట్టి
ముక్కలు ముక్కలుగా అక్కను నరికించినారు
అక్కను నరికించినారు కట్టు కథలు చెప్పుతుండ్రు
పొంగిపార్లిన అక్క రక్తం పోరు జెండాలై లేచె
తూరుపెరుపై మిగిలినపోయిందో మా లలితక్క
తెలంగాణ పోరు అయ్యిందో మా లలితక్క ॥నల్ల॥

4. ముక్కలైన అక్కగొంతు వెయ్యి గొంతులయ్యినాయి
తెలంగాణ జెండనెత్తి పోరుపాటలు పాడుచున్నయి
తెలంగాణ జిల్లలల్లో జిల్లలలో పల్లెలల్లో
తెలంగాణ పోరుకేకాయే మా లలితక్క ॥నల్ల॥

కథ :

కిరాయి మూకలు

వనజ

మే నెల మధ్య భాగంలో, పడాల్సిన ఒకటి రెండు వడగండ్ల వానలు కూడా ఈ సారి లేకపోవడంతో ఎండలు మండిపోతున్నాయి. పేరుకు అడవే అయినా తలదాచుకోవటానికి పచ్చనిచెట్లు సహితం కనిపించడం లేదు. జీవితాల్లోనే పచ్చదనం లేని పేద ప్రజల ఆకలి మంటల ముందు మండేల ఎండలు కూడా వెలవెలాబోతున్నాయి. అందుకే ఆ వూరి ప్రజలు ఎండాకాలం వానా కాలం అనే తేడా లేకుండా నిరంతరం శ్రమిస్తూనే ఉంటారు.

ఆ వూరు వరంగల్ జిల్లాలో లోతట్టు అడవి ప్రాంతంలో ఉంది. తునికాకు సీజన్ కావడంతో ఊరికే ప్రాణమొచ్చినట్టు వుంది. పిల్ల పిడకా, ముసలి ముతకా అందరూ పొద్దస్తమానం చెట్టు పుట్ట తిరుగుతూ ఆకులు కొస్తారు. ఏదో సన్నీళ్ళకు వెన్నీళ్ళు తోడన్నట్టు ఉప్పు మిరపకాయల ఖర్చుల కొస్తదని ఊరు ఊరంతా పనిలో నిమగ్నమై ఉంటుంది. ఆ రోజు ఆకులకు పోయివచ్చే జనానికి అడవి నుండి బయటకు రాగానే అడవి పక్కనే వున్న బడి దగ్గర రెండు జీపులు కొత్త కొత్త మనుషులు ఇనుపటోపీల పోలీసులూ కంటపడ్డారు. అందరి కంటే ముందుగా నడుస్తున్న రాము ఒక్కసారిగా తన తండ్రి మల్లయ్య వైపు తిరిగి

"ఓ నాయినా గా పోలీసులేందే బడి కాడ జమైండ్రు" అన్నాడు.

అదే వూల్లోనే 6వ తరగతి వరకు చదువుకున్న రాము ఇంటి పరిస్థితి సరిగా లేక చదువు మానేశాడు.

"అంతో ఇంతో సదువుకుంటివి నీకు తెలువదా బిడ్డ రేపు ఓట్లేసుడుంది" జవాబిచ్చాడు మల్లయ్య

"నాకెట్ల తెలుస్తదే. నేనెప్పుడ్నూ గా ఓట్లేస్తుండగా తెలిసేది ఓట్లంటే జీపుల మీద జీపులు ఊళ్ళెకచ్చి పోతయంటారు గదా ఈసారి ఒక్క జీపన్నా రాలె. ఒక్కడు గుడుక ఓట్లేస్తాం అని చెప్పలే. నా కోటెయ్యండంటే నాకోటేయ్యండని ఒక్కడు గుడుక అడగితే మరి ఎట్ల తెలుస్తదే" ప్రశ్నించాడు రాము

"ఇంతకుముందు ఓట్లంటెనే పండుగ లాగే ఉండేటి"

"మరి ఇప్పుడేమయ్యింది" మధ్యలోనే అడిగాడు రాము

ఓట్లొచ్చినయంటే సాలు లీడరొల్లు ఊళ్ళ నడ్మట్ల తిరుగుడుసురు జేసేటోల్లు. ముక్కు మొఖం దెల్వనోనికి గూడ నమస్తె పెట్టెటోడు. గొర్లిప్పిస్తమని, బర్లిప్పిస్తమని, భూములిప్పిస్తమని మాయ మాటలు జెప్పి ఓట్లు పంచుకొని మళ్ళీ ఓట్లు వచ్చేదనుక తిరిగి సూడక పోయేటోళ్ళు. ఊళ్ళె పెద్ద మనుషులకు సార బోయించి తమకు కల్సి మాట్లాడించుకునేటోళ్ళు. ఊళ్ళెకొచ్చినప్పుడు తియ్యగ మాట్లాడిన లీడరోల్లు ఏ నుండి పట్నం బోతే వాళ్ని కలుసుడు కూడా కష్టమైపోతాంది. ఓట్లు ఏసి ఏసి యాష్టకొచ్చింది."

"మరి ఓట్లగడ నీకి లీడరోళ్ళు ఎందుకేస్తలేదు" అడిగాడు రాము.

బడి సమీపిస్తుండటంతో ఎలాగైనా చర్చను ఆపాలని మల్లయ్య "కాసేపు నోరు మూసుకోరా" అన్నాడు

విషయాన్ని గ్రహించిన రాము మాటి మాటాడకుండా ఇంటి వైపు నడక సాగించాడు. వేరే వైపు అడవిలో ఆకులు కోయడానికి వెళ్ళిన రాము తల్లి సమ్మక్క అప్పటికే ఇల్లు చేరుకొని భర్త, కొడుకుల కోసం ఎదురు చూస్తున్నది తండ్రి కొడుకులు ఇల్లు సమీపించగానే పెద్ద మూట నెత్తిన మోసుకొస్తున్న కొడుకు ఎదురుగా వచ్చి,

"అయ్యో ! నా బిడ్డకు బరువైంది." అంటూ తలమీద కెల్లి మూటను దించేసింది. వయస్సుకు మించిన కష్టం చేస్తున్నాడనే బాధ ఒకవైపు, కొడుకు కూడా సంపాదిస్తున్నాడనే సంతోషం మరోవైపు సమ్మక్కను గందరగోళం చేస్తున్నాయి.

"కాళ్ళు కడుక్కుపో బిడ్డ. దూపగొన్నవ్. అంబలి తాగుదువు" అంటూ ఇంట్లోకి పోయి అంబలి తీసుకొని వచ్చింది. తండ్రీ కొడుకులు దొప్పట్లో అంబలి తాగిన తర్వాత ముగ్గురూ కలిసి ఆకులు వంద వంద చొప్పున కట్టలు కట్టుతూ

మొదలు పెట్టారు. దారెంబడి వచ్చేప్పుడు తండ్రితో చర్చిస్తూ బడి దగ్గర పోలీసులను చూసి ఆపిన రాము మళ్ళీ చర్చ మొదలు పెట్టాడు. ఇక చెప్పడం తప్పదని మల్లయ్య గ్రహించాడు.

"లీడరోళ్ళు ఎందుకత్తరు బిడ్డా ! ఎవల బొద్దుమాను పనులైనా ఎన్ని రోజులు సాగుతే, దేనికైనా కాలం కలిసి రావాలెబిడ్డ. నాలుగు రోజులు ఎనకా ముందు. అంతే ఎవరు దొంగలో ఎవరు దొరలో తెలిసిపోతది. పిల్లి కండ్లు మూసుకొని పాలు తాగుతూ నన్ను ఎవలూ సూత్తలేరని మురిసిపోతది. ఏదో ఓ రోజు సూత్తే మాత్రం దాని నడుము విరగడం కాయం. గట్లనే ఈ లీడరోళ్ళకు గుడుక కాలం దగ్గర బడ్డది. ఓట్ల కోసం ఊళ్ళ పొంటి తిరుగుడు బంద్ అన్నరు సంఘపోళ్ళు. ఇగు ఊళ్ళెకు వచ్చాడు. బంద్ బెట్టిండ్రు."

"ఓట్లేసుడు గుడుక బందానే"రాము తన అనుమానాన్ని వ్యక్తపరిచాడు.

"ఓట్లేసుడు గుడుక బందానే అంటున్నారు. కానీ ..."

"కానీ ఎందే"

"నిరుడు గుడుక గట్లనే అన్నారు. ఊరూంక ఇనుపటోపి పోలీసులొచ్చి ఆగమాగం జేసిండ్రు. ఎవల్ని బడితే వాళ్ళను పట్టుకపోయి కాల్చేసిండ్రు. ఓటెయ్యగుంటే రేషన్ బియ్యం లేదన్నారు. కరెంట్ బంద్ అన్నారు. బస్సు బంద్ అన్నారు. లోన్లు బంద్ అన్నారు. మీదికెళ్ళి గొడ్లను బాదినట్లు బాది ఘోస ఘోస చేసి ఓట్లేయించుకున్నారు. అసలు ఎవల్లికి ఓట్లేసుడు ఇష్టం లేకుండే. ఇగ ఓట్లేసుడు సభ్యుడా అనెకాడికి వచ్చేసరికి అందరూ ఏ సొచ్చినం."
తండ్రి కొడుకుల మాటలు వింటూనే కట్టలు కట్టడం అయిపోవడంతో సమ్మవ్వ.

"మీరిద్దరు కల్లంలో ఏసిరాండ్రి. నేను బుక్కెడు బువ్వ వండుతా" అని చెప్పడంతో ఇద్దరూ కట్టలను తీసుకొని కళ్ళంలో వేసి వచ్చారు. అప్పటికీ సమ్మవ్వ బువ్వ వండటంతో తిని పడుకున్నారు.

రాము తన మంచంలో పడుకున్నాడే కాని ఎంతకూ నిద్ర పట్టడంలేదు. తండ్రి చెప్పిన విషయాలనే ఆలోచిస్తూ వున్నాడు. మరుసటి రోజు తమ ఊళ్ళో అసలు ఓట్లు జరుగుతాయా ? జనమంతా ఆకు కొయడానికి వెళతారా ? పోయిన సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా పోలీసులు బలవంతంగా ఓట్లు వేయిస్తరా ? అసలు గీ పోలీసులకేం పొయ్యేకాలం గింతగనం ఘోస బెడుతుండ్రు అని ఆలోచిస్తూనే ఎప్పుడో నిద్రలోకి జారుకున్నాడు.

× × ×

అప్పుడే తొలి కోడి కూయనే కూసింది. చల్లగాని మొదలయింది. మల్లయ్య గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. సమ్మవ్వ మాత్రం లేచి బర్ర బర్ర వాకిలి ఊడ్వడం మొదలు పెట్టింది. సమ్మవ్వకు లేచినప్పటి నుండి రాత్రి పండే వరకు ఏదో ఒకటి అరవడం అలవాటు. చాలీ చాలని బతుకులతో రోగం వస్తే మందులు లేక ఇంటి చాకిరీ చేసీ చేసీ 30 ఏండ్లకే ముసల్దైనట్లు కనిపిస్తుంది. తన బాధల నుండే అరుస్తుంటుందని మల్లయ్యకు కూడా తెలుసు.

"అరేయ్ ఓ రాము ... లేరా ... పొద్దు నెత్తి మీది కొచ్చింది. లే ...

అయ్యా కొడుకులు గిట్ల ఉంటే పనులైనట్లే. ఆ వర్ల ముందు గింత గడ్డిలేదు. లేరా ... ఓ రాము ...

అంటూ పొయ్యింట్లకి నడిసింది. సమ్మవ్వ. మల్ల బయటికి వస్తే తిట్లు ఎక్కువయితేవని తండ్రి కొడుకులు దబ దబ లేసి పనులకు ఉపక్రమించారు. ఇంతలో సమ్మవ్వ.

"ఏందయ్యో ఈరోజు ఆకులు కోయడం ఉన్నదా ? లేదా ?" అని భర్తను అడిగింది.

"నాకైతే ఆకులు కోయబోతేనే మంచిగని పిస్తున్నది. కాని ఊళ్ళో మన మొక్కరమే ఉన్నమా? నలుగురెట్లనుకుంటే గట్లనే సేద్దాం."

"ఏం ఓట్లు. ఎవడేం జేసిండు. మన కట్టం మీద మనం బతుకుతున్నం. మనకెవడన్న తెచ్చి పెడుతుండా. ఇంట్లకు ××× ××× పోయి ఆకులు కోస్తే నాలుగు పైసలొస్తాయి." తన అభిప్రాయం చెప్పింది సమ్మవ్వ.

"గట్ల ఊళ్ళోకు పొయ్యేన్త. అందరే మను కుంటున్నారో తెలుసుకొన్త" అంటూ తువ్వాలు నెత్తికి చుట్టుకుంటూ బయలుదేరాడు మల్లయ్య.

అప్పటికే ఊరి నిండా పోలీసులు అయ్యిండ్రు. ఇంటింటికి తిరిగి అందరినీ బెదరు గొట్టి పోలింగ్ బూత్ దగ్గరకి పంపించే ప్రయత్నం చేస్తున్నారు. కలిసినోళ్ళంతా ఇగ గిప్పుడే వస్తున్నాం. అని చెప్పడే గాని ఎవ్వరూ పోలింగ్ బూత్ వైపు నడవటంలేదు. బెదరు బెట్టి అందర్ని ఒక చోట ప్రోగు చేసిండ్రు పోలీసులు. ఎస్.ఐ. చిన్నగా ఉపన్యాసం మొదలు పెట్టిండు. ఓటు ఎయ్యక పోతే ఏం పరిణామాలు జరుగుతాయో ఉదాహరణలతో సహా వివరిస్తున్నాడు. మీటింగు దగ్గరికి ఎవరెవరు రాలేదో వాళ్ళ ఇండ్లల్లకు లాఠీలతో చితగొట్టి మరీ ఈడ్చుకొస్తున్నారు. కొంతమంది మాజీలను కూడా రెడీగా తమదగ్గరుంచుకొన్నారు. ముందుగా ఇగో ఈ నా కొడుకులు ఓట్లు వేస్తారు. ఆ తర్వాత మీరు వోట్లు వేయకపోతే ఒక్కొక్కరిన్ని పిట్టల గాల్చినట్లు కాలుస్తా. ఎవడడ్డమొస్తాడో చూస్తా. మీ అన్నలు అడ్డమొస్తారు రా. నా కొడుకులు వాళ్ళొచ్చినా ఏం పీక్కుంటారు ? వోట్లేస్తరా సస్తరా తెల్చుకోండి" అంటూ ఎస్.ఐ. ఉపన్యాసం ముగించాడో లేదో ఒక ఇనుపటోపీల పోలీసులు మంద మీద పడ్డ తోడేండ్ల తీరుగ జనం మీద పడి బాదాడు. మొదలు పెట్టేసరికి జనమంతా బడి దగ్గర ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వైపు నడిచారు. ఈ ఓటు వేస్తే ఈ పోలీసుల పీడ వదుల్తుందని బలవంతపు ఓట్లు వేశారు. మొకం చాటు వేసిన మల్లయ్య కోసం మళ్ళీ ఇంటికి వచ్చి తన్నుకుంటూ తీసుకెళ్ళి వోటు వేయించారు. అసలు ఈ ఓటు ఏంది. ఈ తన్నుడేంది అర్థంకాక రాము గజ గజ వనుక్కుంటూ ఇంటి దగ్గరే ఉండిపోయిండు.

× × ×

సాయంత్రం సమయం. ఊళ్ళో ఎవరి ముఖాల్లో చూసినా ఆందోళన స్పష్టంగా కనిపిస్తున్నది. చంటి పిల్లల ఏడ్పులు తప్ప ఎటువంటి శబ్దం లేదు. యుద్ధం ముందు ప్రశాంతత లాగవుంది. ఎప్పుడేం జరుగుతుందో ఎంత భయంకరమైన వార్తలు వినాల్సి వస్తుందోనని క్షణమొక యుగంగా గడుపుతున్నారు. సాయంత్రం ప్రాంతీయ వార్తలు వచ్చే టైం కాబట్టి అందరూ పాన్ డబ్బా దగ్గర గుమిగూడి ఉన్నారు. ఇంతలో బాగా తాగిన ఎర్ర సమ్మక్క అటు వస్తూ ఒక వార్త మోసుకొచ్చింది.

"ఓ అన్నలూ గిక్కడేం చేస్తున్నారు. నేలుప గొండ నుండి పోలీసులు మన ఊళ్ళోకొత్తాండ్రు తప్పుకోండ్రి" అంది.

"ఎందుకటా" ప్రశ్నించాడు మల్లయ్య.

"ఎందుకేంది ఆ ఊల్లో ఉన్న ఓట్ల డబ్బులను జీపుల మండల కేంద్రానికి తీసుకపోతే అన్నలు మందుపాతర పెట్టి పేల్చితారని భయంతో మన పూరోళ్ళని తీసుకపోవటానికి వస్తుండ్రు" అంటూ అక్కడి నుండి వెళ్ళిపోయింది ఎర్రసమ్మక్క. అక్కడ ఉన్న వాళ్ళంతా పిడుగు పడ్డట్టు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. ఇప్పుడే చేద్దాం ? ఎటుపోదాం ? వాళ్ళకు మాత్రం దొరకవద్దు అని భావించిన మల్లయ్య పోశాలును పిలిచి

"ఇగో తమ్మీ నీవు ఊళ్ళోకు పోయి పోరగాండ్రకు చెప్పు పో. సీకటి పడుతుందాయే. మన ఊరు బయట కుంట కట్టకాడ పాల సముద్రాలు బాగున్నాయి కదా. గక్కన్నేపోయి దాక్కుంటం." అని మల్లయ్య చెప్పిన వెంటనే అక్కడున్న వాళ్ళంతా కుంట కట్ట దోవ పట్టారు. అప్పటికే చీకటి పడింది. కాని ఆరోజు ఆకాశంలో మబ్బులేమీ లేకపోవడంతో పిండిలాగా వెన్నెల కాస్తోంది. అందరూ ఆ చెట్ల వెనుక దాక్కొని ఉన్నారు.

ఇంతలో వాళ్ళున్న ప్రాంతానికి దగ్గర్లో ఏదో చప్పుళ్ళు వినిపించింది. దీంతో చెట్ల వెనుక దాక్కున్న వాళ్ళంతా ఏదో గుసగుసలు పెట్టారు. మల్లయ్య వీలైనంతలో అందరికీ ధైర్యం చెబుతున్నాడు. అటూవైపు నుంచి అర్థం కాని భాషలోని మాటలు వినిపించడంతో అందరిలో కలవరం మొదలయింది. ఇక ఏ మాత్రం అనుమానంలేదు. వాళ్ళు పోలీసులే అన్నాడు మల్లయ్య. ఇప్పుడేం చేద్దాం అన్నాడు పోషాలు. ఇక్కడే ఈ చెట్ల సాటుకు పడుకుందాం అన్నాడు మల్లయ్య.

ఓట్ల డబ్బులు తీసుకొని పడుతూలేస్తూ వస్తున్న పోలీసులు కూడా అదే సమయంలో చెట్ల పొదు వెనుక నుండి వచ్చే గుసగుసల్ని విన్నారు. ఇంకేముంది. నక్సలైట్లే అక్కడ మాటుగాని వున్నారని భావించి తలలపై వున్న ఓట్ల డబ్బాలను క్రింద పడేసి పొజిషన్స్ తీసుకున్నారు.

"మేం పోలీసులం. మిమ్ముల్ను ఏమీ అనం. మీరు వెళ్ళిపొండి" అంటూ మొత్తుకోవడం మొదలుపెట్టారు. అనుకొని సంఘటన ఎదురైంది. సంఘనాయకులు కొందరు గాబారాకు గురైనా వెంటనే తేరుకొని ఇక ఏమైనా సరే పరిస్థితిని చేయి దాటి పోనివ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. వాళ్ళు వెంటనే

"మేం అన్నలం. ఆయుధాలు వదేసి లొంగిపొండి. లేకపోతే బాంబులేసం" అంటూ బిగ్గరగా అరిచారు. దీంతో బెంబేలెత్తిన పోలీసులు బతుకు జీవుడా అంటూ ఓట్ల డబ్బులను అక్కడే వదిలేసి, కాళ్ళకు బుద్ధి చెప్పారు. ఎటు వైపు పరుగెత్తుతున్నారో వాళ్ళకే అర్థం కావటంలేదు. ఇదే అదనుకొని గ్రామస్తులంతా మెల్లగా ఊళ్ళోకి వెళ్ళారు. ఇక పోలీసులు దారులు తెలువక గందరగోళంలో దాదాపు రెండుల గంటపాటు తిరిగి చివరకు అదే గ్రామానికి చేరుకున్నారు. వచ్చీ రావడంతోనే ఊరోళ్ళందరినీ పిలిచి

"అరేయ్ ఈరోజు మీ ఊరికి అన్నలొచ్చిన్రా. నిజం చెప్పండి" అని ఎస్.ఐ. అడిగాడు.

"ఎప్పుడూ వచ్చేటోళ్లేసార్. ఈరోజైతే రాలేదు సార్" అని గుంపులో నుంచి ఒక వృద్ధ వయస్కుడు చెప్పాడు.

ఒక దీంతో పోలీసులకు లోపల ఉండే నక్సలైట్లేనని మరింత నమ్మకం కలిగింది. వాళ్ళు ఇటే రావచ్చునని బెంబేలెత్తిన ఎస్.ఐ. వెంటనే ఆ వూరి నుంచి మండల కేంద్రానికి వెళ్ళడానికి సిద్ధమవడంతో ఊళ్ళోని జనమంతా ఒక్కసారిగా గొల్లున నవ్వారు. ఉదయాన్నే [illegible] ఎస్.ఐ. "అన్నలు" అని చెప్పగా పారిపోవటం చూసిన ప్రజలకు కిరాయిమూకల [illegible]తో అర్థమయిపోయింది.

(గత జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఒక గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా ......)

.... 48వ పేజీ తరువాయి

కొండంత ధైర్యాన్ని నూరిపోశారు. నిబ్బరం కలిగించారు. చెక్కు చెదరని ఉక్కుల సంఘాల నిర్మాణంలో ఒదిగిపోయేలా చేశారు. ఇది గిరిజనోద్యమ చరిత్ర దీని వెనకాల గోచీ గుడ్డలతో ఎండకి ఎండే వానకి తడిసే కొండల చాటున బండలు కొట్టే గిరిజనులున్నారు. కండ బిగువు కలిగినట్టి కొండజాతి వీరులున్నారు వీళ్ళని కూడగట్టిన గిరిజనసంఘాలున్నాయి. వీళ్ళకి రాజకీయ పాఠాలు పిట్టకథల్లాగా చెప్పిన పాణిగ్రాహి వున్నాడు. అతని ఆటలున్నాయి. పాటలున్నాయి అన్నింటినీ మించి గిరిజనుల గుండెల్లో ఎప్పటికీ ఆరిపోని జ్యోతి వెంపటాపు సత్యమున్నాడు. అతనే 'కొండగాలి గురువు'. ఇది చరిత్ర. ఎవరి వ్యాఖ్యానాలు వారివి. ముందు నిలిచిందెవరో, పారిపోయిందెవరో, పోరాడిందెవరో, నెత్తురోడ్చిందెవరో, నెత్తురుటేరుల్లో మునిచిందెవరో అక్కడ కొండ కొండకి తెలుసు. ఆ కొండల వూసులన్నీ భూషణానికి తెలుసు. అందుకే

కదిలింది కొండకొండా

ఎగిరింది ఎర్రజండా

అంటూ భూషణం పలవరిస్తూనే వుండేవాడు.

ఇది కొండగాలి చరిత్ర, ఉద్యమచరిత్ర. ఉద్యమాన్ని అణచడానికి పాలకులు సాగించిన దమనకాండలో ప్రజలూ, వాళ్ళనంటి పెట్టుకుని వున్న కార్యకర్తలు చెల్లించిన మూల్యం అమూల్యమైనది. ఇది ఒక దశ. ఇది మారిందేగాని ఆగిపోలేదు. ఈ మార్పులో పాలకుల మాయోపాయాలు, వాళ్ళు పన్నిన పలు కుతంత్రాలు, కల్పించిన భ్రమలు అన్నీ చోటు చేసుకున్నాయి. వీటిని ప్రజల్లో చొప్పించడానికి ప్రభుత్వయంత్రాంగం గట్టిగా పూనుకుంది ఇవే కొత్తగాలి అనే భ్రమకొల్పింది. కొండగాలి భూషణం ఆ కోనల్లో దాదాపు ఆఖరిదాకా సైకిల్ మీద తిరుగుతూ ఆనాటి గిరిజన రైతుల్ని కలుస్తూ కొత్తగాలి అసలు పోను అవగతం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేశాడు. కాని కొండగాలి ఉత్తర తెలంగాణాలో కొనసాగుతోందని, శ్రీకాకుళం మళ్ళీ రాజుకుంటోందనే ఆశాభావం ఆయన అంతరాంతరాల్లోకి చొరబడలేదు. ఆయనలో తపన, తహతహ చివరి వరకూ వున్నాయి. కానీ ఒక విధమైన నిరాశ నిర్వేదం ఆవహించి ఆయన మనసుని కుంగదీశాయి. ఇందువల్ల ఆయన వ్యక్తిగతంగానే చాలా నష్టపోయాడు. ఎందుకంటే ప్రజలని వదిలి మనగలిగే స్వభావం కాదాయనది. అంత తేలిగ్గా మరో దారిలోకి మరలే మనిషి కూడా కాదాయన. ఏ విషయాన్నయినా గుండెకి పట్టించుకునే ప్రేమ, అభిమానం వున్న వ్యక్తి. అంతేకాదు. 'ఎండకి ఎండిన పుల్లలు ఎక్కువ వేగంగా అంటుకున్నట్టే కూలిపోయిన మనుషులే తొందరగా తిరగబడతారని భూషణం గారికి తెలుసున'ని రావిశాస్త్రి అన్నాడు భూషణం అందుకే మేరంగిని వదిలి మనగలిగే వాడుకాదు.

ఈ మాట డాక్టర్ కృష్ణమూర్తిగారు బాగానే పసికట్టారు. భూషణం మీద వున్న అపారమైన అభిమానంతో ప్రతిసారి చికిత్స చేసి మానసికంగా శారీరకంగా నయం చేసి మరీ ఆప్యాయంగా పంపేవారాయన. చివరి రోజుల్లో భూషణానికి జలోదరం ముంచుకొచ్చింది. చికిత్సకి చెయ్యి దాటి పోయింది. చివరి దశ గుర్తించిన డాక్టర్‌గారు ఎంతో సున్నితంగా, మార్దవంగా "ఆయన మనసంతా మేరంగి చుట్టూనే వుంటుంది. అక్కడికి వెళితేనే ఆయనకి శాంతి" అన్నారు ఆ ప్రకారమే మేరంగి తీసుకెళ్ళారు. మేరంగి చేరగానే కళ్ళు విప్పిచూసి కోమాలోకి జారుకున్నాడు. మూడు రోజులు తిరక్కుండానే కళ్ళు మూశాడు భూషణంగారు.

తన చుట్టూ జరుగుతూన్న అన్యాయాలకి ఆగ్రహించి 'న్యాయం'కి నడుంకట్టాడు భూషణం. పరిస్థితుల్నీ మంచి చెడ్డల్ని పరిశీలించి తన మనసుకి తాను ఓ 'తీర్పు' చెప్పుకున్నాడు. ఆవేదనతో 'అడవి నంటిం'చాడు. 'కొండగాలి', 'కొత్తగాలి' మధ్యకాలంలో ఆయన రాసిన రేఖా చిత్రాలే 'సిక్కోలు జీవితాలు ఎంతోమందికి తప్పనిసరిగా తెలియవలసిన అపారమైన విప్లవ సంపదని ఈయన అందరికీ పంచిపెట్టాడు. 'సిక్కోలు జీవితాల్లో' పాణిగ్రాహి జముకు వినిపించింది కైలాసం కార్యదీక్ష కనిపించింది. వెంపటాపు క్రియాశీలక పాత్ర కళ్ళకక్కట్టింది. చుట్టుపక్క లున్న యువ రచయితలకి అవసరమైన సహాకారాన్ని కడదాకా అందిస్తూనే వచ్చాడు భూషణంగారు.

ఇవేళ భూషణం మన మధ్య లేకపోయినా కొండగాలి ఇంకా వీస్తూనే వుంది. సిక్కోలు జీవితాలు చిక్కగా కనిపిస్తూనే వున్నాయి. ప్రజలు అభిమానంతో వెనువెంటనే కట్టిన స్మారక స్థూపం లోంచి భూషణం సారు కనిపిస్తూనే వున్నాడు.

కథ

కొత్తదారి



అజాద్

రాత్రి వర్షం వడి మబ్బులు విచ్చుకొనిపోయాయి. సూర్యోదయం అయి లేత కిరణాలు భూమిని తాకుతున్నాయి. రాత్రి వడిన వర్షానికి నీల్లు అక్కడక్కడ పారుతున్నాయి. సూర్యకిరణాలకు పచ్చిగడ్డిపైన నీటి బిందువులు ముత్యాల్లాగా మెరుస్తున్నాయి. గ్రామంలో హడావుడిగా రైతులు నాగల్లు కట్టడానికి ఎడ్లను పట్టుకోవడానికి పలుగులు పట్టుకొని పరుగెత్తుతున్నారు. అచ్చన్న పొలం వంతులు వారిగా ఈ రోజు దున్నాల్సింది ఉంది. అచ్చన్న తనతో పాటు తోటి తొమ్మిది మంది రైతులను దున్నటానికి వెల్లెందుకు పురమాయిస్తూ నాగల్లను కట్టాడు. రాంర్రో ! రాంర్రి ప్రొద్దుఎక్కుతుంది ! అంటూ కేకలు వేసాడు అచ్చన్న. గబాగబా నాగల్లు కట్టుకొని ఊరు చివర ఇరువై నాగల్లు జమ అయ్యారు. పదండి ! పదండి ! అంటూ నాగల్లను తరుముతూ అచ్చన్న పొలం వైపు వెల్లారు రైతులు.

గ్రామ రాజ్యకమిటీ గత నెలలో చేసిన తీర్మానం ప్రకారం 'రాయిగూడెం' గ్రామంలో ప్రజలందరు కలిసి కట్టుగా పది కుటుంబాల వారు ఒక్కొక్క జట్టుగా ఆ గ్రామంలో అయిదు జట్లుగా తయారై పొత్తులో దున్నుతున్నారు. గామంలోని ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. "ఏమే అచ్చన్న ఈ రోజు నీ పొలం దున్నుడు వర్షం పడడం ఒకేసారి జరిగింది. పాయిదల పడ్డవు "అంటూ నాగలిని చాలు వెనుక చాలుగా దున్నుతు అన్నాడు రామన్న. నిజమేనే కాని అసలు ఈ యేడు వర్షాలు సరిగా పడటంలేదు. కాలమేమో వెనక అయితాంది పంటలు పండుతాయో లేదోనే అన్నాడు అచ్చన్న కక్కా! అర్రె! అర్రె ! అంటూ ముల్లుకర్రలో ఎడ్లను పొడుస్తూ "ఏమోనే ఈ ఏడు' రామన్న. ఒకేసారి తన భూమిలో ఇరువై నాగల్లు కట్టి దున్నడం అచ్చన్న ఇదే మొదటిసారి. సహకార పద్ధతిలో సమష్టిగా దున్నె ప్రకారం ఇప్పటికి నలుగురి రైతుల పొలం దున్నడం పూర్తి చేశారు. ఒక్కొక్క రైతు పొలం రెండు రోజులు దున్నారు. ఐదవ రైతు అచ్చన్న వంతు వచ్చింది. ఒక్క పొంటెలోనే మూడు ఎకరాలు పూర్తి చేశారు. నాగల్లు విడిశారు. అచ్చన్నకు మనసులో సంతోషంగా ఉంది. చేతులు కడుక్కొని భోజనాలకు ఉపక్రమించారు. "ప్రక్క ఊర్లలలో కూడా నాగల్లు జమ చేసి పొత్తు దున్నుతుంటే తొందర తొందరగా ఒకరి పొలం తరువాత ఒకరయి అయిపోతున్నాయి" అంటూ ప్రక్కన అన్నం తింటూ ఉంగాల్ అచ్చన్నతో అన్నాడు. నిజమేనే ! మన గ్రామ రాజ్యకమిటీగా పని మంచిగా చేసింద్రె అన్నాడు. రామన్న అదేకాదు ఎడ్లు లేనోనికి కూడా సహాయంగా దున్ని పెడుతున్నాము మన మల్లన్న అసుంటోడు కూడా ఫాయిదల పడ్డడు" అన్నాడు ఉంగాల్. తన పొలం కూడా దున్ని పెట్టినందుకు మనసులోనే అభినందనలు తెలుపుకుంటూ "నవ్వాడు" మల్లన్న. అందరూ భోజనాలు ముగించుకున్నారు. రెండో పొంటె కూడా పొలం దున్ని అలసి సొలసి ఇల్లు చేరుకున్నారు.

స్నానం చేసి వచ్చి మంచంలో తాపీగా కూర్చొని పొగాకు నలుస్తున్నాడు అచ్చన్న. అచ్చన్న రాయిగూడెం గ్రామ రాజ్యకమిటీ సభ్యుడు "ఏం చేస్తున్నవే అచ్చన్న ! నా కూడా కసింత పొగాకు పెట్టు" అంటూ వచ్చాడు. గ్రామ రాజ్యకమిటీ

అధ్యక్షుడు రాజన్న. రా! కూసో ! పొగాకు కొంచమే కేకవేసాడు అచ్చన్న. మంచలో అచ్చన్న పక్కకు కూసున్నాడు మరీ అన్నాడు అచ్చన్న. మన ఊల్లో సహకార పద్ధతిలో పొత్తుల వ్యవసాయం మంచిగానే సాగుతుంది కాని గా పటేల్, సర్పంచు, రామస్వామి లాంటి వాల్లు ఎవరితోటి పొత్తుల వ్యవసాయంలో కలుసుడు లేదే అన్నాడు రాజన్న. గా ఉన్నొల్లు ఎందుకు కలుస్తరే వాల్లకు గొడ్లు - నాగల్లు - మనుషులున్నారు వాల్లు ఆసాములు వాల్లు మనతోటి యాడ కలుస్తరు అన్నాడు అచ్చన్న. వాల్లు కలువకపోతే మాయేగాని గాని చెంద్రన్న, బుచ్చన్న కూడా పొత్తుల దున్నెకాడ కలువలేదు అని సందేహాన్ని వ్యక్తం చేస్తూ గయన్ని విషయాలు మాట్లాడేటందుకు గ్రామ రాజ్యకమిటీ మీటింగు చేసుకొని మాట్లాడుకుంటే అయితది అని అన్నాడు రాజన్న. నిజమేనే ! మన మీటింగు అయి నెల రోజులైయింది. మీటింగు చేసుకుంటేనే మంచిది అన్నాడు అచ్చన్న. రేపు నీవ్వే పోయి మన గ్రామ రాజ్యకమిటీ సభ్యులకు కబురు చేయ్యి భామాల్ కేతులు కాడ మీటింగు అయిదాము నేను సాలన్నకు చెపుతాను గాని నువ్వు పుల్లక్కకు, భామాల్‌కు చెప్పు పోత, రాత్రి బాగా అయింది అని లేచాడు రాజన్న. రేపు మాట్లాడుకుందాము అని రాజన్నను సాగనంపాడు అచ్చన్న.

గ్రామ రాజ్యకమిటొల్లు ఇంకా రాకపోయిరి అని మనసులో అనుకుంటూ భామన్న కేతులులోపట నిప్పు రాజేశాడు. మాటలు వినపడం గమనించి భామన్న కేతుల్ బయటికి వచ్చాడు. అచ్చన్న, రాజన్న రావడం చూసి ఏయే ఆలస్యమయింది అన్నాడు భీమన్న. గొడ్లు కట్టేసి వచ్చేసరికి ఆలస్యఅయిందె అంటూ కేతులో పటికి వచ్చారు ముగ్గురు. పుల్లక్క, సాలన్న, ఇంకా రాలేదా! అన్ని ప్రశ్నించాడు రాజన్న ఏరి ఇంకా రాలేదే మా పొరగాని తోటి కబురు పంపుతా అంటూ రెండు అడుగులు వేసి ఒరే ! పేకా (పిలగా)గా సాలన్న, పుల్లక్కను పిలువుపోరా అని గొడ్లు కట్టేసి పోతున్న భీమన్న తన కొడుకును కబురు పంపాడు. కొద్దిసేపట్లో సాలన్న, పుల్లక్క కూడా కేతులుకు చేరుకున్నారు.

మరి మన ఎజెండా సురువు చెద్దాము మన మీటింగు పళం చేసి పొయింది నెల రోజులు అయింది మనం కొన్ని విషయాలు మాట్లాడుకొని ఊరు మీటింగు చేసి చెప్పాలి ఎవలో ఒకరు ఎజెండాలో మాట్లాడే విషయాలు చెప్పుకు రాండ్రి అని అన్నాడు రాజన్న. భామన్న సురువు చేయే అని అచ్చన్న భామన్నతో అన్నాడు. భామన్న సహకార సంఘ కమిటీ సభ్యుడు, గ్రామ రాజ్యకమిటీ సభ్యుడు కూడా. చుట్టలో పొగాకు సరి చేసి నిప్పు అంటించుకొని గప్పున పొగ ఒక బుక్క ఊదుతు ఏం చెప్పాల్నే రాజన్న మన ఊరిలోని సహకార సంఘం వడ్లు పన్నెండు బస్తాలుండె ఎనిమిది బస్తాలు అందరు అప్పుకు కొంటబోయిండ్రు ఇంకా నాలుగు బస్తాలు మిగిలినయి అని ఏం చెద్దాము మీరే చెప్పాలి. ఆ వడ్లు అట్లనే ఉంటె కరాబు అయి పోతాయి గాసంగతి ఎజెండాలో మాట్లాడి చెప్పాలి. నాది గది ఒక్కటె మాట ఉంది అని చాలించాడు భామన్న. సరే ! భామన్నది అది నువ్వు చెప్పె సాలన్న అని సాలన్న మొగం చూస్తు అన్నాడు రాజన్న. సాలన్న గ్రామ రాజ్యకమిటీలో వికాస్ (అభివృద్ధి) కార్యక్రమాల కు బాధ్యుడు. మరి మనం ఎండకాలంలో ఊరంత కలిసి సమష్టిగా పనిచేసి చెరువు పోసుకున్నాము నెల రోజులు ఆడోల్లు మొగొల్లు కష్టపడి పని చేస్తిమి మరిగది ఇంకా కట్ట పోసి - కాలువ కూడా తీయాలి అని దళం చెప్పింది. ఇంక వారం రోజుల పని ఉంది. మన ఊరొల్లలను చెరువు పని పూర్తి చేయడానికి పురమాయించాల్నే అని తన అభిప్రాయం చెప్పాడు సాలన్న నువ్వు చెప్పు పుల్లక్క అన్నాడు రాజన్న. నాది ఏముంది ఏమి లేదు అని నిట్టూర్చుతూ నెగడు కట్టెలు దగ్గరగా వేసి మంట చేసింది పుల్లక్క. మంట వెలుగులో అందరి మొకాలు ఎర్రగా కనిపిస్తున్నాయి. పుల్లక్క నేల మీద ఏదో గీస్తూ గా అర్జున్ భార్యను రోజు కొడుతుండు. రెండు ఏడ్ల నుంచి పోరి లక్ష్మి తిప్పలపడుతుంది. తాడిచెట్టు కట్టి కొట్టిండట మొన్న గాపోరి వొచ్చి నా పంచాయతీ చేయాలి, నాకు ఇడుపుగాయితం ఇప్పించాలి. నా పంచాయతీ చేయాలని పట్టుపడుతుంది. వానికి ఎన్నిసార్లు బుద్ధి చెప్పినా వినడాయే. లక్ష్మి పంచాయతీ ఎట్లాగైనా చేయాలి రాజన్న అన్నది పుల్లక్క. గదేకాదు ఎర్రన్న బిడ్డలేదు పార్వతికి కారం నాగేశ్ గర్భిని చేసిండు పోరి అయ్య అవ్వ నువ్వే కొంటపో అంటె నేను కాదు అని బుకాయిస్తుండు గా పోరి సంగతి మల్ల పంచాయతీ చేయాలి నాది గంతె అని తల ఊపింది పుల్లక్క. సరె ! నువ్వు చెప్పె అచ్చన్న. నాదే ముందె సంఘం మీటింగు చేసివాను డి.ఎ.కె.ఎం.ఎస్.లో మనం అనుకున్న పనులు చేస్తున్నారు. కానిగా చెంద్రన్న, బుచ్చన్నకు చెప్పాల్నే వాల్లు ఎందుకు పొత్తుల వ్యవసాయం చేసుట్ల కలుసుడులేదు అని రాజన్న మొగం చూస్తూ కలిసి పని చేసుకునే దాని మీద నమ్మకం లేదు వాల్లకు ఏవో సందేహాలున్నాయి. అందరూ వస్తారో రారో వాల్ల పని చేస్తే నా పని యాడవెనక బడిపోతుందో అనే అనుమానం ఉంది. వాల్ల అనుమానం దూరం చేయాలి అర్థం చేయించాలే అన్నాడు రాజన్న. నిజమేనా ! రేపు ఊరు మీటింగులో చెప్పాలి అన్నాడు సాలన్న.

నేను రెండు ముచ్చట్లు చెప్పుతానే అని రాజన్న తల పైకెత్తాడు. గ్రామంలో వికాస్ కార్యక్రమాలకు ఒక సబ్ కమిటీ పెట్టాము. చెరువు పని చేసేది ఉంది. ఇంకా విద్యా, వైద్యం, సాంస్కృతి (పెండ్లి, పండుగలు, చావులు) విషయాలు కొన్ని నడు-న్నాయి. కొన్ని నడుచుడు లేదు. మొన్న మీటింగులో దళం చెప్పింది కదా ప్రయోజనపు సురువు చేయించాలి. మరొక ముచ్చట సొం మందులు పెట్టినం. కొందరు కొంటున్నారు, కొందరు ఉద్దెర తీసుకుపోతుండ్రు, కొందరు అసలు రావటంలేదు. వస్తె పూజారి కాడ పోతుండ్రు గా విషయం మల్ల ఊరోల్లకు చెప్పి చూడాలి. పెండ్లిల్లు - పేరంటాలు మనం చెప్పినట్టే నడుస్తున్నాయి. కాని గా ముచ్చట్లు మనం మాట్లాడుకోవాలి. చెప్పండ్రి ముందు గాల గా సహకార సంఘం ఎడ్లను ఏంచేద్దాం అని ఎజెండా మొదటి పాయింటు లేవనెత్తాడు రాజన్న. వాటిని ఏం చేసుడే ఆ వడ్లన్ని ఊరోల్లు అందరు కలిసి పటేల్ ఇడిచిపెట్టిన కుంట - పొలం లో దున్ని ఇత్తనాలేసి పొత్తులనే కావలి చేసి పొత్తులప ఉంచి ఊరుపొత్తుల్నే వడ్లను పెడితె అయితది అని అచ్చన్న తన అభిప్రాయం ఖండితంగా చెప్పాడు "నిజం మాట చెప్పినవే అచ్చన్న" అని సాలన్న కూడా అభిప్రాయం చెప్పాడు. సరె ! అలాగే చేద్దాం అని అందరూ ఒప్పుకున్నారు.

గది సరె ! కాని చెరువు పని చెస్తె బాగా వర్షం వస్తే కట్టకొట్టుకపోతది బందోబస్తు చేయాలని అని సాలన్న తన పాయింటూ లేవదీసాడు. దానికి ఒక పని చేద్దాం ఊరోల్లు పొత్తుల దున్నుడు ఈ వారం రోజుల్లో ముగిస్తారు. ఆ తరువాత ఎవరి భూమి వాల్లు దున్నుకుంటారు గదా అప్పుడు ఒక్క పొంటె నాగలి కట్టి మరో పొంటె వారం రోజులు చెరువు పని పూర్తి చేద్దాం ఏం అంటారు చెప్పండి అని రాజన్నె ముగించాడు సరె ! అలాగే చేద్దాం అని అందరూ నచ్చినట్లు కూడ పలికారు. మరి గ్రామ పంచాయతీల సంగతి చెప్పు రాజన్న అని నిలదీసినట్లుగానే అడిగింది పుల్లక్క. రేపు ఆదివారం నోముడు (ఆదివాసులు కొన్ని ఏరియాల్లో పనుల ఒత్తిడి సీజన్‌లో ఆదివారం సెలవు దినంగా పాటిస్తారు దాన్ని నోముడు అంటారు) కదా ఆరోజు ఊరు మీటింగు చేసి పంచాయతీలు కూడా మాట్లాడితే అయితది మీ మహిళాసంఘం వాళ్ళే మాట్లాడాలి అన్నాడు రాజన్న. మాట్లాడక పోతే నేను వాన్ని జుట్టు బట్టి మాట్లాడుతా అంది పుల్లక్క ఆడోల్లు - మొగోల్లను అడిగి ఇటు - అటు తెలుసుకొని ఏదో ఒకటి తెంచి వేద్దాం అన్నాడు రాజన్న. లేదు లేదు లక్ష్మికి ఇడుపు గాయితం ఇప్పియ్యాలి ఆడోల్లందరు అదే అంటున్నారు గా నాగేశ్‌కు గట్టిగ చెప్పి పార్వతిని ఉంచుకొమ్మని చెప్పాలి. అలాగే చేద్దాం లేవే నీదో గొడవ అంటూ భీమన్న సుట్ట ముట్టిస్తూ అన్నాడు. రేపు తెల్లవారం

అంటూ అందరు ఒప్పుకున్నారు.

మరి చదువు కున్నోడు మన నారాయణ ఉన్నాడు వాని తోటి వయోజన విద్య బుధవారం నుండి సురు చేద్దాం. మందులను కొనుక్కోని పోవాలని అని చెపుదాం. ఊరోల్లు దళం వస్తే దళం కాడికి పోయి మందులు అడుగుతుండ్రు కాని గ్రామంలోని మందులు కొనడంలేదు ప్రజలకు అర్థం చేయించాల్నే అచ్చన్న అని అచ్చన్న మొగం లోకి చూస్తూ అన్నాడు రాజన్న. నిజమే చెపుదాం అన్నాడు అచ్చన్న. రాత్రి బాగ అయింది. ఆకలి అవుతుంది తొందరగానియ్యి మీటింగు అని అన్నాడు భీమన్న. సరె ! మీటింగు అయిపోయింది. రేపు పొద్దున్నే ఊరోల్లందరికి మామిడిచెట్ల కాడ జమ కావాలని చెప్పాల్నే అన్నాడు రాజన్న. లేవబోయి మల్లా ఒక ఆలోచన రావడంతో కూసొని మొన్నట్ల రాంపురం, మోదుగుపల్లికి పోలీసోల్లు వచ్చి పోయిండ్రుట కాసింత జాగ్రత్తగా ఉండాలి. మన పోరగాల్లకు పోలీసోల్ల సత్తా చేసుకుంటా ఉండమని చెప్పాలి. మనం అంతా జాగ్రత్తగా ఉండాల్నే. లేకపోతే నమ్మిచ్చి మన మీద పడతారు అన్నాడు రాజన్న. మనందరం కట్టు గుంటె వాడేం చెత్తాడు పోలీసు కుక్కలు వస్తే బాంబులేసి బుద్ధి చెప్పాలి అని అచ్చన్న మాట్లాడాడు. మనం గ్రామంలో గ్రామ రాజ్యకమిటీ పెట్టుకొని ప్రభుత్వాన్ని మనమే నడిపించుకుంటున్నాము గా విషయం పోలీసొనికి తెలియకుండ జాగ్రత్తపడాలి అని సాలన్న అన్నాడు. నిజమే సరే పోదాం అని లుంగీలు దులుపుకుంటూ లేచారు. బాగా చీకటిగా ఉంది. తలా ఒక నిప్పు కొర్రాయి పట్టుకొని ఊపుకుంటు ఎవరి ఇంటికి వారు దారీ తీసారు.

***

గబాగబా అన్నం తిన్న లచ్చులు పొగాకు సంచి తీసి పొగాకు నున్నం చేతిలో పెట్టుకుని నలుచుకుంటూ ఊరు చివరి మామిడిచెట్ల వైపు దారి వట్టాడు. రాండ్రో ! రాండ్రి ! ఊల్లో మీటింగున్నది తెలువదా అందరికి కబురు అందింది కదా. తొందరగా జమ కావాలి అంటూ చుట్టుప్రక్కల ఇండ్ల వారికి కేకలు వేస్తూ నడిచాడు. అప్పటికే ఊరిలోని జనం దరిదావుగా జమ అయ్యారు. ఆడ, మగ, పిల్లలు కూడా మీటింగు వినడానికి అక్కడక్కడ కూర్చున్నారు. వాగొడ్డుగూడెం వాల్లు ఇంకా రాలేదేయే లచ్చులు అన్నాడు రాజన్న. కబురు చెప్పినమే వాల్లు ఎప్పుడు ఆలస్యంగానే వస్తారు అన్నాడు లచ్చులు. కొంతసేపటికి వాగొడ్డుగూడెం రైతులు కూడా వచ్చారు. దగ్గరికి రాండ్రి అంటూ ఒక్క దగ్గర చేర్చాడు రాజన్న. మీటింగు ఎక్కడ నుండి మొదలుపెట్టాలో ఆలోచిస్తూ కామ్రేడ్స్ దాదలోరి (అన్నలారా !) అంటూ మొదలుపెట్టాడు. "రోజు మన ఊర్లో కొన్ని విషయాలు మాట్లాడాల్సి వుంది. సర్కారు మనకు ఎలాంటి వికాస్ చేయకపోయినా మనం సంఘం పెట్టుకొని గ్రామ రాజ్యకమిటీ నాయకత్వంలో ఊర్లో అన్ని పనులు చేసుకుంటూ పోటీ సర్కారు నడుపుకుంటున్నాము. సర్కారు చెరువు పోయకపోయినా మనందరం కలిసి పొత్తుల చెరువు పోసుకున్నాము. పని అంతా యిపోయింది కాని ఇంకా కొంత కట్ట ఎత్తు పోసి కాలువ తవ్వేపని ఉంది. అందరం పోయి వారం రోజులు పని చేస్తే అయిపోతది ఏమంటారు జనతా (ప్రజలు) చెప్పాలి.

నిజమే ! చెరువు పోసినం కాని పోసిందేదో గట్టిగ పోయాలి కాలువ తీయాలి లేకపోతే కొట్టుకుపోతది. అందరు కలిసి చేస్తేనే అయితది అని నోట్లో చుట్ట తీసి తుపుక్కున ఉంచుతూ పాడియం మసులాయన అన్నాడు. మరి ! గాదున్నుడు ఉంది కదనే ఈ పనులు అయితే చూద్దాం అంటూ అడ్డువచ్చాడు ఉంగాల్. గట్టి అయితే వర్షాలు బాగవస్తే చెరువు కొట్టుకపోతది మనం చేసిన కష్టం గంగలో పోతది చచేసుడే పడతది అని అచ్చన్న బలంగా వాదించాడు. ఒక పొంటె పొలం దున్ని రెండో పొంటె చెరువు పని చేద్దాము అని రాజన్న అనడంతో అందరు ఒప్పుకున్నారు. శుక్రవారం నుండి పని మొదలు ఇంటికి ఇద్దరు తప్పకుండ రావాలి అని జనంలో నుండి సాలన్న గొంతు వినిపించింది. చెరువు విషయం ముగిసింది. నారాయణ ఇగ రావోయ్ అని మందిలో నుండి నారాయణను పిలిచాడు రాజన్న. తను ఏ తప్పు చేయలేదు కదా ఎందుకు పిలుస్తున్నాడు అని మనుసులో ఆలోచిస్తూ మందిలో నుండి ఇటెటు వచ్చి నిలబడ్డాడు నారాయణ. చూడు నారాయణ మనం వయోజన విద్య రాత్రి పాఠశాల మొదల పెట్టాలనుకున్నాము. పలకలు - బలపాలు - దీపం తెచ్చుకున్నాయి. ఇంక నువ్వు సురువు చేసుడే ఆలస్యం అందరు ఇస్కూలుకు వస్తామంటున్నారు ఎం అంటావు చెప్పు అని అడిగాడు రాజన్న. నాదే ముంది మీరు ఎప్పుడు సురువు చేయిమంటే అప్పుడే సురువు చేస్తా అన్నాడు నారాయణ. మీరేమంటారు దాదలోరి (అన్నలారా) అని ప్రజలను అడిగాడు రాజన్న. ఇస్కూలు నడిపించాలి రాత్రే గదా చదువుకోవాలి అనుకునేటోల్లు నేర్చుకుంటారు సురువు చేయాలి ! సురువు చేయాలని ప్రజల మధ్యలో నుండి గొంతులు వినిపించాయి. అయితే సోమారం నుండి సురువు చేద్దాం నారాయణ అని రాజన్న అనడంతో నారాయణ సరె ! అన్నట్టు తలవూపాడు.

మరి మన ఊర్లో సహకార సంఘం ఎడ్లు నాలుగు బస్తాలు మిగిలినాయి మన సంఘ పొల్లు అంటుండ్లు గా పటేల్ కుంట పొలంలో పొత్తుల అలుకుదామని రైతులు మీరు చెప్పాలి. ఏం చేద్దామని రైతుల వైపు చూస్తు అన్నాడు రాజన్న. దానిదే ముందె ఒక్కరోజు అందరం నాగల్లు కట్టుకొని దున్నితే అయిపోతది పొత్తుల్నే కావాలి. చూసుకోవాలి రోజుకు ఇద్దరు రాక (కావలి) ఉందాం అని చింతకింది లచ్చులు అనడంతో అందరు ఒప్పుకున్నారు. ఇదొక్కమాట మరిసిపోయిన మన చెంద్రన్న, బుచ్చన్నగా పటేల్, సర్పంచు గాల్లు పొత్తుల వ్యవసాయంలో కలుసుడులేదు ఎందుకో చెప్పాలి అన్ని రాజన్న పాయింటు లేవనెత్తాడు. మందిలో బండమీద కూచోని నేల చూపులు చూస్తున్న చెంద్రన్న తన పేరు వచ్చేసరికి గబాలున తలపైకి ఎత్తిచూసాడు కాదే ! నా ఇంట్లో గొడ్లు కాసేటోడు లేదు పని చేసేటోడు లేడు ఎటు చూసినా పొరగాడు నేను గట్టిరాలేదు అన్నాడు చెంద్రన్న. ఊరంతా పని చేసుకుంటున్నారు. గొడ్లకాడికి పొరగాడు పోతే నువ్వు రావచ్చు కదా ! ఊరోల్లతోటి మీరు కలువక పోతే మీ కోతలకు, కుప్పల కాడికి ఏ పనికి ఊరోల్లం మీ తోటి కలువం మీ పని మీరే చేసుకోండ్రి అని గొంతెత్తి అన్నాడు అచ్చన్న. మీ ఏ పనికి రాం అని అనడంతో చెంద్రన్న, బుచ్చన్నలో గుబులు పుట్టింది. కలువక పోవుడు మాది పొరపాటేనే రేపటి నుండి బుచ్చిగాడు మొండిగాని తోటి కలిసి దున్నతం అని అన్నాడు చెంద్రన్న. "కలిసి ఉంటె కలదు సుకం" అన్నారు పెద్ద లు. మనం అంతా కట్టుగుండి చేసుకకుంటె ఏ పనైనా సాధ్యం అయితదే గది మీరు తెలుసుకోవాలి అన్నాడు రాజన్న. మరి పటేల్, సర్పంచు గాల్ల సంగతి చెప్పండ్రి అని అచ్చన్న లేచి నిలబడి మాట్లాడం మొదలుపెట్టాడు. మావోల్లు అందరం కలిసి ఎనిమిది నాగల్లు కడుతున్నాము. మా పొలం పని మాకే సరిపోతుంది. ఇంక ఎవరితోటి కలువాలి అసలు మీరు ఏ పనికి రమ్మన్నా, ఏం చెప్పినా ఊర్ల వాల్లతో కలిసే వస్తున్నాము కదా అచ్చన్న ఇంక మేం ఏం చేయాలి చెప్పు అంటూ సర్పంచు వైపు చూశాడు పటేల్. నిజమేనా ! అని సర్పంచు వంత పాడాడు. సరె ! మీ పని మీరు చేసుకోండ్రి గని ఊరు అందరి పొత్తుల పనిలో మాత్రం కలువాలి అని రాజన్న సరిది చెప్పాడు.

మరి మన సంఘపోల్లు ఏదో వంచాయతీలున్నయంటుండ్రు పుల్లక్క నీవు ఇటెటు వచ్చి మాట్లాడు అని పుల్లక్కను పురమాయిస్తూ రాజన్న పక్కకు పోయాడు. పుల్లక్క మాట్లాడానికి వెనకముందు అవుతూనే ఆవేశం తెచ్చుకొని ఒక్కసారే గట్టిగా మాట్లాడనారంభించింది. పార్వతి తోటి ఆడిండు పాడిండు దానికి గర్భిణి చేసి నాకు తెలువదంటుండు నాగేశ్ ఇటురా గా సంగతేందో

చెప్పు అని నడుముపై చేతులు పెట్టుకొని రెట్టించి అడిగింది పుల్లక్క. నాగేశ్ నాకుగా సంగతి ఎం తెలియదు అంటూ లేపిన తలను దించాడు. ఏమే పార్వతి చెప్పు నిజం మాట చెప్పు అని పార్వతి తల్లి పార్వతి చేయి పట్టుకుని జనం ముందుకు తెచ్చి నిలబెట్టింది. పార్వతి సిగ్గుతో తలవంచుకొని అయనే ! గిట్ల చేసిండు ఇవ్వడు నేను కాదంటుండు అని పార్వతి పలికింది. నిజం చెప్పు నకరాలు చేస్తే నడుతది. మీరు మాట్లాడు కుంటుండగా నేను చూడలేద బుకాయిస్తున్నావు అని పూనెం పోషక్క నాగేశ్ దగ్గరకు వెల్లి గట్టిగా నిలదీసింది. అరేయ్ నాగేశ్! వరుస అయిన పిల్ల అయిందేదో అయింది. తప్పు చేత్తవు నాకు తెలియదు అని బుకాయిస్తవా ఎనకటికాలం కాదు పోరి తీసుకుపోయి మంచిగ సాదుకో అని రాజన్న నచ్చ చెప్పాడు. దాన్ని సాదుతావా ? లేదా ? చెప్పు అని పుల్లక్క నిలదీసింది. తను బుకాయించినా కుదరని తెలిసిన నాగేశ్ సరె ! ఉంచుకుంటాను గాని మా అయ్య అవ్వకు కూడా చెప్పుండ్రి అని నాగేశ్ అన్నాడు. మీ అయ్య అవ్వను ఒప్పిస్తాము మేము చెపుతం కాని ముందు నువ్వు పార్వతి చేతిలో చేయి కలిపి తీసుకపో అని అన్నాడు రాజన్న. మందిల నుండి లేచి వచ్చి పార్వతి చేయిలో చేతి కలిపాడు సుకంగా బ్రతుకుండ్రి పొండ్లి అని పుల్లక్క ఇద్దరిని సాగనంపి కూచుంది.

దాదలోరి ఊల్లో ముందులు కొనడంలేదు. భీమాల్ ఉప్పోల్లు వచ్చి ఊల్లో మందులు పైసలు తెచ్చికొంటబొండ్లి డబ్బులు లేకపోతే తరువాత ఇయండ్లి మందుల తోటి రోగాలు పోతాయి కాని మంత్రాల తోటి పోవు వింటుండ్రా అని సాలన్న జనం వైపు చూస్తూ నిలబడి అన్నాడు. అందరు మౌనంగా ఉన్నారు. అవసరం ఒచ్చినోల్లు కొంటబోవాలి మందుల గురించి తెలుసుకొండ్లి ! గంతేనే ఎం చెపుతం అని రాజన్న మొకం చేస్తూ చెప్పాడు సాలన్న.

ఇంతలో మందిలో నుండి లక్ష్మి బయటకు వచ్చి "నా సంగతి చెప్పుండ్రన్న నా మొగుడు రోజు కొడుతుండు, త్రాగి తిడుతుండ్రు నేను వానికి ఉండనంటే ఉండను నేను ఎక్కడన్న పడి చస్తాను కాని వాని తోటి బాధల పడను అని గొల్లున ఏడుస్తూ మొగానికి కొంగు పెట్టుకొంది లక్ష్మి. నిజమేనే గా సంగతి ఒకటి మాట్లాడాలి రాజన్న లక్ష్మి మొగుడు అర్జున్ దాన్ని తాడిచెట్టు కట్టి కొట్టుడు, రోకలి తోడి కొడితే తల పగిలింది ఊరోల్లు చెప్పాలి. లక్ష్మి వానికి ఉండనంటుంది ఏమంటారు ప్రజలారా ! అని పుల్లక్క అడిగింది. తన బండారం ఎక్కడ బయట పడుతుందో అని గుంపులో కూచున్న అర్జున్‌కు గుబులు పుట్టింది. ఏరా ! అర్జున్ ఇటురా గీ సంగతి ఏదో మాట్లాడు అని రాజన్న అర్జున్ బయటికి పిలిచాడు. ఏముందె అదే రోజు ముండడు (గొడవ) చేత్తది నాకు కోపం ఒచ్చి కొట్టిన నా పెండ్లాన్ని నేను కొట్టిన గీ పుల్లక్కకు ఏందట మాట్లాడుతుంది. ఆడోలు సంఘం పెట్టిన కాంచి బాగ పొంగుతుండ్రు. లచ్చిది గట్లనే చెప్పుతది మీరు పట్టించుకోవద్దు రాజన్న అని రాజన్న కండ్లలోకి చూస్తూ అన్నాడు అర్జున్. ఏంటిరా ! మాకు పొంగుడొచ్చిందా ! రెండెండ్ల నుండి పెండ్లాన్ని హరి గోస పెట్టుకుంటు, గొడ్డును బాదుతూ ఇంక బుద్ధి లేక మమ్మల్ని తిడుతున్నావు. నీ సంగతి తెలువదా ఊరోల్లకు అంటూ ఆవేశంగా ముందుకు వచ్చింది మహిళా సంఘం అధ్యక్షురాలు మంగక్క. అప్పుడు రాజన్న అర్జున్ చేయి పట్టిలాగాడు. ఇసుంటొన్ని రెండు వేయిండ్రి అని పుల్లక్క చేయి లేపింది. దానితో హఠాత్తుగానే ఆడొల్లవి - మొగొల్లవి నాలుగు దెబ్బలు నాగేశ్‌కు తగిలాయి. అర్జున్ తలవంచుకొని అక్కడె కూర్చొండిపోయాడు. ఇప్పుడు గాని బుద్ధివచ్చిందా ! బాగా నీలుగుతున్నావు అని రాజన్న గద్దించాడు. నేను వానికి ఉండనంటే ఉండను రాజన్న నాకు ఇడుపుకాగితం ఇప్పించండి. లేకపోతే నేను ఎక్కడనన్న పడి చస్తాను అని లక్ష్మి బావురుమంది. ఊరొల్లు మాట్లాడాలి. ఎం చేద్దాం అని ప్రజల మొగం చూసాడు రాజన్న. నువ్వు చెప్పు అర్జున్ ఏంటిది అని మధ్యలో కల్పించుకున్నాడు రాజన్న. నేను దాన్ని వదిలి పెట్టనే పెట్టను అని గట్టిగానే అన్నాడు అర్జున్. లక్ష్మికి ఇడుపు కాగితం ఇప్పిస్తేనే మంచిది అని మంగక్క అనడంతోనే నిజమే ఇప్పించాలి అని ప్రక్కనే ఉన్న ఆడోల్లందరు గొల్లుమన్నారు. దాన్ని విడిపిస్తేనే మంచిది ఎన్ని రోజులు కష్టాలు పడతది అర్జున్‌కు ఇప్పటికి రెండు మూడు నుట్ల బుద్ధి చెప్పినం అయినా బుద్ధిరాలేదు అని తాడిచెట్టు వీరన్న అన్నాడు. అందరు కలిసి అర్జున్ - లక్ష్మికి ఇడుపు కాగితం ఇప్పించారు.

మీటింగు అయిపోయింది ఇంక ఏమన్న ఉంటె చెప్పుండ్లి అని అన్నాడు రాజన్న. నాదొక ముచ్చటనే మొన్నట్ల ఎండకాలంలో ఊరిలోని గ్యారపరక (ఇప్పపప్పు) సహకార దుకాణం పెట్టి మనం గ్యారపరక కొన్నం కాదా ! ఊరోల్లలకు అమ్మిన లెక్కలు లాభం గురించి చెప్పాలన్నా అని అన్నాడు సహకార దుకాణం నడిపిస్తున్న గుజ్జారాం. సరె చెప్పు అందరు వింటరు అన్నాడు రాజన్న. మనం పదివేల రూపాయల పెట్టుబడి పెట్టి 15 బస్తాల గ్యారపరక కొన్నాము. దాన్ని మార్కెటులో అమ్మితే పదకొండువేల రూపాయలు వచ్చాయి. కాని వేయి రూపాయల రవాణా ఖర్చులకే పోయాయి. ఈ సంవత్సరం లాభం ఏమి రాలేదే రాజన్న అని ముగించాడు గుజ్జారాం. షావుకార్లకు మంచిగనే లాభం వస్తాయి. మనకు ఎందుకు రాలేదే అని ఎవరో మందిలో నుండి ప్రశ్నించారు. మనం ఒకసారే కొంచబోయి అమ్మొచ్చు. కాని షావుకార్లు తీసుకుంటరు అమ్ముతారు వాల్లు అటా తిప్పుతూ తిప్పుతూ డబ్బు సంపాదిస్తార. అసల మనకు ఆ మెలికలు తెలువయి కదా అని గుజ్జారాం అన్నాడు. సరె ! గంతెకదా వచ్చే సంవత్సర చూద్దాంలే అని ముగిస్తు మాట్లాడసాగాడు రాజన్న

ప్రజలారా ! మీటింగు అయిపోతుంది మన అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామ రాజ్యకమిటీ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల చేపట్టాము. సహకార పద్ధతులను అభివృద్ధి చేసుకొని మును ముందుకు పోతున్నాము. ప్రజ కోర్టులోనే ప్రజల సమస్యలను పరిష్కరించ కుంటున్నాము. ఇంతేకాదు ! మనం ఎనో విజయాలు సాధించేది ముందు ఉండి ఎని కష్టాలు - నష్టాలు వచ్చినా ఎంత నిర్బంధంలోనైన గెరిల్లా జోన్ ను మునుముందుకే తీసకోపోతు గ్రామ గ్రామాన గ్రామ రాజ్యకమిటీలకే అని అధికారాలు అనే నినాదాన్ని నిజం చేయాలి గ్రామ రాజ్యకమిటీ అధికారాన్ని నిలబెట్టుకోవలి ప్రజ మలేషియా ఏర్పడాలి. ఎర్రసైన్యం కూడా ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ అధికారాన్ని కూలదోసి ప్రజల అధికారం నిలబెట్టాలి. అందరం కలిసి కట్టుగ పోరాడి విప్లవం విజయవంతం చేయాలి ! విషయం ఎవరు మరువవద్దు. పోలీసొల్లు కూడ దండకారణ్య వ్యాప్తంగా తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. పోలీసులు పొంచి ఉండి మన పైదాడి చేయాలని చూస్తున్నారు. మనం ఇంకొక ముచ్చట మన ఊర్లె నుండి ఇద్దరు కుర్రోల్లు దళంలో చెగారు ఇంకా కుర్రోల్లు దళంలోకి పోవడానికి తయార కావాలి. దళంలోకి భర్తీ కావాలి. ఆడోల్లు - మొగోల్లు కలిసి ధైర్యంగా పోరాడితేనే మన రాజ్యం వస్తుంది అప్పుడే దోపిడీ బంద్ అయి అందరం సుకంగ బ్రతుకుతాం మనందరం గీ కొత్త దారిలో పయ నిద్దాం అని భాషన్ ఇచ్చాడు రాజన్న. మీటింగు అయిపోయింది. కామ్రేడ్స్ అందరూ లేపండి అనడంతో అందరూ లేచి నిలబడ్డారు.

వాగొడ్డుగూడెం వెలుతూ దారిలో పటేల్ సర్పంచు ప్రక్క ప్రక్కనే నడుస్తు మందిలేని కాలిబాటన కదులుతున్నారు. అంత కామూస్ గ సంఘం పొల్లదే నడుస్తుంది. మనం పిల్లి లెక్కె అయిపోతిమి పటేలా అని సర్పంచు సపగుస లాడాడు. ఎం చేస్తం కానూన్ బదలాయింపె ఎం చేస్తం అని లునిస్పాహలును వ్యక్తం చేసాడు పటేల్ చూద్దాం వీల్లది ఎంతకాలం అని సర్పంచు గొనుక్కుంటూ ఇంటివైపు దారి తీసారు)

(గత సంచిక తరువాయి)

అంటరాని వసంతం



జి. కళ్యాణరావు

ఓ నా ఒంటరి చుక్కా ! ప్రకాశింపుము. ఏ చుక్కా ప్రకాశించనంతటి వెలుగుతో, శతకోటి చుక్కలమధ్య, ప్రకాశింపుము. ప్రకాశింపుము.

ఇమ్మానుయేలు నుదుట

ఓ ఒంటరి చుక్కా ! ప్రకాశింపుము, ప్రకాశింపుము. భూ దిగంతాలనంతా నిండిపోతూ బెతిలహేములో జన్మించిన ఒంటరి చుక్కా ప్రకాశింపుము. ప్రకాశింపుము.

నెహెమ్యా ! నువ్వు రాసుకొన్నది నిజమగును గాక! యెరూషలేములో పుట్టిన ఆనంద ధ్వని, దూరమునకు బహుదూరమునకు వినబడుతుంది. ఓ నది వరదైనట్టు, వెల్లువైనట్టు, విస్తారమైన పంట పొలాలు తడిపినట్టు.

సహస్రాబ్ది తొలి కిరణాల ప్రత్యక్ష సాక్షి !

ఒంటరి చుక్కా !

ప్రకాశింపుము. ప్రకాశింపుము.

రూతు జ్ఞాపకాలలో,దాగిన, రూబేను పాత పుస్తకాలలో రూతు గుర్తు తెచ్చుకొనే ఒంటరి చుక్క గీత మది. అది తన కంటపడ్డప్పుడల్లా రూబేను చదివిన, రాసుకొన్న పాత పుస్తకాల మధ్య కూర్చొని అతని డైరీలలోని కొన్ని పేజీలతోపాటు పదే పదే ఆ గీతం చదువుతుంది. ఈ వయసులోనూ అది స్పష్టంగా కన్పిస్తుంది. ప్రతి అక్షరాన్ని స్వేచ్ఛగా చదువుతుంది. నిజానికి ఆ గీతాన్ని మొదటిసారి రూబేను నోటి వెంటవిన్నది.

శివయ్యని చెబుతూ రూబేను, ఆ గీతం చెప్పాడు. నెల్లూరు పరిసర ప్రాంతాలలో అమెరికన్ బాప్టిస్టు మిషన్, లోన్‌స్టార్ (ఒంటరిచుక్క) పేరుతో ముందుకొచ్చిన వైనం ఆ గీతం వెంబడే ముందుకొస్తుంది. జ్ఞాపకం కొత్తగా అన్పిస్తుంది. ఆ జ్ఞాపకంలో క్రైస్తవులుగా మారిన అంటరాని జనాంగం. పదాలు కొత్తగా అన్పిస్తాయి. క్రీస్తు, మారుమనసు, రక్షణ అట్టా అంటరాని జీవితంలోకి అవసరంగానో, అనివార్యంగానో చోటు చేసుకొన్న పదాలు....

చాలామంది మాలామాదిగల్లా శివయ్య క్రైస్తవుడయ్యాడు. ఆ మాట చెబుతూ రూబేను బైబిల్ వచనం ముందుంచాడు.

"నక్కలకు బొరియలున్నాయి. ఆకాశ పక్షులకు గూళ్లున్నాయి. కాని మనుష్య కుమారునికి తలదాల్చుకోడానికి చోటు లేదు".

ఆ మాటలు ఆ రోజు రూబేను ఎందుకన్నట్టు. ఏదీ లేకుండా రూబేను ఏ మాటా వుట్టినే అనడు. ఏదైనా తన గుండెని తాకకపోతే గుండె విప్పి మాట్టాడినట్టు మాట్లాడడు. రూతు జ్ఞాపకాలన్నీ అట్టా చెప్పినవే. దాచుకోలేక రూతు ముందు వెళగక్కినవే.

నిజానికి తన జ్ఞాపకాల అంటరాని వసంతంలో చాలా సన్నివేశాలు చోటు చేసుకోలేదు. రూబేను చాలా వదిలేసి వుంటాడు. తనని తాకిన సందర్భాలే చెప్పి వుంటాడు. అందుకే చాలా దాచుకోలేకపోయింది. యిప్పుడనిపిస్తుంది. రూబేను వదిలేసిన సందర్భాలు యిట్టా వుండేవని తెలిస్తే ఎంత బావుండు. ఎన్నెలదిన్ని వదిలేసిన మాతయ్య ఏమైనట్టు. ఎట్టా మిగిలినట్టు. ఆ రాత్రి అతను ఏరుదాటి వెళ్లిపోవటమే చెప్పాడు. ఎందుకో తెలీదు. ఆ విషయం అనుకొంటే వెల్తిగా వుంటుంది. ఒక సాహసి చివరి క్షణాలు తెలీకపోవటం కన్నా దుర్మార్గం మనిషి జ్ఞాపకాలకు ఏది వుంటుంది. నిజానికి అది రూబేను వదిలేసిన సందర్భం కాకపోవచ్చు. తెలీని సన్నివేశం కావచ్చు.

అంటరానివాళ్ల జీవితాల్లో తెలీని సందర్భాలు ఎన్ని. తెలిసీ ప్రపంచం చూడదల్చుకోని సంఘటనలు ఎన్ని, అంతా చీకట్లో తడిసి చీకట్లో మిగిలినట్టు.

ఇక్కడ తలదాల్చుకోడానికి చోటు దొరకని మనుష్య కుమారులెవరు ? పేదవాళ్లు. పేదవాళ్లల్లో ప్రత్యేకించి అంటరానివాళ్లు. శివయ్యలు, శశిరేఖలు.

ఆ రోజు ఆ సిలువ గుర్తు మనిషి శివయ్యని, శశిరేఖని చూడకపోతే ఏమై వుండేది. ఎట్టా జరిగిందా రోజు. అతను వాళ్ల మొహాలమీద యిన్ని నీళ్లు చల్లాడు. యిద్దరూ కళ్లు తెరిచి చూశారు. వాళ్లకు సిలువ గుర్తు మనిషి నవ్వు మొహం కన్పించింది. అట్టాగే చూశారు. నవ్వుతూనే వున్నాడు. తన పేరు చెప్పాడు.

మార్టిన్.

పేరు కొత్తగా వుంది. ఈ ప్రాంతం పేరులా లేదు. మాతయ్యలు తెలుసు, ముత్తయ్యలు తెలుసు. మల్లన్నలు, ఎల్లన్నలు అట్టా చాలాపేర్లు తెలుసు. మార్టిన్ తెలిసిన పేరులా లేదు. అయినా అతను తాగేందుకు నీళ్ళిచ్చాడు. తినేందుకు జొన్న రొట్టె యిచ్చాడు. ఆ రొట్టె తిన్నాక, ఆ నీళ్ళు తాగాక చుట్టూ ప్రపంచం కొత్తగా పరిచయం అవుతున్నట్టనిపించింది. నింపాదిగా కూర్చొన్నారు.

"క్రీస్తు దయామయుడు"

అతనన్న ఆ మాటల్లో క్రీస్తు ఎవరో శివయ్యకు తెలీదు. ఆ మాట అతను మరోసారి అన్నాడు. నింపాదిగా తమ ఎదురు కూర్చున్నాడు. శశిరేఖ అతని మెడలో సిలువకేసి చూస్తూంది, యిట్టాంటి దండలు కూడా వుంటాయా అని.

"మీ పేరు చెప్పలేదు" అతనన్నాడు. చెప్పాడు. ఊరిపేరు చెప్పాడు. బతుకు పోరు చెప్పాడు. బకింగ్‌హాం కాల్వకి ఎట్టా వచ్చింది చెప్పాడు. ఏది జరిగిందీ చెప్పాడు. అతను చెప్తున్నప్పుడు మార్టిన్ అడ్డు ప్రశ్నలు వెయ్యలేదు. వింటున్నాడు. మధ్య మధ్య క్రీస్తు దయామయుడన్న మాట మాత్రం అంటున్నాడు. అంతా విన్నాక చెప్పాడు.

బకింగ్‌హాం కాల్వ కూలిపనిలో, తాము చేసేదీ కూలివని అయినా అగ్రకులాల కూలీలు మాలామాదిగలు తమతో కలిసి పని చెయ్యడానికి ఒప్పుకోలేదు. శివయ్యని, శశిరేఖని తరిమినట్టే కూలికోసం వచ్చిన ప్రతి మాలామాదిగని తరిమారు. కొట్టారు. పరిగెత్తి, ఆకలితో, అలసటతో, భయంతో ప్రాణాలు పోగొట్టుకొన్నవాళ్లున్నారు. అప్పుడు బాప్టిస్టు మిషన్ వాళ్ళు మాలామాదిగల కోసం ఒంగోలు దగ్గరి రాజుపాలెం వద్ద నాలుగుమైళ్ల పొడవు కాల్వ తవ్వటం కోసం ప్రత్యేకంగా తీసుకొన్నారు. మాలామాదిగలు అక్కడ కూలిపని మొదలెట్టారు. కనిగిరి, దొనకొండ, మార్కాపురం, ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల నుండి మాలా మాదిగలు అక్కడికి చేరారు. ఆ సంగతి చెప్పాక మార్టిన్ శివయ్యని శశిరేఖని అక్కడికే బయల్దేరమన్నాడు. మార్టిన్ ముందు నడుస్తున్నాడు. అతని వెంట ఆ యిద్దరూ.

ప్రయాణం కొత్తగా వుంది. జీవితం ఏ మలుపు తిరుగుతుందో తెలీదు. తెలుసుకోవాలనే తపనా లేదు. కడుపులో ఆకలి. గుండె కోతల్లో అంటరానితనం.

ఎందుకిట్టా జరుగుతోంది.

అంటరాని మనుషులు. అంటరాని కూలీ. ఆ పనికి ప్రత్యేక ప్రదేశం. నాలుగుమైళ్ల వైశాల్యం. నవ్వేందుకు ఓపిక లేదు. ఏడ్చేందుకు శక్తి చాలదు.

ఓ చిన్న సత్యం వుంది. మనిషి మర్చిపోయిన అతి చిన్న సత్యం అది. అది ఈ నేల లోతుల్లో వుంది. అట్టడుగున వుంది. మట్టిని చీల్చుకొంటో మురికిని చీల్చుకుంటో మీదికి వస్తోంది.

మొహంజోదారోని తవ్విన పరిశోధనకి అం[illegible] చీల్చుకొని వచ్చిన ఈ అతి చిన్న సత్యం కన్పి[illegible] లేదు.

హరప్పా గుండె పగుళ్లలో నాగరికత వెతి[illegible] మేధస్సుకి ఈ అతి చిన్న సత్యం చు[illegible] మట్టి తొలగించి, మురికిని కడిగి ఇట్టా జరిగింది ఈ దేశంలో, ప్రత్యేకించి ఈ తెలుగు నేలమీద అని చెప్పాలనే ఆలోచన రాలేదు. అవసరం కలగలే[illegible]

అంటరాని కూలిస్థలం వైశాల్యం [illegible] మైళ్లు. బకింగ్ కాల్వ పొడవెంత ? వెడల్పెంత ? వైశాల్యమెంత ? లెక్కలు తెలిసినవాళ్లు చెప్పా[illegible] చెప్పాలనుకొన్నవాళ్లకి లెక్కలు తెలీవు

ఆ నాలుగుమైళ్ల బతుకు తెరువు[illegible] శివయ్యలు. ఎందరు శశిరేఖలు.

శివయ్య చుట్టూ చూస్తూనే నడుస్తున్నాడు. యిసుక దారి. చాలా దగ్గర్లో సముద్రపు హోరు కన్న[illegible] చూడగలిగినంత దూరం సాగులో లేని యిసుక భూములు. గాలికి కొట్టుకుపోయిన యిసుక గుట్టలు అక్కడక్కడా నాగుజెముడు బొంతల కలమధ్య నారుకయ్యలు. కయ్యలు చేస్తున్న ఆనవాళ్ళ లేవు[illegible] బొంతలు విరిగిపడి వున్నాయి. మొగిలి పొదలు మాత్రం అక్కడక్కడా బతికి వున్నాయి. మిన్నాగులు కూడా బతికే వుండొచ్చు. తప్పక బతికి వుంటాయి. వాటికి చావు వుండదు. ఆకలి వుండదు. ఆకలి మొగిలిచెట్లకుంటుంది. మొగిలి పొదలు లేకుండా మిన్నాగులు బతకగలవనుకొంటే మొగిలి పొదలు బతికివుండేవి కాదు. నిజానికి ఈ విశాల దేశ[illegible] అంతా ఈ మొగిలి పొదల్లో, మిన్నాగుల్లో చూపొచ్చు కావచ్చు. మలామాదిగలు వూరి బయట మొగిలి పొదల్లాగే బతికివుండొచ్చు. మిన్నాగుల అవసరాల కోసమే బతికి ఉండొచ్చు. పొలంలో క[illegible]కి, కాలికి చెప్పు అవసరం లేదనుకొంటే చంపబడ్డవాళ్లు చంపబడగా, మిగిలినవాళ్లు కూడా బతికివుండేవాళ్లు కాదేమో !

శివయ్యకి చాలాదూరమే నడిచినట్టుంది. అప్పటిదాకా శివయ్య దారే చూశాడు. దారిపక్క యిసుక కయ్యలే చూశాడు. మొగలి పొదల్ని చూశాడు. ఆకాశం కేసి చూడలేదు. యిప్పుడు ఆకాశం కేసి చూశాడు. నెలవంక. నెలపొడుపు లాగుంది. గట్టిగా కళ్లు మూసుకొన్నాడు. పక్కనే నడుస్తున్న శశిరేఖ మొహాన్ని చేత్తో తనవైపు తిప్పుకొన్నాడు. అప్పుడు కళ్లు తెరిశాడు. శశిరేఖ మొహాన్ని చూసి నవ్వుతూ అన్నాడు నెలపొడుపు అని. శశిరేఖ పైకి చూసింది. నెలవంక కేసి అట్లాగే చూసింది. చూస్తూనే తలతిప్పింది. శివయ్య నవ్వు మొహం చూసింది. చాలనుకొంది. ఈ నవ్వు యిట్టాగే వుండాలనుకొంది. కాని ఎందుకో తెలీదు ఏడ్పు గుండెల్లోంచి తన్నుకొచ్చింది. శివయ్య అది

గమనించకపోలేదు. వెనుక్కి చూశాడు. మొగలి పొదలు తప్ప, నాగుజెముడు కరకయ్యలు తప్ప, ఎక్కడా ఏదీలేని యిసక భూమి. మాటా పలుకూ నడవని మూగనేల. నిశ్శబ్దంగా, మొండిగా, మూగగా, వంటిగా. నెలవంక నవ్విస్తే వెంటనే బతుకు ఏడ్పిస్తోంది. ఆ కాస్త నవ్వు యిట్టే పుట్టి అట్టే ఎందుకు మాయమైనట్టు. మబ్బులు పరిగెత్తినట్టు, పరుగెత్తి, పరుగెత్తి అలసిపోయి గుండె పగిలి కుండపోతలా మారినట్టు.

కూలీలు వుండేచోటుకు వచ్చారు. తాటాకు గుడిసెలు. నేలని అనుకొని వున్న గుడిసెలు. నడుము వొంచుకొని జొరబడే వాకిళ్లు. గుడిసెల ముందు ఈతాకు చాపలమీద ఎట్టా అంటే అట్టా నిద్రపోతున్న పిల్లలు. ఆ పక్కనే పొయ్యి. యిప్పుడే కూళ్లు వొండుతున్నట్టుంది. యిసుక దిబ్బలమీద మగాళ్లు మార్టిన్‌ను చూసి ముందుకొచ్చారు.

"వీళ్లంతా మనవాళ్లు"

శివయ్య వాళ్లకేసి చూశాడు. శశిరేఖ తలదించుకొని నిల్చొంది. మార్టిన్ రెండు మూడు మాటల్లో సంగతంతా చెప్పాడు. మామూలు కూలిపనికొచ్చిన వాళ్లయితే వేరు. అగ్రవర్ణాల చేత తరమబడ్డవాళ్లు వస్తే ఆ వార్త గుడిసె గుడిసెకు అందుతుంది. అదే జరిగింది. గుడిసెల్లో ఆడామగా అంతా చుట్టూ చేరారు. అదో రకం సందడి. మళ్లీ మళ్లీ విన్పించే కథలు. ఎవర్ని ఎట్టా తరిమారో, ఎట్టా కొట్టారో మరోసారి మాటల్లో కొచ్చాయి.

ఆ రాత్రి మార్టిన్ యింట్లోనే వున్నారు. మార్టిన్ భార్య శారమ్మ ఆప్యాయంగా చూసింది. అందరూ కలిసే అన్నాలకు కూర్చొన్నారు. శివయ్యకి కొత్తగా వుంది. శశిరేఖ ముడుచుకుపోతోంది. మార్టిన్ ఆ యిద్దర్నీ గమనిస్తానే వున్నాడు. ఏదో మాట్లాడబొయ్యాడు. శారమ్మ "ప్రార్థన చేసుకొందాం" అని అంది. శివయ్య అదోలా చూశాడు. శశిరేఖ శివయ్యకేసి చూసింది. మార్టిన్ కళ్లు మూసుకోండీ అన్నాడు. శివయ్యకి అదే మంచిదనిపించింది. శివయ్య కళ్లు మూసుకోగానే శశిరేఖ కళ్లు మూసుకొంది. శారమ్మ కళ్లు మూసుకొనే మాట్లాడుతోంది. ఆ మాటలు కొత్తగా వున్నాయి. 'యెహోవా' అనే పదం మొదటిసారి ఆ యిద్దరూ వింటున్నారు. ఆమె మాటల్లో శివయ్య పేరు విన్పించింది. శశిరేఖ పేరు విన్పించింది. అప్పుడు వాళ్లల్లో తెలీని ఆరాటం. తమకు మేలు జరగాలని ఆమె మాట్లాడుతోంది. మేలు చెయ్యమని ఎవరికో చెబుతోంది. 'యెహోవా' అంటోంది. ఆ యెహోవాతోనే చెబుతోంది. చివరగా "నీ ప్రియమైన కుమారుడు మా ప్రభువు అయిన క్రీస్తు నామమున వేడుకొంటున్నాము తండ్రీ" అని అంటూ "ఆమెన్' ' అని ముగించింది. మార్టిన్ కూడా "ఆమెన్" అన్నాడు. తాము ఏమనాలో ఆ యిద్దరికీ తెలీదు. కళ్లు మాత్రం గట్టిగా మూసుకునే వున్నారు. మార్టిన్ కళ్లు తెరవమన్నాడు. కళ్లు తెరిశారు. మార్టిన్ "యిక కానీండి" అన్నాడు.

ఆకలి దహిస్తున్నా కొత్తచోటు, కొత్త పద్ధతి శివయ్యని యిబ్బంది పెడుతోంది. శశిరేఖ కయితే మరీ యిబ్బందిగా వుంది. మరోసారి వాళ్ల యిబ్బంది గమనించాడు మార్టిన్.

"తినండి. మీ ప్రాంతంలో ఎండు మాంసం బాగా దొరుకుద్దా" మార్టిన్ మాట కలిపాడు.

"..................................."

"యిక్కడ దొరికినట్టు దొరకదు. నాకు తెలుసు. గొంగూరలో కలుపుకొని వండుకోవటం కూడా మీకు తక్కువే. తునకల గోంగూర శారమ్మ వండినట్టు యింకొకరికి కుదర్దు. తిని చూడండి.

శివయ్య ముద్ద నోట్లోపెట్టుకొన్నాడు.

"ఎట్టుంది."

"బాగుంది"

"యిదే కాదబ్బాయ్. రొయ్యలకారం కొడితేశారమ్మే కొట్టాలి. కారం కొట్టిన రోట్లో సంగటి ముద్ద తిప్పి చేతికిచ్చిందంటే చాలు నోట్లో కరిగిపొద్దంటే నమ్ము".

"నేతి బొట్టు కలిపితే యింకా బాగుంటది"

ఆ మాట అన్న శశిరేఖకేసి ఆ ముగ్గరూ ఆశ్చర్యంగా చూశారు.

"చిలకమ్మ మాటాడింది శారమ్మా" మార్టిన్ శశిరేఖకేసి ఉత్సాహంగా చూస్తూ అన్నాడు. శారమ్మ ఆ పిల్లకేసి అట్టాగే చూసింది. శివయ్య శశిరేఖ అట్టా అనకుండా వుంటే బాగుండేదనుకొన్నాడు. అయినా అమ్మ గుర్తొచ్చింది. రోట్లో రొయ్యల కారం యింత వుంచి 'శశిరేకా' అని పిలిచేది. మొచ్చుకు కట్టిన వుట్టిమీద వాసన కట్టిన నేతిబొట్టు పిడత దింపేది. పొయిలో నిప్పులు ముందుకు లాగి నేతిబొట్టు పిడత నిప్పులమీద వుంచేది. నేతిబొట్టు కరిగాక రోట్లో నేతిబొట్టు పోసేది. శశిరేఖ "సాలు సాలు" అంటూ వుంటే నవ్వుతూ రాగి సంగటిముద్ద రోట్లో వేసి కలిపేది. ఆ ముద్ద అట్టాగే కోడలుకిచ్చేది. శశిరేఖ ఆత్రంగా తినేది. అప్పుడు కాని బూదేవి అక్కడికొస్తే అంతా నువ్వేనంటే పిల్లా ఆ పిల్ల నోట్లో అంత పెట్టవా అనేది. ఎవరు ఎవరికి చిన్నపిల్ల ! ఎట్టా పుట్టారు బూదేవి, సుభద్రలు ఎన్నెల దిన్నిలో. ఎందుకట్టా చచ్చారు చావటం కోసమే పుట్టినట్టు ప్రేమంతా మట్టిని చేస్తొ. శశిరేఖ మాత్రం ఉట్టినే అన్నదా "నేతిబొట్టు" మాట. ఊరికే అనలేదు. ఈ భూమ్మీద తన అత్తకన్నా ఏ వక్కరూ గొప్పకాదు. అందుకే అంది.

"నేతిబొట్టు కలిపితే అంత బాగుంటదా" శశిరేఖ కేసి చూస్తూ శారమ్మ అంది. శశిరేఖ మాట్లాడలేదు.

"నువ్వు అట్టా చేస్తావా"

"నేను కాదు."

"మరి."

"అత్త సేత్తాది. రొయ్యలు ఏపి, రోట్లో పోసి, కారం కొట్టి, సంకటిముద్ద కలిపి, నేతిబొట్టు నిప్పులమీద పెట్టి......." ఆగిపోయింది.

వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఎంత ఏడ్పు ఏడుస్తోంది ఈ బిడ్డ. ఎందుకట్టా. నిజంగా ఏది పొగొట్టుకొంది. అత్తనా. అత్త చేతి నేతిబొట్టు సంగటి ముద్దనా.... రెండూ కలిపిన ప్రేమనా. కడుపున పుట్టటానికి, కడుపున పుట్టకపోవటానికి దూరాన్ని ఎంత తేలిగ్గా తుడిపేసింది ఈ పిల్ల అత్త. శారమ్మ అనుకొంటోంది. ఆ పిల్ల ఆగటం లేదు. "అత్త గుర్తొత్తుంది.... అత్త గుర్తొత్తుంది" అంటూనే ఏడుస్తోంది.

"యిట్టారా"

ఆగి చూసింది.

"మీరు తినండి".

శశిరేఖని తీసుకొని యింటి బయటకొచ్చింది. ఏం మాట్లాడుతుందో ఆ యిద్దరికీ తెలీదు. మార్టిన్ మాత్రం వాళ్ల యిద్దరి పళ్లాలు వాళ్లకిచ్చి వచ్చాడు. లోపల మగాళ్లు తింటున్నారు. బయట ఆడాళ్లు తింటున్నారు. మగాళ్ల మాటల్లో ఎల్లన్న పదాలు విన్పిస్తున్నాయి. ఆడాళ్ల మాటల్లో సుభద్ర ప్రేమ కన్పిస్తోంది. అన్నాలు అయ్యాక ఆరుబయట పక్కలు వేశారు. ఆకాశంలో లెక్కలేనన్ని చుక్కలు. ఆ చుక్కలకింద చాపలు పరుచుకుని పడుకొన్నారు. ఎవరి ఆలోచనలు వాళ్లవి.

ఆ చుక్కల్లో ఏ చుక్క బాలఏసును మొట్టమొదట ప్రపంచానికి పరిచయం చేసింది. శారమ్మ వెతుకుతోంది. అత్త ముగ్గుకర్ర ఎన్ని చుక్కల్తో గీశాడు మామ. శశిరేఖ చుక్క చుక్కని కలుపుకొంటూ చూస్తోంది.

ఈ చుక్కలు అక్కడా వుంటాయి. ఎన్నెల దిన్నిని కప్పుకొని వుంటాయి. ఆ కప్పుకింద సమాధులు. యిసుక సమాధులు. శివయ్య కళ్ల ముందు ఎన్నెలదిన్ని యిసుక సమాధులు. చీకటి సమాధులు. చుక్కల వెలుతురు యిసుకలో దిగిపోదు. సమాధుల్లో అంతా చీకటి. యిసుక చీకటి. ఆ యిసుక చీకట్లో అయ్య, అమ్మ, తాతలు. అమ్మమ్మలు, నాయనమ్మలు.... ఒకరకంగా వాళ్లు అదృష్టవంతులు. ఆ చీకట్లో ఆకలి వుండదు. అంటరానితనం ఉండదు. కప్పుకొన్న యిసుకలో కలిసిపోతారు. అట్టా కలిసిపోవటానికి కరణం అడ్డురాడు. అచ్చిరెడ్డి అడ్డురాడు. వాళ్లే కాదు. వాళ్లకులం, దేవుళ్లు, దెయ్యాలు అడ్డురావు. పిట్టోడు తాత ఓసారి మాదిగ మాతయ్య మాట చెప్పాడు. వాడు పెద్ద కరణం తల అడ్డంగా నరికాడు. పెద్ద కరణాన్ని మట్టిలో పాతరపెట్టలేదు. మంటల్లో కాల్చారు. వాడి వళ్లు మంటల్లో మాడి మసైంది. బూడిదైంది. అనక పెన్నలో కలిపారు. పెన్న చిన్నదా, బకింగ్‌హాం కాల్వకి పదొంతులు కన్న పెచ్చు వుంటుంది. పిడికెడు బూడిద పెన్నకో లెక్కా. రేపు పిల్ల కరణం

అంతే. మంటల్లో మాడి, పెన్నకి ఎందుకూ పనికిరాడు. కాలేప్పుడు మాత్రం మంటలు గాల్లో కలిసిపోతాయి గడుసుదయ్యాల్లా. ఆ మంటలు అట్టా అప్పిస్తాయి. నిజంగా గడుసు దయ్యాలే. ఎట్టా తరమాయి తనని. ఎట్టా తరిమాయి తన అయ్యని. మొత్తంగా తన కులాన్ని....

మార్టిన్ కళ్లముందు శశిరేఖ, శివయ్యలు నిల్చారు.

శశిరేఖ అత్త గుర్తొచ్చి ఏడ్చింది: శివయ్య ఆమె పేరు చెప్పాడు. సుభద్ర అన్నాడు. ఎల్లన్న కొడుకని తెలిశాక శివయ్యకేసి అట్టాగే చూశాడు. ఎల్లన్నని విన్నాడు. నెల్లూరులో వున్నప్పుడు విన్నాడు. అతని పాటలు విన్నాడు. మనిషి తెలీదు. చూసేవీలు కలగలేదు.

శివయ్య అతని కొడుకు అని తెలిశాక శివయ్యని తన దగ్గరే వుంచుకోవాలనుకొన్నాడు. తనతోటే వూళ్లు తిప్పాలనుకొన్నాడు.

పరిగెత్తే చుక్కలకేసి చూస్తాంటే జీవితం మొత్తం చుక్కల పరుగేననిపిస్తోంది. తెలిసిన ప్రతి జీవితం అట్టాగే వుంది. అడుగువేస్తే పాదాలంతా పల్లేరుకాయలు. అడుగుతీస్తే నెత్తుటి చుక్కలు.

శివయ్య అంత వయసప్పుడు - అప్పటి తన రూపం గుర్తొస్తోంది. వద్దనుకొన్నాడు. అదంతా గుర్తురాకపోవటమే మంచిదనుకొన్నాడు. మర్చి పోయాడు. అంతా మర్చిపోయాడు.

కాని ఆగటం లేదు. పల్లేటికాయలు, నెత్తుటిచుక్కలు పదే పదే గుర్తొస్తున్నాయి. శివయ్య అంత వయసప్పుడు. లాభం లేదు. వద్దనుకొన్నా ఆగను. గట్టిగా కళ్లు మూసుకొన్నా అవే రోజులు.

మార్టిన్ మాటల్లో చెప్పుకొంటే అంటరాని జనాంగం క్రైస్తవ జనాంగంగా మారుతున్న తొలిరోజులు. మార్టిన్ మొదటి పేరు చిన్నోడు. కనిగిరి ప్రాంతంలో మరీ వెనుకబడ్డ ప్రాంతంలో మాదిగపల్లి. ఆ పల్లెల్లో పుట్టాడు. అక్కడే పెరిగాడు. అయ్య చెప్పులు కుట్టేవాడు. అమ్మ కన్పించని గింజలకోసం కల్లాలు పట్టుక తిరిగేది. ఎందుకో తెలీదు తనకి చెప్పులు కుట్టాలని అన్పించేది కాదు. అన్న పేరు పెద్దోడు. వదిన పేరు చినజాలి. కష్టమంతా కాపులింట పోసి కాళ్లీడ్చుకొంటూ యింటికొచ్చేవాళ్లు. వాళ్లను చూస్తే బతుకు యింత దరిద్రంగా వుండకూడదనుకొనేవాడు. తన యింట్లో తనకి కన్పించే బతుకు బతుకులా అన్పించేది కాదు. తిండికి తప్ప యింటిపట్టున వుండేవాడు కాదు. కాలమంతా చెరువు గట్టున గడిపేవాడు. అయ్యకి అతన్ని చూస్తే కోపం వచ్చేది. అమ్మకి జాలేసేది. పెళ్లి చేస్తే బాగుపడ్తాడనుకొన్నారు. పెళ్లి చేశారు పోలమ్మ కాపురానికొచ్చింది. అయినా చిన్నోడు మారలేదు. కూటివేళలు తప్ప యింట పట్టున వుండటం లేదు. చెరువుగట్టున వుట్టినే కూర్చోవడం మానలేదు. పోలమ్మ అత్తతో కల్లాంగింజకెళ్లేది. అట్టా ఆమె వెళ్లడం అతనికి యిష్టం వుండేది కాదు. వదినతో కాపులింటికి చాకిరికెళ్తే చెప్పలేనంత విసుగు, కోపం వచ్చేది. తనమీద తనకే కసి పుట్టేది. ఆ విసుగుకు కారణం అర్థం కాదు. తన కోపానికి రూపం కన్పించదు. తనమీద తనకే ఎందుకంత కసి పుడ్తుందో అదో దొరకని జవాబు.

ఆ రోజులు ఎట్టా గడిచాయి. తనకేమీ కాకుండా ఎందుకట్టా వెళ్లిపోయ్యాయి. మార్టిన్ కళ్లముందు తన 'చిన్నోడి రూపం' స్పష్టంగా కన్పిస్తోంది. కాళ్లమధ్య తలపెట్టుకొని చూపు అందినంత దూరం చూస్తో ఎంత విసుగు ఆ చూపుల్లో, ఎంత కోపం, ఎంత కసి, ఏదీ తీరనప్పుడు ఎంత ఏడ్పు కళ్లనిండా ఎవ్వరికీ కన్పించకుండా కళ్లని, వాటి నీళ్ళని గుండెల్లోకి నెట్టి ఎంత కుమిలిపోయ్యాడు. తాను అట్టాగే కూర్చొని రోజులు గడిపేస్తుంటే అయ్య ఏమన్నాడు. అమ్మతో ఏమన్నాడు.

వీణ్ణీ, వీడి పెళ్లాన్ని నేను చాకలేనని తెగేసి చెప్పాడు అమ్మతో అయ్య. నువ్వు చాకలేకపోతే నా చాకిరితో వాణ్ణి చాకుతానని అంతే తెగేసి చెప్పింది అమ్మ. అన్నాలు తిన్నాక రాళ్లగుట్ట చాటుమంచం మీద పడుకొని వుంటే అమ్మ అయ్య మాటలు విన్పిస్తూనే వున్నాయి. అన్న మధ్యలో కల్పించుకొన్నాడు. వేరు కుండ పెట్టమన్నాడు. అయ్య తనలో వుంటాడన్నాడు. కావలిస్తే పదిళ్ల కాపుల చెప్పులు కుట్టే పని గింజలు వాణ్ణే తీసుకోమని అన్నాడు. అయ్య చుట్టపట్ల వూళ్లతో సహా పదిహేనిళ్ల చెప్పులు కుడ్తాడు. కుట్టినందుకు కుప్పల నూరిపిడి రోజుల్లో యింటికిన్ని చాటలని కల్లాం గింజ కొలుస్తారు. వదిన అందుకు వొప్పుకోలేదు. మామ తన యింట్లో వుంటాడు కాబట్టి పదిహేనిళ్ల గింజ తమకే రావాలంది. అమ్మకి వదినకి వాదమే మొదలైంది. కల్లాంకు మూడు చాటల వడ్లు. మొత్తంగా వస్తే నలపై అయిచాటల వడ్లు.

ఎట్టి మాలకి, మాదిగకి కొలిచే చాటలు కాపులింట గొడ్ల కొట్టాంచూరుల్లో వేరుగా వుండేవి. మామూలుగా వాడుకొనే చాటల్లో సగం వుండేవి. ఆ అలవాటే కూలిగింజలు రోజులకి పిచ్చ మానికలయ్యాయి. యాడాదిలో అట్టా వచ్చిన గింజ ఎన్ని రోజుల గ్రాసం. మాలా మాదిగలు యివన్నీ ఎప్పుడూ లెక్కలు కట్టుకోలేదు. మేడి కింద మెడపట్టిన ఎద్దు ఎన్ని ఎకరాలు దున్నింది లెక్కెట్టుకుండా ఎప్పుడన్నా. ఎన్ని గంటలు దాని మెడమీద కాడే అట్టాగే వుంది గుర్తెట్టుకుండా ! పొదుగు పొంగి పాలిచ్చిన గేదే ఈ రోజు యిన్ని చెంబులు పాలిచ్చానని లెక్కేసుకొన్న పాపాన పోయిందా ఏ రోజైనా. బిడ్డ పరిగెత్తుకొచ్చి పొదుగు తాకితే తాగేది తన బిడ్డే కదా అని పా[illegible] పొదుగులోకి తెచ్చుకొంటే, రొమ్ముసీ పాలు[illegible] బదులు చేతివేళ్లు అతి లాఘవంగా పా[illegible] లాగుతుంటే కోపమొచ్చి జాడిచ్చి కాలితో తన్నింద[illegible] ఎప్పుడన్నా. వాటెడు గడ్డీ, తౌట్టెడు కు[illegible] చాలనేకదూ అనుకొంది.

.కాపులు తిని కడిగిన నీళ్లేగా తౌట్టెడు కు[illegible] గింజెరాల్చి మిగిలిన ఎండేగా, గడ్డి ఆ కుడితే. ఆ గడ్డే తన యింట్లో ప్రధాన ఆస్థిపం[illegible] అలుగుడైంది. అరుచుకోవడాలైంది [illegible] పక్క మంచంమీది సిన్నోడు పైకి లేసినా, పక్క[illegible] పడివున్న పోలమ్మ నోరు తెరిచినా పెద్ద గొడవే జరిగేది. మాదిగ పల్లెంతా అక్కడకి చేరేది కులపెద్ద తీర్పు, ఒకరోజుతో తెగిపోదు.

అమ్మనోరు అయ్య అరుపుతో ఆగింది. వ[illegible] వీపుమీద అన్న దెబ్బపడనే పడింది. వదిన ఏడుపు మొదలెట్టింది. ఏడ్పులో చిన్నోడ్ని, పోలమ్మని ఎ[illegible] పొడిచింది. పోలమ్మ ఆగలేకపోయింది. [illegible] లేసింది. చిన్నోడు అది గమనించాడు.

"ఎల్లకు పడుకో"

చిన్నోడి మాటతో పోలమ్మ ఆగింది. [illegible] మీద, కట్టుకున్నవాడిమీద, వాణ్ని కన్న[illegible] కోపం కట్టలు తెంచుకొని ఏడ్పుగా మా[illegible]

"ఏడ్వకు నిదరపో"

అన్నాడే కాని పోలమ్మ ఏడ్పు ఆ[illegible] ఏవ్వరికి వినపడకుండా ఏడుస్తూనే వుంది [illegible] నిద్ర రాలేదు. రాళ్లగుట్టలో పాముపిల్ల త[illegible] కష్టమొచ్చిన రాతికంతల్లోకి వెళ్తుంటే చూస్తూ వున్నాడు. చంపబుద్ధి కాలేదు. అట్టా రోజూ [illegible] గుట్టల్లో తిరుగుతాయి. నిద్రపోతారు కాబట్టి [illegible] అందుకే అది ఎట్టా కంతల్లో ఆడుకొంటుందో చూస్తున్నాడు. అప్పటదికది ముచ్చటగా వుందనిపించింది. అట్టా దానికేసి చూస్తూ [illegible] చెయ్యి పెట్టాడు. అడ్డకట్టు మడత ఖాళీగా వుం[illegible]

"పువ్వాకు తుంపుందా"

పోలమ్మ బొడ్డుసంచి ఏడ్చుకొంటూనే [illegible] ఏడ్చుకొంటూనే పువ్వాకు తుంపుకోసం వె[illegible] ఏడుస్తూనే యింత తుంపుతీసి చిన్నోడి [illegible] చిన్నోడు దాంట్లో కొంత తుంచుకొన్నాడు. [illegible] పెట్టుకొన్నాడు. రెండు తివ్వాలు తిప్పి [illegible] బుగ్గకిందకు కుక్కాడు. మిగిలింది పో[illegible] కిచ్చాడు. వేసుకోమన్నాడు. పోలమ్మ మి[illegible] తుంపు నోట్లో కుక్కుకుంది. యింటిముందు [illegible] ఆగినట్టుంది. సందడి లేదు. అయ్య [illegible]

విన్పిస్తోంది. రాళ్ల కంతల్లో పాముపిల్ల మాత్రం తన ఆట ఆడుతూనే వుంది. యిప్పుడు దాని ఆట చూడాలని లేదు. పోలమ్మని మంచంకింది కర్రందు కోమన్నాడు. పోలమ్మ ఏడ్పు ఆపి కర్రందుకొంది. కర్ర చిన్నోడి కిచ్చాక పాముపిల్ల తలమీద కర్రకొసని జాగ్రత్తగా చిన్నోడు నొక్కుతుంటే గట్టిగా కళ్లు మూసుకొంది. అట్టాగే నిద్రపోయింది. చిన్నోడికీ నిద్రొచ్చింది.

తెల్లారి అమ్మ వో కుండపెట్టి, వదినవో కుండపెట్టి వండారు. కల్లాం పనికి పోలమ్మ అమ్మతో పోయింది. చిన్నోడు వారించలేక పోయ్యాడు. అయ్య పెదకాపింటికి వెళ్తున్నట్టు అమ్మ వినేట్టు అన్నతో అని వెళ్లాడు. అంటే అయ్య చాకిరి అన్నది, అమ్మ చాకిరి తనది అని చిన్నోడికి తెలిసిపోయింది. అట్టా కావటం కష్టమనిపించింది. ప్రతిదీ అట్టాగే అన్పిస్తుంది. భూమ్మీద తనకిష్టంలేని పనులే జరుగుతున్నట్టనిపిస్తోంది. అందుకే దాదాపు మాట్లాడటం మానేశాడు. యిప్పుడు చెరువుగట్టనే కాదు ఎక్కడ వడితే అక్కడ కూర్చోవటం మొదలెట్టాడు. పిలిస్తే పలకటం, ఎవరేదన్నా మాట్లాడితే వినడం, అవసరమనుకొంటే ఏదో వొకమాట మాట్లాడటం చేస్తున్నాడు. ఆ మాట్లాడే మాటా యిష్టంగా వుండదు. చాలా కష్టంగా మాట్లాడుతున్నట్టు అన్పిస్తుంది. బిడ్డని చూస్తే అమ్మ కడుపు తరుక్కుపోతుంది. అయ్య మొహం చూట్టం మానేశాడు. పిల్లనిచ్చిన మామ అల్లుడికి గాలి తగిలిందన్నాడు. ఆ గాలిమనిషిని పీక్కుతింటుందని చిన్నోడి అమ్మతో పోరిపోరి మరీ చెప్పాడు. అంతటితో ఆగలేదు. అంత్రం తెచ్చి కూతురుకిచ్చాడు. చిన్నోడు నిద్రలో వున్నప్పుడు చేతికి కట్టమన్నాడు. కట్టాక ఒకే మంచంమీద పడుకోవద్దన్నాడు. వారం రోజులు అత్తదగ్గరే పడుకోమన్నాడు. పోలమ్మ తలపై నీళ్లుపోసుకొని తలకి, అంత్రానికి సాంబ్రాణి పట్టించింది. నిద్రపోయే చిన్నోడి కుడిచేతికి కట్టింది. బుద్ధిగా అత్త పక్కలో పడుకొంది. అర్ధరాత్రి చిన్నోడు లేచిచూస్తే పోలమ్మ లేదు. దూరంగా అమ్మ పక్కలో పడుకో నుంది. అలిగిందేమోననుకొని పైకి లేవబో య్యాడు. చేతికి ఏదో కట్టివుంటే చూశాడు. అంత్రం. అర్థమైంది. యిష్టంలేదు. చికాకు. కోపం. కసిగా దాన్ని తెంచేశాడు. విసిరి పోలమ్మ మీదికేశాడు. తేలుపైన వడ్డట్టు పోలమ్మ ఎగిరిపడిలేచింది. చూస్తే అంత్రం. గుడ్లనీళ్లు తిరిగాయి. ఏడుస్తూనే కూర్చొంది. అట్టా పోలమ్మ ఏడ్వటం చిన్నోడి కిష్టం లేదు. "ఛీ ఎదవబతుకు" అనుకొన్నాడు.

తెల్లారి వీధిన పడ్డాడు. ఈదింటికోటేసు వాకిట్లో మంచముంటే దానిమీద కూర్చొన్నాడు. అంతే. యింటికి పోకూడదనుకొన్నాడు. ఎదురుగా ఎర్రడి మాటలు వింటూ పని తొందర లేనివాళ్ళు తలా వో మంచంమీద కూర్చొని వున్నారు. చిన్నోడికి వాడి మాటలు వినాలని లేదు. యిష్టం లేదు. వాడు కాపుల మాటలే చెబుతాడు. పువ్వాక్కాడ విసిరేసి "యదవనాకొడుక్కి ఎంత పువ్వాకూ సాల్దు" అని తనకాపు అనేమాట అదేదో మెప్పుకోల్లా చెప్పేస్తాడు. చినకాపు తిట్టేకాదు, చినకాపు పెళ్లాం తిట్లు కూడా వాడికి ముచ్చటగానే అన్పిస్తాయి. ఎర్రోడి పెళ్లాన్ని పట్టుకొని "దీనికి నువ్వొక్కడివే చాలవ్‌రా" అని అన్నా, ఎర్రోడి తల్లిని పట్టుకొని "ఎవడి పక్కలో ఈడ్ని కన్నావే" అని అన్నా ఎర్రోడ్ని ఆ మాటలు యిబ్బంది పెట్టవు. పైపెచ్చు అందరి ముందూ చినకాపు అట్టా అన్నాడని గొప్పలు చెప్పుకొంటాడు.

ఎదవ బతుకు. నచ్చదు. చిన్నోడికి బొత్తిగా నచ్చదు. అందుకే ఎర్రోడి మాటలు వింటూ నేలమీద వుమ్మేశాడు. ఒకసారి కాదు పదే పదే వుమ్మాడు. ఎర్రోడి మొహం చూసేకన్నా ఉమ్మి చూట్టమే మేలనుకొన్నాడు.

ఇంతలో ఏమైందో తెలీదు. ఎర్రోడి గొప్పలు ఆగాయి. నవ్వులు ఆగాయి. అంతా ఒక్కసారి పైకి లేశారు. ఏమైందో చూడటానికి తలపైకెత్తాడు.

చినకాపు పల్లెలో కొచ్చాడు. ఎక్కడివాళ్లు అక్కడ లేచి నిలబడ్డారు. ఎందుకట్టా లేచి నిలబడటం. యిష్టం లేదు. చిన్నోడికి అట్టా లేచి నిలబడటం యిష్టం లేదు. లేచినవాళ్లు చేతులు కట్టుకొని నిలబడ్డారు. తలలు వంచుకొని నిలబడ్డారు. మూడుకాళ్ల ముసల్ది లేవలేక లేసి కూర్చొన్న మంచం తిరగేసి చతికిలపడింది. కాటికి కాళ్ళు చాపిన ముసలాడు 'కాపొచ్చేడు నన్ను లేపరా' ' అని మనవణ్ణి కేకలేస్తున్నాడు. నిలబడలేడు, నిలబెట్టి పట్టుకోవాలి.

ఎదవ బతుకు. ఎందుకట్టాఅయింది. ఎందు కట్టా నిలబడాలి. తాను అట్టా లేచి నిలబడడు. ఏదైనా జరగనీ. నిలబడేది మాత్రం జరగదు. అంతే. నిలబడే ప్రయత్నం చెయ్యలేదు.

చినకాపు ఎదురుగా నిలబడ్డాడు. వాడివి మొరటికాళ్లు. మొరటి ముక్కు. గద్దముక్కు. చూపు అచ్చు తోడేలు చూపు. మనిషి చూపుకాదు. మనిషి ఎట్టా వుంటాడు. గొడ్డులా వుంటాడు. మామూలు గొడ్డులా కాదు. ఎలుగ్గొడ్డు. ఆ ఎలుగ్గొడ్డుకి బాన కడుపు. బొంగురు గొంతు. వాడి భార్య వాడికేసి సరిగ్గా చూడదు. ఎప్పుడూ నేలకేసే చూస్తుంది. అట్టా కాకపోతే వాడితో కాపురం చేసేది కాదు యింతకాలం. వాడి తాలూకూ రెండు పిల్ల ఎలిగొడ్లని కని దేశంమీన వదిలేది కాదు. వాళ్లూ అంతే. ఎలుగొడ్లలా గడ్డి కోసే ఆడాళ్లమీద దాడి చేస్తారు. అయినా ఎవ్వరూ మాట్లాడరు. బతుకు. ఎదవ బతుకు.

"లెగరా"

"............"

"లెగెహే"

లేవడు. లేసే సమస్యే లేదు. బలంగా తలపై తగిలిన తన్ను. చిన్నోడు నేలమీద పడ్డాడు. తన్ను తర్వాత తన్ను. ఎలుగ్గొడ్డు. చినకాపు తన్నుతూనే వున్నాడు. బాధ. అయినా అరవలేదు. ఎముకలు విరుగుతున్నా పైకి లేవలేదు. భూమిని వాటేసుకొంటో మౌనంగా రోధిస్తున్నాడు. ఈ భూమి బద్దలు కాలేదు. యిట్టాంటప్పుడు రెండుగా చీలిపోలేదు. భూమి కూడా సీతమ్మల కోసమే రెండుగా పగులుతుంది. సీతమ్మ మొగుళ్ల కోసమే సింహాసనమై వొదిగి వుంటుంది. అతని కోసం ఏదీ కాదు.

చినకాపు అలసిపోయ్యాడు. చిన్నోడి రెక్కలు కట్టాడు. మంచం వాడిపైన తిరగేశాడు. బరువైన మొద్దు మంచంపైన పట్టించాడు. ఆ తర్వాత వెళ్లాడు. అంతా చూస్తున్నారు. ఎవ్వరూ ముందుకు రాలేదు. కట్లు విప్పలేదు. మొద్దు తియ్యలేదు. మంచం తిరగెయ్యలేదు. చూస్తున్నారు. ఆ వార్త కల్లాందాకా వెళ్లింది. చిన్నోడి అమ్మా, చిన్నోడి భార్య గుండెలు బాదుకొంటూ వచ్చారు. అట్టా వచ్చిన అత్తాకోడళ్లని కూడా అట్టాగే చూస్తున్నారు. అత్తాకోడళ్లు బరి తెగించారు. మొద్దు నెట్టేశారు. మంచం తిరగేశారు. కట్లు విప్పారు. అతికష్టంమీద చిన్నోడ్ని యింటికి తీసుకెళ్లారు.

పగలు గడిచిపోయింది. చిన్నోడితోనే గడిచి పోయింది. చిన్నోడి అమ్మకి అది కడుపు కోత కావచ్చు. పోలమ్మకి అది గుండె కోత కావచ్చు. చిన్నోడికి మాత్రం అదో సంఘర్షణ. తనకి నచ్చని దానిపై మూగగా చేస్తున్న తిరుగుబాటు.

పోలమ్మ చిన్నోడ్ని గమనిస్తూనే వుంది. ప్రతి రోజూ అంతే. ఏదోవక మదన, ఏదొక విసుగు, నచ్చనిమాట, నచ్చని పని.

సరిగ్గా అప్పుడే జరిగింది అతని జీవితంలో అనుకోని మలుపు. ఊరిబయట కొత్తగా గుడారం వెలిసింది. ఆ గుడారాన్ని అంతా వింతగా చెప్పు కొంటున్నారు. అక్కడికెళ్లాడు. అక్కడికి తెల్లదొర తెల్లగుర్రమెక్కి వచ్చాడు. తెల్లదొరని, ఆయన తెల్లగుర్రాన్ని ఆశ్చర్యంగా చూశాడు. తెల్లదొర తన ఆశ్చర్యాన్ని గమనించినట్టుంది., దగ్గరకు రమ్మని సైగ చేశాడు. భయంగానే దగ్గరకెళ్లాడు. తెల్లదొర చిన్నోడి చేతిని అందుకొన్నాడు. రెండో చేతిని భుజంమీద వేశాడు.

చిన్నోడి గుండెలు వేగంగా కొట్టుకొంటు న్నాయి. తెలీని ఉద్వేగం. ఏది జరుగుతోంది తన కళ్ల ఎదుట. నిజంగా అట్టా జరిగిందని నమ్మలేకపోతున్నాడు. నిజంగా ఏది జరిగింది.

తెల్లదొర రమ్మని సైగ చేశాడు.

భయంగా తాను వెళ్లాడు.

తెల్లదొర తన చేతిని అందుకొన్నాడు. చేతిని

తాకాడు. భుజంమీద చెయ్యి వేశాడు. భుజాన్ని తాకాడు.

యిప్పటికి, పుట్టి బుద్దెరిగిన తర్వాత తనని మాదిగాడు తాకాడు. మాలాడు తాకాడు.

బ్రాహ్మణుడు తాకలా. అతనికి తన వళ్లు అంటరానిది రెడ్డి తాకలా. అతనికీ అంతే. మిగతా కులాల వాళ్లకీ అంతే. అంటరానిది. తాకితే మైలపడేంత నీఛమైంది.

కాని దొర తాకాడు. ఈ వూరివాడు కాదు. ఈ ప్రాంతంవాడు కాదు. ఈ మట్టికి, ఈ గడ్డకి కానివాడు. తాకాడు. ఈ వూళ్లో పుట్టిన మాదిగాణ్ణి. ఈ మట్టినే నమ్ముకొన్నవాణ్ణి, ఈ గడ్డపైనే పుట్టి ఈ గడ్డపైనే చచ్చేవాణ్ణి యిక్కడ పుట్టి పెరిగేవాళ్లు తాకని, జీవితాంతం తాకని తన వంటిని తాకాడు. తెల్లదొర తాకాడు. నీ వొళ్లు అంటరానిది కాదు అని చెప్పాడు. అట్టా మాటల్లో చెప్పలా. తాకి చెప్పాడు. అందుకే తెల్లదొరకేసి అట్టాగే చూశాడు చాలాసేపు. గుండెల్లో ఆందోళన, ఆరాటం, ఉద్వేగం తన అదుపులోకి వచ్చేంతవరకు చూశాడు. చూస్తూనే కన్నీళ్లు పెట్టాడు. ఆ కన్నీళ్ల క్రీస్తువన్నాడు తెల్లదొర. అంతే. చిన్నోడు తెల్లదొర గుంపులో కలిసి పొయ్యాడు వాడి వెంట పోలమ్మ వుండిపోయింది. చిన్నోడి అమ్మ కూడా అదే మంచిదనుకొంది. "బిడ్డ పనిపాటకీ పనికిరాడు. వాడి వొంటిని కూడా గాలిపట్టింది. అట్టా తిరిగితేనే బాగుప...ు. అదే వాడికి మంచిది నువ్వు వాడితోనే వుండుపోలే" అని కోడలితో అంది.

అది జరిగిన నెలరోజుల తర్వాత చిన్నోడికి పోలమ్మకి నీళ్లతో బాప్తిజం యిచ్చాడు తెల్లదొర. బాప్తిజం తీసుకొన్నప్పుడు. తడిసిన ఒంటితోనే చిన్నోడు అడిగాడు.

"యిప్పుడు ఈ వొళ్లు, బాపనాళ్ల ఒళ్లులాంటి దేనా రెడ్ల వొళ్లులాంటిదేనా. అంతా తాకొచ్చా! అందర్నీ తాకొచ్చా!" ప్రశ్న? ఆశ్చర్యం!

అడుగుతూనే వున్నాడు. తెలీని ఆశ్చర్యంతో మాట్లాడిన మాటే మాట్లాడాడు. దొరకి తెలుగు అర్థమౌతోంది. చిన్నోడి మాటలు విన్నాడు వాడి గొంతుపలికే గుండె కోత విన్నాడు. కాని సూటిగా జవాబు చెప్పలేదు

"క్రీస్తుకు ఏ వొళ్లూ అంటరానిది కాదు" ఆ మాట మాత్రం అన్నాడు చిన్నోడు విన్నాడు జవాబు సూటిగా లేదు స్పష్టంగా లేదు. ఆ మాట మళ్లీ వినాలనుకొన్నాడు.

"ని పేరు ఈ రోజునుండి మార్టిన్" మళ్లీ వినాలనుకొన్న మాట దాటిపోయింది

"ఈమె పేరు శారమ్మ" మళ్లీ వినాలనుకొన్న మాట మరుగున పడిపోయింది

మార్టిన్ శారమ్మలు నెల్లూరు చేరారు నెల్లూరు మిషన్ కాంపౌండ్ వాళ్ల బతుకుల్లో కొత్తదనాన్ని వుంచింది ఆ కాంపౌండులోనే చాలా తెలుసు కొన్నారు. చదువు నేర్చారు. మార్టిన్ ఉపాధ్యాయ బోధకుడయ్యాడు. శారమ్మ బైబిల్ స్త్రీ అయ్యింది. అట్టా మొదలైంది కొత్త జీవితం. ఓవైపు మిషనరీల అండ వుంది మరోవైపు క్రైస్తవ కుటుంబాల ఆదరణ వుంది. చాలా వూళ్లు తిరిగారు. మిషనరీలు ఉండమన్న చోట వున్నారు. తాము ఉండాలను కొన్నచోట వున్నారు.

జీవితం కొత్తది. అనుభవాలు కూడా కొత్తగా వున్నాయి. నిన్నటిదాకా కుంచుకపోయిన మనసు. ఈ రోజు తలెత్తుక తిరుగుతోంది. కాని తలెత్తుక తిరగటం అంత సులువుగాలేదు. అంటరాని తనానికి దూరం కావటానికి తాను క్రైస్తవుడ య్యాడు కాని యిక్కడ క్రీస్తు అంటరానివాడ య్యాడు. అనుకొంటే నవ్వు వస్తోంది. కాని ఆ నవ్వు నిండా ఎంత విషాదముందో తనకి తెలుసు. తన కొత్త జీవితం ఊరికో అనుభవాన్ని చవిచూసింది.

ఊళ్లో గొడ్డు చస్తే మాదిగాళ్లని పిలుస్తారు. మాదిగలు లేకపోతే మాలల్ని పిలుస్తారు. మాదిగాళ్లు ఆ గొడ్డును ఊరు బయటకు తీసుకెళ్తారు. అక్కడ దాన్ని పూడ్చి పెట్టరు. కోస్తారు. గొడ్డు కోసేటప్పుడు మాదిగపల్లి, మాలపల్లి నుంచి కూరసట్లు తీసుకొని దానిచుట్టూ చేరుతారు. గొడ్డు శరీరంలో మంచి భాగాలు కోసి తలో యింత వేస్తారు. అక్కడా మొహమాటాలు, అరుపులు, గొడవలు. సట్టిమీద సట్టిపెట్టి పోటీ. అప్పటికే ఆ చుట్టుపట్ల చెట్లమీద గద్దలు చేరుతాయి. చుట్టూతా కుక్కలు కాసుకొని వుంటాయి. తిట్లు, నెట్టుకోవటాలు, చెట్లపైన గద్దలు, చెట్లకింద మనుషులు, కుక్కలు, చచ్చిన గొడ్డు మాంసంకోసం- అదో వింత సన్నివేశం. చివర్లో చచ్చిన గొడ్డు చర్మంలో మంచి ముక్కలు రెండు మూడు వుంచుకొని చర్మాన్ని చుట్టి చచ్చిన గొడ్డును తెచ్చిన కట్టెకు కట్టుకొని గొడ్డును కోసిన మాదిగ వెళ్లిపోతాడు. అతను వెళ్లి వెళ్ళటంతోటే పైన గద్దలు, కింద కుక్కలు ఒకేసారి దానిమీద పడతాయి.

మార్టిన్‌కు ఈ దృశ్యం మారాలనిపించింది. ప్రార్థనలో ఆ మాటే చెప్పాడు. చచ్చిన గొడ్డు మాంసం తినగూడదని చెప్పాడు. అంతా ఆశ్చర్యంగా చూశారు. అదేదో వినకూడని మాట విన్నట్టు విన్నారు. అది ఎట్టా కుదురుతుందని మదనపడ్డారు. యిది ఈ రోజు మాటా! ఏ రోజు మాట. ఎప్పటిమాట. ఈ రోజు ఎట్టా వీలౌతుంది. వాళ్లకి వింతగా వుంది. మార్టిన్ చెప్పాడు. చాలా చెప్పాడు. చివరకు కులపెద్ద చచ్చిన గొడ్డును మనం తీసుకోవటం మన కులహక్కు అన్నాడు. మార్టిన్‌కు నవ్వొచ్చింది. క్రిష్ణానది పొలాలు కమ్మవాళ్ల హక్కు. పెన్నానది పొలాలు రెడ్ల హక్కు. అక్కడా, యిక్కడా చచ్చిన గొడ్డు మాత్రం మాదిగాళ్ల హక్కు. నవ్వు ఆగలేదు. నవ్వాడు నవ్వుతూనే చెప్పాడు. చివరకు ఆ పల్లె సరేనంది. చచ్చిన గొడ్డును చచ్చినా తినేది లేదనుకొన్నారు.

ఈ మాట ఊళ్లోకి పాకింది ...
అరుగుమీద చర్చ కొచ్చింది. మునసబు చినచౌదరి విన్నాడు. బుచ్చి చౌదరికేసి చూశాడు ... ఊ కొట్టి వూరుకొన్నాడు. చిన చౌదరి ... వూరుకోలేదు.

"మాదిగలు చచ్చిన గొడ్డు తినరంట"

"తినరు. ఎత్తేస్తారుగా"

"ఎత్తేస్తారు"

"ఎత్తేసేటప్పుడు ఆడు తింటే మనకెందుకు తినకపోతే మనకెందుకు"

"ఈ రోజు తిననంటాడు రేపు ... వెయ్యనంటాడు."

"అట్టొచ్చావా. అయితే నీ యిష్టం

చచ్చిన గొడ్డుకు సంబంధించి ... విచిత్రమైన విషయం వుంది. చచ్చిన గొడ్డు ... తీసుకొన్న మాదిగ మాంసం తీసుకొని దా... నుంచి గొడ్డును యిచ్చిన చౌదరికో, రెడ్డికో చెప్పులు కుట్టివ్వాల్సి వుంటుంది. చచ్చిన గొడ్డు మాంసం మాదిగలు తినకపోతే చెప్పులు మాట ఏమిటి? అవన్నీ బుచ్చి చౌదరికి ఆ తర్వాత గుర్తొచ్చాయి. అదేదో తేల్చాసిందే రా చినచౌదరీ" అని మరోసారి అన్నాడు.

తేల్చే రోజు రానే వచ్చింది. వెంకాయమ్మ గారిచిన జాలయ్య ఎద్దు చచ్చింది ఆ వార్త మాదిగపల్లెకు చెప్పేకన్నా ముందు జాలయ్య చినచౌదరికి చెప్పాడు. చినచౌదరి బుచ్చి చౌదరిని పిల్చాడు. అప్పుడు మాదిగపల్లెకు కబురెళ్లింది సినెంకడు, వాడి కొడుకు వచ్చారు. ఎద్దును ఎత్తుకెళ్తుంటే బుచ్చిచౌదరి పనయ్యాక యిటు రారా సినెంకా అని అన్నాడు. సినెంకుడు ఊరి... చెట్టుకింద గొడ్డును దింపాడు యిప్పుడు చెట్లపైన గద్దలు, చెట్టుకు దూరంగా కుక్కలు మాత్రమే వున్నాయి. కూరసట్లతో మనుషులు మాత్రం లేరు సినెంకడు ఎద్దు చర్మం వొలిచి తీసుకొన్నాడు దాని ఎముకల్ని, మాంసాన్ని గుంటతీసి పూడ్చిపెట్టాడు

సినెంకడు ఎద్దు ఎముకల్ని, మాంసాన్ని పూడ్చి పెట్టాడనే వార్త చౌదర్లకి అందింది. తోలు మాత్రం వొలుచుకెళ్లాడని కూడా తెలిసింది. కూరసట్లు పట్టుకొని మాలామాదిగలు ఎప్పట్లా గొడ్డు చుట్టూ చేరలేదనేది కూడా విన్నారు.

"నీకెట్టా వుందిరా పెదజాలమ్మ అల్లుడా" అని చినజాలమ్మ అల్లుడు అన్నాడు.

"వూరు వల్లకాడౌతుందే సినయ్యా" అని పెద్ద జాలమ్మ అల్లుడన్నాడు. చినచౌదరి అరుగు మీద రోజుకన్నా ఎక్కువమంది చేరారు.

గొడ్డు తోలు నట్టింట్లో వెయిచ్చుకు కష్టే బుచ్చిచౌదరి యింటికెళ్లాడు సినెంకడు ...

చౌదరి లేడు. చినచౌదరి యింట్లో వున్నాడని తెలిసి అక్కడికెళ్లాడు. అక్కడ చౌదర్లు చాలామంది వున్నారు. దూరంగా నిలబడ్డాడు. బుచ్చిచౌదరి రాత్రికి యింటికిరా పనుందని అన్నాడు. సినెంకడు వెళ్లబొయ్యాడు. యెంకాయమ్మగారి చినజాలయ్య సినెంకడ్ని అప్పుడే చూసినట్టు చూశాడు. కాస్త ఆగరా అన్నాడు. సినెంకడు ఆగాడు. చెప్పులు ఎప్పుడు యిస్తావని చాలా మామూలుగా అడిగినట్టు అడిగాడు. అంతా అంతే. ఏమి జరగనట్టు, చాలా మామూలుగా జరుగుతున్నట్టు ప్రవర్తిస్తున్నారు.

"ఎముకా, మాంసం పూడ్చేశా"

సినెంకడి మాటలకు అంతా ఒక్కసారి ఆశ్చర్యంగా చూశారు.

"మాంసం తినటానికి తీసుకోలా"

మరోసారి చూశారు. చిన్నది కాదు. ఓ అంటరానివాడు అట్టా మాట్లాడటం భూమ్మీద తాపీగా కూర్చొనేంత చిన్నదికాదు.

"కాబట్టి చెప్పులు కుట్టియ్యాల్సిన పన్లేదురా చినజాలా" ! బుచ్చి చౌదరి మామూలుగానే అన్నాడు. అసలు అతను కోప్పడుతూ ఎప్పుడూ మాట్లాడడు. నడుంకి మడిచిన కాళ్లకి పై గుడ్డ కట్టుకొని, ముందుకీ వెనక్కీ ఊగుతూ మాట్లాడుతాడు. చాలా మామూలుగానే, ఏది తననుంచి జరగటం లేదన్నట్టు చూరుకింద నింపాదిగా కూర్చొని చూరుకు నిప్పెట్టేస్తాడు. అదే చేశాడు. నిప్పుపెట్టి చుట్ట కాల్చుకొంటున్నాడు.

"మతం మారాడుగా. కిరస్తానీ వాళ్లు చచ్చిన గొడ్డును తినరు. మార్టినే కదరా, మీ పెద్దాయన. తినొద్దని చెప్పాడు?"

చుట్ట పొగ వదులుతూ, దీనమ్మ ఎదవ పువ్వాకు అంటూ కొన పళ్లకింద నొక్కుతూ అన్నాడు.

మంట ప్రశాంతంగానే మండింది. మామూలుగానే మండింది.

"ఎత్తుడికి తోలుసెల్లు. మాంసం తింటే సెప్పు సెయ్యాలి. వాడు మాంసం తిన్లా. అంతేగా సినెంకా.' 'బుచ్చి చౌదరి మంటని ఎగదోస్తున్నాడు. ఒకసారి మంటలు ఆకాశానికెగిరాయి.

"పూడ్చిందాన్ని తీసి తిన్రా ఎదవ నాకొడకా"

అంతా ఆ మాట అన్నవైపు చూశారు. చినచౌదరి ఊగిపోతున్నాడు. సినెంకడు చౌదరికేసి చూశాడు. అట్టా చూడటమే చౌదరికి విపరీతమైన కోపం తెప్పించింది. పైకి లేశాడు. బారు కర్ర తీసుకొన్నాడు. సినెంకడ్ని గొడ్డును బాదినట్టు బాదటం మొదలుపెట్టాడు. దెబ్బలు చిన చౌదరితోనే ఆగలేదు. ఎన్ని దెబ్బలు పడుతున్నాయో తెలీదు.

"తన్నుకొంటూ అక్కడికి తీసుకెళ్దాం"

చినచౌదరి మాటతో సినెంకడ్ని ఊరిబయట గొడ్డును కోసినచోటు దాకా తరుముకొచ్చారు. గుంట మట్టి తోడమన్నారు. సినెంకడు తోడాడు. మట్టి కొట్టుకొన్న మాంసాన్ని తీసుకొని వండుకొని తినమన్నారు. అట్టా కాకపోతే ఆ గుంటలోనే పెడ్తామన్నారు. గొప్ప ఆచారాన్ని కాపాడినట్టు వెళ్లిపొయ్యారు. మట్టి కొట్టుకున్న మాంసం చేతిలో పట్టుకొని పల్లెకొచ్చిన సినెంకడ్ని యిప్పటికీ మర్చిపోలేదు మార్టిన్. ఆ రోజు అతని మొహంలో కన్పించిన నిస్సహాయత, నిరాశ యిప్పటికీ వెన్నాడుతూనే వుంది.

చిన్నది కాదు. తలెత్తుక తిరగటం అంత చిన్నది కాదు. తినటం, తినకపోవటం కూడా చిన్న విషయం కాదు. అసలు సొంత యిష్టాలు, వుండటం కూడా మామూలు మాట కాదు. మార్టిన్‌కు అంతా గుర్తొస్తోంది. చిన్నోడిగా తన బతుకు. మార్టిన్‌గా తన మనసు.

కొత్త జీవితం.

కొత్త అనుభవం. జీవితం బండ సందులలో ఎగురుతోంది. బండలంతా నెత్తుటి సారికలే. అనుభవం కూడా అంతే. నెత్తుటి నరాల అల్లిక. ఊరికో అల్లిక.

తన కొత్త జీవితం తొలి రోజుల్లో సినెంకడు చివ్వరి రోజుల్లో శివయ్య. వేట. మృగాల వేట. మృగాల్ని మనుషులు వేటాడటం లేదు. మనుషుల్ని మృగాలు వేటాడుతున్నాయి. అవి మామూలు మృగాలు కాదు. రెండు యినుప కాళ్ల క్రూరమృగాలు. ఒక కాలు మతం. మరో కాలు కులం. అట్టా అనేక అనుభవాలు గుర్తొస్తున్నాయి. ఒకదాని వెంట ఒకటి, ఒకదానికి భిన్నంగా మరొకటి అన్నిట్లో కన్పించేది ఒక్కటే తలెత్తుక తిరగటం. చిన్నదికాదు.

జాముకోడి కూసింది. మార్టిన్ తృళ్లిపడి చూశాడు. వర్తమానంలోకి వచ్చాడు. శారమ్మ కేసి చూశాడు. శారమ్మ కూడా నిద్రపోయినట్టు లేదు. "నిద్రపోలా" అని అంది." మార్టిన్ లేదన్నాడు.

"శివయ్య ఎల్లన్న కొడుకు."

"శశిరేఖ చెప్పింది. సుభద్రని ఎల్లన్నని సమాధిచేసి వచ్చారట."

"చెప్పాడు. గొప్ప పాటగాడు ఎల్లన్న. పేరు విన్నాను. చూడలేకపొయ్యా... నెల్లూరులో వున్నప్పుడు ఆ పేరు చాలాసార్లు విన్నా.

"........"

"వీళ్లు మన దగ్గరే వుంటారు.

"ఆ పిల్లని దగ్గరుంచుకోవాలనుంది.

"క్రీస్తు దయామయుడు"

ఆ రాత్రి అట్టాగే గడిచిపోయింది. తెల్లవారింది. శివయ్యని తనతో రమ్మన్నాడు మార్టిన్. ఎక్కడికి ఎందుకు అని శివయ్య అడగలేదు. వెళ్లాడు. శశిరేఖ శారమ్మ దగ్గరే వుండిపోయింది.

శివయ్య మార్టిన్‌తో ఊళ్లో తిరుగుతున్నాడు. శశిరేఖ శారమ్మకు తోడుగా కాల్వ పని కూలీల పిల్లలతో కాలం గడుపుతోంది. వాళ్లతోపాటు అఆలు తానూ నేర్చుకొంటుంది.

కాలవ పని పూర్తయినా వలస కూలీల్లో చాలామంది అక్కడే ఉండి పోవాలనుకున్నారు. కొద్ది మంది పుట్టిన గడ్డకి ప్రయాణం కట్టారు. శివయ్య మనసులో ఇప్పుడు ఎన్నెలదిన్ని లేదు. వచ్చేటప్పుడు ఎప్పటికైనా అక్కడికి చేరాలనుకున్నాడు. ఇప్పుడైతే చచ్చే లోపు ఎప్పుడైనా చేరొచ్చనే అభిప్రాయాని కొచ్చాడు. మార్టిన్ శారమ్మాతో యిక్కడే వుండి పోదామన్నాడు. అతను ఆ ప్రాంతానికి అంకితమయ్యాడు. కన్పించినంత దూరం యిసుక తిన్నెలు. నీళ్ళ దొరువులు. దొరువుల కింది నారు కయ్యలు. నిత్యం విన్పించే సముద్రఘోరు ఎందుకోగాని ఈ ప్రాంతం అతనికి బాగానే నచ్చింది. శారమ్మ కయితే శశిరేఖతో పెంచుకొన్న బంధం, కూలీల పిల్లల మీద ఏర్పడ్డ వాత్సల్యం అక్కడే కట్టిపడేస్తున్నాయి. ఇప్పటిదాకా అనేక వూళ్ళు తిరిగారు. చివరి రోజులు యిక్కడే గడిచిపోతే చాలనుకొంది. యిక్కడికి శశిరేఖ తనని వెతుక్కొంటూ వచ్చిన్నట్టనిపిస్తోంది. ఈ బంధాన్ని క్రీస్తే కలిపాడు. తన కడుపున కాయ కాయలేదు. ఈ పిల్లే తన బిడ్డ అనుకొంది. ఈ బిడ్డ కడుపు పండితే చాలు. మనవణ్నో, మనవరాల్నో గుండె మీద పెట్టుకొని ప్రశాంతం నిద్రపోవచ్చు అనుకొంది. "మన సమాధులకు మట్టి ఈ యిసుక నేలలోనే' 'అని మార్టిన్‌తో అంది. ముప్పయి కుటుంబాలతో అక్కడ వలసపాడు ఏర్పడింది. అక్కడ రెండే రెండు కులాలు. మాలలు, మాదిగలు అక్కడ నుండి అరమైలు నడిస్తే తప్ప ఊరులేదు. ఆ వూళ్ళో అన్ని కులాలు వున్నాయి.

పల్లెల్లో మార్టిన్ ఎట్టా మాట్లాడుతాడో, క్రైస్తవ యిళ్ళల్లో ఎట్టా కలిసిపోతాడో, ప్రార్థనల్లో ఏయే మాటలు ఎక్కువ వివరిస్తాడో శివయ్య గమనిస్తూనే వున్నాడు. అన్నిటి కన్నా మించి మార్టిన్‌లో స్పష్టంగా కన్పించే ఆవేశం, ఉద్రేకం, సూటిగా మాట్లాడటం శివయ్యకి బాగా నచ్చింది. మార్టిన్‌లా తానూ మాట్లాడానులకొనేవాడు. అట్లాగే ప్రార్థన చేయాలనుకొనేవాడు. మార్టిన్ ఆవేశం, ఉద్రేకం తనకూ వుండాలనుకొనేవాడు. బైబిల్ వచనాలు కూడ బలుక్కోగలుగుతున్నాడు. చదవటం కష్టంగానే ఉంది. అయినా అట్టాగే చదవమనేవాడు మార్టిన్. పదే పదే చదివించేవాడు. తమాషా ఏమిటంటే శివయ్య అక్షరాలు నేర్చుకోలేదు. కాని ధ్వనిని బట్టి అక్షరాల్ని పోల్చుకొంటో కూడా బలుక్కొంటో చదువుతున్నాడు. మార్టిన్ "క్రీస్తు ఆశ్చర్యకరుడు'

'అని అనేవాడు. ఓ రోజు శివయ్యతో అన్నాడు నిన్ను క్రీస్తు తన కోసం వాడుకోవాలను కొంటున్నాడు. యిష్టమేనా అని. శివయ్య మౌనంగా వుండి పోయాడు.

శివయ్య సీమోను అయ్యాడు.

"పిలాతు తీర్పు చెప్పాడు. క్రీస్తును ప్రధాన యాజకులకు, శాస్త్రులకు, అధికారులకు అప్పగించాడు. ఇక సిలువ వేయడం వక్కటే మిగిలి వుంది. సిలువ వేయడానికి ఆయనను తీసుకువెళ్తున్నారు. అప్పుడు కన్పిస్తాడు సీమోను. పల్లెటూరివాడు. కురేనీయుడు. క్రీస్తుతో పాటు సిలువ మోయమని సీమోనును బలవంతం చేస్తారు. అతను సిలువ మోస్తాడు. నీది ఆ సీమోను పేరే. సిలువ మోసిన సీమోను పేరే నీది శివయ్య"

మార్టిన్ సీమోను అనే పేరుకు బైబిల్‌లో ఏమనుందో చెప్పాడు.

నిజానికి శివయ్యలు సీమోనులుగా మారక పొయ్యి సిలువలు మోయంది ఎప్పుడు. మోయ టానికే పుట్టారు. మోసి, మోసి, అలసి పోయాక, శూలాలతో డొక్కల్లో పొడిపించుకోవటానికే పుట్టారు. అట్టాకాకుండా ఇంకా ఎట్టా జరుగు తోంది.

సిలువ మోయటం కొత్తకాదు
సిలువ ఎక్కటం కొత్తకాదు
అక్కడ ప్రాణాలు యివ్వటం కొత్తకాదు
ప్రతిక్షణం ... ప్రతిమూల ... ఈ దేశం నిండా

యిట్టా చెప్పుకోవచ్చు. సిలువ మోసే మార్టిన్ వెంట, సిలువ మోసే సీమోను, సిలువ మోసిన క్రీస్తును చెబుతూ తిరిగాడు.

ఎక్కడి మాట అక్కడ మాట్లాడుకోవటం చరిత్రకు మంచిది. ఈ దేశంలో మాల, మాదిగలే కాదు బ్రాహ్మణులు క్రైస్తవులయ్యారు. రెడ్లు అయ్యారు. చౌదర్లు అయ్యారు.

మార్టిన్‌లు, శివయ్యలు అంటరానితనం పోగొట్టుకోవటానికి క్రీస్తును నమ్మారు. ఆకలి తీర్చుకోవటానికి నమ్మారు. అన్నింటి కన్నా ముందు మనుషుల వేట నుంచి తమని తాము రక్షించుకోవ టానికి క్రీస్తుని నమ్మారు. చిన్నోడు మార్టిన్ అయినా, శివయ్య సీమోను అయినా అందుకే చేశారు.

విచిత్రం. జాన్‌పాల్ రెడ్లు, యిమ్మానుయేలు శాస్త్రులు, యెహోషువా చౌదర్లు పుట్టుకొచ్చారు. నెల్లూరు నుంచి ఎన్నెలదిన్ని పిల్ల కరణం అల్లుడు సువార్త సభల్లో కన్పించినప్పుడు సీమోను ఆశ్చర్య పోయాడు. యిమ్మానుయేలు శాస్త్రి పిల్ల కరణం అల్లుడే అని తెలుసుకొన్నప్పుడు సీమోనుకు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. పిల్ల కరణం కూతురు ఆ సభల కొచ్చింది. కొడుకుల చేతుల్లో బైబిల్ పుస్తకాలు కన్పించాయి. వాళ్ళ మెడలలో బంగారు సిలువ గొలుసులు. వాళ్ళు పై చదువుల్లో వున్నారు.

'అతను ఎన్నెలదిన్ని పిల్ల కరణం అల్లుడు పెద్ద వయసులో క్రైస్తవుడయ్యాడు" మార్టిన్ చెవిలో మెల్లగా అన్నాడు.

"అతన్ని చూడు. జాన్‌పాల్‌రెడ్డి." సీమోను మార్టిన్ చూపిన వైపు చూశాడు. నున్నంగా గొరిగిన మూతి, తెగబలిసిన ఒళ్ళు. జాన్‌పాల్‌రెడ్డి గున్నేనుగులా వున్నాడు.

"అతని పక్క నుంది యెహోషువా చౌదరి. క్రిష్ణాప్రాంతం. కాటన్ దొర ఆ ప్రాంతాన్ని మార్చాడు. చౌదరి పొలం అప్పట్నుండి బంగారం పండుతుంది.

సీమోను తలపాగా చౌదరి కేసి అట్టాగే చూశాడు. బుర్ర మీసాలు. బంగారం పొన్ను కర్ర. రంగుకోటు. సభలో కూర్చొన్నాడే గానీ సీమోను బుర్ర నిండా అనేక అనుమానాలు.

సభలు ముగిశాక యింటికొచ్చారు. సీమోను లో తెలియని భయం వెన్నాడుతోంది. అతనుండే ప్రాంతంలో అట్టా రెడ్లు, బ్రాహ్మణులు, చౌదర్లు క్రైస్తవులుగా లేరు. కాని ఈరోజు కాకపోతే రేపు రెడ్డి క్రైస్తవుడు కావచ్చు. కమ్మ కావచ్చు. శాస్త్రి కావచ్చు. అయితే ఒక వేళ అదే జరిగితే, నిద్ర పట్టడంలేదు. తన వంటిని పదే పదే చూసు కొన్నాడు. తన కడుపును ఎందుకు తవుడుకొన్నాడో తెలీదు అనేకసార్లు అట్టా చేశాడు.

"క్లౌ దొర వప్పుకోలేదు. ఆయన భార్య వొప్పుకోలేదు. వాళ్ళు మాల, మాదిగల్లోనే కలిశారు. వాళ్ళనే క్రైస్తవులుగా మార్చారు. క్లౌ దొరసానమ్మ అస్పృశ్యుల రక్షణే క్రీస్తు నిర్ణయం అంది. క్లౌ అదే నమ్మాడు. అగ్ర కులాల వాళ్ళ కోసం అంటరాని వాళ్ళకు చర్చిగేట్లు మూత వేయనలేని ఆయన అన్నాడు.'కాని దొరల్లో అందరూ క్లౌలాంటి వాళ్ళు కాదు కాటన్ లాంటివాళ్ళు కాదు.

మార్టిన్ చెప్పిన మాటలు సీమోను వింటు న్నాడు.

"ఈ పొలాల వెంట నేను చాలాసార్లు నడచాను. వందలసార్లు, వేలసార్లు నడిచాను. ఇంకా ఎంత కాలం నడుస్తానో తెలీదు. కాని బతికినంత కాలం నా నడక మాల పల్లెల్లోకే వుంటుంది. మాదిగ పల్లెల్లోకే వుంటుంది.

సీమోను ఏదీ మాట్లాడటంలేదు. వింటున్నాడు.

"ఎన్నెలదిన్ని పిల్ల కరణం అల్లుడికి కోర్టులో పెద్ద పేరుంది. నెల్లూరు ప్రాంతం భూమి తగాదాలన్నీ అతనే చూస్తాడు. అందుకు తెల్లదొరల అండ కావాలి. అందుకే క్రైస్తవుడయ్యాడు. అతను రోజులో మూడొంతులు దొరల వంచల్లోనే వుంటాడు.

సిలువ చేసేవాడ్ని సిలువ మోసే వాడ్ని ఒకే కప్పు కింద సీమోను ఊహించు లేకపోతున్నాడు. కాని క్రీస్తు దయామయుడు. ఎది ఎట్టా వేరుచేయాలో ఆయనకు తెలియంది కాదు. ఆ ఆలోచన రాగానే సీమోను చాలారోజులు తర్వాత కాస్త ప్రశాంతంగా నిద్రపోయాడు. మనిషి మనసు ఎప్పుడూ అంతే. ఎక్కడో ఒక చోట దేన్ని వెతుకున్నట్టు వెతుక్కొని దొరికింది ...
తృప్తిపడుతుంది. అందాకా ఆరాటమే

కాలం సీమోనులో అనుమానాల్ని ... సమానంగా పంచుతూనే గడిచిపోతోంది ...
నీళ్ళోసుకొంది. సంబరం సీమోను ...
శారమ్మది. శశిరేఖకు కూడా లోపల ...
తీరిపోయింది. పెళ్ళయి యిన్నేళ్ళయి ... పిల్లలు
పుట్టకపోవడంతో పైకి అనకపోయినా ...
దిగులుపడుతూనే వుంది. ఆ దిగులు ...
శశిరేఖ పొద్దాక బియ్యం ఏరుతాను ...
చేస్తాను అంటుంటే శారమ్మకి అనుమానం ...
ఓ రోజు గమనించింది. బియ్యం ...
మట్టిగడ్డలు నోట్లో వేసుకొంటోంది శశిరేఖ ...
చేసేటప్పుడు కూడా అంతే. తన అనుమానం
నిజమైంది. శశిరేఖ ఒట్టి మనిషి కాదని
తెలిపోయింది. మొదట ఆ మాట ...
అంది. మార్టిన్ ఎగిరి గంతేశాడు. శారమ్మ అమ్మమ్మ
అయిందంటూ గోల మొదలెట్టాడు. ...
శారమ్మ అమ్మమ్మే. శశిరేఖే తన బిడ్డను కొంది
శశిరేఖ సుభద్రని కలవరించడం మానేసేలా
చేసింది. ఏ బిడ్డ. ఆడా, మగా. ఏదైనా ...
బిడ్డ పుడితే చాలు. అట్టా రోజులు, వారాలు నెలలు
లెక్కెడుతూ కూర్చొంది శారమ్మ.

బిడ్డ పుట్టాడు. బిడ్డని శారమ్మ తన ...
వుంచుకొంటోంది. పాలు ఇవ్వటం వరకే శశిరేఖ
పని. మిగిలిందంతా శారమ్మే. ఆమెలో ఎప్పుడూ
చూడని వింత వెలుగు మార్టిన్ చూస్తున్నాడు

"ఈ బిడ్డ మీ బిడ్డకాదు. శారమ్మ బిడ్డ శారమ్మ
కోసం పుట్టాడు" మార్టిన్ మాటల్ని శశిరేఖ
కాదనలేదు. బిడ్డ శారమ్మ దగ్గరే నిద్రపోతాడు.
శారమ్మ నీళ్ళు పోస్తేనే పోసుకొంటాడు ...
పోసేప్పుడు వాడి చేతి వేళ్ళని, కాలి వేళ్ళని ...
చూస్తుంది శారమ్మ.

"వాడి తాత కాళ్ళ వేళ్ళు. ఆయనకి చేతి వేళ్ళు
పొడుగ్గా సన్నగా వుంటాయి. కాలు కూడా అంతే
శివయ్య అనేవాడు "మొకం అత్తది" శశిరేఖ ...
అనేది బిడ్డలో అత్తకి దక్కకుండా ఏ భాగం ...
అంటే ఒప్పుకోటానికి సిద్ధంగా వుండదు. శారమ్మకు
శశిరేఖ అంటే అందుకే అంత యిష్టం. అమ్మ చాటు
బిడ్డల్ని చూసింది. శశిరేఖ అత్తచాటు బిడ్డ ...
కొద్ది మందే వుంటారు. సుభద్రలూ అంతే ...
మందే అట్టా కోడళ్ళ గుండెల్లో గూడు ...
పోతారు.

"పోన్లే బిడ్డా ... ఈ వేళ్ళు ఎల్లన్న ఈ ...
ఎల్లన్నే. ఈ ముక్కు, మూతి ..." అంతా మా అల్లుడు
'అప్పుడు కాళ్ళ మీద చంటి బిడ్డని, కంట్లో శశిరేఖని
వుంచుకొంది శారమ్మ, బతికినంత కాలం ...

యిద్దర్నీ అట్టాగే వుంచుకోవాలని పదే పదే అనుకొంది.

కాలం వేగంగా పరుగుతీస్తోంది. కాలంతో పాటు మార్పు కూడా. , మాల, మాదిగలు క్రైస్తవ మతంలో చేరడం ఓ ఉద్యమంగానే జరుగుతోంది. వేలాదిమంది ఒకేరోజు బాప్తీస్మం తీసుకున్న సంఘటనలు కూడా చోటు చేసుకొంటున్నాయి. మరోవైపు క్రైస్తవులపై దాడులు కూడా మొదలయ్యాయి. క్రైస్తవులపై దాడులు అనేకన్నా మాల, మాదిగ క్రైస్తవులపై దాడులంటే బాగుంటుంది. కృష్ణాజిల్లా క్రైస్తవ చౌదరులపై దాడులు జరిగినట్టు వార్తలు లేవు. నెల్లూరు జిల్లా రెడ్ల క్రైస్తవులపై దాడుల వార్తలు లేవు. ప్రభుత్వ ఆఫీసుల్లో తిష్టవేసిన బ్రాహ్మణ క్రైస్తవులపై దాడులు జరిగిన ఉదాహరణలు లేవు. జరిగిందల్లా మాలలపైనే, మాదిగలపైనే అంటరాని క్రైస్తవుల పైనే.

రోజుకో వార్త. ఊరికో కథ. మార్కాపురంలో 16 మంది మాల, మాదిగ క్రైస్తవుల్ని బంధికానాలో వుంచారు. చిత్రహింసలు పెట్టారు. క్రీస్తుని మరచి కృష్ణున్ని భజన చేయమన్నారు. వాళ్ళు క్రీస్తు పాటలే పాడారు. కనిగిరిలో నడిబజారులో మాదిగ క్రైస్తవుణ్ణి అర్ధనగ్నంగా తిప్పారు. అతని చేతిలో బైబిల్ కాల్చి వేశారు. బండ్లమూడి క్రైస్తవులపై అర్ధరాత్రి దాడి జరిగింది. దాడి వివరం వూరికో విధంగా పాకింది. కూచపూడిలో నీళ్ళలో ముంచటం తీసుకొన్న వదిమంది క్రైస్తవుల్ని ఆ వూరి మునసబు పిలిపించాడు. వూరి చెరువులో మునిగి క్రైస్తవ అంటు పోగొట్టుకోమన్నాడు. వాళ్ళు చెర్లో మునగడానికి నిరాకరించారు. మనుషుల్తో వాళ్ళని చెర్లో నెట్టించాడు. అక్కడ పోలేరమ్మకు దున్నపోతును బలిచ్చారు. మేకను నరికారు. విగ్రహానికి బలవంతంగా మొక్కించారు. దున్న నెత్తురు వాళ్ళ మొహాలకు రాశారు. చిందులు వేయించారు. చిందులు వేశారు. చీమకుర్తి దరిదావుల్లో మాదిగ కుర్రాణ్ణి తరిమి తరిమి పట్టుకొన్నారు. అతను రెండు నేరాలు చేశాడు. చేతిలో బైబిల్ వుంది. కాళ్ళకు చెప్పులున్నాయి. ఊరిలో నడుస్తున్నాడు. ఊరిలో అంటరానివాడు నడవకూడదు. నడిచే అవకాశమే వస్తే చెప్పులు వేసుకోరాదు. తలపై గుడ్డ వుండరాదు. చేతిలో గొడుగు వుండకూడదు. దించిన తల ఎత్తకూడదు. పొరపాటున పక్కకి చూడకూడదు. ఆ సందర్భాలలో అగ్రకుల స్త్రీ బయటకొస్తే ఆమె వాడి మొహం చూస్తే పీడు చచ్చినట్టే. అందుకే కొన్ని వూళ్లలో అదోరకం శబ్దం చేస్తూ నడవాలి. అట్టా శబ్దం చేస్తే కుల స్త్రీలు బయటకు రారు. శబ్దం చేసిన నాలుగు వీధులు వినేలా చేయాలి. ఎక్కడో దొడ్లో పనుల్లో వుండే కుల స్త్రీ ఆ శబ్దం వినకపోతే, బయటకొస్తే, ఆ తప్పు ఆమెది కాదు. శబ్దం చేసినా వాడితే అవుతుంది. అంత జరగాల్సి వుంది. కాని ఆ కుర్రాడు చేతిలో బైబిల్‌తో వున్నాడు. మతం మారాడు. కాలి చెప్పుతో వున్నాడు. ఆచారాన్ని కాలరాశాడు. అంతే జరిగింది. వాణ్ణి తరిమారు. ఊరి బయట దాకా తరిమారు. బరిసెల్తో పొడిచారు. కొండ పక్క చిట్టడవిలో చెట్టుకు వాడి శవాన్ని కట్టారు. ఆ చిట్టడవి దారిలోనే మాల, మాదిగల చుట్టుపట్ల వూళ్ళకి వెళ్తారు. ఆ వార్త వూరూరా పాకింది. ప్రతిచోటా భయం. ఏ వూళ్ళో ఏది జరుగుతుందో తెలీని ఆందోళన. మాల, మాదిగలు కొందరు శుభ్రమైన బట్ట కట్టారు. ఆ బట్టపైన దాడి జరిగింది. ఆదివారం పనికి రామన్నారు. ఆ విరామం మీద దాడి జరిగింది. చచ్చిన గొడ్డును తినమన్నారు. అట్టా "తినటాన్ని" తమ ఇష్టంగా భావించటం పైన దాడి జరిగింది. మిషన్ స్కూళ్ళలో కాస్తా కూస్తో చదవడం మొదలెట్టారు. ఆ చదువు మీద దాడి జరిగింది. అక్కడక్కడా అంటరాని వాళ్ళు కాస్త తలెత్తి చూశారు. వాళ్ళ తలల మీద దాడి జరిగింది.

చేతులు నా వంటే చేతుల మీద దాడి
కాళ్ళు నా వంటే కాళ్ళమీద దాడి
కళ్ళు నా వంటే కళ్ళమీద దాడి
వేళ్ళు నా వంటే వేళ్లమీద దాడి.

దాడి మాలాళ్ళ మీద. దాడి మాదిగాళ్ళ మీద. దాడి మాలక్రీస్తు మీద. దాడి మాదిగ క్రీస్తు మీద. క్రీస్తు అంటరానివాడైతే చాలు. దాడి జరిగి తీరుతుంది. మార్టిన్ మౌనంగా వూరుకోలేదు. దాడిని ఖండిస్తూ మట్లాడటం మొదలెట్టాడు.

"మనం మౌనంగా వుండటానికి మతంలో చేరలేదు. మన వంటిని ముడుచుకోవటానికి ముంచటం తీసుకోలేదు." అలాంటి సందర్భాల్లో మార్టిన్ గొంతు బొంగురు పోతోంది. ప్రార్థనల్లో మాటాడిన ఆ మాటలే పదే పదే మాటాడి అతని గొంతు బొంగురుపోతోంది. దాడి జరిగిన ప్రతి చోటకు వెళ్తున్నాడు. అధికార్లకు ఆ విషయం చెప్తున్నాడు. సీమోనుకు మార్టిన్ ఎంతో గొప్పగా అన్పిస్తున్నాడు. మార్టిన్‌తోటే పరుగుతీస్తున్నాడు. ఎక్కడ ఆర్తనాధం వింటే ఆ వైపుకు, అలుపులేని ఆ ముసలాడి తోటి.

"ఇదిగో ... నేను స్పష్టంగా ప్రకటిస్తున్నాను. నా గొంతు నరాలు తెగిపోయేంత బిగ్గరగా ప్రకటిస్తున్నాను. నా యెషయా మాటలు నేను మరోసారి గుర్తు చేస్తున్నాను. విశ్రాంతి దినాన, సమాజ మందిరంలో క్రీస్తు నజరేతుల్లో, తన జనాల మధ్య చదివిన యెషయా మాటలు మీ ముందు వుంచుతున్నాను.

అట్టా మొదలౌతుంది మార్టిన్ బోధ.

"ప్రభువు ఆత్మ నా మీద వుంది. పేదలకు సువార్త ప్రకటించడానికి ఆయన నన్ను అభిషేకించాడు. చెరలో వున్న వారిని విడిపించడానికి ఆయన నన్ను ఎన్నుకొన్నాడు. నలిగిన వారిని విడించడానికి ఆయన నన్ను పంపించాడు. అట్టా కాకపోతే నేనందుకు మాటాడాలి. అట్టా కాకపోతే నేనెందుకు క్రీస్తుకు దగ్గర కావాలి."

అవి మాటలుగా సీమోనుకు అన్పించవు. నిజాయితీకి అచ్చమైన రూపాలుగా అన్పిస్తాయి.

"వాళ్ళు దాడి చేసేవాళ్ళు. వాళ్ళ చేతులు రక్తం చేత అపవిత్రమౌతాయి. వాళ్ళ వేళ్ళు దోషం చేత అపవిత్రమౌతాయి. వాళ్ళ పెదాలు అబద్ధాలు, వాళ్ళ నాలుక కీడుని మాటాడుతాయి. వాళ్ళ సాక్ష్యం నీతిని బట్టి వుండదు. వాళ్ళ తీర్పు సత్యాన్ని బట్టి వుండదు. వాళ్ళు చెడును గర్భంగా ధరిస్తారు. పాపాన్ని కంటారు."

నూటి మాటలు ఎక్కుపెట్టిన బాణాలు. కరణాల మీద, కాపుల మీద, శాస్త్రుల మీద క్రీస్తు మాటాడినట్టు, కొండ మీద మాటాడినట్టు, జనసమూహాల మధ్య మాటాడినట్టు, అట్లా మాట్లాడటానికి తనకి పూర్తి అధికారమున్నట్లు మార్టిన్ మాటలు.

"ఇదిగో నేను ఈ వాళ్ళు అంటరానిది కాదు అని ప్రకటిస్తూ నీళ్ళలో మునిగాను. ఆప్రకటన వ్యర్థమైనప్పుడు, ఈ శరీరమే నాకు వ్యర్థమనుకొంటాను. క్రీస్తు సాక్షిగా చెప్తున్నాను. తలెత్తటం నేరమైతే ఆ నేరం చేస్తాను. అందుకు మూల్యం తల పోగొట్టుకోవటమైతే ఆ తలని పోగొట్టుకొంటాను. ఆయన తన శరీరాన్ని రొట్టిగా మార్చి అందుకే ఇచ్చాడు. తన రక్తాన్ని పానియంగా అందుకే పంచాడు. సత్యం కొరకు శ్రమలు పొందడానికే ఆ రొట్టి తిన్నాము. ఆ పానియం తాగాము."

మార్టిన్ మాటలు అట్టాగే వుంటాయి. నిర్ణయాల్లా వుంటాయి. కోత కొయటానికి సిద్ధమైన పంట కత్తుల్లా వుంటాయి. సీమోను ఆ మాటల్లో జీవిస్తూ మార్టిన్ ఎదుట కూర్చొంటాడు. గుండెంతా అలజడి. అణువూ అణువూ పొంగుతున్న నరాలు.

"ఇదిగో ... మీ ముందు నా తండ్రిని వుంచుతున్నాను. ముళ్ళ కిరీటం. ఊదారంగు వస్త్రం. నా తండ్రి పిలాతు ముందు నిలబడ్డాడు. ప్రధాన యాజకుల అరుపులు. నా తండ్రిని సిలువ వేయమంటున్నారు."

జనంలో కదలిక. వాళ్ళ కళ్ళ ముందు వో దృశ్యం. శిలువను మోసే క్రీస్తు. శిలువపైన క్రీస్తు. చిందే నెత్తురు. అంతా మార్టిన్ మాటల్లో. అంతా మార్టిన్ ఆవేశంలో, అతను శ్రమలు పడటాన్ని ఉన్నతం చేయటం కోసమే అదంతా చెబుతాడు. చివరగా అంటాడు" మనం పిరికి వాళ్ళంలా పారిపోము. క్రీస్తు దయామయుడు. ధైర్యంగా

ముందుకు పోదాం. ప్రభు యేసు రక్తమునకు జయము. అపవాది క్రియలకులయము."

మార్టిన్ ఆ చివ్వరి మాటలు అన్నప్పుడు సీమోను అందుకొనేవాడు.

ప్రభు యేసు రక్తమునకు జయము.

అపవాది క్రియలకులయము.

పదే పదే ఆ మాట ప్రార్థనా మందిరమంతా మారు మోగేవి

సరిగ్గా ఆ నేపథ్యంలోనే మార్టిన్ వుంటున్న వలసపాడు సమస్య ముందుకొచ్చింది. ఆ పల్లె అంతా క్రైస్తవులు కాబట్టి అరమైలు దగ్గర్లో ఊరు వాళ్ళు పనికి పిలవమన్నారు. ఆదివారాలు ఎద్దేవా చేశారు. ఆ వూళ్ళో మాదిగోళ్ళు వున్నది అయిదే. మిమ్మల్ని చూసి వాళ్ళు చెడిపోతారని అన్నారు. కూలికి చాలా దూరం వెళ్ళాల్సివస్తోంది. అక్కడ అదే సమస్య. దానికి తోడు క్రైస్తవులపై దాడులు. ఒకప్పుడు బతకడానికి ఇక్కడికి వలస వచ్చారు. యిప్పుడు మరోచోటికి వెళ్ళాల్సి వచ్చేలా వుంది. కాకపోతే మళ్ళీ వచ్చిన వూళ్ళ దారి పట్టాల్సి వుంది. అప్పుడు వాళ్ళ దృష్టికి కాలవకు పటమట వున్న బంజరు వచ్చింది. పాతిక ఎకరాలకు మించి వుంటుంది ఆక్రమించాలనుకొన్నారు. మార్టిన్ అధికార్లను కలిశాడు. విషయం వివరించాడు. తప్పక చేస్తామన్నారు. పదిరోజుల తర్వాత కన్పించమన్నారు. పదిరోజుల తర్వాత వెళ్తే అది బంజరు కాదని తేల్చారు. కరణాన్ని కలిస్తే అది యిద్దరు రైతులదని చెప్పాడు. లాభం లేదని దొరని కలిశాడు. దొర కరణాన్ని పిలిచాడు. కరణంతో పాటు మునసబు వెళ్ళాడు. ఆ యిద్దరు రైతుల్ని వప్పిస్తే తమకు అభ్యంతరంలేదని ఆ యిద్దరూ అన్నారు. నిజానికి అది ఆ యిద్దరు రైతుల్ది కాదని మార్టిన్ వాదించాడు. దొర దాన్ని నమ్మాడు. రైతుల ఆస్తులు క్రైస్తవులు కాజేస్తున్నారని పుకారు పుట్టింది. ఊళ్ళల్లో అగ్ర కులాల్ని రెచ్చగొట్టారు కోర్టులో కేసు వేశారు. అగ్ర కులాల తరపున ఆ కేసు వాదిస్తోంది ఎన్నెలదిన్ని పిల్ల కరణం అల్లుడు యిమ్మానుయేలు శాస్త్రి. మార్టిన్ అతన్ని కలిశాడు.

"రెండు విషయాలు మీ ముందు వుంచుతున్నాను. మొదటగా అది ఏ రైతుదీ కాదు. రెండోది మీరు క్రైస్తవులు. మీరు నిలబడాల్సింది క్రైస్తవుల తరపున" శాస్త్రి తాపీగా మార్టిన్ కేసి చూశాడు

'ఆ యిద్దరు రైతులూ క్రైస్తవులే"

మార్టిన్ అతని మాటలు విని ఆశ్చర్యపోయాడు. వాళ్ళు క్రైస్తవులు ఎప్పుడయ్యారు. ఎవరు ముంచట మిచ్చారు. అంతా అయోమయంగా వుంది.

"వాళ్ళు క్రైస్తవులు ఎప్పుడయ్యారు. ఎక్కడరయ్యారు "

'కేసు నా దగ్గరకు రాకముందు అయ్యారు. వాళ్ళకి నెల్లూరులో బాప్తిస్మం ఇచ్చారు."

మార్టిన్ అతని కేసి అనుమానంగా చూశాడు.

"నేను క్రైస్తవుణ్ణి. క్రైస్తవుడు నా దగ్గర కొచ్చాక కాదనలేకపోయాను".

"కాని వీళ్ళు పేద క్రైస్తవులు. మాలా మాదిగలు."

"కాని క్రైస్తవుడన్న తర్వాత క్రైస్తవుడే. ఇక్కడ రెడ్డి, కమ్మ, బ్రాహ్మణ, మాలా మాదిగ ఎవరైనా కావచ్చు. అంతా క్రైస్తవులే. కాదని మీరు అనరు."

మార్టిన్‌కు అర్థమైంది. తిరుగు ముఖం పట్టాడు.

"క్రైస్తవుడన్న తర్వాత ఎవడైనా క్రైస్తవుడే" అన్న కరణం అల్లుడు మాటలు పదే పదే గుర్తొస్తున్నాయి. అతను చాలా తెలివిగా మాట్లాడాడు.ఆ తెలివిలో మోసం వుంది. అసలు మోసం చేయడానికే తెలివి వాళ్ళు సొంతం చేసుకొంటారు. సంపదలా పెంచుకొంటారు. సీమోనును కలిసేంత వరకు మనసను మనసులో లేదు. జరిగిందంతా సీమోనుకు చెప్పాడు.

"అతనికి తెలియకుండా ఏది జరగలేదు" సీమోను అన్నాడు. దొరను కలిశారు. అంతా చెప్పారు. అది ఆ పేదలకు దక్కకపోతే నా ప్రాణం ఈ భూమ్మీద వుండదని మార్టిన్ చెప్పాడు. పదే పదే దొరని కలిశాడు. ఒంటరిగా కలిశాడు. సీమోనుతో కలిసి కలిశాడు. ముప్పయి కుటుంబాలని చిన్న పిల్లలతో సహా తీసుకుని వెళ్ళి దొర బంగళాలో కూర్చొన్నాడు. ఆ వార్త వూరూరా పాకింది. అగ్రకులాల రచ్చల్లో గొప్ప చర్చగా మారింది.

చివరకు మార్టిన్ అనుకొన్నది సాధించాడు. ఆ భూమి బంజరని తేలింది. దాన్ని సాగుచేసుకొనే హక్కు ఆ వూరి పేద క్రైస్తవులకు యివ్వటం జరిగింది. సంఘటన చిన్నది కాదు. అగ్రకులాలకు మింగుడు పడేదికాదు. అదివాళ్ళు ఓటమిగానే భావించారు. ఆ ఓటమి వొప్పుకోవటానికి వాళ్ళు సిద్ధంగాలేరు. చౌదర్లు, రెడ్లు ఏకమయ్యారు.

క్రిస్మస్ దినాలు

డిసెంబర్ 24 రాత్రి దాకా తిరగాల్సిన వూళ్ళన్నీ తిరిగి, 25న యింటి దగ్గరే వుండాలను కొన్నారు మార్టిన్‌సీమోనులు. భూమి దక్కిన ఆనందం కూడా ఆ వూరి జనాని కుంది. పండగ గొప్పగా జరుపుకోవాలనుకొన్నారు. కొత్త పొలాల్లో డేరాలు కట్టి అక్కడే ప్రార్థనలు, భోజనాలు చేయాలనుకొన్నారు. యింటికిన్ని తిండి గింజలు తీసిపెట్టారు. ఆ పనులు చూడటానికి ఓ యిద్దరు కుర్రాళ్ళను నియమించాడు మార్టిన్. ఆడాళ్ళంతా శారమ్మ దగ్గర చేరారు. రోట్లో వొడ్లు పోసి రెండు రోజులు దంచారు. కారం దంచారు. అంతా అదో సందడి. శారమ్మ బిడ్డని ఒళ్ళో కూర్చోపెట్టుకుని అంతా చూస్తూ వుంటే ఆమె మనసంతా తెలీని ఆనందంతో నిండిపోయింది. వొడ్లు దంచేవాళ్ళ హుషారు కోసం శశిరేఖ పాటలు పాడింది ... ఎల్లన్న పదాలు. ఆ పాటలు వింటూ 'మీ అత్త పదార్రా చిన్నా" అని బిడ్డని గుండె... కుంటూ పదే పదే అంది. వాడు ... నవ్వేశాడు. మధ్యలో వొడిలోంచి లేచి ... నడకలు నడుస్తూ అంతా తిరగేవాడు "... పెళ్ళికి ఎన్ని రోళ్ళు మోగాలో శారమ్మ" ... సుబ్బరత్నం అంటే శారమ్మ అదోలా ... అప్పటిదాకా బతకాలనుకొంది. వీడి పెళ్ళి దాకా బతకాలనుకొంది.

డిసెంబర్ 24న మార్టిన్, సీమోన్ ... వూళ్ళు తిరిగారు. చివరి వూరు పూర్తయ్యే ... పొద్దు పోయింది. దాదాపు మూడు గంట ప్రయాణం వుంటుంది. మధ్యలో వూళ్ళు ... అయినా అక్కడ ఆగాల్సిన పనిలేదు ... దారిపట్టారు.

"గమనించావా సీమోను ప్రార్థన ... ముచ్చటల్లో యింత మడి చెక్క ... మనవాళ్ళు అడగటం"

"అవును. అవసరం కూడా"

"తలెత్తుక తిరగటానికి మడి చెక్కా కావాలి"

"అవును"

"ఒక టను కొంటే, యింకోటి ... టుంది. ఈ శరీరం అంటరానిది ... చాలనుకొన్నా. ఈ వంటి కింత తిండి సొంతం ... వుండటం తోసుకొస్తుంది. రెండూ కావా... రెండూ వున్నాయి. చౌదరికి రెండూ వు...

"ఎన్నెలదిన్నిలో పెద్ద కతే జరిగింది

"విన్నా. నారయ్య, మాతయ్య, నాగన్న ... కూడా విన్నా."

"అయ్య వాళ్ళ మీద పాట అల్లాడు

"పాట కూడా విన్నా ... ఎన్నెలదిన్ని పిల్ల కరణం అల్లుడు ... యిమ్మానుయేలు శాస్త్రి .. క్రైస్తవ ... తోకపోలా. శాస్త్రి అట్టాగే వుంది. జాన్‌పాల్ ... యోహాషువా చౌదరి ... మతం మారినా కులం పోలా ..."

కాస్త దూరంలో కుక్కల అరుపులు వినిపించాయి. చుట్టూ చూసి యింత ... తీసుకొన్నాడు సీమోను.

"తొందరగా పద క్రీస్తు పుట్టక ముందు ... చేరాలి."

కుక్కల అరుపు మరీ దగ్గరైంది.

"బిడ్డకి రేపు పేరు పెట్టాలి. ఏ పేరు ...

"నువ్వే పెట్టు"

"శారమ్మని అడుగుదాం ... ఈ పేరు ... వుంది."

'ఏ పేరు'

పేరు చెప్పబోయి ఆగాడు. ఎదురుగా మనుషులు. వాళ్ళు చుట్టూ మూగుతున్నారు. కుక్కల అరుపులు భయంకరంగా వున్నాయి. ఆ మనుషులు ఒక్కసారిగా పైన పడ్డారు.

మార్టిన్ కడుపులో, వీపులో, డొక్కలో దిగబడ్డ బాకులు. మార్టిన్ నేలకొరిగాడు. ఏం జరుగుతుందో తెలుసుకొనేలోపే సీమోను పై దాడి మొదలైంది. అతన్ని కత్తుల్తో పొడవలేదు. నెత్తురు కారేలా కొట్టారు. చంపినా బాగుండేదన్నంత విపరీతంగా కొట్టారు. నేలకు అతుక్కు పోయిన సీమోనును పైకి లేపారు. సీమోను నిలబడలేకుండా వున్నాడు. నిలబడమని కొట్టారు. బలవంతంగా నిలబడ్డాడు. నెత్తుటిమడుగులో వున్న మార్టిన్‌ని ఎత్తుకోమన్నారు ఎత్తుకొనేంత వరకూ కొడుతూనే వున్నారు. అతికష్టం మీద మార్టిన్‌ను భుజాల మీదికి ఎత్తుకొన్నాడు. మోసుకెళ్ళమన్నారు. అడుగు పడటంలేదు. అడుగు పడేంతవరకూ కొట్టారు. సీమోను అతికష్టం మీద నడుస్తున్నాడు. భుజాలమీద మార్టిన్ అంత బాధలోనూ మార్టిన్ మాటలు గుర్తొచ్చాయి.

"నీది శిలువ మోసిన సీమోను పేరు"

ఆ సీమోను క్రీస్తు శిలువ మోసాడు. ఈ సీమోను క్రీస్తు బోధకుని శవం మోస్తున్నాడు.

సీమోను లేని సత్తువ తెచ్చుకున్నాడు. తెల్లారేలోపు అక్కడికి చేరాలనుకొన్నాడు. అడుగు తీసి అడుగు వేశాడు. కాస్త బలంగా, యింకాస్త వేగంగా నడవడం మొదలెట్టాడు.

భుజాలమీద కారుతున్న మార్టిన్ నెత్తురు.

కారకుండా వుండాల్సిన నెత్తురు.

ఇంకొంత కాలం ఈ భూమ్మీద చెమటలా తడవాల్సిన నెత్తురు.

నీతికోసం ఆకలిదప్పులు కలిగిన నెత్తురు.

నీతి నిమిత్తం హింసించబడ్డ నెత్తురు.

ఈ లోకంలో కనికరం, ప్రేమ, దయ నింపుకున్న నెత్తురు.

శిలువపైన చిందిన నెత్తురు. కాల్వలై పారిన నెత్తురు.

నెత్తురు. అంటరాని నెత్తురు.

నెత్తుటి జ్ఞాపకం.

రూతు జ్ఞాపకాల్లో మిగిలిన నెత్తుటి జ్ఞాపకం.

రూతు కళ్ళముందు కన్పించే మారణహోమం.

వలస పాడు చేరిన సీమోను

భుజాలమీద మార్టిన్ నెత్తుటి దేహాన్ని ప[illegible]ంచుకొని సీమోను చూసిన పిశాచ నృత్యం [illegible]నపాడు వల్లకాడు దృశ్యం.

మాల మాదిగల్ని బరిశలతో, గొడ్డళ్ళతో తరుముతున్న అగ్రకులాలు. వెర్రిగా భయంగా పరిగెడుతున్న అసహాయులు. వాళ్ళ ఆక్రందనలు. పల్లెను వలయంలా చుట్టిన పిశాచగణం.

ఎందర్ని చంపారో తెలీదు. ఎందరు ఎటు పరుగెత్తారో తెలీదు. కాలుతున్న తాటాకు గుడిసెలు. ఆకాశాన్ని అంటుకున్న మంటల పొగలు....

శారమ్మ శవమైంది. శశిరేఖ శవమైంది. ఆ శవాల్ని, వాటి చుట్టూ మంటల్నీ గుడ్లప్పగిచ్చి చూస్తున్న సీమోను. జ్ఞాపకం ఏడుస్తోంది.

జ్ఞాపకం గుండెల్ని పిండుతోంది.

జ్ఞాపకం ఆ బిడ్డ వెర్రి ఆక్రందనని విన్పిస్తోంది. మంటల మధ్య, తెగిపడ్డ దేహాల మధ్య, ఆక్రందన, వెర్రి కేకలు, పసివాడి కేకలు. ఆ బిడ్డను చూసిన సీమోను, వీడన్నా బతకాలని, తన వంశం ఈ భూమ్మీద ఈ బిడ్డతోనైనా బతికివుండాలని, బిడ్డను తీసుకొని పరుగు తీసిన సీమోను.

ఆ బిడ్డే తన రూబేను.

ఆ వెర్రికేక; ఆక్రందన తన రూబేనుదే.

దృశ్యం. ఎప్పటికీ చెరిగిపోని దృశ్యం. నెత్తురు గీసిన దృశ్యం. ఆ దృశ్యం అనుకొంటే యిప్పటికీ తట్టుకోలేదు. రూబేను మొదటి సారి ఆ దృశ్యాన్ని తన ముందు వుంచిన రోజు పెద్ద పెట్టున ఏడ్చింది. అప్పుడు రూబేన్ తనని ఓదార్చాడు. యిప్పుడు ఓదార్చేందుకు రూబేను లేడు. అందుకే ఆ దృశ్యం అనుకొన్నప్పుడల్లా, ఆ సంఘటన జరిగిన చాలా సంవత్సరాలకు రూబేను రాసుకొన్న డైరీలు ముందు వుంచుకుంటుంది. వాటిలో తనకు కావాల్సిన పేజీల కోసం వెతుక్కుంటుంది. వాటిని పదే పదే చదువు కుంటుంది. చాలా చిన్న వయసులో రూబేను ఆస్పత్రి బోధకుడయ్యాడు. ఆస్పత్రి బోధకుల్కి దినచర్య రాసుకోవటం అలవాటైన అంశం. అట్టా డైరీలే కాదు. చాలా వాటిని దాచాడు రూబేను. అట్టా దాచిన వాటిల్లో ఒంటిరి చుక్క గీతం, తాను బోధకుడైన తొలిరోజుల్లో రాసుకొన్న డైరీలలో కొన్ని పేజీలు ఆమె యిష్టంగా చదువుకుంటుంది. ఎందుకట్టా వాటిని పదేపదే చూస్తావని అడిగితే జవాబు చెప్పదు. జవాబు చెప్పడం యిష్టంలేక కావచ్చు. లేకపోతే ఆ జవాబు తనకే పరిమితం అనుకోవచ్చు.

రూతు యిష్టంగా చదువుకొనే ఆనాటి రూబేను డైరీలలో కొన్ని పేజీలు ఎలాంటి మార్పు లేకుండా.

1920 నవంబర్ 17

ఆస్పత్రి బోధకుడుగా చేరి నెల దాటింది రోగుల్లో ఎవరో "యింత చిన్న బోధకుడా" అని పక్క రోగితో అంటుంటే విన్నాను ఆ అన్న మనిషికేసి చూశాను. చాలా పెద్ద వయసు, అట్టా అప్పుడప్పుడు రోగులు అనుకోవటం నేను వింటూనే వున్నాను వాళ్ళు [illegible] [illegible] నన్ను [illegible] [illegible] అయితే అ[illegible]

ప్రశంశల్లో పాలు పంచుకొనే నా అన్న వాళ్ళు నాకు లేరు. మిషన్ కాంపౌండ్ అనాథా శ్రమంలో అనాథగానే మిగిలాను. కొందరు ఈ అందమైన కుర్రాడు ఎవరు అని అనటం కూడా నా చెవిన పడుతుంది. ఈ అందమైన కుర్రాణ్ణి కన్న అందమైన తల్లి, తండ్రి ఈ భూమ్మీద వుండి వుంటారు. కనీసం నన్ను కన్న రోజైనా ఆమె నన్ను తన వొడిలో వుంచుకొని వుంటుంది. ఆయన నా చిన్ని వొంటిని పదే పదే చూసి వుంటాడు. ఎట్టా వుండి వుంటారు వాళ్ళు. ఏమై వుంటారు. యిప్పటికీ జవాబు దొరకని ప్రశ్నలు. ఒంటరిగా వున్నప్పుడు కుమిలి కుమిలి ఏడ్చే సందర్భాలు.

1920 నవంబర్ 18

భూమ్మీద కొన్ని అద్భుతాలు జరుగుతాయి. అలాంటి అద్భుతమే ఈ రోజు జరిగింది. అనాథ శరణాలయంలో తొలి దినాల్లో పని చేసిన ఫ్రాన్సిస్ ఈ రోజు యిక్కడికొచ్చారు. ఆయన వయసు పైబడిపోయి వుంది. చివ్వరి రోజుల్లో తను పని చేసిన శరణాలయాన్ని చూడాలని వచ్చాడు. అప్పుడప్పుడే ప్రాణం పోసుకొంటున్న మిషిన్ ఆసుపత్రిని చూడాలనే ఆశతో కూడా వచ్చాడు. ఆయన యిప్పటిదాకా హనుమకొండ మిషన్ ఆస్పత్రిలో పనిచేసి రిటైర్ అయ్యారు. అంత వయసులోనూ ఆస్పత్రి గదులన్నీ తిరిగారు. ఆయనకు తోడుగా నేను తిరిగాను. అట్టా తిరిగేప్పుడు నిన్న "యింత చిన్న బోధకుడా" అన్న పెద్దాయన దగ్గరకు రాగానే ఆ పెద్దాయన "మీరు ఫ్రాన్సిస్ కదూ" అని అన్న మాటే రెండు మూడు సార్లు అన్నాడు. "అవును" అంటూ ఫ్రాన్సిస్ అతన్ని గుర్తు తెచ్చుకొనే ప్రయత్నంలో పడ్డాడు. గుర్తువచ్చినట్టుంది. 'యాకోబు' అనే మాట ఫ్రాన్సిస్ నోటి గుండా పూర్తిగా రాకముందు ఆ పెద్దాయన 'అవును' అనే మాట పదే పదే అంటూ మంచం దిగాడు. ఆ యిద్దరూ గద్రి బయటకొచ్చారు నాకోసం ఫ్రాన్సిస్ వెనక్కి చూడలేదు యిద్దరూ ఆశ్రమం వరండాలో కూర్చొన్నారు ఏం మాట్లాడుకొంటున్నారో తెలీదు. నేను నా పనిలో వుండి పొయ్యాను. పని పూర్తయ్యాక నా గదికి వెళ్తుంటే ఫ్రాన్సిస్ రమ్మన్నారనే కబురు అందింది ఆయన దగ్గరకెళ్ళాను. ఆ పెద్దాయన అక్కడేవున్నాడు, వాళ్ళ ముందు పాత రిజి[illegible] కట్టవుంది. ఒక రిజిస్టర్ తెరచివుంది ఆ పెద్దాయన నాకేసి అట్టాగే చూస్తున్నాడు

"రూబేను నీ పేరే కదూ" ఫ్రా[illegible] అన్నా[illegible] అవునన్నాను రిజిస్టర్ కేసి [illegible] [illegible] "డిసెంబరు 25, క్రిస్మస్ పేడుక [illegible] [illegible] 11 45 నిముషాలు" తనలో తానే [illegible] చదువుతున్నాడు.

"అవును." ఆ మాట [illegible] [illegible] పెద్దాయన నన్ను [illegible] [illegible]

'సీమోను' అనే మాట పదేపదే అన్నాడు. ఒక్క అద్భుతం తెలిసొచ్చింది. ఈ పెద్దాయన యాకోబు. ఈయనే నన్నిక్కడ చేర్చాడు. నా తండ్రి పేరు సీమోను. తల్లి శశిరేఖ.

1920 నవంబర్ 19

యాకోబు నుండి మరిన్ని వివరాలు సేకరించాను. క్రిస్‌మస్ రోజు వలసపాడు నుండి మా నాన్న నన్ను యాకోబు ఊరికి తీసుకొచ్చాడు. మనిషి రక్తసిక్తంగా వున్నాడు. నన్ను యాకోబు చేతిలో వుంచాడు. మార్టిన్ పేరు కలవరిస్తూ మళ్లీ వలసపాడే వెళ్ళాడు. యాకోబు మార్టిన్ ఉపాధ్యాయ బోధకుడి వివరాలు చెప్పాడు. నాన్న మార్టిన్‌ని అగ్ర కులాల పెద్దలు ఎలా చంపింది యాకోబుకు చెప్పాడు. ఓ దారుణ దృశ్యం కళ్ళముందు కదలాడింది. ఆ తర్వాత యాకోబు వలసపాడు వెళ్ళాడు. వలసపాడు బూడిదైవుంది. వలసపాడులో స్థిరపడ్డ వలస కూలీల వివరాలు యాకోబుకు పెద్దగా తెలీవు. నాన్న ఏ వూరు నుంచి వలస వచ్చింది సరిగ్గా తెలీదన్నాడు. మార్టిన్‌తోనే నాన్న పరిచయం. కనిగిరి, దర్శి, మార్కాపురం, దొనకొండ, ఒంగోలు చుట్టుపట్ల ప్రాంతాల నుండి అప్పుడు వలసలు వచ్చారని చెప్పాడు. నెల్లూరు ప్రాంతం కూడా వలసల్లో వుందన్నాడు. మనసు నిండా తెలిని ఆరాటం. ఏదొ తెలుసుకోవాలి. నన్ను నేను గుర్తించుకోవాలి.

1920 నవంబర్ 25

మార్కాపురంలో నాకు దొరకాల్సిన సమాధానం దొరకలేదు. అప్పటి వలస కూలీల్లో కొందరు వలసపాడులోనే వుండిపొయ్యారు. అట్టా వుండిపొయ్యిన వాళ్ళు తిరిగి మళ్ళీ యిక్కడకు రాలేదు. వలసపాడులో వుండకుండా అక్కడ నుంచి వచ్చిన వాళ్ళు బతుకుతెరువు వెతుక్కొంటూ నైజాం వెళ్ళారు. కనిగిరిలో కూడా అంతే. కాకపోతే కనిగిరి వాళ్ళు పట్నం వెళ్ళారు. అక్కడ కక్కస్ దొడ్లు శుభ్రం చేసే పనిలో చేరిపొయ్యారు.

1920 నవంబర్ 27

దొనకొండ అనుమానంగానే వెళ్ళాను. కాని ఎంత అనుమానంగా వెళ్ళానో అంత అమూల్యమైన నిజం దొరికింది. మా అమ్మ, నాన్న ఎన్నెలదిన్ని నుండి వలస వచ్చిన కూలీలు. అమ్మ నాన్న, మార్టిన్ శారమ్మల యింట్లో వున్నారు. శారమ్మ అమ్మని కూతురులా చూసింది. నన్ను తన వొళ్ళో పెంచింది. నాన్న అసలు పేరు శివయ్య. ఆ క్రిస్‌మస్ రోజు ఆ వూరి నుండి ప్రాణాలు బిగపట్టుకొని తప్పించుకొని వచ్చిన ఎంకటేసు ఆ మారణకాండ కళ్ళముందువుంచాడు. అమ్మ శారమ్మ మార్టిన్ పదేపదే గుర్తొస్తున్నారు. నాన్న ఏమైంది తెలీదు. నన్ను తీసుకొని పిచ్చిపట్టిన వాడిలా పరిగెత్తడం మాత్రం ఎంకటేసు చూశాడు. అక్కడే మరో పెద్దాయన కలిశాడు. పేరు జింకోడన్నాడు. చాలా చెప్పాడు.

1920 డిసెంబరు 1

ఎన్నెలదిన్ని. అప్పుడు ఎలావుండేదొ తెలీదు. యిప్పుడు నాన్న తాలూకు ఎవరున్నారొ తెలీదు. నేనే ఫలానా అంటే దగ్గరకు తీసుకొనే వాళ్ళు వుంటే బాగుండు. అన్నీ సందేహాలే. సందేహాలతోనే ఎన్నెలదిన్నిలో అడుగుపెట్టాను. కరువుకు బాగా దెబ్బ తిన్న పల్లెల్లో ఎన్నెలదిన్ని ఒకటని తెలుసుకొన్న తర్వాత నా సందేహాలు మరీ ఎక్కువయ్యాయి. కాని నా సందేహాలను పక్కకు నెడుతూ ఆ పల్లెలో వాళ్ళు మొదట వింతగా ఆ తర్వాత ఆత్మీయంగా చూశారు. నాన్న పేరు కన్నా, అమ్మ పేరు కన్నా అక్కడ తాత పేరు, నానమ్మ పేర్లే ఎక్కువగా విన్పించాయి. ఎల్లన్న, సుభద్రల మనవడు అని అంతా అనుకోవడం వింతగా అన్పించింది. ఇదీ మీ నాన్న, తాత వున్నయిల్లు అని చూపారు. అక్కడ మొండి గొడలు మిగిలి వున్నాయి. ఆ మొండి గోడల పక్కనే నాన్న తాతని, నానమ్మని పూడ్చాడని చెప్పారు. అక్కడ తాడిచెట్టు మాత్రం మొలిచివుంది. నాన్నకు దగ్గర బంధువు నన్ను వెళ్ళనివ్వలేదు. రాత్రి ఆ యింట్లోనే వున్నాను. పల్లె కట్టకట్టుకుని వకచోట కూర్చొన్నట్టు జాము పొద్దుదాకా ఆ యింటి ముదే చాలా మంది కూర్చొన్నారు. మా వాళ్ళని గూర్చి చెప్పటం, చెప్పుకోవటం మొదలెట్టారు. అప్పుడు తెలిసింది. మా తాత ఎల్లన్న పాటలు అల్లేవాడని, పాడేవాడని. ఆయనకు ఉరుముల నృత్యం వచ్చు. వీధి భాగోతం తెలుసు. ఆయన పాటల్లో మా నానమ్మ సుభద్ర దాగి వుంది. అప్పుడని పించింది. నేను యింతకాలం ఓ గొప్ప వారసత్వానికి దూరంగా వున్నానని. కన్నీళ్ళు ఆగలేదు.

1920 డిసెంబరు 2

తాత పాటలు విన్నాను. ఆయన జీవితం కథలు కథలుగా చెప్పారు. నానమ్మను చెబుతుంటే ఆశ్చర్యమని పించింది. అంతేకాదు నా వాళ్ళు పుట్టిన ఎన్నెలదిన్నికి ఎంతో గొప్ప చరిత్ర వుందని పించింది.

1920 డిసెంబర్ 3

మాలాడిదిబ్బ చూశాను. మాతయ్యను, నారిగాడ్ని, నాగన్నని తెలుసు కొన్నాను. మాలాడిదిబ్బ చరిత్రంతా తాత పాటగా రాశాడని విన్నాను. అదో వీరగాథ. రాత్రంతా గానం చేస్తారు. పూర్తిగా పాడగలవాళ్ళు దొరకలేదు. కాని మాలాడి దిబ్బ వీరగాథ తప్పనిసరిగా వినాలి. నన్ను నేను తెలుసుకొంటూ మొదలైన నా ప్రయాణం ఎన్నెల దిన్ని గుండెలోతుల్లోకి చొచ్చుకపోయింది. నిజంగా నా అన్వేషణ యిప్పుడే మొదలైంది.

1920 చివ్వరలో మొదలైన అతని అన్వేషణ 1924 డిశంబర్ దాకా సాగింది. ఆ నాలుగు సంవత్సరాల డైరీల్లో అతను చేసిన నిరంతర అన్వేషణ అంతా రాశాడు. చాలా [illegible] చాలామందిని కలిశాడు [illegible] ఆశ్చర్యమేసన్తుంది. 1924 [illegible] మాలాడిదిబ్బ వీరగాథ పూర్తిగా [illegible] హనుమకొండలోనే వున్నాడని తె[illegible] కోసం హనుమకొండ వెళ్లాడు.

అక్కడ జీవితం అనుకొని వ[illegible] తాత రాసిన వీరగాథ వినటమే [illegible] రూతును కూడా అక్కడే పొంద[illegible] ఫ్రాన్సిస్ కూతురు. పాటకోసం [illegible] వెళ్లాడు. పాటంతా ఆ యింట్లోనే [illegible] విన్నాడు. సాంబయ్య నాన్న ఎల్ల[illegible] ఎల్లన్నలాగే పాడుతాడు, ఆడుత[illegible] సాంబయ్య నాన్నా దిబ్బయ్యకుం[illegible] పాటవాళ్ల నాన్న దగ్గరే నేర్చుకొన్నా[illegible] చూశావా అని సాంబయ్యని రూ[illegible] చూడలేదనకుండా వుంటే బాగుం[illegible] చూస్తే ఆయన్ని గూర్చి [illegible] చెబుతాడోమోనని అనుకొన్నాడు. [illegible] ఎల్లన్నని చూడలేదు. అయినా రు[illegible] అన్పించలేదు. తన అన్వేషణ పూ[illegible] జీవితం తన కళ్లముందుకు వచ్చిం[illegible] తాను ఎవరో తనకే తెలీదు. కాని [illegible] ఎవరనేది తెలిసింది. ఈ రోజు తన[illegible] వుంది. తాను ఎన్నెలదిన్ని కాపుర[illegible] కుమారుడు శివయ్య కొడుకు.

తన తల్లి శశిరేఖ, నానమ్మ [illegible] వెనకాత గొప్ప జీవితం వుంది. [illegible] కన్నీళ్లు వున్నాయి. వెన్నెల్లా కురిసి[illegible] వున్నాయి. అంతేకాదు. ఆకలి వుం[illegible] ఆగలేదు. అంటారానితనం వుంది. [illegible] అనుకొంటే అంతగతముంది. ఆ గత[illegible] ఆ గతం ఏడ్పిస్తుంది. ఆ గతం అనేక [illegible] ముందు వుంచింది. అనేక జవాబు[illegible] రాసి వుంచింది. యిప్పుడు తాన[illegible] అడుగులో ఆ నవ్వు వుంటుంద[illegible] వుంటుంది. ఆ ప్రశ్నలు, ఆ జవాబు[illegible] వెంట ఒకటి. ఎప్పుడు అట్టాగే వుం[illegible] లాగుంది జీవితం. నిన్న, నేడు, రేపు [illegible] నవ్వుల్తో, ఏడ్పుల్తో, ప్రశ్నల్తో, జవాబు[illegible].

మీ తాత పాట బాగా రాశాడ[illegible] ఫ్రాన్సిస్. రాయలేదు అల్లాడు [illegible] రూబేను. రాయటానికి అల్లటానికి [illegible] వూహించింది రూతు. రాయటం క[illegible] గొప్పనుకొంది. తాను కథలు రాస[illegible] అమ్మమ్మ కథలు అల్లుతుంది. తా[illegible] అమ్మమ్మ గొప్పా. ఎవర్నొకొర్ని ఈ [illegible]

అడగాలనుకొంది. అమ్మమ్మని అడిగితే రాతగాళ్ళే గొప్ప అంటుంది. రాత ఆమెకు రానిది. రాసే వాళ్ళంతా గొప్ప వాళ్ళని ఆమె అనుకొంటుంది. కాని ఎల్లన్న పాట విన్నాక, తనకి అమ్మమ్మ కథ మరోసారి గుర్తొచ్చింది. అల్లటమే గొప్ప. అట్టా అలవోకగా ఏమీ జరగనట్టు. గుండెలకు హత్తుకొనేలా చెప్పకపోవటం చిన్న మాటకాదు. అట్టా ఆలోచిస్తూ కూర్చొంది రూతు. ఫ్రాన్సిస్ భార్య మరియకు మాత్రం యివన్నీ పట్టలేదు. రూబేనును చూశాక రూతును అతని ప్రక్కన పెట్టి ఆలోచించటం మొదలెట్టింది. ఆమాట మొదట తన అమ్మతో అంది. అమ్మ కాదనలేకపోయింది. కుర్రాడు బాగున్నాడు. వెనకా ముందూ లేరు. రూతుకు ఈడూ జోడు. కదిపి చూడే పిల్లా అంది. మరియకు ఎక్కడ లేని ధైర్యం వచ్చింది.ఫ్రాన్సిస్‌తో అంది. ఫ్రాన్సిస్ మరియ కేసి చూశాడు. అత్తని పిలిచాడు. నీ కూతురు మాట విన్నావా అన్నాడు. విన్నానంది కూతురు యిష్టమే తన యిష్టమంది.

ఆ సాయంత్రం క్రిస్మస్ దాకా వుండరాదటోయ్ అన్నాడు రూబేనుతో ఫ్రాన్సిస్. రూబేనుకు ఆ అవకాశంలేదు. వెళ్ళాల్సివుంది. అదే మాట అన్నాడు. ఫ్రాన్సిస్ కు అసలు మాట అడగాలనే అనుకొన్నాడు. కాని ఎందుకో ఆగాడు. ఓ మాట రూతుతో అంటే బాగుంటుందను కొన్నాడు. చదువు కొన్న పిల్ల. యిష్టా యిష్టాలు వుండకుండా వుంటాయా. పైగా కథలూ కాకరకాయలు రాస్తుంది. అందుకే ఆ క్షణంలో అడగలేకపోయాడు.

రాత్రి అన్నాలు అయ్యాక అడిగావా అంది మరియ. అడగలేదన్నాడు ఫ్రాన్సిస్. ఆరు బయట అమ్మమ్మ పక్కలో పడుకొని ఓ కథ అల్లవే అమ్మమ్మా అంది రూతు. అల్లుతా గాని అడిగిందానికి అట్టా యిట్టా అనకుండా జవాబు చెబుతావా అంది అమ్మమ్మ. అడుగు అంది రూతు. మీ అమ్మ రూబేను అల్లుడైతే బాగుంటుందని నాతో అందవి చెప్పింది. పడుకొన్నదల్లా ఎగిరిపడి కూర్చొంది. కూర్చొన్నదల్లా అమ్మమ్మ బుగ్గల్ని అటూ యిటూ లాగింది. అట్టాంటి మాటలు మాటాడితే గుంట తొవ్వి గుంటలో పెట్టానంది. గుంటపైన చెట్టు నాటుతానంది. చెట్టు పెద్ద కాయకాస్తే ఆ కాయని నాలుగు భాగాలు చేసి తూర్పుకో భాగం, ఉత్తరానికో భాగం, పశ్చిమానికో భాగం, దక్షిణానికో భాగం వేస్తానంది. అదంతా అమ్మమ్మ కథలో అల్లిన మాటలే. ఆ చెట్టూ, ఆ కాయ అమ్మమ్మవే. యిష్టంగా విన్న అల్లికే. అదంతా తిట్టులా, కోపంలా మాటాడుతోంది. అమ్మమ్మ పుస్తకాలు చదివింది కాదు. జీవితం చదివింది. తెల్లారి ఫ్రాన్సిస్‌తో దానికి యిష్టమే అనే మాట చెప్పింది. నిజానికి రూతుకు యిష్టా యిష్టాలు లేవు. నాన్న ఫలానా అంటే కాదనే దంటూ లేదు. కథలు రాస్తుంది. అమ్మమ్మ కథలే. అవంటే తన కష్టం. కాకపోతే ఈ మధ్యనే చెడుగా తిరిగి మారిన మనుషుల్ని రాస్తోంది. ఒకడు తాగుబోతు చివరకు క్రీస్తును నమ్ముతాడు. మరో కథలో యింకోడు జూదరి వాడు జూదంలో సర్వం పోగొట్టుకొంటాడు. చివ్వరకు ఓ పాస్టర్ అతన్ని దగ్గరకు తీస్తాడు. మారిపోతాడు. కథలన్నీ అట్టాగే సాగేవి. కాకపోతే ఇంగ్లీష్ బాగా వచ్చు. ఆ నవలలు బాగానే చదివింది. కొంతకాలం మద్రాసులో చదివింది. ఎంత చదివినా, ఎక్కడ తిరిగినా అమ్మమ్మ పక్కలో పడుకుని గండా బేరండ పక్షులు చెప్పుకునే కథలు వినటానికి యిష్టపడుతుంది. కాని రాత్రి మాలాడిదిబ్బ వీరగాథ విన్నప్పుడు తను చూడని ప్రపంచం చాలా వుందనుకొంది. తాను యిప్పటికీ ఆ భాష చదవలేదు. ఎల్లన్న వాడిన భాష పుస్తకాల్లో లేదు. తాను పుట్టటమే చదువుకొన్న యింట్లో పుట్టింది. ఆ పాట మళ్ళీ మళ్ళీ వినాలనుకొంది. అట్టా ఆలోచించిందే కాని రూబెన్‌ను అతనొచ్చినప్పటి నుండి ప్రత్యేకంగా చూడలేదు. కాకపోతే అమ్మమ్మ ఆ మాట అన్నప్పుడు చూడాలనుకొంది. చూసింది. బాగున్నాడనుకొంది. నాన్న యిష్టపడ్డట్టుంది. అమ్మ ఆ మాట ఎత్తినట్టుంది. అమ్మమ్మకు కూడా యిష్టమే. తనక్కావాల్సిన వాళ్ళు ఆ ముగ్గురే. అందులో ఏ ఒక్కరికి నచ్చినా తనకు నచ్చుతుంది. ముగ్గురూ నచ్చాక తనకు నచ్చకుండా వుండేదిలేదు.

అనాల్సిన మాట రూబేనుతో అనేశాడు ఫ్రాన్సిస్. నేను అడిగేశాను. నీ మాట ఏమిటనట్టు చూశాడు. అతనెప్పుడూ అంతే అడగాల్సింది అడిగేసి వూరుకొంటాడు. చెప్పాల్సింది అవతలి మనిషి కాబట్టి ఏ అదుర్దా లేకుండా వినటానికి సిద్ధపడతాడు. ఈ అలవాటు ఈరోజుది కాదు. పెళ్ళికాక ముందు నుంచీ వుంది. ఆ అలవాటే రూబేనును మూడేళ్ళ బిడ్డగా యాకోబు అనాథాశ్రమానికి తీసుకొని వచ్చినప్పుడు ఎవరు చేర్పించింది రాయాలా అయితే నా పేరు రాసుకోండి, నా పేరు యాకోబు అని యాకోబు అన్నప్పుడు బిడ్డ చేరటం ముఖ్యం. ఎవరు చేర్చారని కాదు అని తేలిగ్గా కొట్టేశాడు. యిప్పుడూ అదే చేశాడు. నువ్వేది చెబుతావో చెప్పు అన్నట్టు వుండిపోయాడు. రూబేనుకు ఏది చెప్పాలో అర్థం కాలేదు. ఎట్టా చెప్పాలో తెలియలేదు.

"మీకు ఇష్టమేనా" ఆ మాట మాత్రం అన్నాడు. ఆ మాటకి ఫ్రాన్సిస్ అయోమయంగా చూశాడు. అడిగిందానికి చెప్పకుండా ఏమిటా ప్రశ్న అని అన్నట్టు చూశాడు. మరియ చూసింది. ఫ్రాన్సిస్ ఏదేదో మాట్లాడి బిడ్డని బెదరకొడ్తాడనుకొంది. రంగంలో కొచ్చింది. చెప్పింది. రూతుతో సహా అందరికీ యిష్టమంది. నీకూ యిష్టమైతే పెళ్ళి జరిపిస్తామంది. ఉన్నది ఒక్కగానొక్క కూతురంది. మీరు వుండదల్చుకొంటే హనుమకొండలో వుండొచ్చు. కాదంటే ఒంగోలులో వుండొచ్చు అంతా మీ యిష్టమంది. యిక్కడైతే మీ యిద్దరితో మేమ్ముగ్గురం వుంటాం, అక్కడైతే మీతో మా అమ్మ వుంటుంది. మరియ మాట్లాడుతుంటే ఫ్రాన్సిస్ ప్రశాంతంగా కూర్చొన్నాడు. తాను మాట్లాడాల్సింది యింకొకరు మాట్లాడుతుంటే ఆ జీవికి అంతకన్నా ఆనందం మరొకటి వుండదు. అతన్లో వుండే ఆ ప్రత్యేక గుణం పెళ్ళయిన కొత్తలోనే తెలుసుకొంది మరియ. అందుకే చెప్పాలనుకొన్నదంతా చెప్పేస్తుంది. "డబ్బుకు కొదవలేదు. దేవుడు బాగానే ఆశీర్వదించాడు. మా అల్లుడి వయ్యాక నీకు నా అనే వాళ్ళు లేరనుకోలేవు. అది మనస్పూర్తిగా చెప్పగలను. టీచర్‌గా నాకొచ్చేది నాకొస్తుంది. ఆయన రిటైర్ అయ్యారు. నేనూ యింకో అయిదేళ్ళలో రిటైరవుతాను. పిల్ల ఆలస్యంగానే పుట్టింది. ఒక్క దాన్నే కదా ఎప్పుడు పుడ్తే ఏం పోయిందనుకొందేమో. నిదానంగా పుట్టింది" ఆ మాట మరియ అన్నప్పుడు రూబేనుకు నవ్వు ఆగలేదు. పైకే నవ్వాడు. పారిపోయింది. 'మంచినీళ్ళు' అంటూ మరియ కేకపెట్టింది. మంచినీళ్ళ గ్లాసుతో రూతు అక్కడకొచ్చింది. గ్లాసు అక్కడ పెట్టి వెళ్ళిపోయింది. నీళ్ళు తాగి రూబేను ఆ యిద్దరి కేసి చూశాడు.

చర్చిలో పెళ్ళి గొప్పగానే జరిపాడు ఫ్రాన్సిస్. పెళ్ళికి ముందు ఎన్నెలదిన్ని వెళ్ళాడు రూబేను. తన వాళ్ళని రమ్మన్నాడు. తన అమ్మ వూరు వెళ్ళాడు. వాళ్ళనీ రమ్మన్నాడు. అంతా వచ్చారు. వాళ్ళకి పెళ్ళి వింతగా అన్పించింది. చర్చిలో కూర్చోవడమే వాళ్ళకి కొత్తగా వుంది. పాస్టర్ చేసే పెళ్ళి అర్థం కానట్టు వుండిపోయింది. అయినా వాళ్ళకు రూబేనును చూస్తుంటే ఆనందంగా వుంది. భోజనాల దగ్గర వాళ్ళతో కలిసి తినాలనుకొన్నాడు రూబేను. వాళ్ళ మధ్యలోకి వెళ్ళి కూర్చోవాలనుకొని వాళ్ళ దగ్గరకు వెళ్ళి చూస్తే ఆశ్చర్యమనిపించింది. వాళ్ళ మధ్య రూతు కూర్చొనివుంది. వాళ్ళలో ఒక మనిషిగా కలిసిపోయి నవ్వుతోంది. తన దగ్గర తీసుకొని చొరవ వాళ్ళు ఆమె దగ్గర తీసుకొంటు న్నారు. వాళ్ళ దగ్గర కెళ్ళాడు. నవ్వులు ఆపి అతని కేసి చూశారు. వింతనిపించింది. తన కన్నా రూతే వాళ్ళకి దగ్గరలా అన్పిస్తోంది. 'కానీండి' అంటూ వచ్చేశాడు. గుండెల నిండా ఆనందం. చాలు ఈ జీవితానికి ఈ రూతు అనుకొన్నాడు.

(యింకావుంది)

పుస్తక సమీక్ష

అభివృద్ధిని, అణచివేతను గురి చూడాలి !

సహచర

విరసం ప్రచురించిన 'రాజ్యహింస - గ్లోబలైజేషన్' పుస్తకాన్ని గురించి నాలుగు మాటలు అనుకునే ముందు గత సంవత్సరం ఎన్‌కౌంటర్లలో హత్య గావింపబడ్డ 290 మంది అమరుల త్యాగాల్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకుందాం. దీనికి సమాంతరంగా 13 నెలలకే కుప్పకూలిపోయి తిరిగి ఎన్నికలకు సిద్ధమయ్యేందు కోసం హైడ్రామా లాడుతున్న పార్లమెంటరీ పార్టీల్ని, వాటి నాయకుల్ని గమనంలోకి తీసుకుందాం.

ఈరోజు రాజ్యహింసను గురించి ఏ వర్గపు ప్రజానీకానికైనా ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరంలేదు. కానీ రాజ్యం యొక్క శ్రేయోభిష్టాన్ని గురించీ, దాని సంక్షేమతత్వం గురించి ఇంకా భ్రమలు వదలని మేధావులుగా చెప్పుకునే వారి కోసం, అనేక అంశాలను సరాసరి రాజ్యహింసగానే చూడడానికి సంకోచించే మధ్యతరగతి ప్రజానీకం కోసం -90ల తర్వాత మనదేశంలో ప్రవేశించిన గ్లోబలైజేషన్ వెలుగులో రాజ్యహింసను గురించి చర్చించడానికి ఈ చిన్న పుస్తకం ప్రయత్నం చేసింది.

ఈరోజు రాజ్యహింసంటే కేవలం ఉద్యమకారుల (ప్రభుత్వం మాటల్లో తీవ్రవాదులు) మీద ప్రయోగించే హింసేకాదు. అది ఈరోజు బహురూపాలుగా విస్తరించుకొని ఉంది. ఇప్పుడు రాజ్యం అంటే భూస్వామ్య, సామ్రాజ్యవాదుల సమాహారం అని మనం గుర్తుంచుకుంటే పీకలు తెగ్గోసి గద్దెనెక్కడం దగ్గర్నుండీ, తాము పదవిలో కొనసాగడం కోసం, ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకు రైతులు, కార్మికులు, మేధావుల మీద కొనసాగించే అణచివేత, ఫ్యాక్షన్లు, లాకప్ హత్యలు, సామూహిక మానభంగాలు, ఇవే కాకుండా భావజాలం రంగులో పాత్ర వున్నకాల్లోనూ, ఆల్ చనాత్మకంగానూ ప్రసరించి ప్రచారం కాబడే అనేకానేకాంశాలు రాజ్యహింసకు పర్యాయ పదాలవుతున్నాయి. ఇవి లేకుండా ఈరోజు రాజ్యం లేదు. తను కొనసాగడానికై వీటిని రాజ్యం ప్రవేశ పెడుతుంది, ఆమోదిస్తుంది. ఇవే కాకుండా బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత ఈ హిందూ మత రాజ్యానికి ప్రత్యేకంగా మైనారిటీలను రాజ్యహింసకు గురిచేసే లక్షణాలున్నాయని అర్థమైంది. ఇది బి.జె.పి. పాలనలో మరింత పదును తేలిన సంగతి గత 13 నెలల కాలంలో అనేక ఉదాహరణలుగా మనకు స్పష్టమైంది. చట్టాలు, రాజ్యాంగం వీటిని వ్యతిరేకిస్తే వ్యతిరేకించొచ్చుగాక ! సారాంశంలో మాత్రం ఉద్దేశపూర్వకంగా కూడా తన కొనసాగింపుకు ఇవన్నీ దోహదపడే అంశాలే కాబట్టి వీటిని కొనసాగించేందుకై రాజ్యం అంగీకారం ఉంటుంది. గడిచిపోయిన 50 ఏళ్ళ స్వాతంత్ర్యం, రాజ్యాంగం ఇచ్చిన హక్కులు ఇవేవీ సామాన్య ప్రజానీకానికి అందడం లేదని పేరొందిన గాంధేయవాదులు కూడా ఈరోజు అంగీకరిచడాన్ని మనం ఈనేపథ్యంలో అర్థం చేసుకోవచ్చు.

మరి ఇంత విధ్వంసకర వైఖరిని రాజ్యం ఎలా కొనసాగించగలుగు తుంది ? వేసుకోవాల్సిన ప్రశ్న. రాజ్యం తను చేసే హింసకు భావజాలం ద్వారా సాధికారతనీ కల్పించుకుంటుంది. ఒక చట్టబద్ధతను సృష్టించుకుంటుంది. మరికొన్ని సార్లయితే తన బాధ్యతల నుండి తప్పుకుంటుంది. లేదా చూసీ చూడనట్లయినా ఉంటుంది. వ్యవస్థీకృతంగా ఉన్న ఈ అణచివేతకు వ్యతిరేకంగా విప్లవాత్మకమైన మార్పు లక్షణంతో ప్రజా ఉద్యమాలు పీడిత ప్రజలైన దళితులు, స్త్రీలు, మైనారిటీ లను ఆకాంక్షల్ని తనలో కలుపుకొని భూమి కేంద్రంగా చేసుకొని విముక్తి పోరాటాల్ని ముందుకు తీసుకుపోతున్నాయి. రాజ్యం సామాజిక యధాతధ స్థితిని అప్పుడు శాంతి భద్రతల్ని కాపాడుకోవటం కోసం వీటిని అనేక విధాలుగా అణచివేసేందుకు ప్రయత్నం చేస్తూ ఉంది. బూటకపు ఎన్‌కౌంటర్ హత్యలు, సానుభూతిపరులపై వేధింపులు, ఊళ్ళ మీద పడి ఇండ్లను ధ్వంసం చేయడం, స్త్రీలపై అత్యాచారాలు వీటిలో మొదటి పద్ధతి [illegible] ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకు, ఉద్యమిస్తున్న ప్రజానీకం దృష్టిని మళ్ళించడం కోసం సంస్కరణలు తీసుకురావడం ఈ రెండూ 90ల తర్వాత అమిత వేగంగా కొనసాగుతున్నాయి. మానవ హక్కుల గురించి అందరికంటే ఎక్కువగా మాట్లాడే అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు లోబడిన దళారపాలన[illegible] అభివృద్ధి అంటే అణచివేత అని అర్థం. ఒక్క '98 సంవత్సరంలో ఎన్నడూ లేనంతగా 290 మంది ఎన్‌కౌంటర్ హత్యలకు గురవడం కళ్ళు చెమర్చే విషయం. మరోవైపు పేదరికం గురించి భూ సంస్కరణల గురించి మాట్లాడం, అప్రధానమైన అంశంగా ఈ రోజు ప్రచారంలో కొస్తుంది. భూమిపై ప్రజలకుం[illegible] అధికారం అనే అంశాన్ని తక్కువ చేసి, అధునాతన టెక్నాలజీ సేవారంగాల విస్తరణ ద్వారా ప్రజల సమస్యలు తీరుతాయనే భావజాలం చంద్రబాబు పాలనలో విస్తృతంగా వ్యాపింపజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తన సంక్షేమ విధానాల నుండి తప్పుకొని, పోటీ సామర్థ్యాలను పెంపొందించే పేరుతో సంస్కరణలు ప్రవేశపెట్టి తన బాధ్యతల్ని వదులుకుంటుంది. ఈ సమయంలో వీటన్నింటికి అనుకూలంగా ప్రచారం చేసే లక్ష్యంతో సమాచార, పత్రికా రంగాల్లో చోటు చేసుకున్న ప్రజా వినాశకర విధానాల్ని కూడా మనం గుర్తు చేసుకోవాలి. ఇవి నక్సలైట్లు - పోలీసుల మధ్య సామాన్య ప్రజానీకం నలిగిపోతున్నట్లుగా చిత్రీ[illegible]. ఇలా చేయడం రాజ్య విధ్వంసకు వైఖరిని ఉద్దేశపూర్వకంగా మరుగున పరచడమే. నిజానికి ఈరోజు రాజ్యం తన [illegible] ఉద్యమకారుల మీద ప్రదర్శించడంతో ఊరుకోవడం [illegible] గిట్టుబాటు ధరల కోసమో, తమ హక్కుల కోసమో, న్యాయం కోసమో రోడ్డెక్కిన ప్రతీ వారి మీదా అది విరుచుకు పడుతుంది. చంద్రబాబైతే ఈ విషయాన్ని స్పష్టంగానే చెబుతున్నాడు. ఎందుకంటే ఈరోజు అందరికంటే చంద్రబాబు పాలనకే ఎక్కువ శాంతి భద్రతలు అవసరం కాబట్టి.

ఈ విషయాలన్నీ ఈ పుస్తకం వివరంగా చర్చించింది. అయితే దీనిలో చోటు చేసుకొని ఉండాల్సి మరో అంశం వినిమయ సంస్కృతి. గ్రామాలకు కూడా పాకిన దీని దుష్పరిణామాలు ఈరోజు మనం చూస్తున్నాం. కుటుంబాలకు కుటుంబాలే అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవడం, మనుషుల మధ్య సంబంధాలు మార్కెట్ సరుకులుగా మారడం ఇవన్నీ అదనంగా చర్చించాల్సిన అంశాలు. అలాగే ఈ పుస్తకానికి విస్తృతి కల్గించడం కోసం ముఖ్యంగా మధ్యతరగతి ప్రజానీకంలో మరింత అవగాహన పెంచడం కోసం కార్మిక, ఉద్యోగ, విద్యా రంగాల్లో రాజ్యం కొనసాగిస్తున్న విధ్వంసాన్ని విపులంగా చర్చించి ఉంటే బాగుండేది.

సరైన సమయంలో ఒక ప్రయత్నంగా విరసం తెచ్చిన ఈ పుస్తకాన్ని చదివి, రాజ్య హింసను ఒక విస్తృత రూపంలో అర్థం చేసుకోవాల్సిన బాధ్యత ఉద్యమించే, ఉద్యమించాల్సిన ప్రజానీకం బాధ్యత.

ప్రచురణ : విసరం

ప్రతులకు : వి. చెంచయ్య, డోర్ నెం. : 6 - 5 - 13, పిన్నంరాజువారి వీధి, కావలి - 524 201, నెల్లూరు జిల్లా

వెల :రు. 3

పుస్తక విశ్లేషణ

తెలంగాణాలో వలస దుర్మార్గానికి సమర్థన - 'రేగడి విత్తులు'

ఎన్. వేణుగోపాల్

నూతన ఆర్థిక విధానాలు ఆర్థిక, రాజకీయ రంగాలలో తీసుకు వస్తున్న మార్పులు ఎట్లా ఉన్నా సాంస్కృతిక రంగంలో మాత్రం లోతయిన, ప్రమాదకరమైన మార్పులు వస్తున్నాయి. మధ్య తరగతి విలువల చట్రంలో గుర్తించదగిన మార్పులు వస్తున్నాయి. వస్తువు ఎంత విషపూరితమైనదయినా, నిష్ప్రయోజనమైనదయినా అలంకరణలతో, ప్రచారంతో ఆకర్షణీయంగా కనబడేటట్టు చేయడం నూతన ఆర్థిక విధానాల విలువల చట్రంలో ముఖ్యం. ఒక వస్తువులో అంతర్గతంగా లేని శక్తిని ఆడంబరమైన తళుకు బెళుకులతో, ప్రచారంతో, వీలైతే "అభ్యుదయ"వాదుల ప్రశంసలతో సమకూర్చి పెట్టవచ్చునని నూతన ఆర్థిక విధానపు విలువలు భావిస్తాయి. సంపాదనే సాధించదగిన గొప్ప విజయంగా భావించే విలువలు రాజ్యం చేస్తాయి.

తెలుగు సాహిత్యరంగంలో ఈ మార్పుకు తాజా నిదర్శనం చంద్రలత రాసిన 'రేగడి విత్తులు' నవల. ఈ నవలలోని వస్తువు కన్న ముందుగా, దానికి సంబంధించిన అనేక విషయాలు ప్రచారంలోకి వచ్చాయి. ఆ విషయాలలో కొన్ని - ఇది ప్రవాసాంధ్రులు మెచ్చిన నవల; తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) నవలల పోటీలో, జ్ఞానపీఠ్ కన్న ఎక్కువగా లక్షా ఇరవైవేల రూపాయల బహుమతి పొందిన నవల; ఓల్గా, కేతు విశ్వనాథరెడ్డి, అబ్బూరి ఛాయాదేవి ఎంపిక చేసిన, ఎ.బి.కె. ప్రసాద్ మన్నిక చేసిన నవల; అచ్చు పడిన నాలుగు నెలల లోపలే మలి ముద్రణకు సిద్ధమైన నవల; రచయితకు తొలి నవల అయినప్పటికీ తెలుగు నుడికారానికీ, పఠనీయమైన శిల్పానికీ చెప్పుకోదగిన నవల.

ఈ పైపై మెరుగులనూ, ప్రచార ఆర్భాటాన్నీ, రూపాన్నీ దాటి లోపలికి వెళితే 'రేగడి విత్తులు' సారం ఏమిటి ? 'రేగడి విత్తులు' నవల ఏ నేపథ్యంలో వెలువడి, ఏ ప్రయోజనాలను కాపాడుతోంది ? రచయిత చాలా విషయాలు అసంకల్పితంగా, అనుద్దేశ్యపూరితంగా, అలవోకగా రాసినట్టు కనబడుతున్నప్పటికీ ఆ విషయాల వాస్తవ పునాది ఏమిటి ? ఆ విషయాల పరిణామాలు, పాఠకుల మీద ప్రభావాలు ఏమిటి ?

ఎ.బి.కె. ప్రసాద్, కేతు విశ్వనాథరెడ్డి, ఓల్గా లాంటి సీరియస్ పాఠకులు కూడా సాహిత్యాన్ని పైపైన చదివే ఒక నాన్ సీరియస్ వాతావరణం (ఈ నాన్ సీరియస్, కాజువల్ వాతావరణం కూడా నూతన ఆర్థిక విధానాల ఫలితాలలో ఒకటి !) లో ఈ ప్రశ్నలను మళ్ళీ మళ్ళీ మరింత లోతుగా వేసుకోవడం, జవాబులు అన్వేషించడం ఒక అత్యవసరమైన కర్తవ్యం.

'రేగడి విత్తులు' నవల వెలువడిన సందర్భానికి చాలా విశిష్టత ఉంది. రచయిత అమాయకురాలనీ, ఆమెకు భావజాలం ఏమీలేదనీ, తాను నవల రాస్తున్న ప్రత్యేక సామాజిక సందర్భం గురించి ఆమెకు తెలియదనీ ఒక సమర్థన వినబడుతోంది గాని, సామాజిక సందర్భం ఎంత సంక్లిష్టంగా, అదృశ్య బంధాలతో ఆలోచనా పరులను ఆవేశపరుస్తుందో అర్థం చేసుకోవడానికి ఈ నవల మంచి ఉదాహరణ.

ఈ నవల వెలువడిన సామాజిక సందర్భంలో మూడు ముఖ్యమైన పరిణామాలు జరుగుతున్నాయి. నవల ఆ మూడు పరిణామాల మీద ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఒక ఖచ్చితమైన వైఖరిని ప్రకటించింది. ఆ పరిణామాలు పాలమూరు కార్మికుల వలస, తెలంగాణా జిల్లాలన్నిటా పత్తిరైతుల ఆత్మహత్యలు, మళ్ళీ ఒకసారి వ్యక్తమవుతున్న తెలంగాణా ఆకాంక్షలు.

పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో కృష్ణా, తుంగభద్ర నదులు ప్రవహిస్తున్నప్పటికీ, రెండు నదుల సంగమానికి ముందు డెల్టా అతి సారవంతమైనదైనప్పటికీ రాష్ట్రంలో కెల్లా భయంకరమైన కరువు తాండవిస్తున్నది. జిల్లా జనాభాలో మూడింట రెండు వంతుల మంది, కనీసం సగం మంది పొట్ట చేత పట్టుకుని, బతుకుతెరువు కోసం పరాయి ప్రాంతాలకు, నిర్మాణపు పనులకు వలస వెళుతున్నారు. గత ఐదు దశాబ్దాలలో రాష్ట్రంలో గాని, దేశంలోగాని సాగిన భారీ నిర్మాణాలలో పాలమూరు కార్మికుల, పాలమూరు రైతు కూలీల నెత్తురూ, చెమటా కలవని నిర్మాణం లేదు. ఇంత పెద్దఎత్తున శ్రమ శక్తి, మానవ వనరులు బయటకి వలస వెళ్ళవలసి వస్తున్న జిల్లాలోకి, బయటి నుంచి "అభివృద్ధి" ఆలోచనలు వలస రావడం గురించి 'రేగడి విత్తులు' వివరిస్తుంది ! ఒక్కమాటలో చెప్పాలంటే ఇది క్రూరమైన పరిహాసం.

సరిగ్గా 'రేగడి విత్తులు' నవల వెలువడిన సామాజిక సందర్భంలో రాష్ట్రంలో పత్తి రైతుల ఆత్మహత్యలకు రంగం సిద్ధమవుతోంది. నవల ప్రాచుర్యంలోకి వస్తున్న సందర్భంలోనే తెలంగాణా జిల్లాల్లో మూడున్నర ఏండ్లల్లో మూడు వందల మందికి పైగా పత్తిరైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నవల కూడా ఒక పత్తిరైతు ఆత్మహత్యను ప్రస్తావించింది గాని పత్తి పంటలలోనే "అభివృద్ధి" ఉందని, జొన్న, సజ్జల వంటి పంటల స్థానంలో పత్తి పండించి "పైకి" పోవాలని సందేశం ఇచ్చింది. మూడు వందల మంది రైతుల బలవన్మరణాల మీద ఈ పత్తి ప్రచారం ఇంకా క్రూరమైన, దుర్మార్గమైన పరిహాసం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు పెచ్చరిల్లిపోయాయని, తెలంగాణాకు అన్ని రంగాలలోను

అన్యాయం జరిగిందని చైతన్యం పెరుగుతూ, తెలంగాణా ప్రజానీకంలో ప్రత్యేక రాష్ట్ర భావాలు, ఆందోళన విస్తరిస్తున్న సమయంలో 'రేగడి విత్తులు' నవల వెలువడింది. నవలలో కోస్తాంధ్ర నుంచి తెలంగాణాకు వలన వచ్చి ''స్థానికులకు వ్యవసాయాన్నీ, సంస్కృతినీ నేర్పిన కోస్తాంధ్ర కుటుంబాల చరిత్ర'' చిత్రితమైంది. 1969 ప్రత్యేక తెలంగాణ ఉత్యమం అల్లరి మూకల ఆందోళనగాను, 1972 జై ఆంధ్ర ఉద్యమం ''సహజమైన అసంతృప్తి'' గాను, ప్రస్తుతం తలెత్తుతున్న తెలంగాణా ఆకాంక్షలు భూస్వామ్యవర్గాలు రెచ్చగొడుతున్నవి గాను 'రేగడి విత్తులు' అభివర్ణించింది. పెద్దఎత్తున ప్రజాస్వామిక్ ఆకాంక్షలు వ్యక్తమవుతున్న ఉద్యమాలను, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక కారణాలపై సమర్థించదగిన ఉద్యమాలను ఇంత సులభంగా కొట్టివేయడం అజ్ఞానమైనా కావాలి, ధూర్తత్వమైనా కావాలి. జీవితం గురించి, జీవిత సంస్పందనల గురించి, సామాజిక చరిత్ర గురించి, భాషా సంస్కృతుల గురించి ఎంతో కొంత జ్ఞానం ఉన్నదని రుజువు చేసుకునే నవలలో ఇది ధూర్తత్వం కాక తప్పదు. స్వార్థ ప్రయోజనాలు, ధూర్తత్వం కలగలిస్తే ఎంత దుర్మార్గమైన, విషపూరితమైన కషాయం తయారవుతుందో 'రేగడి విత్తులు' రుజువు చేస్తుంది.

పైన చెప్పిన మూడు సామాజిక సందర్భాలలోను ఆలోచనా పరులెవరయినా తీసుకోదగిన ప్రజాస్వామిక వైఖరులున్నాయి. వలస వెళ్ళక తప్పని పాలమూరు రైతుకూలీల కష్టాల పట్ల సానుభూతి ప్రదర్శించవచ్చు. అన్నదాతల ఆత్మహత్యలకు కారణమవుతున్న వ్యవసాయ వ్యాపారీకరణను ఖండించవచ్చు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఖండించి ఆ అన్యాయాన్ని సరిదిద్దడానికి జరిగే ప్రయత్నంలో పాలుపంచుకోవచ్చు. కాని 'రేగడి విత్తులు' ఈ మూడు సందర్భాలలోను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రజావ్యతిరేక, తెలంగాణా వ్యతిరేక వైఖరినే ప్రదర్శించింది. ఈ మూడు సందర్భాలలోను కోస్తాంధ్ర కమ్మ, భూస్వామ్య వర్గాలు ఎటువంటి దృక్పథం అవలంభిస్తాయో నవల వ్యక్తీకరించింది. మరి, ఈ మూడు సందర్భాలలో కూడా కొట్టవచ్చినట్టు కనబడే వాస్తవాలున్నప్పుడు ఇటువంటి వైఖరి తీసుకోవడం చాలా కష్టం. అందులోనూ, ఇది కేవలం నవలా రూపమేనని, ఏ స్వార్థ ప్రయోజనాలు లేవని చెప్పుకునేటప్పుడు ఇంకా కష్టం. ఆ కష్టాన్ని అధిగమించడానికి నవల ఎన్నో వాస్తవాలను వక్రీకరించింది. అరకొరగా ప్రకటించింది. తలకిందులుగా చూపింది. తన వక్రీకరణలకు ఆకర్షణీయమైన కళారూపం అద్దింది.

'రేగడి విత్తులు' వక్రీకరించిన విషయాలన్నిటిలోనూ అతి ముఖ్యమైనది సంస్కృతి పట్ల దృక్పథం. ''ఇది వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే నవల'' అని రచయిత ముందుమాటలో చెప్పుకున్నారు. ''వ్యవసాయ సంస్కృతి'' అనేది ఒక ఏకశిలా సదృశమైన పదార్థం కాదు. రేపల్లె వ్యవసాయ సంస్కృతికీ, పాలమూరు వ్యవసాయ సంస్కృతికీ బోలెడంత వ్యత్యాసం ఉంది. ఉందని రచయితకు కూడా తెలుసు. కాకపోతే ఆ రెండు సంస్కృతులనూ సమానంగా గౌరవించవచ్చుననీ, ప్రజా సమూహాలు బహుముఖ సంస్కృతులకు జన్మనిస్తాయని గుర్తించి, ఆయా సంస్కృతులను సమాన ప్రతిపత్తితో అంగీకరించాలనీ ఆమెకు తెలియదు. సంస్కృతిని అర్థం చేసుకోవడంలో అటువంటి ప్రజాస్వామిక దృక్పథం ఉంటే ఆదాన ప్రదానాలకు వీలు కలుగుతుంది. 'అన్ని గడపల్లోన మా గడప మేలు' అనే అహంకారం తగ్గుతుంది. కాని కోస్తాంధ్ర కమ్మ భూస్వామ్య వర్గాలలో లోపించినదే ఆ ప్రజాస్వామిక దృష్టి. వెర్రితలలు వేసినదే ఆ అహంకారం.

అందువల్ల తమది మాత్రమే సంస్కృతి అని, ఇంకెవరికీ సంస్కృతి లేదని, ఇతరులకు సంస్కృతి నేర్పే బాధ్యత తమ మీదనే ఉన్నదని, సరిగ్గా బ్రిటిష్ పాలక వర్గాల లాగ, కోస్తాంధ్ర వలసవాదులు కూడా అనుకుంటారు. ''రేగడి విత్తులు'' కూడా నడిగడ్డలోను, పాలమూరు లోను నివసించే వాళ్ళకు సంస్కృతి తెలియదని, తాము అక్కడికి వలస వెళ్ళిన తర్వాతనే వాళ్ళు సంస్కృతి నేర్చుకున్నారని ప్రకటిస్తుంది. మరింత ముందుకు వెళ్ళి అమెరికాకు వెళ్లిన వలసను రచయిత ప్రస్తావిస్తే, ఎ.బి.కె. ప్రసాద్ 'ఓల్గా సే గంగా'ను కూడా ప్రస్తావించారు.

వలసకు, సంస్కృతికి మధ్య సంబంధం విచిత్రమైనది. సాధారణంగా పొట్ట చేత పట్టుకుని వలస వెళ్ళే వాళ్ళు తాము వెళ్ళిన ప్రాంతపు సంస్కృతిని అంగీకరిస్తారు. తమ సంస్కృతిని మార్చుకుంటారు. తమ సంస్కృతిని కొనసాగిస్తున్నామని ఎన్ని మాటలు చెప్పుకున్నప్పటికీ, వాళ్ళ మానసిక స్థితి తాము నివసిస్తున్న వాతావరణానికి లోబడిపోతుంది. పాలమూరు లేబర్ నుంచి ఈ నవలకు బహుమతి ఇచ్చిన తానా వరకూ అందరి విషయంలోనూ ఇది వాస్తవం. సామ్రాజ్యవాద ఆధిపత్య లక్ష్యంతో వలస వెళ్ళేవాళ్ళు మాత్రమే స్థానికులతో కలవరు సరిగదా తమది మాత్రమే ఉన్నత సంస్కృతి అనుకుంటారు. స్థానికులను చిన్నచూపు చూస్తారు. ఆర్యుల నుంచి బ్రిటీష్ పాలకుల దాకా చరిత్రలో ఇందుకు ఉదాహరణలూ ఎన్నో ఉన్నాయి. కోస్తాంధ్ర వలసవాదులు తెలంగాణలోకి వలస వచ్చినప్పుడు ఆర్థిక స్థితి ప్రకారం మొదటి తరహాలోనూ, మానసిక స్థితి ప్రకారం రెండో తరహాలోనూ ఉన్నారు క్రమంగా ఈ రెండో ఆధిపత్య ధోరణిదే పైచెయ్యి అయింది.

తెలంగాణా సంస్కృతి పట్ల చిన్నచూపు నవలలో ఈ ఆధిపత్య ధోరణితో బలంగా అడుగడుగునా కనబడుతోంది. లచ్చవమ్మ అనడం తప్పు అయినట్టూ, లక్ష్మమ్మ అనడం ఒప్పు అయినట్టూ భాషను సరిదిద్దడం, కోస్తాంధ్ర నుంచి వచ్చిన సావిత్రి కొత్త వంటకం నేర్చుకోవాలనే కుతూహలంతో ప్రశ్న అడిగితే దస్తగిరి భార్య (ఆమెకు ఓ పేరు ఉందని కూడా రాయడం ఇష్టం లేదు రాచయితకు !) కటువుగా సమాధానం చెప్పడం, తమకు భూమి పట్ల చాలా మమకారం ఉందని, తెలంగాణ వాళ్ళకు అది లేదని రామనాథం అనుకోవడం, రామనాథం దగ్గర పని చేయడానికి నడిగడ్డ గాసగాళ్ళు ఉవ్విళ్ళూరడం, ఆంధ్ర నుంచి వచ్చిన రైతులు కూలీలతో, పనివాళ్ళతో సమానంగా వ్యవహరించడం, జొన్నలు, కుసుమలు, ధనియాలు, సజ్జ వాము లాంటి స్థానిక పంటలు ఉపయోగకరమైనవి కావని రామనాథం తన ప్రమాణాల నుంచి ప్రకటించడం, స్థానికులు నీటి పారుదల అధికారులకు కోళ్ళు కల్లు ముంతలు అందిస్తూ లొంగి ఉంటే రామనాథం ఆ బానిసత్వాన్ని మార్చి వాళ్ళకు బాధ్యత నేర్పాడనడం, (నిజానికి అది కుంటి బాధ్యత కాదు, ముసుగు కప్పిన లొంగుబాటు తనం, వాక్యం ! ఉదాహరణకు ఈ వాక్యం చూడండి: '... ఆ ఆఫీసర్లని అలా తయారు చేసింది మనమే. మనం అంతా ఒకమాట మీద ఉండాలి వాళ్ళతో జాగ్రత్తగా వ్యవహరించాలి' ప్రధానంగా కోస్తాంధ్ర పండుగ యిన సంక్రాంతిని విపరీతంగా పొగుడుతూ, తన్మయత్వంతో చిత్రించి తెలంగాణా సాంస్కృతిక ఉత్సవాలను, ఆచారాలను మాత్రం అవమానకరంగా వర్ణించడం, చివరకు తెలంగాణాలో బుడబుక్కల వాడు ఎక్కడా

చూడని అతిథ్యాన్ని, మర్యాదను రామనాథం దగ్గర అనుభవించాడనడం, నడిగడ్డ రైతు గాసగాడుగా మారడానికి కారణం అతను మారుతున్న పరిస్థితుల్ని గుర్తించకపోవడమే ననడం, కొత్త తెలంగాణ ఉద్యమం వల్ల తాను వెళ్ళిపోతే నడిగడ్డ మళ్ళీ బీడు అయిపోతుందని, తన లాగే మరెవరో వచ్చి బీడుగా మారకుండా కాపాడతారని రామనాథం అనుకోవడం ... ఇట్లా నవల మొత్తంలోనూ పూసల్లో దారంలా వ్యక్తమయింది తెలంగాణా పట్ల, తెలంగాణా సంస్కృతి పట్ల చిన్నచూపు.

ఎవరికైనా తమ సంస్కృతి మీద అభిమానం, గౌరవం ఉండవచ్చు. ఆ అభిమానాన్ని చిత్రించే నవల రాయవచ్చు. కానీ అందుకోసం మరొక సంస్కృతిని కించపరిచే హక్కులేదు. పైగా, ఏ సంస్కృతి, ఏ వాతావరణం, ఏ నేల తమకు తిండి పెట్టిందో ఆ నేలలోని ప్రజా సంస్కృతిని చిన్నచూపు చూసే అధికారం ఏ ఒక్కరికీ లేదు. ఆ సంస్కృతిలో నవాలక్ష లోపాలుండవచ్చు. వాటిని విమర్శించడానికి తమ నంస్కృతి రెవరెన్స్ పాయింట్ కాజాలదు.

తెలంగాణా సంస్కృతి పట్ల చిన్న చూపు వ్యక్తం చేయడానికి రచయిత భావజాలం మాత్రమే కారణం కాదు. దానికి స్పష్టమైన రాజకీయ కారణాలున్నాయి. తెలంగాణా ప్రత్యేక అస్తిత్వాన్ని కోరుకునే ఉద్యమాలు వస్తున్నప్పుడు, అసలు ఆ ప్రత్యేక అస్తిత్వాన్నే కించపరచాలంటే దానికి మూలమైన సంస్కృతి తక్కువస్థాయిది గనుకనే, అక్కడ సంస్కృతి లేదు గనుకనే తాము అక్కడికి వలన వెళ్ళ వలసి వచ్చిందని మొత్తం వలస క్రమాన్నీ, ఆ తర్వాత వలన దోపిడీని నమర్థించుకునే వీలు కలుగుతుంది. (చాలా విచిత్రంగా, ఆర్యులు, సింధూ లోయపై సాగించిన వలనలలోనూ, యూరోపియన్లు, ఆసియా, ఆఫ్రికాల మీద సాగించిన వలసల లోనూ ఎప్పుడూ వలస వచ్చిన వారే తక్కువ సాంస్కృతిక స్థాయిలో ఉన్నారు. స్థానికులది తక్కువస్థాయి అని కించపరిచారు !)

రామనాథం కుటుంబ వలసను, ఆ తర్వాత ఆయన బంధుమిత్రుల వలనను అర్థం చేసుకోవాలంటే తెలంగాణా - కోస్తాంధ్ర చరిత్రలో కొంచెం వెనక్కి వెళ్ళాలి. ఆధునిక ఆంధ్ర దేశ చరిత్ర అని మనం వ్యవహరిస్తున్నది ప్రధానంగా మద్రాసు రాష్ట్రంలో తెలుగు భాషా ప్రాంతాల చరిత్రే. అప్పటికే తెలంగాణా జిల్లాలన్నీ హైదరాబాదు రాష్ట్రంలో ఉన్నాయి. భాష ఒకటే అయినప్పటికీ రెండు ప్రాంతాల భాష, సంస్కృతి, చరిత్ర, ఆర్థిక విధానం, పాలన భిన్నంగా అభివృద్ధి చెందాయి. హైదరాబాద్ రాష్ట్రం ఫ్యూడల్ నిరంకుశ అసఫ్ జాహీ పాలనలో ఉన్నందు వల్ల ఉత్పత్తి శక్తుల "అభివృద్ధి" మందకొండిగా సాగింది. మద్రాసు రాష్ట్రంలో బ్రిటీష్ పాలన ప్రవేశపెట్టిన నీటిపారుదల సౌకర్యాలు, విద్య, రైలు, రోడ్డు మార్గాలు, తమ మార్కెట్ కోసం, ముడి నరకుల దోపిడీ కోనం తెచ్చిన ఎన్నో మార్పులు కోస్తాంధ్ర జన జీవితంలో "అభివృద్ధి" తెచ్చాయి. ఉదాహరణకు భారీ నీటిపారుదల ప్రాజెక్టుల కింద కాలువలతో వ్యవసాయం చేయడం నూతన ఉత్పత్తి సాధనం కోస్తాంధ్ర రైతుకు తెలంగాణా రైతు కన్న అర్థశతాబ్దం కింద చేతికందింది. హైదరాబాద్ రాష్ట్రంలో నాలుగు శాతం అక్షరాస్యత కూడా లేని రోజుల్లో కోస్తాంధ్రలో ఇంగ్లీషు విద్య అందుబాటులోకి వచ్చింది.

ఇటువంటి కారణాల వల్ల తెలంగాణ ప్రజల కన్న, కోస్తాంధ్ర ప్రజలు అభివృద్ధి చెందిన వాళ్ళనే ఒక భ్రమ ఈ శతాబ్ది తొలినాళ్ళ నాటికే వ్యాపించింది. 1920లలో నిజాం ప్రభుత్వం నిజామాబాదు - మెదక్ జిల్లాల నరిహద్దులో నిజాం సాగర్ నిర్మించగానే, కాలువల కింద వ్యవసాయం స్థానికులకు తెలియదు గనుక కోస్తాంధ్ర నుంచి రైతులను ఆహ్వానించాలనే ఆలోచన వచ్చింది. "వలసీకరణ కోసం భూములు లభ్యం" (లాండ్ అవేలబుల్ ఫర్ కాలనైజేషన్) అని హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా కోస్తాంధ్ర జిల్లాల పత్రికలలో ప్రకటనలిచ్చింది. అటువంటి కార్యక్రమం మళ్ళీ ఒకసారి 1930ల మధ్య నుంచి 1940ల మొదటి రోజుల దాకా సాగింది. మహత్తర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటకాలంలో కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ఎంతోమంది యువకులు వచ్చి పోరాటంలో పాల్గొనడం, వందలాది మంది అమరులు కావడం తెలిసిందే. ఇంత గొప్ప త్యాగ సాంప్రదాయం సృష్టించి ఉద్యమం విరమించబడగానే, కొందరు కార్యకర్తలు తమకు పరిచయమైన తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయంలో స్థిరపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడగానే పునర్వ్యవస్థీకరించిన ప్రభుత్వోద్యోగాలకు అవసరమైనంత విద్యాస్థాయి హైదరాబాద్ రాష్ట్రంలో లేదు గనుక మరొకసారి పెద్దఎత్తున కోస్తాంధ్ర నుంచి తెలంగాణాకు వలస సాగింది. 1969 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం. 1972 ఉద్యమం కూడా విఫలమైన తర్వాత కోస్తాంధ్ర నుంచి ఇనుమడించిన ఉత్సాహంతో మళ్ళీ ఒక వలస సాగింది.

ఈ వలస కెరటాలన్నిటినీ కూడా ఒకే గాటన కట్టడానికి వీల్లేదు. చివరి రెండు వలసలను గురించి (1956 తర్వాత, 1973 తర్వాత) మాత్రం చర్చించడం 'రేగడి విత్తులు' నేపథ్యంలో అవసరం. వీటిలో మొదటిది తెలంగాణాలో వ్యాపారీకరణ విలువలను ప్రవేశపెట్టడంలో, మార్కెట్లను అభివృద్ధి చేయడంలో విజయం సాధించింది. రెండవది, ఉద్యమాల తర్వాత వచ్చింది గనుక అన్ని రంగాలలో మూకుమ్మడిగా, కాని చాప కింది నీరు లాగ, కోస్తాంధ్ర ఆధిపత్యాన్ని ప్రవేశపెట్టింది. సాధించింది. ఐతే ఈ పరిణామాల వల్ల నిజంగా కోస్తాంధ్ర ప్రజలకు ఏమన్నా ఒరిగిందా అనేది అనుమానమే. ప్రధానంగా లాభపడింది కోస్తాంధ్ర పాలకవర్గాలు అవి తెలంగాణా పాలకవర్గాలతో కూడా మిలాఖత్తు సాధించాయి. అన్ని విధాలా నష్టపోయింది మాత్రం తెలంగాణా సాధారణ ప్రజానీకం, ఎన్నో జీవనదులు ప్రవహిస్తున్న, అపారమైన ఖనిజ, అటవీ వనరులున్న, అద్భుతమైన మానవ వనరులున్న, సంపన్నమైన సంస్కృతి ఉన్న తెలంగాణా ప్రజానీకానికి ఆ వనరులన్నీ పరాయివయిపోయాయి.

ప్రత్యేక తెలంగాణా ఆకాంక్షలు 1950 తొలి రోజుల్లో విశాలాంధ్ర ఏర్పాటును వ్యతిరేకించినా, 1969లో, 1972లో, ఇప్పటివరకూ వేర్వేరు రూపాల్లో వ్యక్తమవుతున్నాయన్నా, వాటి వెనుక ఉన్న నేపథ్యం ఇది. 'రేగడి విత్తులు' ఈనేపథ్యాన్నంతా విస్మరించింది. దానిపై ముసుగు కప్పడానికి ప్రయత్నించింది.

నవలలోకి వస్తే, రామనాథం ఆంధ్రప్రదేశ్ అవతరణతో ఉద్యోగం వచ్చి తెలంగాణాకు వచ్చిన తొలితరం ప్రతినిధి. నాలుగైదేళ్ళలోని తెలంగాణ, ముఖ్యంగా నడిగడ్డ, ఎంతటి కామధేనువో ఆయనకు అర్థమైంది. ఆ రోజుల్లో అందరూ కోరుకునే ప్రభుత్వోద్యోగాన్ని వదిలేసి, తెలంగాణ భూమిని వలసీకరించడం మొదలు పెట్టాడు.

ఒక పాత్రగా రామనాథం చిత్రీకరణ పొందిన పద్ధతిలోనే ఆయనను అర్థం చేసుకుందాం. ఆయన ఉద్యోగం వదిలి నడిగడ్డకు రావాలని నిర్ణయించుకోవడానికి కారణం ఏమిటి ? "సారవంతమైన నడిగడ్డ ఏళ్ళూ పూళ్ళుగా తుమ్మల బీళ్ళుగా పడివుండడం అతని రైతు గుండెను కదిలించింది" అంటుంది రచయిత. తరువాతి వాక్యలోనే "ఏ కారణాలు, ఏ అవాంతరాలు ఆ

భూమిని వాముకు, జొన్నకూ, సజ్జకూ, కుసుమ, ధనియాలకు పరిమితం చేశాయో తెలునుకోవాలన్న కుతుహాలం" ఆయనలో కలిగిందట ! ఈ పంటలన్నీ పండే భూమిని ''తుమ్మల బీళ్ళు'' అన్ని వర్ణించడంలోని అనౌచిత్యాన్ని ప్రక్కన పెట్టినా, ప్రవేశంలోనే రామనాథానికి తెలంగాణా పట్ల ఎంత చిన్న చూపుందో ఈ వాక్యం పట్టి ఇస్తుంది. ఇంతకూ ఆయన నడిగడ్డ కు వచ్చింది ఈ కదిలిన గుండెతోనో, కుతూహలంతోనో కాదు, స్వచ్ఛమైన భౌతిక భూదాహంతో ! నూరెకరాలు దుక్కి చేసే అస్వామి అవడానికి, ఆ నూరెకరాలు కూడా కారుచౌకగా, వెయ్యి రూపాయలకి ఎకరం చొప్పున కొనవచ్చునని ఆయన స్పష్టంగానే చెప్తాడు.

ఈ భూదాహం, వ్యాపార విలువల్లో ప్రధానమైన ''పైకిపోయే కార్యసాధకుల'' విలువలతో కలగలిసింది. రామనాథం నవల మొత్తంలోనూ ఎక్కడా పోరాడకపోవడం, సామరస్యానికి, పెద్దరికానికి, విధేయతకు, పైరవీకి, తన మాట నెగ్గించుకోవడానికి ప్రయత్నించడం ఈ విలువల్లో భాగమే. ఏ మార్గం అవలంబించినా విజయం సాధించడం ముఖ్యం అని తొలి పేజీల్లోనే దొర భూమి ఒకే దగ్గర రామనాథం స్వయంగానే అనుకొంటాడు. పైగా, దొర దగ్గర నేల మీద కూచోవడాన్ని సమర్థించుకోవడానికీ ప్రయత్నిస్తాడు. ఈ లొంగుబాటు వైఖరిని "కొత్తను అన్వేషించాలన్న జిజ్ఞాస, కొత్తను అంతు తేల్చాలన్న పట్టుదల" అని సమర్థించుకుంటాడు. ఈ వ్యక్తిత్వాన్ని రచయిత "ఓ పట్టు పట్టాక సాధించకుండా వదిలే రకం కాదు," "ఓ నిర్ణయం తీసుకొన్నాడంటే వెనక్కి తిరగడు" అని ప్రశంసించింది.

కోస్తాంధ్ర నుంచి తెలంగాణాకు వలస వచ్చిన భూస్వామ్యవర్గాల ఆలోచనలకూ, ఆచరణకూ పోతపోసిన వ్యక్తీకరణ రామనాథం. ఈ రామనాథం తెలంగాణానూ కోస్తాంధ్రనూ కలిపిన వర్గాలకూ ప్రతినిధి. రామనాథం చేసిన పనులకు రెండు ముఖాలున్నాయి. ఒకటి కోస్తాంధ్ర వలసకు తెలంగాణాలో మార్గం సుగుమం చేయడం. రెండు, తెలంగాణా వ్యక్తిత్వాన్ని మార్చేలా ఆంధ్ర - తెలంగాణా విలీనం సాధించడం.

మొదటి పని కోసం రామనాథం భౌతికంగా చేయవలసినవన్నీ చేస్తూ, దానికి తాత్విక సమర్థనగా స్వహితానికీ, స్వార్థ చింతనకూ మధ్య విభజన రేఖ గీశాడు. తెలంగాణాలో ఉత్పత్తిని పెంచే ఆధునిక పద్ధతులు లేవని, అవి కల్పించడం తనకే సాధ్యమని ఒక భావజాలం సృష్టించాడు. కూరగాయలు పెంచి, అంగట్లో అమ్మే వ్యాపారీకరణ సంస్కృతిని, మార్కెట్ సంస్కృతిని ప్రవేశపెట్టాడు. '... తుంగభద్ర ఒడ్డంతా మన రైతులే. కుటుంబాలు, కుటుంబాలు తరలివెళ్ళి వ్యవసాయం చేస్తున్నారు. ఈ రోడ్డు ఇలాగే రాయచూర్ వెళ్తుందా - అట్నుంచి దేశాయ్‌నగర్, రంగావతి, సింధనూర్, హోస్పేట, హుబ్లీ, శివాపూర్, ఒక్కటనేమిటిలే కర్ణాటకలోలోకి చొచ్చుకుపోయారు. ఈ రోడ్డు నిజంగా బీళ్ళను ఊళ్ళు చేసింది," అని తామే బీళ్ళను ఊళ్ళు చేశామని అహంకరిస్తాడు. రామనాథం వాళ్ళు వరి వేసే భూమిలో, బాలయ్య వాము వేస్తున్నాడని అది ఏదో కూడని పని అన్నట్టుగా రచయితా వ్యాఖ్యానిస్తారు. "ఎనుమంటి బీడును బంగారు రేగడి చేసిండు ... ఈ నడిగడ్డ మింద ఆయనకు మించిన సేద్యగాడు లేడు" అని బాలయ్యతోనూ అనిపిస్తారు.

ఒకరకంగా ఈ ముఖం చాలా సాత్విక ముఖం. రామనాథం దుర్మార్గ ముఖం, నవల నెరవేర్చ దలచని ప్రయోజనం ఆంధ్ర - తెలంగాణా విలీనంలో, ఆంధ్ర, తెలంగాణా ఉద్యమాలను నవల చిత్రించిన పద్ధతిలో కనబడతాయి. ఆంధ్ర - తెలంగాణా విలీనం నవలలో రెండు స్థాయిలలో కనబడుతుంది. ఒకటి, చరిత్రలో విశాలాంధ్ర స్థాపన, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల రూపం. రెండు, మల్లేష్ - అనురాధ వివాహ రూపంలో జరిగిన తెలంగాణా - ఆంధ్ర సంగమం. అది ఎదుర్కొన్న ఇబ్బందులు. సంకేతాల ద్వారా జరిగిన ఈ సంగమం నిజానికి చాలా ప్రమాదకరమైన, విషపూరితమైన భావాలను ప్రకటించింది.

ప్రత్యేక తెలంగాణా ఆకాంక్షల గురించిన పరిచయమే చాలా ప్రతికూలంగా మొదలవుతుంది. "హైదరాబాద్ విద్యార్థులలో తలెత్తుతోన్న అసంతృప్తిచిచ్చు"ను దొర కొడుకు భూపాల్ మహబూబ్‌నగర్‌కు "రవాణా చేశాడ" నడంతో తెలంగాణా ఉద్యమ ప్రస్తావన ప్రారంభమవుతుంది. ఆ ఆకాంక్షలను ఎవరూ ఎక్కడి నుంచీ రవాణా చేయలేదని, విద్య, ఉద్యోగ రంగాలలో కోస్తాంధ్ర ఆధిపత్యమే అన్ని తెలంగాణా జిల్లాల్లో ఉద్యమాన్ని రగిచ్చిందనేవి చారిత్రక వాస్తవాలు. కాని భూస్వామ్యవర్గాలు దాన్ని రెచ్చగొట్టాయనడం ద్వారా దాని పట్ల అసహ్యాన్ని కలిగించదలచింది నవల. ఉద్యమ క్రమంలో భూస్వామ్యవర్గాలు అందులో ప్రవేశించాయనే మాట. ఉద్యమం కొన్ని చోట్ల లంపెన్ శక్తుల మాటలకూ, రాతలకూ, చేతలకూ వీలు కల్పించిందనే మాట నిజమే. కాని ఉద్యమ అసలు స్వభావం ఏమిటో, మరెన్నో సంక్లిష్టమైన విషయాలు గ్రహించిన రచయిత గ్రహించలేకపోయారా ? ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని ఇంత అన్యాయంగా చిత్రించిన రచయితే, జై ఆంధ్ర ఉద్యమం విషయం వచ్చే సరికి, "రాష్ట్ర ప్రజలందరికీ సమాన అధికారం ఉన్న రాజధాని నగరానికి కూడా ముల్కీ నిబంధనలు ఆపాదిస్తున్నారు. ప్రాంతేతరులలో అసంతృప్తి రావడం సహజమేగా ? తమ రాజధాని నగరంలో పరాయి వాళ్ళలాగా వేలెత్తి చూపడాన్ని వాళ్ళెలా సహించగలరు ?" అని సమర్థిస్తున్నారంటే నవల ఎవరి పక్షం నుంచి రాయబడిందో అర్థం చేసుకోవచ్చు.

ఇంత కన్న ఘోరమైన విషయం అనురాధ మల్లేష్‌ల వివాహం ద్వారా సంకేతపరంగా ఆంధ్ర - తెలంగాణా విలీనాన్ని, ఒడిదొడుకులను వివరించిన పద్ధతి. ఇందులో తెలంగాణాకు సంకేతం మల్లేష్, కోస్తాంధ్రకు సంకేతం అనురాధ వాళ్ళిద్దరూ ఆకర్షణతో, తెలియని తనంతో కలిస్తే రామనాథం చాలా దూరదృష్టితో, పథకం ప్రకారం ఆ సంగమం కోసం ప్రయత్నించాడు. చరిత్రలో కూడా రెండు ప్రాంతాల ప్రజలు, ప్రజా ఉద్యమాలు విశాలాంధ్ర నినాదమిస్తే, పాలకవర్గాలు దాన్ని చాలా తెలివిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ఉపయోగించుకున్నాయి.

మల్లేష్, అనురాధాల తొలి పరిచయం అసలు పరిచయం కూడ కాదు, చూపు మాత్రమే ! నుంచి నవల చివరి దాకా వాళ్ళ సంకేతాల పోషణ పకడ్బందీగా సాగింది. తెలంగాణా, ఆంధ్ర విలీనం కావాలనుకున్నప్పుడు రెండు ప్రాంతాల ఆలోచనాపరులలో పాత ఉద్విగ్నగత ఉండిపో ఈ తొలి పరిచయంలో అంత ఉద్విగ్నతా, భావుకతా చిత్రితమైంది. మామూలుగా ఏ వివాహ సంబంధంలోనైనా అతి ముఖ్యంగా కనబడే కులం ప్రస్తావననైనా ఎందుకు రాలేదంటే, ఆ పాత్రలు ప్రాంతాలకు సంకేతాలు కావడం వల్లనే. ఈ సంగమం "రెండు భిన్న నేపథ్యాలను సంగమం పరిచే ప్రయోగం'' అని రామనాథం స్పష్టంగానే గుర్తించాడు. అంటే ఈ ప్రయత్నంలో ఒక పక్షం నష్టపోయే అవకాశం ఉందని పాలకవర్గాలకు ముందే తెలుసు. కాకపోతే 'రేగడి విత్తులు'' ఆంధ్రకు సంకేతంగా స్త్రీని ఉంచడం వల్ల, వివాహసంబంధంలో మామూలుగా ఎక్కువ నష్టపోయేది స్త్రీ యే గనుక పాఠకుల సంపు

సానుభూతిని పొందుతుంది.

మల్లేష్, అనురాధ కలిసీ కలవగానే "అతడు అనాగరికుడన్న భావం ఆమె మనసులో నాటుకుంది. అదే క్షణంలో తను అనాగరికుడినన్న భావం అతని మనసులో మొలకెత్తింది" అని రచయితే రెండు పక్షాల మధ్య సంబంధంలోని అసమానతను, అనుమానాలను స్పష్టం చేశారు. ఇందుకు ఎన్నుకున్న సంఘటనలో మల్లేష్‌దే తప్పు. కాని అది చిత్రించడంలో కూడా రచయిత చాలా తెలివిగా సంకేతాల్ని వాడారు. ఆంధ్ర, తెలంగాణా విలీనం చర్చలలో తెలంగాణా నాయకులు చాలా అనుమానాలు వ్యక్తం చేశారు. చివరికి నెహ్రూ అంతటివాడే 'ఆంధ్ర వలనవాదం' గురించి వ్యాఖ్యానించాడు. ఫజల్ అలీ కమిషన్ విలీనానికి సమయం ఇవ్వాలంది. అయినా పెద్ద మనుషుల కన్న పై చెయ్యి అయింది తెలంగాణలో మద్య నిషేధాన్ని పాలక వర్గాల దృష్టిలో తెలంగాణా తాగుబోతు అనే చిన్నచూపు ఉంటూనే ఉంది. మల్లేష్, అనురాధల తొలి కలయికలోనే మల్లేష్‌ను తాగుబోతుగా చూపడం అందువల్లనే. (రచయిత చేసిన ఒకే ఒక్క మార్పు 1950ల ఘటనలను 1970ల్లో పెట్టడం !) ఈ తాగడం అనే సంకేతం కూడా మద్యనిషేధం మీదుగా ఇప్పటిదాకా నవలలో స్పష్టంగా కొనసాగింది.

మల్లేష్, అనురాధలను సంకేతాలుగా ఉపయోగించి రచయిత చరిత్ర చిత్రణ కూడా చేశారు. సంగమం వల్ల అనురాధ పొందిన అవమానాలు, చేయవలసి వచ్చిన నీచమైన పనులు అనే సమర్థన చూపుతూ ఇద్దరి మధ్య విభేదాలు రావడం, విడిపోదామనుకోవడం, క్రమంగా మల్లేష్ కూడా వ్యాపారాల్లోకి దిగి అనురాధ సంస్కృతిని అలవరచుకోవడం, ఇద్దరి మధ్య ఒక తాత్కాలిక దోపిడీ సంబంధం ఏర్పడి బిడ్డను కూడ కనడం ఈ సంఘటనలన్నీ తెలంగాణా, ఆంధ్రల మధ్య సాగిన ఒడిదుడుకుల సంబంధానికి, తెలంగాణాలో ఒక దళారీ వర్గం ఎదిగి ఆంధ్ర పాలకవర్గాలతో చెయ్యి కలిపి తాత్కాలిక శాంతిని సాధించడానికి సంకేతాలు.

ఆంధ్ర పాలకవర్గాలు, తెలంగాణాలోకి తీసుకొచ్చి ఏం చేశాయనడానికి కూడా రచయిత ఒక సంకేతాన్ని సృష్టించారు. తెలంగాణాలో, ఆ మాట కొస్తే ఎక్కడైనా, భూమి మీద అధికారం, పాలన మీద అధికారం, ఆచార వ్యవహారాలలో అధికారం ముఖ్యమైనవి. రామనాథం మొదట పాలన మీద అధికారం ఉన్న నరసింహం భూమి కొనడం ద్వారా ఆ ఫ్యూడల్ అధికారాన్ని స్వాధీనం చేసుకున్నాడు. పూజారి భూమి కొనడం ద్వారా రిచ్చువల్ అధికారాన్నీకైవసం చేసుకున్నాడు. పాత పాలకవర్గాల్ని తోసేసి, కొత్త పాలకవర్గాలు అధికారంలోకి వచ్చే క్రమానికి ఇది సూచిక.

అయితే, కొత్త పాలకవర్గాలకు స్థానిక ప్రాబల్యంలేనప్పుడు అవి భావజాలం సృష్టించడం మీద ఆధారపడతాయి. రామనాథం ఉత్పత్తి భావజాలాన్ని, అభివృద్ధి భావజాలాన్ని విస్తారంగా వాడుకున్నాడు. (ఇప్పుడు చంద్రబాబు నాయుడు తాను చేసే దుర్మార్గాలన్నిటినీ "అభివృద్ధి" పేరు మీద సమర్థించుకున్నట్టు !) ఈ భావజాలంలో ఎవరికి, ఎందుకు, పంపిణీ విధానం ఏమిటి అనే ప్రశ్నలు లేకుండా ఉత్పత్తి, అభివృద్ధి, పెరుగుదల విత్తనాలు, శాస్త్రం వంటి రెండంచుల కత్తి లాంటి మాటలు చాలా వినబడుతుంటాయి. మానవ సంబంధాలను, వ్యవసాయాన్ని కూడా కలగలిసి రామనాథం సంకర విత్తనాల గొప్పతనాన్ని కీర్తిస్తాడు. జొన్న, సజ్జల నుంచి వరికి తీసుకుపోయినవాడే, వరి నుంచి పత్తికీ తీసుకుపోతాడు. అవసరం మీద ఆధారపడిన వ్యవసాయం స్థానంలో మార్కెట్ ఆధారపడే వ్యవసాయాన్ని విజయవంతంగా ప్రవేశపెడతాడు. పనిలో పనిగా, తెలంగాణా రైతుకు కష్టపడడం రాదని, జొన్నలు ఏద పెట్టి, మంచెఎక్కి కూచుని పంట తీసుకుంటారని, రామనాథం పడినట్టు సుతారాలు పడరని కూడా రచయిత తెలంగాణా పాత్ర చేతనే అనిపిస్తారు. (కష్టపడి పైకి రావాలని ప్రతిరోజూ చంద్రబాబు చెపుతున్న మాటలు గుర్తొస్తున్నాయా ?)

తెలంగాణాలో ఆంధ్ర వలన రైతుల ప్రయాణాన్ని నవల అసంకల్పితంగానే సరిగ్గా చిత్రించింది. మొదట వాళ్ళు వరి పెట్టారు. మార్కెట్ కోసం పండించడం ప్రారంభించారు. తర్వాత పత్తి, చెరకు, మిరపలాంటి వాణిజ్యపంటలు ప్రారంభించారు. ఆ పంటలలో లాభాలు చూసి తెలంగాణా రైతులు కూడా ఆ పంటలు మొదలు పెట్టగానే ఆంధ్ర రైతులు విత్తనాల వ్యాపారంలోకి, ఎరువులు, పురుగుల మందులు వ్యాపారంలోకి, మార్కెట్ కమిటీల లోకి ప్రవేశించారు. ఈ పరిణమాన్ని సర్థనీయం చేయడానికి రచయిత ఒక పత్తిరైతు ఆత్మహత్యనూ వాడుకున్నారు. నిజానికి గత సంవత్సరం జరిగిన చాలా ఆత్మహత్యలకు కారణం నకిలీ విత్తనాలు కాగా, ఈ కార్యకారణ సంబంధాన్ని తారుమారు చేయడం 'రేగడివిత్తుల' కే చెల్లింది.

వాణిజ్య పంటల్నీ, విత్తన వ్యాపారాన్నీ, పురుగుమందుల్నీ స్థానిక అవసరాలతో నిమిత్తం లేకుండా తన లాభాల కోసమే నడిగడ్డలో అంటుకట్టిన రామనాథమే "వ్యవసాయం పెట్టుబడి పెరిగిపోతోంది. వాణిజ్యపంటలు డబ్బులు కురిపిస్తున్నాయి. ఆహార పంటల పట్ల ఆసక్తి తగ్గుతోంది. ఒక నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటక ఏమవుతాయి" అనుకోవడం ప్రకృతి వైరాగ్యంలా కనబడినా, జరిగిన పరిణామాన్ని అనుకోకుండానే స్పష్టం చేస్తుంది.

చరిత్ర నుంచీ, మానవ సంబంధాల నుంచీ, వ్యవసాయం నుంచీ ఇంత విశాల చిత్రణ చేసి కూడా నందేశం దగ్గరికి వచ్చేసరికి తన ప్రయోజనాల సంకుచితత్వంలోకి జారిపోవడం సహజ పరిణామమే. "విత్తనం ఉత్పత్తికి మూలం. ఉత్పత్తి విప్లవానికి మూలం. విప్లవం విశ్వ సౌభాగ్యానికి మూలం. అందుకే ఈనాడు విప్లవం చేయాలి. అవీ మారణాయుధాలతోనో, హింసాత్మక వధంతోనో కాదు. విత్తనాలతో చేయాలి. విశ్వసౌభాగ్యం విత్తనాల్లో ఇమిడి ఉంది" అనీ, "ఈ చేసే పోరాటాలు, సమ్మెలు, బంద్‌లు, అన్నీ ఉత్పత్తి నిరోధకాలే. ఉత్పత్తిని ఆటంకపరచకుండా విప్లవం సాధించుకోలేమా ? కొత్త ప్రపంచం నిర్మించుకోలేమా" అనీ, "మీరు నినదించండి - పోరాడండి, సాధించండి. కాని అవనీ విధ్వంస పూర్వకమైనవి కాకూడదు. నిర్మాణాత్మకమైనవి కావాలి. విధ్వంసం మానవతత్వమే కాదు. హింస మనిషిలో మిగిలివున్న జంతు ఛాయ" అనీ ఫక్తు పాలకవర్గాల విశ్వాసాలతో నవల ముగుస్తుంది. ఈ అన్ని మాటలకూ అర్థం ఒకటే - యథాస్థితి కొనసాగనివ్వండి అని, యథాస్థితి కొనసాగింపు వల్ల లాభపడే వర్గాలు ఈ మాటలు చెప్పడం, తమ లాభాల, ప్రయోజనాల పెంపుదలకే, తమ అభివృద్ధికే ఆ యథాస్థితిలో చిన్న చిన్న మార్పులు తమ కనుసన్నలలోనే జరిగేలా చూడడం కొత్త విషయం కాదు.

తెలుగు నవలా చరిత్రలో విస్తృతమైన కాన్వాస్‌తో, భావుకతతో, మానవ సంబంధాల మీద శ్రద్ధతో, మంచి భాషాశైలి, నుడికారాలతో వచ్చిన నవలలే అరుదు. ఆ వరుసలో నిలవదగిన 'రేగడివిత్తులు' తన మీద తానే విధించుకున్న పాలకవర్గ విధేయత వల్ల, వలస వాద సమర్థన వల్ల తెలుగు ప్రజానీకంలో సగభాగానికి శత్రువైఖరి తీసుకుంది. ఈ నవలను తెలంగాణా ఆదరించలేదంటే తానా ఆదరించిందంటే అది స్వయంకృతాపరాధమే. ○

గాడితప్పిన విమర్శ

అరుణతార ఫిబ్రవరి - 1999 సంచికలో ఎండ్లూరి సుధాకర్ 'కొత్త గబ్బిలం' లాంగ్‌పోయెంను సమీక్షిస్తూ సజ్జా వెంకటేశ్వర్లుగారు చేసిన వ్యాఖ్యలు దళిత సాహిత్యాన్ని, దళిత ఉద్యమాన్ని కించ పరచేవిగా వుండటం శోచనీయం. విప్లవోద్యమం కులాన్ని పునాది అంశంగా స్వీకరించి, అంబేద్కరిజాన్ని మౌలిక తాత్వికాంశంగా గ్రహించక కూడా విప్లవ సాహితీవేత్తలు కులాన్ని కేవలం మార్క్సిస్టు అవగాహనతోనే అంచనా వేయడం దురదృష్టకరం.

నేడు రాష్ట్రంలో నడుస్తున్న అనేకానేక కుల ఉద్యమాలను కేవలం, భౌతిక సంఘర్షణలుగా చూపుతూ దళిత ఉద్యమాన్ని 'ఒక పులి - నాలుగు ఎద్దులు'గా సమీక్షకుడు ప్రకటించడం అది పాక్షిక దృష్టి అవుతుంది. అసలు సమీక్షకుడికి మాదిగ రిజర్వేషన్ పోరాటా సమితి (M.R.P.S.) పట్ల సరైన అవగాహన లేదన్న విషయం ఆయన వ్రాసిన సమీక్షలో వాక్యవాక్యానా స్పష్టపడింది. ఇన్నాళ్ళూ అనేక కులాలుగా వున్న వాళ్ళందర్నీ శ్రామికులుగానో, పీడితులుగానో చూసిన సజ్జా ఇప్పుడు కూడా పీడితుల్ని కులాలుగా చూడలేకపోతున్నారు. ఈదేశంలో దళిత కులం అనేది ఏదీలేదు. కులపీడనతో సమాజం నుండి వేరు చేయబడిన కులాల సంఘటనకు 'దళిత' శబ్దం ఒక్క ఉమ్మడి పేరుగా పెట్టుకోవడం జరిగిందే తప్ప దళితులుగా పిలవబడుతున్న వాళ్ళందరూ ఒకే కులంకాదు. ఈ కోణంలో మాలల్నీ, మాదిగల్నీ రెండు కులాలుగా చూడాలి తప్ప ఒకే గాటన కట్టేసి ఎన్ని అంతర్గత సమస్యలు ఉన్నప్పటికీ మీరు కలిసి ఉండాలనడం వైరుధ్యం అవుతుంది. ఈ దేశంలో శ్రమ విభజనే కాదు శ్రామికుల విభజన కూడా జరిగిందన్న సత్యాన్ని మరచిపోకూడదు. మాదిగలు తమ తక్షణ సమస్యపై పోరాడటానికి MRPS ను ఏర్పరచుకున్నారు. ఉమ్మడి రిజర్వేషన్ల వలన 'మాదిగలు' ఎక్కువగా నష్టపోతున్నారు కనుక రిజర్వేషన్ విభజన జరగాలని MRPS పోరాటం చేస్తుంది. అంతమాత్రాన అది దళిత ఉద్యమంలో చీలిక అనడం సబబు కాదు. ఏ కులానికి ఆ కులం తమ తక్షణ సమస్యలపై పోరాటం చేయటాన్ని కలిపి చూసినప్పుడు అది చైతన్యమే అవుతుంది గానీ విభేదాలూ, భ్రమలూ తారా స్థాయి చేరుకోవడం కాదు. దళితుల్ని భౌతికశక్తులుగా అభివర్ణిస్తూ సమీక్షకుడు ఒక చారిత్రక తప్పిదం చేశారు. ఏది భౌతిక శక్తి ఏది కాదు అనేది కూడా ఒక్క వాక్యంలో ఆయన రాస్తే ప్రయోజనకరంగా ఉండేది. దళిత కులాల వాళ్ళు తమ తక్షణ సమస్యలపై పోరాటం చేయడం అంటేనే అది కుల నిర్మూలన పోరాటం అవుతుంది. MRPS రాకమునుపు 'కులం' విషయంలో మాదిగలు ఇంత చైతన్యంగా ఉన్నారని ఎవరూ చెప్పలేరు. తమ ప్రయోజనాల కోసం, విముక్తి కోసం లక్షలాది మంది మాదిగలు రాష్ట్రాన్ని కుదుపుతున్న వైనం చూస్తే అది విప్లవం కాదు అనలేం. జీవితాన్ని జీవితంగా గడపడానికి కార్మికులు తమని తాము తెలుసుకుని తాము ఎలా బ్రతకాలో అలా బ్రతకగలిగే సమాజం కోసం ఉద్యమించటం విప్లవం అయినప్పుడు ఈ కులవ్యవస్థలో మాదిగలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం దానిపై ఉద్యమించటం విప్లవం కాకుండా పోదు 'కుల నిర్మూలన'. కులనిర్మూలన అని అట్టలు పట్టుకుని ఊరేగటం, అలా ఊరేగటానికి తమ సమస్యలన్నింటినీ 'త్యాగం' చేస్తూ 'కలిసికట్టు'గా ఉండటం ఎన్నటికీ కులనిర్మూలనా ఉద్యమం కాజాలదు. అనేక జట్లుగా ఒకే తాత్విక దృక్కోణం నుండి పనిచేయడంగా ఈనాటి దళితోద్యమాన్ని అంచన వేయాలి తప్ప దళిత ఉద్యమం చీలికలు పేలికలయిందని అనడం సజ్జాకి తగదు.

వర్గీకరణనేది కలుషిత భావజాలాన్ని ప్రేరేపిస్తుందని సజ్జా అభిప్రాయం. తలలు తెగుతున్నప్పుడు చెవిపోగుల గురించి ఏడవడం సముచితం కాదని కొందరికి అనిపిస్తున్నట్లు, విప్లవ సాహిత్యాన్ని బాలగోపాల్ 'శాడిజం' అన్నందుకు అతనికి దళితకవిత్వం కూడా 'శాడిజం'గానే కనిపిస్తుందన్నట్లు సజ్జా పరోక్షంగా ఎవరి మీదో పెట్టి దళిత సాహిత్యంపై తనకున్న అభిప్రాయం చెప్పడం బాగోలేదు. తలని జీవితానికి ప్రతీక అనుకుని రిజర్వేషన్ విభజనని చెవిపోగులుగా అనుకుంటే చెవిపోగులు సరిగ్గా లేనందువల్లే తలలు తెగుతున్నట్లు అర్థం చేసుకోవాల్సి వుంటుంది. దళిత సమస్యకి మూలమైన కులపీడన, ఆ పీడన కారణంగా అన్ని రంగాల్లోనూ జరుగుతున్న దోపిడీ అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే రిజర్వేషన్ విభజన వెనక తాత్వికత అర్థమౌతుంది.

ఇక 'కొత్త గబ్బిలం' కవితని సమీక్షకుడిగా అంచనా వేయడంలో కూడా సజ్జా చాలా అడుగులు వెనక వున్నారనిపిస్తుంది. గబ్బిలం ఏ లక్ష్యసాధనలో భాగంగా రాజధానికి బయలు దేరాడో వాటి గురించి అవగాహన, అధ్యయన అవసరాన్ని పాటించవలసిన సంయమనం, దాని కోసం వెచ్చించ తక్కువగా చెప్పటం జరిగింది అని సజ్జా అభిప్రాయపడ్డారు. అయితే ఒక కవి తన కవితకు కాన్వాస్ ఎలా తీసుకున్నాడో సమీక్ష చేసే ముందు సమీక్షకుడు గ్రహించాలి. 'దండోరా' ఎట్లా వర్తమాన రాజకీయ, సాంఘిక పరిస్థితుల్ని విశ్లేషిస్తూ కవి తన హైదరాబాద్ యాత్రను కవిత్వం చేశాడు. ఇది ఒక రకమైన ఆధునిక కవితా నిర్మాణ పద్ధతి. ఇట్లా వున్న అంశాల్ని వివరిస్తూ చెప్పాల్సిన అంశాల్ని తక్కువగా ప్రస్తావించటం ద్వారా ఆ వస్తువు విశాలత్వాన్ని కవిత్వం చేయడం గత కాలంలో చాలామంది చేసినా కవిగా ఎండ్లూరి సుధాకర్ తన కొత్త గబ్బిలంలో మాత్రం ఎంతో ప్రతిభావంతంగా ఆ పద్ధతిని వాడుకోవడం సమీక్షకుడు అర్థం చేసుకుంటే బాగుండేది. ఇరవై ఎనిమిది పేజీలు వున్న కావ్యానికి మూడు సంవత్సరాల కాలం తీసుకున్నాడని అందుకు మూలం ఈ మూడేళ్ళలో నడిచిన పోరాటాలు మాత్రమే సమాధానం అవుతాయని తొలుత అభిప్రాయపడిన సజ్జా పిదప అధ్యయన అవసరాన్ని కవి పాటించలేదనటం వైరుధ్యం అయ్యింది. కొత్త గబ్బిలం ఉద్యమాని కన్నా ఒక అడుగు వెనుక వున్నదని అభిప్రాయ పడటానికి సమీక్షకుడికి లక్ష్యేతర విషయాల ద్వారా లక్ష్యాన్ని వివరించటమనే సాహిత్య రచనా విధానం తెలియక పోవడమే కారణమా అనిపిస్తుంది.

మొత్తం మీ్మద కొత్త గబ్బిలంపై అరుణతారలో సమీక్షించిన సజ్జా దళిత ఉద్యమం - అంబేద్కరిస్టు సాహిత్యంపై లోతుగా అధ్యయనం చేశాకే విమర్శ రాయడం మంచిదేమో ! లేకుంటే స్నేహంగా వుండాల్సిన సందర్భంలో అపార్థాలు వచ్చే అవకాశం వుంటుంది. జీవితం నుండి రచన వస్తుందే తప్ప, రచనలు జీవితాల్ని సృష్టించవు. ఒక పుస్తకాన్ని సమీక్షించేటప్పుడు ఆ పుస్తకం పరిధిలోకి విమర్శకుడు వెళ్ళాలి తప్ప తన పరిధిలోకి పుస్తకాన్ని తెచ్చుకోవడం తగదు.

- మద్దూరి నగేష్‌బాబు.

సమీక్షపై విమర్శకు - జవాబు

జనవరి - ఫిబ్రవరి సంచికలో ఎండ్లూరి సుధాకర్‌గారి "కొత్తగబ్బిలం" అనే సుదీర్ఘ కవితను నేను సమీక్ష చేయటం జరిగింది. ఆ సమీక్షను "గాడితప్పిన విమర్శ"గా అభివర్ణిస్తూ మద్దూరి నగేష్‌బాబు అరుణతారకు వ్రాసిన లేఖకు వివరణ ఇవ్వవలసిందిగా సంపాదకులు కోరగా నేను చేసిన సమీక్షపై వచ్చిన విమర్శకు వివరణ వ్రాస్తున్నాను.

ఎంత స్పష్టంగా చెప్పినా కొందరు తమకు వచ్చినట్టుగానే అర్థం చేసుకుంటారని ఈ లేఖ తెలియచేస్తుంది. నేను చేసిన సమీక్షను విమర్శగా అర్థం చేసుకోవటంతోనే మద్దూరి ఆలోచనా ధోరణి పెడ అర్థాల్ని సృష్టించడం ప్రారంభమైంది.

ఎండ్లూరి సుధాకర్‌గారు దళిత కవుల్లో నిస్సంకోచంగా ప్రథమశ్రేణి కవుల్లో ఒకరు. ఈ "కొత్త గబ్బిలం" రిజర్వేషన్ వర్గీకరణ పోరాటం నుండి పుట్టిన తొలిబిడ్డ. ఇది వర్తమాన సంఘర్షణలకు ఒక నిలువుటద్దం. ఈ వాస్తవాన్ని నా సమీక్షలో నేను బలోపేతం చేసే ప్రయత్నమే చేశాను.

ఇక ఈ సమీక్షను "గాడి తప్పిన విమర్శ"ను చేసిన అంశంలోకి వస్తే, ఎన్నో అపార్థాలూ - నేను నా సమీక్షలో ఎక్కడా అనని మాటలూ - వాటి పెడర్థాలు ఎక్కువగానే చోటు చేసుకున్నాయి. అందువలన వాటి వివరణలు ఇస్తూ సమీక్షలోని ఆ యా భాగాల్ని, ఆ యా సందర్భాలలో మళ్లీ యథాతథంగా వివరణ కోసం మీ ముందుంచే ప్రయత్నం చేస్తాను. అప్పుడే మద్దూరి నగేష్‌బాబు చేసిన "గాడి తప్పిన విమర్శ" ("గాడి తప్పడానికి సమీక్ష ఏ రకమైన వాహనమో మరి !) అర్థవంతమైనదో కాదో తేలుతుంది.

1) దళిత ఉద్యమాన్ని "ఒక పులి - నాలుగు ఎద్దులు"గా సమీక్షకుడు ప్రకటించటం అది పాక్షిక దృష్టి అవుతుంది అని వ్రాశారు మద్దూరి.

పై వాక్యాలు ఇచ్చే అర్థంలో నేను నా సమీక్షలో పై పోలిక చేయలేదు. ఇదుగో ఆ పేరాను మరోసారి చిత్తగించండి.

"ఒక దశాబ్దం కాలం క్రితం భూస్వామ్య బ్రాహ్మణీయ భావజాల పీడనలకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవ పోరాటాల నేపథ్య రూపంలో మొదలైన దళిత సాహిత్యం నేడు ఎబిసిడిల వర్గీకరణ పోరాటం బలోపేతం అయ్యేసరికి, అప్పటివరకు తాము ఉమ్మడిగా ఎదుర్కొన్న శత్రువు ముందు "ఒక పులి, నాలుగు ఎద్దుల కథ" చందంగా పరిస్థితులు నేడు మార్పు చెందాయి." అని వ్రాయటంలో మద్దూరి లేవనెత్తిన అర్థం వచ్చే ధోరణి ఎక్కడుంది ? ఇందులోని నీటిని పాతిపెడుతూ, తప్పుడు అర్థాన్ని గోచరించేలా సందర్భం మొత్తాన్నుండి తనకు కావల్సినంత వరకు వేరు చేయటం, తాము కోరుకునే అర్థం వచ్చేలా కొన్ని పదాల్ని ఉన్నదానిలో నుండి కత్తిరించటం వ్యక్తిత్వం కలిగినవారు చేయదగిన పనేనా ?

2) మాదిగలు తమ తక్షణ సమస్యపై పోరాటానికి యం.ఆర్.పి.ఎస్. ను ఏర్పరచుకున్నారు. ఉమ్మడి రిజర్వేషన్ల వలన "మాదిగలు' ' ఎక్కువగా నష్టపోతున్నారు. కనుక రిజర్వేషన్ విభజన జరగాలని యం.ఆర్.పి.ఎస్. పోరాటం చేస్తుంది.'అంతమాత్రాన అది దళిత ఉద్యమంలో చీలిక అనడం సబబుకాదు" అని మద్దూరి వాపోతున్నారు.

మాదిగ రిజర్వేషన్ ఉద్యమం పట్ల నగేష్ బాబుకు ఇంత మంచి అంగీకారం ఉన్నందుకు చాలా సంతోషం. అయితే ఇక్కడే మరో విషయం, విరసం తన గొంతుని ఈ ఉద్యమ ప్రారంభ దశనుండీ అదే వేదికల నుండీ రాష్ట్రవ్యాపితంగానే మద్దతును జత కలిపింది. ఈ ఉద్యమానికి దాదాపు వ్యతిరేకంగానూ, సమాంతరంగానూ దెబ్బతీసే విధంగా ఎదురు ఎవరు నిలబడ్డారో వారి ఆలోచనలను ఖండించవలసిన నైతిక బాధ్యత నగేష్‌బాబు వంటి వారిమీదనే వుంది.

ఇక ఈ దళిత ఉద్యమంలో "చీలిక" అనే పదం వాడిన సందర్భం సమీక్ష మొత్తంగా చూసినా ఎక్కడా లేనేలేదు. మరి నేను అనని పదాలు అన్నట్టుగా నాపై ప్రయోగించటం ఏ ఉద్యమ సాహిత్య ప్రయోజనాన్ని ఆశించి మద్దూరి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు ?

3) "భ్రమలూ, విభేదాలూ పదాలు వచ్చిన పేరాను పరిశీలించండి.

"శతాబ్దాల గతచరిత్రలో మూతికి ముంతలు కట్టి, ముడ్డికి తాటాకులు కట్టి ఊరికి దూరంగా విసిరేసిన బ్రాహ్మణీయ విషదంష్ట్రాల చిక్కి నలిగిపోయిన బతుకుల్లోని ఇన్నేళ్ల ఆవేదన, ఆక్రందనలకు దళిత సాహిత్యం నుండి ధిక్కార ధోరణులు పుట్టి, అవి ఒక నిర్దిష్ట రాజకీయ తాత్విక భూమిక ఏర్పడవలసిన సందర్భంలో భ్రమలూ - విభేదాలూ తారాస్థాయికి చేరుకోవటం కనిపిస్తుంది. ఇది భౌతిక శక్తుల్లోని అనైక్యత వల్ల ఏర్పడిన ఒక ప్రత్యేక పరిస్థితి. దీన్ని అధిగమించలేని బలహీనత ఈ కొత్త గబ్బిలంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంద"ని అన్నాను.

ఇక్కడ దళిత నాయకత్వ నడకను గుర్తు చేశాను. ఈ భ్రమలూ, విభేదాలు ప్రస్తుత ఎలక్షన్ సందర్భంలోనైతే మరీ స్పష్టంగా దర్శనమిస్తుంది. సజీవ రచనలకు ప్రేరణ ఇచ్చే భౌతిక శక్తుల మధ్య ఉన్న ఈ వైరుధ్యాల్ని "కొత్త గబ్బిలం" అయినా అధిగమిస్తే చూడాలనుకున్నాను. అయితే ఇలా కోరుకోవటం నేను చేసిన చారిత్రక తప్పిదంగా మద్దూరి సూత్రీకరించడం, ఏ పోస్టు మోదర్నిజం యొక్క అంచనాలో కావచ్చు. ఈ ఆలోచనలు పీడితుల మధ్యన అనైక్యతను నెలకొల్పుతున్నది. ఈ క్రింది పేర అందుకు చక్కని ఉదాహరణ.

4) ఏ కులానికి ఆ కులం తమ తక్షణ సమస్యలపై పోరాటం చేయటాన్ని కలిపి చూసినప్పుడు అది చైతన్యమే అవుతుంది గానీ విభేదాలూ, భ్రమలూ తారాస్థాయికి చేరుకోవటం కాదు. దళితుల్ని భౌతికశక్తులుగా అభివర్ణిస్తూ సమీక్షకుడు ఒక చారిత్రక తప్పిదం చేశారు. ఏది భౌతికశక్తి ఏదికాదు అనేది కూడా ఒక్క వాక్యంలో ఆయన రాస్తే ప్రయోజనకరంగా వుండేది" అని మద్దూరి సెలవిచ్చారు.

ఇక్కడ మద్దూరికి దళిత వ్యతిరేక ధోరణులు ఎంత స్పష్టంగా ఉన్నాయో బయట పడుతుంది. ఏ కులానికి ఆ కులం, ముఖ్యంగా పీడిత కులాలు విడివిడిగా ముందు పోరాటం చేస్తుంటే, ఈయన వాటి మొత్తాన్ని ఎందుకు కలుపుతారో తెలియదు గానీ, వాటిని కలిపి చూసి, అది చైతన్యంగా నిర్ణయిస్తారు. ఇది నేల విడిచి సాము చేయటం కాక మరేమిటి ? పోరాటం కలిసి చెయ్యాలో వద్దో, ఆ చేసే పోరాటం యొక్క అవసరాన్ని బట్టి ఆ నిర్ణయాలు తీసుకుంటారు. అంతేగానీ ముందే వేరు వేరుగా చేస్తారంటే అది సరైన అవగాహనే కాదు. మద్దూరి చేసిన ఈ సూత్రీకరణే దళిత వర్గీకరణ పోరాటాన్ని తప్పుగా అర్థం చేసుకొనేలా చేస్తుంది. వర్గీకరణ విభజన జరగాలని ఒక సెక్షన్ పోరాడుతుంటే, దాన్ని ఏదో విధంగా నీరుగార్చాలని మరో సెక్షన్ తెరమీది కొచ్చింది., ఈ రెంటినీ కలిపి దళిత చైతన్యంగా మద్దూరి అభివర్ణించగలరా ?

"ఇటువంటిదే మరో విడ్డూర ధోరణి చూడండి."

5) "కులనిర్మూలన అని అట్టలు పట్టుకొని ఊరేగటం, అలా ఊరేగటానికి తమ సమస్యలన్నింటినీ "త్యాగం" చేస్తూ కలిసికట్టుగా ఉండటం ఎన్నటికీ కులనిర్మూలనా ఉద్యమం కాజాలదు.

కుల నిర్మూలన పట్ల అంకితభావంతో పనిచేస్తూ ఆయా ప్రజా సంఘాలు జరుపుతున్న పోరాటాల్ని, త్యాగాల్ని ఇంట్లో కూర్చొని రాతలకే పరిమితమైన ఒక దళితకవి ఇంత తేలిక భావంగా పై వ్యాక్యాలు వ్రాయటం, ఆయా కుల నిర్మూలన సంఘాలు చిరకాలం గుర్తుంచుకుంటాయనుకుంటాను.

చివరిగా ఒక సమీక్ష పరిధిలో సిద్ధాంత చర్చ చేయాలనుకోవటం వివేచనతో కూడిన ఆలోచన కాదు. స్నేహాన్ని ఆశించేవారు ఇలా సమీక్షను పూర్తిగా వక్రీకరించాలనుకోరు. అధ్యాయనం ఏ ఒక్కరి సొత్తూ కాదు. కొత్త గబ్బిలాన్నీ, సమీక్షనూ ఇప్పుడు మళ్ళీ చదవగలరనుకుంటాను. నిజమైన స్నేహానికి దారులు వేస్తూ కలుద్దాం.

- సజ్జా వెంకటేశ్వర్లు

విరసం విశేషాలు

వర్గపోరాట సాధనంగా సాహిత్య విమర్శను పదునెక్కించడంలో భాగంగా జరిగిన సాహిత్య విమర్శ వర్క్‌షాప్

మే నెల 8, 9, 10 తేదీల్లో కర్నూలు జిల్లా మహనందిలో సాహిత్య విమర్శ వర్క్‌షాప్ జరిగింది. కామ్రేడ్ కె వి ఆర్ ప్రాంగణంలో 8వ తేదీ ఉదయం 10.30 గంటలకు విరసం అధ్యక్షులు చెలసాని ప్రసాద్ పతాకావిష్కరణ చేయడంతో వర్క్‌షాప్ ప్రారంభమైంది. అనంతరం కా॥ చెలసాని ప్రారంభోపన్యాసం చేశారు. విప్లవ సాహిత్య విమర్శరంగంలో కొత్త తరాన్ని తర్ఫీదు చేయడం కోసం యిలాంటి వర్క్‌షాప్‌లు అవసరం. విరసం చాలా ఏళ్ళ కిందట నెల్లూరు జిల్లాలో సాహిత్య విమర్శ వర్క్‌షాప్ నిర్వహించింది. ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడు జరుగుతున్నది. సాహిత్యాన్ని ప్రేమించగలిగే వాళ్ళే సాహిత్య విమర్శలో కృషి చేయగలుగుతారని కామ్రేడ్ ప్రసాద్ అన్నారు. మార్క్సిస్టు సాహిత్య విమర్శలో ఇప్పటిదో నెలకొల్పిన ప్రమాణాలను మరింతగా అభివృద్ధిపరచడం, సాహిత్యంలో మంచి చెడ్డలనూ, ప్రజా అనుకూల వ్యతిరేకతలనూ విశ్లేషించి వేరు చేయడం ద్వారానే నూతన సంస్కృతికి విమర్శకులు దోహద పడతారు. వర్గపోరాటం ద్వారా సమాజాన్ని మార్చాలనుకునే వాళ్ళు ఈ పని మరింత బాధ్యతగా, రాగద్వేషాలకు అతీతంగా సమాజ సాహిత్య సంబంధాల ప్రాతిపదికపై విమర్శ చేయవలసి ఉంటుందని చెప్పారు.

తర్వాత మొదటి పాఠం 'తెలుగు సాహిత్య చరిత్ర' పై విరసం సభ్యుడు కామ్రేడ్ ఎం. గంగాధర్ ఉపన్యసించారు. తెలుగు సాహిత్య తొలినాళ్ళనుండి నేటి దాకా వచ్చిన అన్ని విప్లవాలను వివరిస్తూ, ఈ అన్నింటికీ నవజావే భూమికగా పనిచేస్తూ వచ్చింది. వ్యవస్థాగతంగా వచ్చిన ఆర్థిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఉద్యమాల నేపథ్యంలో తెలుగు సాహిత్య పరిణామాన్ని, చరిత్రను పరిశీలించవలసి ఉంటుందని, దానికి సంబంధించిన వివరణ అందించారు. తెలుగు లిఖిత సాహిత్యం ప్రారంభ కాలం నుండి ఇవ్వాళ దళిత స్త్రీ, ముస్లిం సాహిత్య ధోరణుల ద్వారా అన్నింటినీ సమాజ సాహిత్య సంబంధాల్లో భాగంగా చూడాలి. ఆయా కాలాల సామాజిక స్థితిగతులను ప్రధానంగా పాలకవర్గాల భావజాలన్ని సాహిత్యం ప్రతిబింబించటంతో పాటుగా, వాటికి వ్యతిరేకంగా అప్పటి చారిత్రక పరిమితుల్లో నైనాసరే నూతన విలువలను ప్రజానుకూలతను కూడా తెలుగు సాహిత్యం ప్రతిబింబించింది అన్నారు. పాఠం తర్వాత జరిగిన చర్చల్లో ప్రధానంగా దళిత, స్త్రీ ధోరణులను ముందుకు తెచ్చిన సామాజిక కారణాలపై అది బలహీనపడటానికి కారణమైన వాటి పరిమితులపై, బలహీనతలపై చర్చ జరిగింది. అట్లాగే సామాజిక చరిత్రకు సాహిత్య చరిత్రకు ఉన్న సంబంధంపై కూడా చర్చా జరిగింది. 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు 'సాహిత్య విమర్శ చరిత్ర' అనే అంశంపై కామ్రేడ్ ఎన్. వేణుగోపాల్ ఉపన్యసించారు. ప్రాచీన సాహిత్య విమర్శ దగ్గరి నుండి, మార్క్సిస్టు సాహిత్య విమర్శ దాకా సాహిత్యాన్ని చూచే దృష్టికోణం మారుతూ వచ్చింది. రూప పరముల లో విమర్శ స్థానంలో ఆధునిక యుగం ప్రారంభమయ్యాక సామాజిక నేపథ్యం గల విమర్శ ముందుకు వచ్చింది. తెలుగు మార్క్సిస్టు సాహిత్య విమర్శకుల్లో చంద్రం, సుందరయ్య ఆద్యులని చెప్పవచ్చు. అభ్యుదయ సాహిత్యంపై ప్రామాణికమైన మార్క్సిస్టు విమర్శ చేసిన వారిగా వుచ్చలవల్లి సుందరయ్యను గుర్తించాలి. సాహిత్యంలో ప్రజాపంథా చర్చ అప్పుడే మొదలయింది. మార్క్సిస్టు వ్యతిరేకి అయినప్పటికీ కట్టమంచి రాసిన సాహిత్య వ్యాసాల్లో స్వీకరించదగ్గ అంశాలున్నాయి. రారా, కొ. కు., మొదలయిన వారు అభ్యుదయ సాహిత్య విమర్శను అభివృద్ధిపరిచారు. అయితే విప్లవోద్యమం వచ్చే దాకా మార్క్సిస్టు సాహిత్య విమర్శ కరువై అలంకర శాస్త్ర ప్రభావం పూర్తిగా తొలగిపోలేదు.

విరసం ఏర్పడిన తర్వాత మార్క్సిస్టు సాహిత్య విమర్శకు ఒక స్పష్టమైన తాత్విక శాస్త్రీయమైన విమర్శ పరికరాలు రూపొందాయి. విప్లవ సాహిత్య విమర్శకులు గత కాలపు ఫ్యూడల్ సాహిత్య విమర్శ ప్రమాణాలను, భావ జాలాన్ని రివిజనిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని ఓడించడం లక్ష్యంగా మార్క్సిస్టు సాహిత్య విమర్శ కొనసాగింది. దీనికోసం విరసం విమర్శకులు ప్రధానంగా సాంప్రదాయ, రివిజనిస్టు సాహిత్యకారులతో జరిగిన వాదవివాదాల్లను కోర్టు ప్రకటనలను, బహిరంగ ఉపన్యాసాలను ఉపయోగించుకొని విలువైన రచనలు చేశారు. అంతర్గతం విప్లవోద్యమంలో, విరసంలో జరిగిన చర్చల్లో కూడా మార్క్సిస్టు సాహిత్య విమర్శకు ప్రమాణాలు రూపొందించారు. అన్ని సందర్భంలో తన ఉపన్యాసంలో వివరించారు. అనంతరం రాత్రి 8 గంటలకు చర్చ మొదలైంది. మార్క్సిస్టు సాహిత్య విమర్శ రంగం ప్రస్తుతం ఉన్న స్థితి గురించి, సాధించవలసిన లక్ష్యాల గురించి రాత్రి పొద్దుపోయేదాక సభ్యుల మధ్య చర్చ జరిగింది. మరుసటి ఉదయం 10 గంటలకు కామ్రేడ్ చెంచయ్య 'ప్రాచీన సాహిత్య విమర్శ' అనే అంశంపై పాఠం చెప్పారు. పాఠకుడు కూడా విమర్శకుడే. తాను చదివిన రచనపై అభిప్రాయాలు, గుణదోషాలు వ్యక్తం చేయడం ద్వారా సాహిత్య విమర్శ చేస్తాడు. ప్రతి కవి కూడా తన కావ్యానికి ముందు తాను ఎందుకోసం రాస్తున్నదీ చెప్పుకుంటాడు. కుకవినింద, సుకవిస్తుతి అనే శీర్షికలో సాహిత్యంపై తన అభిప్రాయాలు చెప్పుకుంటారు. యిదంతా ఒక రకంగా సాహిత్య విమర్శే. ప్రాచీన సాహిత్య విమర్శలో మొత్తంగా రూపపరమైన చర్చే జరిగింది. రస సిద్ధాంతం, అలంకరశాస్త్రం రూపానికి సంబంధించిందే. విమర్శకులు తమ పాండిత్యాన్ని ప్రదర్శించుకోవడం కోసం అలంకర శాస్త్రంలో రకరకాల ఎక్సర్ సైజులు చేశారు. అయినా యిందులో వస్తుగత విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడానికి కంగారు పడనవసరం లేదు అని అలంకారశాస్త్రంలో ప్రముఖులైన వారు ఎన్నో అభిప్రాయాలు చెప్పిన అది ఫ్యూడల్ రాజరిక భావజాలాన్ని ప్రతిబించి, విశ్లేషించిదే అని వివరించారు.

9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రొ॥ రాచపాళం చంద్రశేఖర్‌రెడ్డి ఆధునిక సాహిత్య విమర్శపై పాఠం చెప్పారు. చెంచయ్యగారు చెప్పిన పాఠానికి కొనసాగింపుగా తన పాఠం ఉంటుందని ప్రాచీన సాహిత్య విమర్శకు ఏ ఏ పరికరాలయితే ఉన్నాయో వాటికి బలమైన పరికరాలకు ఆధునిక విమర్శ రూపొందించుకుంది. ఆధునిక యుగం ప్రారంభమై సమాజంలో వినిపించిన నూతన భావాలు సాహిత్య ప్రభావాన్ని మార్చింది. సాహిత్యంలో సమాజ జీవిత చరిత్రలో గతని కంటే భిన్నంగా కొనసాగింది. సాహిత్య విమర్శకూడా ఈ నూతన విలువలను సంతరించుకుంది అని ఒక విలువ ప్రాచీనకాలంలో ఎట్లా ఉండేది. అది అప్పటి సాహిత్యంలో ఎట్లా ప్రతి ఫలించింది వివరిస్తూ అది ఆధునిక సమాజ, సాహిత్యాల్లో ఎట్లా ఉన్నదీ పోల్చుతూ వివరించారు. అటు తర్వాత జరిగిన చర్చలో ఆధునికత అంటే ఏమిటి ? ఆధునిక సాహిత్య విమర్శ పరికరాలు ఎట్లా ఉపయోగించుకోవడం గురించి విస్తృతంగా చర్చ జరిగింది.

10వ తేదీ ఉదయం మార్క్సిస్టు సాహిత విమర్శ కా॥ చెలసాని పాఠం చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులందరూ సాహిత్య పాఠకులు సాహిత్యకారులు మాత్రమే గాక ఎంతో కొంత విమర్శ కూడా ఏదో ఒక సందర్భంలో చేశారు. కమ్యూనిస్టు పార్టీకి సాహిత్యరంగంలో ఒక స్పష్టమైన పరిధి ఉండటమే. మార్క్సిస్టు సాహిత్య విమర్శలో ప్రధానంగా స్థలం, కాలం చాలా ముఖ్యమైనవి. వస్తుశిల్పాలు సంబంధం పట్ల మార్క్సిస్టుల అభిప్రాయాల గురించి వివరించారు. లెనిన్ కంటే ముందు మార్క్సిస్టు సాహిత్య సిద్ధాంతంలో కృషి చేసిన వారి నుండి తర్వాత కాలంలో చాలా స్వీకరించడం జరిగింది. స్థల, కాలాలు పరిగణనలోకి తీసుకోకుండా సాహిత్యాన్ని పరిశీలించడం మార్క్సిస్టు వ్యతిరేకం. మార్క్సిస్టు సాహిత్య విమర్శ అంటే సామాజిక విమర్శ అనే అర్థం. సమాజిక జీవితంలోని వైరుధ్యాలను సాహిత్యం ప్రతిఫలిస్తుంది వైరుధ్యాల విశ్లేషణకు, సామాజిక ఆర్థిక, రాజకీయ చారిత్రక నేపథ్యానికి మార్క్సిస్టు సాహిత్య విమర్శలో కీలకమైన స్థానం ఉంటుంది అని వివరించారు.

10వ తేదీ మధ్యాహ్నం వర్క్‌షాప్ రివ్యూ జరిగింది. వర్క్‌షాప్‌కు విద్యార్థులు 20 మంది, మరో 20 మంది ప్రతినిధులుగా వచ్చారు. విద్యార్థులకు నిర్వాహకులు సాహిత్య విమర్శకు సంబంధించిన ఒక ప్రశ్నపత్రం ఇచ్చారు. కొన్ని కవితలు, రెండు కథలు యిచ్చి విమర్శ రాయమన్నారు. వీటి మధ్య వచ్చిన సమాధానాలపై కామ్రేడ్ వేణు సవివరమైన అంచనా అందించారు. ఇలా ప్రశ్నపత్రం విమర్శ కోసం రచనలు యివ్వడం వల్ల వర్క్‌షాప్‌లో మంచి ఫలితాలు వస్తాయని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. వర్క్‌షాప్ కార్యక్రమాలు రూపొందించడంలో నిర్వాహకులు యింకా జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచనలు వచ్చాయి. దీని కొనసాగింపుగా మరో వర్క్‌షాప్ నిర్వహించడం అవసరమని సూచించారు. మహనంది ప్రశాంత వాతావరణం, నన్నీటి స్నానాలు, రాత్రిళ్ళు పొద్దుపోయేదాకా చర్చలు వర్క్‌షాపుకు హాజరైన వారందరిని ఆహ్లాదపరిచాయి.

శ్రీకాకుళ భూషణం

కృష్ణాబాయి

ప్రసాద్

చెట్లు అలిసిపోయినా గాలి వీస్తూనే వుంటుంది. నేల దుమ్ములో ధూళిలో, నీళ్ళు పారడంలో, అలలు రేగడంలో, గులకరాళ్ళు దొర్లడంలో, కీచురాళ్ళ సవ్వడుల్లో, కోనల్లో, కనుమల్లో గాలి వీవనలుంటాయి. ఇవన్నీ కొండగాలిలో లీనమవుతాయి. అలా అన్నింటినీ విలీనం చేసుకొని మే 21న ఏ దూరా తీరాలకో రహస్తీరాలకో వెళ్ళిపోయాడు మేరంగి భూషణం (1938 - '99)

అతనిది చినమేరంగి. కాని నిజానికి అదే పెద్దది - పెదమేరంగి కన్నా. అలాగే మేరంగి ఇప్పుడు విజయనగరం జిల్లాలో వున్నా, ఒకప్పుడు శ్రీకాకుళం జిల్లాలోదే. భూషణం నేల మీద పడి కళ్ళు తెరిచినప్పటినుంచీ కన్నుమూసి మళ్ళా నేలలో కలిసేంతవరకూ జీవితమంతా మేరంగిలోనే గడిపాడు. పుట్టిందీ పెరిగిందీ చదివిందీ ఉద్యోగం చేసిందీ ఉద్యమాల్లో పాల్గొందీ అన్నీ మేరంగిలోనేనని చెప్పొచ్చు. ఆ వూరూ, దాని పరిసరాలూ, అక్కడి జనం, వాళ్ళ బతుకులూ, వెతల కతలూ, ఉద్యమం అటుపోటులు - అన్నీ భూషణానికి కొట్టిన పిండి. మేరంగిలో వుంటూనే మొత్తం ప్రపంచాన్ని అర్థం చేసుకున్నాడు. పార్వతీపురం, గుమ్మలక్ష్మీపురం ఆ చుట్టుప్రక్కల ప్రాంతమంతా మేరంగిగానే వుండేది భూషణానికి. అదే అతని కార్యస్థానమైనా ఇంటి వూసుపట్టేది కాదతనికి. మాయామర్మం తెలీని ఇల్లాలు ఉమ ఇంటినీ పిల్లల్నీ ఎలాగో సంబాళించుకునేది.

ఉద్యమం తొలి దశనుంచే అతను వుద్యమజీవి అని చెప్పొచ్చు. ఉపాధ్యాయ ఉద్యమం (ఎ.పి.టి.ఎఫ్.)తో మొదటి నుంచీ ముడిపడే వున్నాడు. 'ఉపాధ్యాయ' పత్రిక నిర్వహణలో అతని కాలూ, చెయ్యీ, శ్రమ కూడా ఇమిడి వున్నాయి. శూలపాణి పేరుతో గేయాలు రాసేవాడు.

జీవితపు లోతులు తెరచి చూసినవాడు భూషణం. అందుకనే అతని రచనల్లో వాటిని మనం తాకగలం. అతనికున్న అపారమైన అనుభవ జ్ఞానాన్ని వుద్యమాలతో మేళవించాడు. తన దృక్పథంతో జోడించాడు.

భూషణం నిండుకుండ. డాబూదర్పం మచ్చుకు్కూడా లేవు. బాగా ఎరగని వాళ్ళు అతనిది 'అతి వినయం' అనుకునే ప్రమాదం కూడా వుంది. ఎక్కడ ఎప్పుడు మాట్లాడినా శ్రీశ్రీ, కొకు, రావిశాస్త్రి, కారాలకి నమస్కార బాణాలు వేసి మరీ మొదలు పెట్టేవాడు. తనకేమీ తెలీదంటూనే వీళ్ళ గురించి ఎన్నో కతలు చెప్పేవాడు. శ్రీకాకుళ ఉద్యమం దగ్గర కొచ్చేసరికి సుబ్బారావు పాణిగ్రాహినీ వెంపటాపు సత్యాన్ని మన గుండెల్లో నిలబెట్టేవాడు. వాళ్ళని గురించి అతను చెప్తూంటే గంటల తరబడి వినాలనిపించేది. అంతేకాదు, భూషణానికి పల్లె పాటలూ బాణీలూ జానపద కళారూపాలు ప్రాణప్రదం. ఏనాటి నుంచో జనంలో పాదుకుపోయిన ఈ కళారూపాల మీదా, కథలు గాథల మీద అతని కెంతో పట్టు వుంది. ఎప్పుడో గాని బయట పడేవాడు కాదు. ఇన్నీ తెలిసీ ఇన్నీ చెప్పీ కూడా తను పల్లెటూరి బడి పంతుల్నేననీ, ఇదంతా గురువులు శ్రీశ్రీ, కొకు, రావిశాస్త్రి, కారాల భిక్షేనని అనేవాడు. మిత్రులతో ఇష్టాగోష్టిగా మాట్లాడినా, సాహిత్య సమావేశాల్లో నోరిప్పినా, బహిరంగ సభల్లో విజృంభించినా భూషణం ధోరణి ఇదే. ఇవన్నీ వినీ చూసిన ఒక సాహిత్య పరిశోధకుడు 'ఈయనలో *Powerful modesty* వున్నద'ని పరమసత్యం చెప్పాడు.

భూషణం పల్లెటూరి పేదల మధ్య బతికాడు. పీడితుల్ని ప్రేమించాడు. మనుషుల మధ్య అసమానతల్నీ ఎడుగు దిగుడుల్ని బాగా ఆకళించుకున్నాడు. తన రచనల్లో వీటినే చిత్రీకరించాడు. కలిమిలేముల తేడాలు కల్లోగూడా మర్చిపోయే వాడు గాదు. ఊహా లోకాల్లో తేలిపోవడం భూషణానికి సరిపడని సంగతి.

'జండాలుచ్చుకుని మీటింగు లెట్టీ పాటలు పాడితే మాటలకి పాటలకి ఓట్లేవరిస్తార్లే అని వూరుకున్నాం.'

ఆకలియాత్రలు చేస్తే అళ్ళే శోషొచ్చి పోతార్లే అని పల్లకున్నాం.

అర్జీలూ మహజర్లు ఇస్తే అయ్యి చూసే ఆఫీసర్లు మనోళ్ళే గదా అని ధీమాగా వున్నాం.

కాని రోడ్డెక్కి బొడ్డో చెయ్యేసి 'ఈ నేల మాది కాదా' అని తిరగబడ్డప్పుడు తుపాకులుచ్చుకుని కాల్చాం.

అళ్ళు ఎదురు తిరిగితే మనం పరుగుచ్చుకుని పోలీసుల పంచన చేరాం."

ఈ రకంగా శ్రీకాకుళ ఉద్యమం ఎలా పుట్టి పెరిగిందో, ఏయే దశలు గడిచిందో భూషణానికి బాగా తెలుసు. ఎదుగుతున్న వుద్యమం, పెచ్చు పెరుగుతున్న ప్రభుత్వ నిర్బంధం, గిరిజనుల పోరాట పటిమ - ఇవన్నీ ఆయన రచనల్లో కళ్ళక్కడతాయి. శ్రీకాకుళ ఉద్యమానికి ముందూ వెనకా కూడా కథలు చాలా వచ్చాయి. తెలుగు సాహిత్యంలో వాటిస్థానం కూడా పదిలమైనదే. అయితే శ్రీకాకుళ ఉద్యమం రూపురేఖల్ని చిత్రించిన తొలి నవల 'కొండగాలి'. ఇది 1974 నాటికే వెలువడింది. అందుకే అతన్ని చాలామంది కొండగాలి భూషణం అనే పిల్చుకుంటారు. శ్రీశ్రీ అంటే సరాసరి 'శ్రీకాకుళ భారతానికి వ్యాసుల వారు మన భూషణమే' నన్నాడు. ('కొండగాలి' ముందు మాటలో). 'కొండగాలి'లో గిరిజనుల బతుకులున్నాయి, బాధలున్నాయి, వాళ్ళ బలిదానాలున్నాయి. వాళ్ళని పీల్చి పిప్పి చేసిన మైదానం షావుకార్ల మాయలున్నాయి. భుజం మీద తుండుగుడ్డతో కొండలెక్కి, కొండోళ్ళని కుచేలుల్ని చేసి తాము కుబేరులుగా మారిన వాళ్ళూ భూషణానికి తెలుసు. ఆ జాతి వాడే షావుకారు సొండి సాంబయ్య. వాడి బతుకుని కొండగాలిలో ఎండగట్టాడు భూషణం. తెల్లబట్టలోళ్ళ మీద గిరిజనుల అపనమ్మకాన్ని కూడా బాగా చిత్రించాడు. ఇక్కడే గిరిజన సంఘాలు, రాజకీయ నాయకత్వం, వీటి తలమానికంగా 'గురువు' దూసుకొచ్చింది. వీళ్ళంతా కొండలెక్కి ఆ గాలికి అగ్నిలా తోడ్పడి పోరాటాల బాటలో దివిటీలు వెలిగించారు. ఇదంతా ఒక్క రోజులో జరిగింది కాదు. ముందు నీళ్ళధార సంఘాలు పెట్టారు. తర్వాత గిరిజనుల్ని కూడగట్టారు. వాళ్ళకి

మిగతా 48వ పేజీలో....

BCL



హెమింగ్‌వే శత జయంతి

కె వి ఆర్. అన్నట్టు బ్రతుకులోనూ, చావులోనూ ప్రమాదాలను వర్ణించి, రక్తాన్ని చిత్రించి, ఆయుధాల్ని కీర్తించిన అద్భుత వ్యక్తి ఎర్నెస్ట్ హెమింగ్‌వే శత జయంతి సన్నాహాలు మొదలయ్యాయి. 1925లో హెమింగ్‌వే ప్రథమ రచన "ఇన్ అవర్ టైం" సరి కొత్త శైలిలో నడిచింది. అ మరుసటి సంవత్సరమే ఇటాలియన్ యుద్ధరంగ భావంతో 'ది సన్ ఆల్సో రైజెస్' ప్రచురించాడు. "డెత్ యిన్ ద ఆఫ్టర్ నూన్" రాసే నాటికి రాజకీయాల మీద ఆయనకు ఆశక్తి లేదు. 1936 నాటికి కొంత మార్పు కన్పించింది. స్పానిష్ యుద్ధం మొదలైననాటి నుంచీ, అతని ఆశక్తి రాజకీయ విషయాల మీద మళ్ళింది. 1937లో "టు హేవ్ అండ్ ద హవ్ వాట్ " రాశాడు. 'ది పిఫ్త్ కాలం' అనే నాటకంలో ఫాసిస్టు వ్యతిరేక ఇతివృత్తం వుంది. హెమింగ్‌వే గొప్ప నవలల్లో "ఫర్ హుమ్ ది బెల్ టోల్స్" ఒకటి. స్పానిష్ అంతర్ యుద్ధాన్ని వర్ణించాడు. 1952లోని "ది వోల్డ్ మాన్ అండ్ ద సీ" కి నోబెల్ బహుమతి వచ్చింది. ఎడ్గర్ అలెన్ పో వంటి పూర్వ అమెరికన్ రచయితల వరుసలో వకడుగా మానవ జీవితాన్ని అనేక కోణాల్లో దర్శించిన రచయితగా ప్రపంచ సాహిత్యంలో నిలిచిపోయాడు. పాత్రికేయుడుగా వుండి కూడా ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో ఫ్రాన్స్‌లో ఒక సైనిక పటాలాన్ని నడిపిన ధీరుడుగానే కాకుండా అమెరికన్ సాహిత్యంలో కొత్త శైలిని ప్రవేశపెట్టిన రచయితగా స్థిరపడ్డాడు. అనారోగ్యం వల్ల తనని తాను కాల్చుకొని చనిపోయాడు. హెమింగ్‌వే నవలలన్నీ కవిత్వమని సమకాలిన జీవితానికి వాటి రిలెవెన్సు సిడ్నిఫికెన్స్ చెప్పకోదగ్గవని అంటాడు శ్రీ శ్రీ

KLVA101M117



తలకాయలు తమతమ జే
బులలోపల దాచుకొనుచు పోలింగుకు పో
వలసిన రోజులు వస్తే
సెలవింక డెమోక్రసీకి సిరిసిరిమువ్వా !

ఫిబ్రవరి 1946
ఆంధ్రజ్యోతి మాసపత్రిక

పోలీసుల రాజ్యమిది
పోలింగొక బూటకం
ఫాసిజమై మారుతోంది
ప్రజాస్వామ్య నాటకం

జూన్ 1974

శ్రీశ్రీ
జననం : 30-4-1910
మరణం : 15-6-1983

Printed at Nagendra Press, VJA-2, on behalf of Venkataramana Printers, Guntur-1, for Revolutionary Writers' Association

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA101M117
పుస్తకం పేరు	అరుణతార
తారీఖు	08 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	53
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	Susmitha
పేజీలు విడదీసినది	Bhanusree
స్కాన్ చేసినది	Akshaya
పరీక్ష చేసినది	sireesha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good